04-08Pg1exHMNWJQE:Layout 1 8/4/22 12:44 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 185, పేజీలు : 10+6 వెల : 6.50


**కేబినెట్‌ను భారీగా విస్తరించిన మమత** 5లో

**కేరళలో వరదలు.. 12 మంది మృతి**

# చిరు వ్యాపారులకు పెద్ద ఊతం



జగనన్నతోడు పథకం లబ్దిదారులకు చెల్లిస్తున్న నగదుకు సంబంధించిన భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి

## జగనన్నతోడు లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బు జమ

## 3.95 లక్షల మందికి రూ. 395 కోట్లు పంపిణీ

### సకాలంలో రుణాలు చెల్లించిన వారికి వడ్డీ జమ: సిఎం జగన్

**విజయవాడ,ఆగను3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కుల,మత రహితంగా ప్రతి కుటుంబం బాగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. చిరు వ్యాపారులపై వడ్డీ భారం పడకుండా వాళ్ల కాళ్లపై వారు నిలబడేందుకే జగనన్న తోడు కార్యక్రమం తీసుకొచ్చామని జగన్ అన్నారు. చిరు వ్యాపారులు ప్రజలకు అత్యంత దగ్గరగా ఉంటూ సామాజిక సేవలను అందిస్తున్నారన్నారు. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో జగనన్న తోడుపై వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, కలెక్టర్లు, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు, లబ్దిదారులతో సమీక్షను నిర్వహించారు.పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికి రూ.10వేలచొప్పున 3.95లక్షలమంది చిరు వ్యాపారులు,సాంప్రదాయ చేతివృత్తుల వారికి బ్యాంకుల ద్వారా కొత్తగా రూ.395 కోట్ల వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. రూ.15.96 కోట్ల వడ్డీ రీఎంబర్స్‌మెంట్‌ను ఇస్తోంది. ఈ మొత్తాలను సీఎం జగన్ తన కార్యాలయంలోని కంప్యూటర్ బటన్‌ను నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమచేసారు.జగనన్నతోడు లబ్దిదారులకు అందించేందుకు నిర్దేశించిన భారీ మొత్తా_నికి సంబంధించిన నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలైన చిరు వ్యాపారులు,తోపుడు బండ్ల వ్యాపారులు, కళాకారులు,సాంప్రదాయక చేతి వృత్తుల వారికి రూ.10వేలు వడ్డీలేని రుణం అందిస్తున్నామన్నారు. రుణం తీర్చిన తరువాత లబ్దిదారులు,వారి అభ్యర్థన మేరకు బ్యాంకులనుంచి తిరిగి రూ.10వేలు వడ్డీలేని రుణం అందిస్తారన్నారు. ఈ పథకం ద్వారా నేడు అందిస్తున్న రుణంతో కలిపి ఇప్పటి వరకు 15,03,558 లబ్దిదారులకు అందించిన వడ్డీలేని రుణాలు రూ.2,011 కోట్లు అన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించిన 12.50లక్షల మంది లబ్దిదారులకు చెల్లించిన వడ్డీ రూ.48.43కోట్లు అని తెలిపారు. గడువు మీరిన జగనన్నతోడు రుణాలకు ప్రభుత్వం ద్వారా వడ్డీ జమ సాధ్యం కాదన్నారు.అందువలన లబ్దిదారులు తీసుకున్న రుణాలు చెల్లించాలన్నారు.ఈ విషయంపై లబ్దిదారులకు అధికారులు,గ్రామసచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు అవగాహన కలిగించాలన్నారు. తీసుకున్నరుణానికి ప్రతినెలవాయిదామొత్తం (ఈఎంఐ)ని చెల్లించాలన్నారు. ఇప్పటి వరకు జరిగిపోయింది, జరిగిపోయిందని, ఇక రుణాల గడువు మీరకూడదన్నారు, పార్టీకతీతంగా పారదర్శకంగా పథకాలను అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.చిరు వ్యాపారులు సమాజానికి ఎంతో సేవ చేస్తున్న మహానుభావులని ముఖ్యమంత్రి ≫2

## గ్యాస్ లీకేజిపై ఉన్నత స్థాయి విచారణ

### పరిశ్రమ సీజ్‌కు సిఎం జగన్ ఆదేశం

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ సీడ్స్ కంపెనీలో గ్యాస్ లీక్ ఘటనపై సీఎం జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఘటన జరిగిన పరిశ్రమను వెంటనే సీజ్ చేయాలన్నారు.ఈ విషయంలో అధికారులు తక్షణచర్యలు తీసుకోవాలన్నారు. ఘటనకు కంపెనీనే బాధ్యత వహించాల్సి వుందన్నారు. సంఘటనకు కారణాలను అన్వేషించి,ప్రభుత్వం కచ్చితం ప్రభుత్వం కచ్చితమైన నిర్ణయం తీసుకునే వరకు కంపెనీని తెరవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ని పర్యాయాలు హెచ్చరించినా పరిశ్రమల్లో తగిన సెఫ్టీచర్యలు తీసుకొకుండా వ్యవహరించడాన్ని ఆయన తీవ్ర స్థాయి విషయంగా పరిగణించాలన్నారు.గతంలో జరిగిన విషవాయువు లీకేజీపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడంబాధ్యతారాహిత్యంగా ఉందన్నారు. కార్మికులకు కనీస భద్రతాసౌకర్యాలు కల్పించకుండా మరో పర్యాయం గ్యాస్ లీకేజీకి కారణం కావడం ఎంత మాత్రం క్షమించరాని ≫2



## సివిసిగా ఎస్ఎన్ పటేల్

### రాష్ట్రపతిభవన్‌లో ప్రమాణం

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా ఎస్ఎన్ పటేల్ నియామకం అయ్యారు. ఏడాదిగా ఈపోస్టు ఖాళీగానే కొనసాగుతుండటంతో కేంద్రం సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ ఉన్నతపదవిని భర్తీచేసింది. ఇప్పటికే పటేల్ సివిసిగా అదనపు బాధ్యతలునిర్వహిస్తున్నారు. గత జూన్‌నెలనుంచి ఆయన సివిసిగానే కొనసాగుతున్నారు. బుధవారం రాష్ట్రపతిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పటేల్ చేత సివిసిగా ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఉన్న కేబినెట్ ఎంపిక కమిటీ గతనెలలోనే సివిసిగా పటేల్‌పేరును ఆమోదించింది. ఆంధ్రా బ్యాంకు మాజీ సిఇఒ, ఎండిగా పనిచేసిన పటేల్ 2020 ఏప్రిల్‌లో విజిలెన్స్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ≫2

## 'యంగ్ ఇండియా' ఆఫీస్ సీజ్

### నేషనల్ హెరాల్డ్ ఢిల్లీ, కోల్‌కతా కార్యాలయాల్లో సోదాలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నడిచిన అత్యంత పురాతనమైన పత్రిక నేషనల్ హెరాల్డ్ నిర్వహించిన యంగ్ ఇండియా కార్యాలయాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మూసివేసారు. ఢిల్లీలోని నేషనల్ హెరాల్డ్ ఆఫీసులతోపాటు కోల్‌కత్తాలోని ఆపత్రిక కార్యాలయంలో రెండురోజులుగా సోదాలుచేసిన ఇడి బుధవారం సోదాలను ముగించింది. అదేసమయంలో ఢిల్లీలోని నేషనల్ హెరాల్డ్‌ప్రధాన కార్యాలయంలోనే నడుస్తున్న యంగ్ ఇండియా కార్యాలయాన్ని ఇడి అధికారులు సీజ్‌చేసారు. ఇడి చర్యలతో ఉద్రిక్తతలకు తావులేకుండా ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యాలయం పరిసరాల్లో భారీగాపోలీసులు మోహరించారు. ఫలితంగా ఎఐసిసి కార్యాలయానికి వెళ్లే దారులన్నీ మూసుకుపోయాయి. అదేసమయంలో యంగ్ ఇండియా ప్రమోటర్లుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధినేత్రిసోనియా గాంధీ, రాహుల్‌గాంధీల నివాసం వద్దకూడా పెద్ద సంఖ్యలో పోలీస్ బలగాలు మోహరించాయి. దీనితో ఇపుడు దేశరాజధానిలో హైటెన్షన్ వాతావరణంఅలుముకుంది. అలాగే ఎఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ నివాసం వద్దకూడా భారీ ఎత్తున పోలీసులు మోహరించి గట్టి బందోబస్తు ఏర్పాట్లుచేసారు. ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో సోదాలునిర్వహించిన ఇడి మరో 11 ప్రాంతాల్లోకూడా దాడులుచేసింది. ఎఐసిసి అధినేత్రి సోనియా, ఆమె తనయుడు రాహుల్ గాంధీని ఇడి ఇటీవలే కొన్ని రోజులపాటు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. విచారణముగించిన వారం రోజుల వ్యవధిలోనే సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ ఆరోపణలపై మరిన్ని ఆధారాలు సేకరించేందుకు ఈ సోదాలు జరిపామని ఇడి చెపుతోంది. ఇడిసోదాలపై కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా స్పందించింది. బిజెపి విద్వేషపూరిత రాజకీయాలే ఈ దాడులకు నిదర్శన ≫2



టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల చేస్తున్న విద్యామంత్రి బొత్స సత్యనారాయణ

## టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో 64.23% ఉత్తీర్ణత

### ఫలితాలను విడుదల చేసిన విద్యామంత్రి బొత్స

### బాలురు 60.83శాతం, బాలికలు 68.76శాతం

### రెగ్యులర్, సప్లిమెంటరీలతో కలుపుకుని 88.68 శాతం ఉత్తీర్ణత

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి,విజయవాడలో నేటి ఉదయం విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఈ ఫలితాలను విడుదల చేసారు.ఈ పరీక్షల్లో 64.23శాతం మంది విద్యార్దులు ఉత్తీర్ణులయ్యారు.వారిలో బాలురు 60.83శాతం, బాలికలు 68.76శాతం ఉత్తీర్ణులయ్యారు.

టెన్త్ ఫలితాలు విడుదల సందర్భంగా విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ టెన్త్ సప్లిమెంటరీకి 2,02,648 మంది విద్యార్దులు దరఖాస్తు చేస్తున్నట్లు తెలిపారు.191800 మంది పరీక్షలకు రాసారు. వారిలో మొత్తంగా 1,23,231 మంది ఉత్తీర్ణులయ్యారు. ≫2

# 'ఉచితా'లతో ఆర్థిక విపత్తు



● వాటి నియంత్రణకు చర్యలు అవసరం ● ఎంత అవసరమో పరిశీలనకు ప్రత్యేక వ్యవస్థ ఉండాలి ● ప్రభుత్వం, నీతి ఆయోగ్, ఫైనాన్స్ కమిషన్,రిజర్వ్ బ్యాంక్, ప్రతిపక్షాలు తగిన సూచనలు చేయాలి ● సిజెఐ ఎన్వీ రమణ 'సుప్రీం' బెంచి ఆదేశం

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఇచ్చే ఉచితాలపై పార్లమెంటులో సమర్థవంతంగా చర్చించలేకపోవచ్చని సుప్రీంకోర్టు వెల్లడించింది. వాస్తవానికి ఏ ఒక్క రాజకీయ పార్టీకూడా ఉచితాలను తీసివేయాలని భావించదని, సమస్యను నిష్కర్షగా పరిశీలించగల వ్యక్తులతోకూడిన ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయాలని సుప్రీం బెంచ్ సూచించింది. ఈ ఉచితాలు ఆర్థిక విపత్తుకు దారితీస్తున్నాయని, ఓటర్ల సమాచారంతో కూడిన నిర్ణయాన్ని వక్రీకరించడం అని కేంద్రం ఉన్నప్పటికీ భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీరమణ నేతృత్వంలోని ధర్మాసనంనుంచి పరిశీలనలు వచ్చాయని అన్నారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున మాట్లాడుతూ ఓటర్లకు ఉచితాలను వాగ్దానంచేసే పద్ధతిని తొలగించడాన్ని సూత్రప్రాయంగానే సమర్థిస్తున్నట్లు స్పష్టంచేసారు. ఉచితాలపై చర్చకు ఎన్నికల సంఘాన్ని దూరంగా ఉంచాలని సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ పేర్కొన్నారు. ఇసిఐ అనేది అధికారపార్టీకీ అత్యంత అనుకూలమైన సంస్థ అని ఈ అంశం రాజకీయంగాను, ఆర్థికంగాను ఉందని, ఎన్నికలకు సంబంధించిన అంశం కానేకాదని అన్నారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరగాల్సిందేనని సిబాల్ పేర్కొన్నారు. దీనిపై చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని పార్లమెంటులో ఈ ఉచితాలపై చర్చలుజరుగుతుందని మీరు భావిస్తున్నారా అని ప్రశ్నిస్తూ ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ ఉచితాలను కోరుకుంటున్నారని, ఏ ఒక్క రాజకీయ పార్టీకూడా ఉచితాలను తీసివేయడానికి అనుమతించదని, న్యాయస్థానాలపరంగా సామాన్యప్రజలు, అణగారిన ప్రజల పక్షం తీసుకుంటామని, వారి సంక్షేమంకోసం ఎన్నికల సమయంలో మరోసమస్యగా చూడలేమని జాతీయ ఆర్థికశ్రేయస్సును మాత్రమే పరిశీలిస్తామని జస్టిస్ రమణ అన్నారు. ప్రభుత్వంతోపాటు నీతి ఆయోగ్, ఫైనాన్స్ కమిషన్, లాకమిషన్, రిజర్వు బ్యాంకు, ప్రతిపక్షాలు వంటివి ఉచితాల ≫2



# 'కల్యాణమస్తు' మళ్లీ వాయిదా!

### మలివిడత శుభ ముహూర్తం ఎప్పుడో?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందువుల ఆరాధ్యదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పెళ్ళీడుకొచ్చిన యువతీయువకులను నూతన దంపతులు చేయడానికి ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 7వతేదీ నిర్వహించదలచిన "కల్యాణమస్తు"కార్యక్రమం మళ్ళీ వాయిదాపడినట్లు తెలుస్తోంది. ఆ శుభముహూర్తానికి ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో అర్హులైన జంటలను ఒక్కటిచేయడానికి ఏప్రిల్‌లో టిటిడి పాలకమండలి నిర్ణయించింది. టిటిడిలో సుమారు పదిసంవత్సరాల తరువాత పునరుద్ధరణ చేసిన "కల్యాణమస్తు"కార్యక్రమాన్ని అట్టహాసంగా దేవుని ఆశీస్సులతో జరిపించేందుకు ఈనెల 7వతేదీ ఆదివారం దశమి ఉదయం 8.07గంటల నుంచి 8.17గంటల మధ్య శుభముహూర్తాన్ని ఐదునెలల క్రిందటే టిటిడి ఆలయ పండితులు తేదీ ఖరారుచేశారు. ఆ రోజు దివ్యంగా ఉందని, దేవదేవుని ఆశీస్సులతో అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ కల్యాణమస్తు నిర్వహించి, పేద,మధ్యతరగతి వర్గాలతో బాటు ఉన్నతవర్గాల కుటుంబాల పిల్లల వివాహాలు జరిపించుకునే చక్కటి అవకాశం టిటిడి కల్పించింది. దీనికి సంబంధించి ఆయా జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలు, తాశీల్దార్ కార్యాలయాల్లో పేర్లు నమోదు చేసుకునేలా రిజిస్ట్రేషన్ ఫారాలను అందుబాటులో ఉంచారు. యువతీయువకుల నుంచి స్పందన వచ్చింది. ఒక్కోజిల్లా కేంద్రంలో వంద నుంచి 200వరకు జంటలకు పెళ్లిళ్ల జరపాలనే ఉన్నతలక్ష్యంతో టిటిడి సిద్దమైంది. అయితే 7వతేదీ శుభముహూర్తానికి సంబంధించి కల్యాణమస్తు జరిపించే అవకాశం టిటిడి వర్గాల్లో కనిపించలేదు. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఊసేలేదు. దీంతో ఏకంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న జంటలు ఈ కార్యక్రమం ఎప్పుడా అని టిటిడి కాల్‌సెంటర్‌లకు ఫోన్‌చేసి సమాచారం తెలుసుకుంటున్నారు. అయితే టిటిడి వర్గాలు కూడా ఆగస్టు 7న కల్యాణమస్తు జరగడంలేదని ఒక్కమాటలో సమాధానం చెబుతున్నారు. ఆ తరువాత ఎప్పుడనేది తేదీలను చెప్పడంలో స్పష్టత లేకపోతోంది.

పేదకుటుంబాల్లో యువతీ యువకులకు పెళ్లి జరిపించాలంటే ఖర్చుతో కూడుకున్న కార్యక్రమం. పైగా హిందుకుటుంబాల్లో పెళ్లిళ్ల ఉన్నంతలోగాక అధికంగా వ్యయం చేసి తమ ఆర్భాటంగా జరిపిస్తారు. ఇప్పుడు పేద,మధ్యతరగతి వర్గాల కుటుంబాల్లో పెళ్లి చేయడం తలకుమించిన భారంగా ఖర్చుతో కూడుకుంది. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిరాష్ట్రంలోని పెళ్లీడుకు వచ్చిన యువతీయువకులకు సామూహిక వివాహాలు జరిపించేందుకు సుముఖత చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 7న కల్యాణమస్తు మళ్లీ వాయిదా పడినట్లేనని సమాచారం. ఇప్పటికే 2020లో మూడు తేదీలను ఖరారుచేసిన టిటిడి పాలకమండలి, అర్చకవర్గాలు అప్పట్లో కరోనా ≫2



## ఏలూరు కార్పొరేషన్‌లో ఆయిల్ కుంభకోణం

### గత 14 యేళ్లుగా రికార్డులు గల్లంతు


### రాజకీయ అండదండలతో అధికారుల ఆగడాలు

### కొన్నేళ్లుగా కోట్లలో కార్పొరేషన్ ఆదాయానికి గండి

### హడావుడిగా గత ఎఇలకు నోటీసులు జారీ

### పూర్తి విచారణ చేపట్టిన కలెక్టర్ వెంకటేష్

**ప్రభాతవార్త-ఏలూరు:** ఏలూరు నగరపాలక సంస్థలో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమవుతుంది. రాజకీయ నేతల అండదండలతో కొందరు అధికారులు ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ధనాన్ని పక్కదారిపట్టించేశారు. కార్పొరేషన్ ఆదాయానికి కోట్లు రూపాయలు గండి పడుతున్నప్పటికీ గత పాలకవర్గాలు పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. ఈ రాజకీయ అండతో అధికారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగింది. కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య నిర్వహణకు, మంచినీటి సరఫరాకు వినియోగించే వాహనాలకు సంబంధించి వినియోగించే ఆయిల్‌కు ఎటువంటి లెక్కా పత్రం లేకుండా సొమ్ములు సాధారణ నిధులనుండి డ్రా చేసేశారు. అసలు గత దశాబ్దన్నర కాలంగా ఇదే తంతు కొనసాగుతున్నప్పటికీ అప్పటి పాలకవర్గాలుగాని, ఉన్నతాధికారులుగాని ఈ కుంభకోణ తంతుపై నోరు మెదపకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. 2006వ సంవత్సరం నుండి 2019వ సంవత్సరం వరకు ఆయిల్స్ వినియోగానికి సంబంధించి కార్పొరేషన్‌లో సరైనరికార్డు లేకపోవడంపట్ల తీవ్రఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. అప్పటి నుండి వినియోగం ≫2



## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 58.44కోట్లు |
| మరణాలు-64.24లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 17,135 |
| మరణాలు - 47 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 992 |
| మృతులు -0 |



## ఆర్టీసి బస్సు, కారు ఢీ

### 15 మందికి గాయాలు

**నెల్లూరు (కావలి), ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఆర్టీసి బస్సు, కారు ఢీకొన్న సంఘటనలో తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. బుధవారం జరిగిన ఈ సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికులు గాయాలపాలయ్యారు. కావలి ఏరియా వైద్యశాలకు ప్రథమ చికిత్స కోసం తరలించారు. సంఘటన ప్రదేశాన్ని కావలి రూరల్ సర్కిల్ ≫2

04-08Pg2exHMNWJQE:Layout 1 8/4/22 12:36 AM Page 1





బుధవారం కొత్త సివిసిగా ప్రమాణం చేసిన అనంతరం రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాని మోడీతో ఎస్ ఎన్ పటేల్

# ఆర్థిక విపత్తు

≫ సమస్యలపై మేధోమథనంచేసేప్రక్రియలో పాల్గొని నిర్మాణాత్మకంగా ముందుకురావాలని కోర్టు వెల్లడించింది. ఉచితాలసమస్యను పరిష్కరించేందుకు మార్గాలు అన్వేషించవచ్చని కేంద్రం లేదా ఇసిఐ ముందు నివేదికను దాఖలుచేయవచ్చని బెంచ్‌సూచించింది. పిటిషనర్ అశ్విని ఉపాధ్యాయ్ తరపున సీనియర్ న్యాయవాది వికాస్‌సింగ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నవారు పెద్ద మొత్తంలో చెల్లించడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయో ముందు బయటకు తీయాలని సూచించారు. ఈఉచితాలు ఎవరిజేబుల నుంచి చెల్లిస్తున్నారో కూడా వెల్లడికావాలని సింగ్ పేర్కొన్నారు. రాష్ట్రప్రయోజనాలు కేవలం ధనికులకు మాత్రమే చేరకూడదని, పేదలు కూడా ప్రయోజనాలకు అర్హులని చీఫ్‌జస్టిస్ అన్నారు. ఉచితాలను నియంత్రించేందుకు ఇసిఐ మోడల్ మేనిఫెస్టోని సిద్ధంచేయాలని సింగ్ వాదనలు వినిపించారు. ఈ ఉచితాలపై కేంద్ర ఎన్నికల సంఘం జోక్యంచేసుకుని ఉంటే ఇపుడు కోర్టు జోక్యం అవసరం ఉండేది కాదని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. ఎన్నికల సమయంలో హింసకు వ్యతిరేకంగా కోర్టు ఇచ్చిన తీర్పులను ఇప్పటికీ నిర్లక్ష్యంచేస్తూనే ఉన్నారన్నారు. మోడల్ మేనిఫెస్టోలవంటి ఖాళీ ప్రహసనాలవల్ల ప్రయోజనం ఉండదని, ఉచితాలపై మార్గదర్శకాలు రూపొందించేందుకు న్యాయస్థానంలో సుదీర్ఘ చర్చలు జరపడం కూడా ప్రయోజనం లేదని, ప్రతి పక్ష పార్టీలు, ముఖ్యమంత్రులతోసహా మొత్తం ఎన్నికైన ప్రజాప్రతినిధులు చట్టసభల్లో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. రాష్ట్రాలు ఇప్పటికే రూ.70 లక్షలకోట్లుకుపైగా అప్పులతో ఉన్నాయని, ఈ ఉచితాలతో మరింతగా అప్పులభారం పెరుగుతుందని పిటిషనర్ ఉపాధ్యాయ్ వాదనలు వినిపించారు. ఈకేసును వచ్చే గురువారానికి కోర్టు వాయిదావేసింది.



బుధవారం న్యూఢిల్లీలో తిరంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న కేంద్రమంత్రి మీనాక్షి లేఖి

# చిరు వ్యాపారులకు పెద్ద ఊతం

≫వైఎస్ జగన్మోహన్‌రెడ్డిఅన్నారు.వారి అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందన్నారు.రాష్ట్రంలోని చిన్నపాటి వ్యాపారులకు ఆర్థికంగా చేదోడుగా ఉండేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టిందన్నారు.వారు బలపడటం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమన్నారు. చిరు వ్యాపారులను ఆదుకునేందుకు 'జగనన్న తోడు' పథకాన్ని ప్రారంభించామన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు.రాష్ట్రంలోఏ వర్గం ఎటువంటి ఇబ్బందులు పడుతున్నారో తాను ప్రత్యక్షంగా చూసానన్నారు.పేదల ఇబ్బందులు తనకు తెలుసునన్నారు.పాదయాత్ర సందర్భంలో తాను వారి బాధలను స్వయంగా చూసి చలించానన్నారు.ప్రత్యేకించి తోపుడుబండ్లపైన,కంపల్లోను వస్తువులు ఉంచుకుని వ్యాపారం చేసుకునే వారి పరిస్థితి ఆర్థికంగా ఎన్నో చిక్కులను చవిచూస్తోందన్నారు,వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని తాము ఆ సందర్భంగా వారికి వాగ్దానం చేసామన్నారు.వారికి వెన్నుదన్నుగా ఉంటామని భుజం తట్టి చెపా ్పమన్నారు,ఆ వాగ్దానానికి అనుసరణగానే చిరు వ్యాపారులకు అండగా నిలిచేందు కోసమే జగనన్నతోడు పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఈ రోజు గొప్ప కార్యక్రమానికి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిరువ్యాపారులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవన్నారు. వారు ఆత్మగౌరవంతో నిర్భయంగా మనకు సేవలు అందిస్తున్నారన్నారు. చిరువ్యాపారులకు రుణాలను అందించడంతో పాటుగా వారికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు వివరించారు. చిరువ్యాపారులను పారదర్శక వ్యవస్థగా గుర్తించి బ్యాంకర్లుతో మాట్లాడి రుణాలు మంజూరు చేసే విధంగా ఒప్పించామన్నారు.ఈ రుణాలకు వడ్డీ బారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందని సీఎం జగన్ స్పష్టం చేసారు.పల్లెల్లో, పట్టణాల్లో, వీధివీధికి చిన్న చిన్న విక్రయ సేవలు అందిస్తున్న వారి కోసమే జగనన్న తోడు పథకం ప్రారంభించినట్లు పేర్కొన్నారు." పాథయాత్రలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ అవస్థలు పడుతున్నవారిని దగ్గరగా గమనించామన్నారు. టిఫిన్ అమ్ముకునేవారు, కూరగాయలు అమ్ముకునేవారు తెల్లవారుజామున 4 గంటలకే సేవలు అందిస్తారు. ఎండకు, వానకు, చలికి తట్టుకుని కూరగాయలు, పూలు అమ్మేవాళ్లు ఆత్మగౌరవంతో అమూల్యమైన సేవలు అందిస్తున్న వారికి ఈ స్కీం. మోపెడ్లపై దుస్తులు, సామాన్లు అమ్ముకునేవారు గాని, బండ్లలపై టిఫిన్లు అమ్ముకునే వారి సేవలు లేకపోతే అనేకమందికి గ్రామాల్లో, పట్టణాల్లో కడుపునిండని పరిస్థితి ఉంటుందన్నారు, ఇంటి ముందుకే వస్తువులు, సరుకులు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. వారి బతుకు బండే కాదు, మన ఆర్థిక వ్యవస్థ కూడా నడవదన్నారు. అందుకే వీరిని మహనీయులుగా చూడాలన్నారు.

ఈ పథకంలో ఇంకా ఎవరైనా మిగిలిపోయి వుంటే ఎవ్వరూ కంగారుపడాల్సిన అవసరం లేదన్నారు.. గ్రామ, వార్డు సచివాలయాల్లో మీ పేరు ఉందో, లేదో చూసుకోండి. లేకపోతే దరఖాస్తు చేసుకోవాలన్నారు.అర్జీలను పరిశీలన చేసి నెలా 2 నెలల్లోపే వీరందరికి కూడా న్యాయం జరుగుతుందన్నారు. నెల రోజుల వరకు ఈ స్కీం పొడిగించబడుతుంది. ఎవ్వరికి కూడా ఎగరగొట్టాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలన్నదే ఆలోచన" అని సిఎం జగన్ స్పష్టంచేశారు. చిరువ్యాపారం చేసుకుంటున్న వారు ఎంతమంది ఉన్నా,వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములకు మంచి జరగాలని తాను భావిస్తున్నానన్నారు.వారి జీవితాల్లోమంత్రులు వెలుగులు విరజిమ్మాలని భావిస్తున్నానన్నారు.మీ చల్లని దీవెనలు మీ సోదరుడిపై ఉండాలని విజ్ఞప్తి చేసారు.మీ చల్లని దీవెనలు మీ సోదరుడిపై ఉండాలనా న్నరు.దేవుడి దయతో మీకు ఇంకా మంచి చేయాలని కోరుకుంటున్నానన్నారు. జగనన్న తోడుకు సంబంధించి సమస్యలు ఉంటే 1902టోల్‌ఫ్రీ నెంబరు కాల్ చేయాలన్నారు. .జగనన్నతోడు కార్యక్రమంలో అంతర్భాగంగా తోపుడు బండ్ల పైన, రోడ్లపక్కన స్థలాలపై వ్యాపారాలు చేసుకునేవారు సీఎం జగన్‌ను ఆయన కార్యాలయ ప్రాంగణంలోనే కలుసుకునా న్నరు, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, పురపాలక పట్టణాభవృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ, గ్రామ,వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:03/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 937648
2nd Prize Rs.7000/- 29987
3rd Prize Rs.3500/-
01399 47832 58242 59447 65341
78761 79931 82077 93961 97239
4th Prize Rs.200/-
0806 3247 3530 3683 5593 6784 7758
8129 9760 9818
5th Prize Rs.100/-
0661 0902 1119 2351 2844 4110 4357
5670 9018 9378
6th Prize Rs.50/-
0056 1287 2847 4290 6455 7953 8940
0265 1428 2917 4378 6616 7981 8985
0269 1487 2958 4389 6725 8024 9038
0290 1528 2987 4435 6786 8252 9052
0320 1540 2989 4643 6883 8389 9405
0361 1608 3209 4782 6975 8503 9423
0491 1851 3328 4954 7010 8533 9631
0564 1929 3382 5352 7035 8581 9633
0566 1969 3535 5401 7146 8589 9777
0632 2156 3653 5919 7416 8594 9997
0649 2159 3733 5950 7451 8701
0877 2473 3871 6202 7489 8748
0976 2612 3960 6255 7782 8805
1032 2803 4034 6285 7858 8854
1168 2838 4184 6310 7879 8935

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 249631
2nd Prize Rs.7000/- 56146
3rd Prize Rs.3500/-
19851 24973 37561 57532 68180
78772 81839 84967 90271 98631
4th Prize Rs.200/-
0351 1990 2368 2964 7563 8126 8718
9115 9545 9884
5th Prize Rs.100/-
0867 1094 1301 1333 2346 6127 7642
8608 8819 9717
6th Prize Rs.50/-
0098 1149 2383 3861 5449 7360 9258
0236 1223 2624 4084 5508 7549 9261
0329 1438 2679 4185 5700 7673 9463
0437 1483 2689 4265 5880 7936 9509
0460 1486 2690 4638 5906 8028 9537
0488 1513 2780 4648 5992 8198 9662
0547 1665 2828 4708 5994 8306 9678
0664 1711 2852 4859 6213 8343 9689
0775 1950 2998 4985 6405 8661 9782
0795 1966 3038 5219 6491 8780 9980
0828 2048 3197 5233 7068 8847
0831 2105 3393 5246 7172 8962
0928 2176 3580 5276 7186 9056
0960 2195 3760 5335 7189 9064
0976 2322 3783 5442 7232 9161

**ROSA DEER PEARL WEDNESDAY**
DrawDate on:03/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 136582
2nd Prize Rs.7000/- 54326
3rd Prize Rs.3500/-
02457 04230 07844 13364 15631
46020 48502 80233 89981 91364
4th Prize Rs.200/-
0256 0833 2278 2504 4090 6248 8316
8540 9581 9871
5th Prize Rs.100/-
0047 1642 2010 4067 4080 5950 6688
8204 8500 9187
6th Prize Rs.50/-
0025 1270 3079 4310 6102 6958 9060
0155 1310 3108 4407 6266 7133 9069
0474 1326 3139 4429 6309 7179 9131
0488 1369 3277 4617 6360 7213 9347
0642 1475 3413 4945 6376 7326 9475
0662 1609 3546 5258 6400 7329 9605
0663 1825 3705 5312 6421 7493 9825
0858 2179 3759 5413 6468 7658 9862
0862 2537 3993 5466 6537 7902 9912
0906 2627 4003 5715 6540 8059 9924
0926 2713 4068 5885 6567 8128
0928 2729 4077 5886 6607 8129
0955 2795 4155 5906 6618 8283
1131 2956 4167 5976 6896 8309
1227 3074 4184 5994 6908 8792

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 145327
2nd Prize Rs.7000/- 15587
3rd Prize Rs.3500/-
05531 09993 19370 24982 28765
63765 79685 96207 97756 97879
4th Prize Rs.200/-
1200 1289 3878 3974 5540 6099 6289
6559 8672 8981
5th Prize Rs.100/-
0698 0917 1281 1416 1503 2432 3995
4898 5610 8568
6th Prize Rs.50/-
0047 0988 3130 5175 6216 7437 9211
0058 1265 3151 5270 6455 7505 9268
0156 1334 3408 5297 6525 7541 9313
0246 1377 3474 5331 6657 7582 9315
0273 1805 3497 5415 6762 7980 9325
0280 1922 3602 5496 6809 8168 9390
0350 2008 3631 5527 6814 8313 9444
0472 2171 3674 5606 6845 8326 9566
0473 2199 4098 5621 6980 8381 9695
0634 2255 4121 5859 6989 8454 9704
0683 2309 4205 5998 7133 8467
0685 2335 4570 6165 7206 8896
0815 2509 4726 6194 7218 8950
0861 2598 4756 6210 7237 8971
0883 2894 5063 6213 7273 9006

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:03/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 763596
2nd Prize Rs.7000/- 50618
3rd Prize Rs.3500/-
06427 09602 09732 28828 57255
68739 69120 78909 82520 90812
4th Prize Rs.200/-
2084 2146 2471 2911 3294 3841 5563
6300 6598 9061
5th Prize Rs.100/-
0138 1368 1771 2765 3058 4538 5237
6415 8279 9949
6th Prize Rs.50/-
0105 1927 2875 4674 6164 7606 8738
0153 1972 2915 4691 6185 7645 8765
0338 1976 3163 5013 6347 7801 8865
0453 2024 3333 5300 6355 7829 8923
0491 2101 3570 5379 6505 7842 9495
0723 2144 3747 5491 6524 7869 9526
0903 2168 3863 5585 6675 7957 9560
0930 2179 3888 5621 6838 7982 9586
0942 2279 4076 5862 6848 8001 9686
0959 2325 4338 5879 7119 8041 9787
1412 2382 4419 5908 7140 8099
1577 2394 4426 5979 7153 8142
1704 2531 4430 6053 7182 8155
1734 2592 4585 6065 7375 8472
1775 2871 4667 6127 7469 8711

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 975843
2nd Prize Rs.7000/- 05084
3rd Prize Rs.3500/-
20367 21778 21836 55655 58653
72687 78167 91973 93165 93875
4th Prize Rs.200/-
0248 2292 3961 4174 4304 5397 5822
8470 9545 9774
5th Prize Rs.100/-
0164 0581 1606 1667 3442 6009 7374
7957 9026 9404
6th Prize Rs.50/-
0094 1020 2620 3752 5200 7209 9137
0223 1038 2631 3757 5338 7322 9231
0294 1072 2713 3796 5445 7473 9277
0405 1087 2806 3949 5637 7956 9395
0482 1102 2808 4092 5873 7966 9431
0496 1243 2842 4104 6027 8000 9602
0610 1503 2954 4605 6512 8035 9711
0718 1538 3015 4674 6519 8052 9967
0759 1808 3143 4900 6552 8245 9985
0762 1935 3220 4927 6640 8383 9993
0794 1997 3275 4933 6798 8640
0845 2129 3298 4977 6966 8675
0882 2227 3307 5005 7016 8801
0893 2242 3522 5067 7156 9023
0941 2483 3645 5136 7185 9079

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:03/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 562906
2nd Prize Rs.7000/- 77986
3rd Prize Rs.3500/-
08444 20153 24157 33181 69071
69571 72454 74826 77482 90469
4th Prize Rs.200/-
0618 2776 5413 6636 7454 7592 7910
8174 8968 9161
5th Prize Rs.100/-
0282 3937 4672 5046 6083 6612 7405
7967 8059 8285
6th Prize Rs.50/-
0217 1522 2904 4777 6466 7520 9172
0274 1639 2938 4812 6486 7549 9240
0278 1689 2958 4880 6663 7586 9279
0309 1696 3005 5303 6935 7685 9421
0458 1978 3032 5374 6996 7941 9460
0482 2066 3064 5429 7012 8055 9556
0523 2095 3071 5534 7045 8071 9624
0749 2297 3692 5535 7144 8140 9629
0832 2458 3777 5607 7217 8164 9762
0888 2587 4012 5624 7248 8187 9810
0899 2592 4112 5856 7292 8243
0947 2697 4304 5858 7298 8259
1115 2777 4344 6053 7321 8624
1168 2848 4441 6247 7368 8879
1193 2896 4458 6359 7407 9011

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 922885
2nd Prize Rs.7000/- 72768
3rd Prize Rs.3500/-
00112 14991 24126 27875 45293
45695 47663 65459 68396 77613
4th Prize Rs.200/-
0043 1753 3307 4376 5843 7255 7611
8386 8559 9642
5th Prize Rs.100/-
0029 0801 1141 3421 3970 4434 5842
6727 8690 9177
6th Prize Rs.50/-
0005 1527 3067 4443 5990 7597 9281
0099 1608 3167 4458 6009 7692 9421
0247 1705 3299 4713 6018 7851 9460
0308 1879 3371 4813 6117 7899 9512
0394 1928 3376 4875 6139 8033 9676
0446 2078 3571 4920 6321 8040 9698
0495 2121 3819 5253 6410 8220 9788
0601 2464 3932 5320 6507 8259 9849
0693 2501 3965 5328 6588 8538 9968
0877 2618 4028 5409 6713 8824 9985
0879 2638 4051 5434 6779 8881
0893 2864 4243 5588 7053 8929
1089 2865 4366 5895 7108 8930
1260 2902 4413 5913 7412 8956
1283 3010 4423 5944 7596 9263

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:03/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 352952
2nd Prize Rs.7000/- 42717
3rd Prize Rs.3500/-
02502 04135 06608 29681 35147
36014 40698 47970 78631 88570
4th Prize Rs.200/-
0806 1626 1951 4056 4567 4785 5453
5969 7088 9093
5th Prize Rs.100/-
1007 1628 2955 3489 3791 4675 4694
7753 7947 9191
6th Prize Rs.50/-
0123 1920 3224 4732 6018 8462 9536
0138 2108 3250 4760 6033 8647 9546
0151 2205 3356 4823 6109 8794 9614
0641 2373 3463 4887 6331 8823 9620
0732 2457 3476 4918 6345 8897 9667
0800 2599 3517 5131 6455 8924 9669
1037 2613 3605 5200 6477 8948 9735
1204 2682 3894 5233 6498 8979 9750
1265 2732 3937 5428 6512 9129 9836
1541 2918 3954 5440 6710 9260 9862
1549 2939 4087 5589 6795 9310
1748 3005 4397 5714 7613 9358
1765 3103 4600 5793 7651 9406
1781 3116 4605 5800 8364 9426
1904 3146 4647 5889 8426 9486

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 635160
2nd Prize Rs.7000/- 72573
3rd Prize Rs.3500/-
29547 50346 50552 58269 63955
66815 78838 85469 86781 98684
4th Prize Rs.200/-
1995 2135 5767 5799 6563 6820 8531
9309 9510 9717
5th Prize Rs.100/-
0181 1302 1964 2689 4635 6616 7742
7971 8357 9102
6th Prize Rs.50/-
0049 1358 3101 4056 5684 6897 8932
0313 1534 3214 4182 5809 6898 8953
0385 1551 3298 4521 5885 7111 9101
0392 1643 3339 4651 5886 7137 9165
0518 1906 3349 4670 5942 7216 9458
0535 1951 3437 4691 6067 7327 9494
0587 1954 3604 4796 6146 7599 9516
0681 1966 3660 4877 6251 7623 9650
0684 2025 3671 5023 6394 7810 9752
0798 2039 3771 5121 6395 8063 9986
0803 2195 3772 5141 6582 8083
0960 2342 3795 5384 6655 8137
1129 2586 3804 5646 6735 8215
1294 2786 3987 5652 6752 8773
1343 3043 4020 5682 6874 8926

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:03/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 276931
2nd Prize Rs.7000/- 98655
3rd Prize Rs.3500/-
19527 21641 32424 43139 43886
54258 65442 76346 87544 87704
4th Prize Rs.200/-
0833 2373 3775 4557 5416 5453 6236
6552 7901 9663
5th Prize Rs.100/-
2025 2225 2744 2993 3501 5592 5820
6273 7543 8973
6th Prize Rs.50/-
0005 0873 3387 4848 6089 7153 8787
0006 0985 3409 4897 6162 7343 8791
0032 1010 3429 4947 6164 7516 8810
0193 1047 3496 4994 6270 7529 8895
0270 1174 3542 5013 6381 7535 9277
0288 1264 3812 5128 6532 7652 9524
0331 1267 3830 5138 6535 7731 9630
0368 1272 3860 5226 6582 7742 9643
0418 1589 4002 5523 6593 7899 9838
0461 1719 4201 5550 6706 7915 9856
0554 1787 4245 5593 6784 8003
0629 1897 4286 5618 6788 8021
0755 2014 4377 5728 7011 8027
0785 2405 4513 5872 7091 8207
0859 2534 4660 5983 7094 8540

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 475466
2nd Prize Rs.7000/- 97280
3rd Prize Rs.3500/-
18812 29436 31287 31614 42517
42744 53612 53917 75311 86136
4th Prize Rs.200/-
0486 0492 1368 2221 4159 5835 6971
9131 9381 9659
5th Prize Rs.100/-
0120 1384 1388 2664 4614 5294 5612
6875 7197 9372
6th Prize Rs.50/-
0000 1707 2511 3594 5489 6891 8959
0134 1791 2536 4025 5704 7120 9081
0255 1855 2624 4102 5826 7224 9213
0304 1999 2745 4129 6343 7279 9286
0543 2007 2758 4144 6394 7482 9313
0642 2086 2803 4181 6465 7645 9360
0752 2122 2863 4281 6534 7670 9435
0847 2147 2927 4452 6540 7785 9622
0948 2159 2996 4461 6550 7919 9742
1064 2177 3090 4694 6610 8004 9892
1219 2222 3223 4722 6619 8184
1250 2369 3274 4959 6628 8210
1344 2409 3282 5199 6674 8545
1637 2445 3369 5217 6745 8611
1664 2452 3447 5425 6861 8763

# ఆఫీస్ సీజ్

≫ మని పార్టీ కేంద్ర కమిటీ ఆరోపించింది. మరిన్ని ఆధారాలుసేకరించేందుకే యంగ్ ఇండియా కార్యాలయాలను తాత్కాలికంగా సీల్‌చేసినట్లు ఇడి చెపుతోంది. రెండురోజులపాటు దేశవ్యాప్తంగా దాడులు సోదాలునిర్వహించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ కేంద్రకార్యాలయానికి వెళ్లేరోడ్డు, 10జన్ పథ్ సోనియా గాంధీ నివాసాలవద్ద కూడా భారీ ఎత్తున పోలీసులు మొహరించారు. జరిగిన సంఘటనలపై కాంగ్రెస్ పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించింది. సీనియర్ నాయకులు సల్మాన్‌కుర్షీద్, మల్లిఖార్జున్ ఖర్గే, పవన్ బన్సాల్, పి.చిదంబరం వంటివారు సమావేశం అయ్యారు. జవహర్‌లాల్‌నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్‌ల ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్‌ను ప్రారంభించారు. స్వాతంత్ర్యపోరాటంలో ప్రజలను భాగస్వాములను చేసేవిధంగా ఈపత్రికను ప్రారంభించారు. ఇపుడు ఇడి విచారణతో కాంగ్రెస్ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారని, మామీదనే కాకుండా ఇడిని ప్రతి విపక్ష పార్టీపైనా, ఆ పార్టీ నాయకులపైనా వినియోగించి అక్కడిప్రభుత్వాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నాయన్నారు. అయినా కాంగ్రెస్ మడమ తిప్పని పోరాటంచేస్తుందని లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నాయకుడు అధిర్‌రంజన్‌చౌదరి అన్నారు. యంగ్ ఇండియా లిమిటెడ్ అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలోనే నేషనల్ హెరాల్డ్ నడిచింది. సుమారు 800 ఎకరాలను అసోసియేట్‌జర్నల్ ఆస్తులను యంగ్ ఇండియా టేకోవర్‌చేసిందని, యంగ్ ఇండియా వాటాదారులు సోనియా, రాహుల్ గాంధీలకు చెందినవిగా పరిగణించాల్సి ఉంటుందని, అందుకు వారు పన్నులు చెల్లించాలిసందేనని ఐటిశాఖ నోటీసులు జారీచేసింది. అయితే కాంగ్రెస్ పార్టీ యంగ్ ఇండియా అనేది ఒక లాభాపేక్షలేని సంస్థగా నడుస్తోందని, ఆస్తులనుంచి వాటాదారులెవ్వరూ సొమ్ములు తీసుకోవడంలేదని వాదనలు వినిపించారు. అయితే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన నివేదికల్లో యంగ్ ఇండియా ఎక్కడా ధాతృత్వ కార్యక్రమాలు నిర్వహించలేదని, అయితే ప్రయోజనాలు పొందిందని వాదించింది. ఇది కేవలం ఒక లావాదేవీ మాత్రమేనని అసోసియేట్ జర్నల్స్ లిమిటెడ్ రుణం కిందచూపించారని వాదిస్తే కాంగ్రెస్ నేషనల్ హెరాల్డ్ దినపత్రికను ధాతృత్వసంస్థగానే నిర్వహించినట్లు వివరించారు.

# విచారణ

≫ విషయంగా ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. బుధవారం ఉదయం ఆయన అధికారులతో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్,జిల్లా కలెక్టరు ఉన్నతాధికారులను గ్యాస్‌లీక్ ప్రాంతాలకు వెళ్ళి పరిస్థితులను సమీక్షించాలని ఆదేశించారు. ఘటనలో దాదాపు 121వరకు బాధితులున్న అంశాన్ని తీవ్రంగా తీసుకుని వారి అత్యావసర వైద్యసేవలను అందించాలన్నారు.బాధితులకు నష్ట పరిహారం అందించాలన్నారు.ఘటనపై ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ ఘటనకు కారణాలను వెలికి తీయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.భవిష్యత్తుల్లో ఇటువంటివి జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా దృష్టి పెట్టాలని ఆదేశించారు.దీంతో పాటుగా రాష్ట్రంలోని అన్ని పరిశ్రమల్లో కుడా సేఫ్టీ ఆడిట్ జరగాలన్నారు.భద్రతా చర్యలు పాటించని పరిశ్రమలను నిర్మోహటంగా సీజ్ చేయాలన్నారు. అస్వస్థతకు గురైన అయిదు ఆసుపత్రుల్లో జాయిన్ చేసినట్లు వివరించారు.

# మళ్లీ వాయిదా!

≫కారణంగా ఏకంగా రద్దుచేశారు. ఆ తరువాత ఐదునెలల క్రిందటే తాజా పాలకమండలి ,టిటిడి అధికారులు దివ్యముహూర్తాన్ని నిర్ణయించి ఆ తేదీలో పెళ్లిళ్ల జరిపించేందుకు సిద్ధమయ్యారు. కానీ ఏకంగా ఉన్నఫళంగా ఈ కార్యక్రమం ఏర్పాట్లు హడావిడి కనిపించకపోవడంతో దరఖాస్తుదారులు విస్మయం చెందుతున్నారు. ఆగస్టు 7వతేదీ కల్యాణమస్తు మళ్లీ వాయిదాపడినట్లే అయినా మరోసారి తేదీని కూడా ఖరారుచేయాల్సి ఉంది. టిటిడి నిర్వహించే కల్యాణమస్తులో పెళ్ళితో ఒక్కటైన జంటలకు టిటిడి తరపున 2 గ్రాముల బంగారు తాళిబొట్టు, జత నూతనవస్త్రాలు, అక్షింతలు, వివాహసామాగ్రి, వారిబంధువులకు 50మందికి ఉచిత భోజనం సౌకర్యం సదుపాయం కల్పించేలాగా ఏర్పాట్లు ఉన్నాయి. అయితే తాజాగా జరగాల్సిన ఈ కార్యక్రమం వాయిదాపడింది. తొలుత టిటిడిలో 2007లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలోని అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో ఈ కల్యాణమస్తును స్వామివారి ఆశీస్సులతో నాలుగుసంవత్సరాలు విజయవంతంగా కొనసాగించారు. ఆ తరువాత కొన్నికారణాలతో నిలిపివేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో మళ్లీ తాజా టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో సామూహిక వివాహాలు జరిపించేందుకు కల్యాణమస్తును పునరుద్ధరణచేసే దిశగా అడుగులు వేసినా ఒక్కటీ ముందుకు సాగడంలేదు.

# ఆయిల్ కుంభకోణం

≫ చిన ఆయిల్స్‌కి సంబంధించి ప్రతి నెలా నిర్వహించాల్సిన లాగ్‌బుక్స్‌కూడా లేవని కార్పొరేషన్ వర్గాల్లో తీవ్రచర్చనడుస్తుంది. ఈ కనిపించని కుంభకోణానికి సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు నగరపాలక సంస్థకు సంబంధించి మొత్తం 37వాహనాలు పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా, ఇతరత్రా వాటికోసం వినియోగిస్తున్నారు. వీటిలో 17 చెత్త సేకరణ ట్రాక్టర్లు, 7 మంచినీటి ట్యాంకర్లు, 1 ఆటో, 2 జెసిబిలు, 7 కాంపాక్టర్లు వినియోగిస్తున్నారు. ఇవన్నీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాలే కావడంతో వీటి పూర్తి నిర్వహణ బాధ్యత కూడా కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగమే చూసుకుంటుంది. ఈ వాహనాలకు సంబంధించి మరమ్మత్తులు, చెత్త సేకరణ కోసం డీజిల్ కొనుగోలు వ్యవహారం అంతా ఇంజనీరింగ్ విభాగమే చూసుకుంటుంది. గతంనుండి వీటి నిర్వహణ బాధ్యతలు ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే ఏఇలకు అప్పగించేవారు. వాస్తవానికి మున్సిపల్ చట్టం ప్రకారం కార్పొరేషన్‌లో సాధారణ నిధుల నుండి వినియోగించే ప్రతి రూపాయికి ఆధారాలు చూపించాలి. ఆయాఆధారాలు ఏడాది చివర్లో జరిగే ఆడిట్‌లో ఎగ్జామినర్ పరిశీలించి ఆమోదముద్ర వేస్తేనే ఆడిట్‌లో బిల్లు పెండింగ్‌లో వుండవు. అలా సరైన ఆధారాలు చూపించని వాటికి ఎగ్జామినర్ అభ్యంతరం వ్యక్తం చేస్తే ఆడిట్‌లో ఆ బిల్లు ఎప్పటికీ పెండింగ్‌లోనే వుంటాయి. అయితే ఈ ఆయిల్ కుంభకోణానికి సంబంధించి గతంలో ఏలూరు నగరంలోని వసంతమహల్ సెంటర్‌కు సమీపం లోని ఒక పెట్రోల్ బంక్ నుండి తమకు ఇష్టం వచ్చినట్లు బిల్లు పొందేవారని సమాచారం. అందువల్ల ఆడిట్‌లో కూడా కార్పొరేషన్ ఆయిల్స్‌కు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయించుకోవడానికి ఈ బంక్ నుండి తీసుకువచ్చే బిల్లులనే వినియోగించిమమ అనిపించేవారని తెలుస్తుంది. వాస్తవానికి ఆ సమయంలో అన్ని వాహనాలు లేకపోవడమే కాకుండా డీజిల్ ధరలు తక్కువగా వుండేవి. దీనిని బట్టి చూస్తే ఆయిల్స్ ముసుగులో ప్రతీ నెలా లక్షలాది రూపాయలు స్వాహా చేసేవారని తెలుస్తుంది. ఈవిధంగా చూసుకుంటేఅప్పట్లోనే ఏడాదికి ఆయిల్స్‌కు సుమారు రూ.1 కోటి పైనే ఖర్చులు చేసేవారు. అంటే గత 14 సంవత్సరాల్లో ఆయిల్స్ కోసం సుమారు రూ.14 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఇందుకు సంబంధించి సరైన రికార్డుగాని, లాగ్ బుక్‌లుగాని లేకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. 2020వ సంవత్సరం నుండి మాత్రమే అప్పటి ఏఇ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయిల్స్‌కు రికార్డు మెయింటింగ్ చేయడంతో ప్రస్తుతం వరకు ఆయిల్స్ ఖర్చులకు రికార్డులు అందుబాటులో వున్నాయని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. 2006-2008 సంవత్సరం మధ్య అప్పటి అసిస్టెంట్ ఇంజనీర్ పి.సోమేశ్వరరావు (ప్రస్తుతం మృతి), తర్వాత ఏఇలు రజాక్, కరీముల్లా, రామకృష్ణ, మురళీ రాజు (మృతి), తాతయ్య, అప్పలరాజు, రఫీక్‌లు 2019వ సంవత్సరం వరకు ఏఇలుగా కొనసాగారు. అయితే వీరు పనిచేస్తున్న హయాంలో మాత్రం సరైన రికార్డులుగాని, లాగ్‌బుక్స్‌గాని లేవనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వినిపిస్తున్నాయి. 2020లో కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఏఇ నాగేశ్వరరావు హయాం నుండే ఆయిల్స్‌కు రికార్డు మెయింటింగ్ చేయడం ప్రారంభించారని చెప్పవచ్చు. సాధారణంగా ప్రతిపక్ష కార్పొరేటర్లు కార్పొరేషన్‌లో జరిగే కుంభకోణాలపై ఫిర్యాదులు చేస్తుంటారు. అయితే ఏలూరు కార్పొరేషన్‌లో ప్రస్తుత అధికారపార్టీకి చెందిన కార్పొరేటరే ఫిర్యాదు చేయడం గమనార్హం. ఈ ఆయిల్స్ కుంభకోణంపై గతంలో కార్పొరేషన్‌లో పనిచేసిన అసిస్టెంట్ ఇంజనీర్లకు ప్రస్తుత కమీషనర్ షేక్ షాహిద్ నోటీసులు జారీ చేశారు.

# బస్సు, కారు ఢీ

≫ ఇన్స్‌పెక్టర్ ఖాజావలి పోలీస్ సిబ్బందితో పరిశీలించారు. వివరాలు ఇలావున్నాయ. కావలి ఆర్టీసి డిపో నుంచి 35 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసి బస్సును వేగంగా వస్తున్న కారు కావలి సమీపంలోని గౌరవరం టోల్‌గేటు సమీపంలో ఢీకొట్టింది. ఒక్కసారిగా బస్సు డ్రైవర్ క్రింద పడిపోవడం, బస్సు వెళ్లడం కండక్టర్ చాకచక్యంగా బస్సు ఆపివేయడం క్షణాల్లో జరిగింది. దీంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సంఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది.

# 64.23% ఉత్తీర్ణత

≫వారిలో 66458 మంది బాలురు వున్నారు. ఉత్తీర్ణులైన బాలికలు 56678 ఉన్నారు.ఫలితాలను బట్టి ఉత్తీర్ణుల్లో అత్యధికంగా 87.52 శాతం మంది ప్రకాశం జిల్లాలో ఉన్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలో అత్యల్పంగా 46.66 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది రెగ్యులర్, అడ్వాన్స్ సప్లిమెంటరీతో కలుపు కుని మొత్తంగా 10వ తరగతిలో పరీక్షలకు 6,06,070 మంది హాజరయ్యారన్నారు,వారిలో 5,37,491 మంది ఉత్తీర్ణతను సాధించారన్నారు. మొత్తంగా టెన్త్ ఉత్తీర్ణత 88.68శాతంగా ఉందన్నారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారిని ఈ ఏడాదికి రెగ్యులర్ పాస్‌గా పరిగణిస్తామన్నారు. కోవిడ్ కారణంగా రెండేళ్ల విద్యార్థుల చదువుపై ప్రభావం అధికంగానే ఉందన్నారు. ఐనప్పటికి టెన్త్‌లో రాష్ట్ర విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు.ఈ ఏడాదికి మాత్రమే సప్లిమెంటరీ విద్యార్థులను రెగ్యూలర్ పాస్ పరిధిలో ఉత్తీర్ణులుగా గుర్తిస్తామన్నారు.

# ఎస్ఎన్ పటేల్

≫మాజీ ఐఎస్ సంజయ్ కొఠారి సివిసిగా తన పదవీకాలాన్ని గత ఏడాది జూన్ 24వ తేదీతోనే పూర్తికావడంతో ఆయన వైదొలిగారు. సివిసితోపాటు మరో ఇద్దరు విజిలెన్స్ కమిషనర్లు కూడా ఉంటారు. ప్రస్తుతం కమిషన్‌లో విజిలెన్స్ కమిషనర్‌గా ఎవ్వరూ లేరు. ప్రధాని మోడీ అధ్యక్షతన ఉన్న ముగ్గురుసభ్యుల ప్యానెల్ జులైలో సమావేశం అయి సివిసి, విజిలెన్స్ కమిషనర్ల పోస్టులు భర్తీచేయాలనినిర్ణయించింది. ప్యానెల్‌లో కేంద్ర హోంమంత్రి ఒకరుకాగా లోక్‌సభలో విపక్ష నేత మరొకరు సభ్యులుగా ఉంటారు. మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ అరవింద్‌కుమార్, మాజీ అధికారి ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవలపేర్లను విజిలెన్స్ కమిషనర్లుగా పరిశీలించింది. సివిసి ఆధ్వర్యంలోనే వీరుకూడా కమిషనర్లుగా ప్రమాణంచేసారు.

## వారం - వర్జ్యం

**4-8-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష

సప్తమి రా.12-38; చిత్త మ.3-45

వర్జ్యం రా.9-13 ల 10-46

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధర్మరక్షణకై పాటుపడతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది.స్త్రీలకు శుభ యోగం. ఆలోచనలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** వ్యాపారులకు లాభాలుంటాయి. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. సంయమనం పాటించండి.

**కన్య:** వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. చిరు వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**తుల:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** ఆలోచనలు ఫలిస్తాయి. అన్ని రంగాల్లోని వారికి బాగుంటుంది.

**ధనుస్సు:** అనాథాశ్రమాలకు చేయూతనిస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**కుంభం:** కుటుంబ బాధ్యతలు అధికం. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**మీనం:** చిన్ననాటి మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# దుర్గమ్మ ఆలయంలో బాలాలయ స్థాపన



## రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు

## లిఫ్ట్ ఏర్పాటుకు ప్రతిపాదన

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో బాలాలయ స్థాపన కార్యక్రమాలు స్థానిక ఆచారం మేరకు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆలయంను రూ.3కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల అమలుకు సంబంధించి యుద్ధ ప్రాతిపదికపై పనులు చేపట్టనున్నారు. సెప్టెంబర్ 5న కుంభాభిషేకం నిర్వహించటానికి సుముహూర్తంగా నిర్ణయించారు. దాంతో బాలాలయ స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం సంప్రదాయం మేరకు ఆలయాన్ని చక్కగా ముస్తాబు చేసారు. పూల ముస్తాబులతో అలంకరించారు. మామిడి తోరణాలు అరటి చెట్లతో పండగ వాతావరణం కల్పించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఎసి మల్లికార్జున ప్రసాద్ హాజరు కాగా పూజా కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. అమ్మవారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసారు. అవాహన గావించటానికి హోమాలు నిర్వహించారు. బాలాలయ స్థాపనకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసారు. కలశాలను ఏర్పాటు చేసారు. హోమ గుండాలను ఏర్పాటు చేసారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి, కరుణాకర్ గురుకుల్, రాజవైదీశ్వరన్, గోవింద స్వామి, తులసీరామ్, తేజ,నీరంజన్ గురుకుల్స్ సంకల్పం గావించగా సంప్రదాయ బద్ధంగా హోమాలు నిర్వహించారు. ఆలయ అదికారులు మల్లికార్జున్ ప్రసాద్, లక్ష్మయ్య, హరి, దుర్గా ప్రసాద్, సుబ్బారెడ్డి,తేజ,రాఖీ, బలాగౌడ్, లేజ, రాజ తదితరులు పాల్గొన్నారు.

**రూ.3కోట్లతో అభివృద్ధి:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయం జీర్ణోద్ధారణకు సంబందించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఆలయం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి అనుబంధ ఆలయాలకు సంబంధించి జీర్ణోద్ధారణలు జరిపి కుంభాభిషేకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో అభివృద్ధిపరచి కుంభాభిషేకాలు నిర్వహించుటకు నిర్ణయించామని వివరించారు. ఈ నేపథ్యంలో సుమారు రూ.3కోట్లతో దుర్గమ్మ ఆలయాన్ని అభివృద్ధి పరచుటకు పనులు చేపట్టనున్నట్లు వివరించారు. దుర్గమ్మ ఆలయ రూపురేఖలు మారిపోతాయని ఛైర్మన్ వివరించారఉ. ఆలయ ముందు భాగాన 20 అడుగులు, వెనుక భాగాన 60 అడుగులు, ఉత్తరదక్షణాలుగా 40 అడుగుల చొప్పున వెడల్పు చేయనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. ప్రస్తుతం ఆలయం ముందు వచ్చే మహిళా భక్తులకు రేఖులు షెడ్డులు వున్నాయని, వాటిస్థానంలో మండపాలు నిర్మించుటకు ప్రణాళికలు రూపొందించినట్లు ఛైర్మన్‌శ్రీనివాసులు తెలిపారు.



# అలిపిరిలో మళ్లీ నిఘా వైఫల్యం!

## అన్యమత స్టిక్కర్‌తో తిరుమలకు కారు

**తిరుమల, ఆగస్టు 3, ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రహిందూ ధార్మికసంస్థ తిరుమలకు ఉన్న ప్రధాన ప్రవేశమార్గం అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద మరోసారి నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు వెల్లడైంది. సామాన్యభక్తులను అణువణువూ క్షుణ్ణంగా తనిఖీ చేసిపంపే విజిలెన్స్ సెక్యూరిటీ, ఎస్‌పిఎఫ్ సిబ్బంది తాజాగా బుధవారం ఉదయం తమిళనాడుకు చెందిన భక్తుల కారును తనిఖీ చేసినా కారువెనుకవైపు అన్యమతస్టిక్కర్‌ను గమనించలేదేమో? యధేచ్ఛగా తిరుమలకు అనుమతించేశారు. ఆ కారు కొండపైకి రావడంతో ఎస్‌ఎన్‌సి ప్రాంతంలో ఆపిన కారు వెనుకవైపు బాగంలో అన్యమత స్టిక్కర్ వుండటాన్ని స్థానికులు గమనించి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని కారుపై ఉన్న అన్యమతస్టిక్కర్‌ను తొలగించగా లోపల ఉన్న మరో స్టిక్కర్‌ను తొలగించేందుకు కారు యజమాని కోసం వేచి చూశారు.
చివరకు మధ్యాహ్నం డ్రైవర్‌రావడంతో ఆ స్టిక్కర్‌ను తొలగించారు. అయితే అలిపిరిలో తనిఖీ చేసిన భద్రత సిబ్బంది సరిగా గమనించకపోవడంతో ఈ కారు తిరుమలకు చేరుకోవడం విశేషం. టిటిడి అధికారులు ఇకనైనా మరి ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటారనేది చూడాల్సిందే.



# నారాయణగిరిలో 9న ఛత్రస్థాపనం

**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లో తిరుమలగిరులైప అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై శ్రీవారి పాదాలచెంత ఈనెల 9వతేదీ ఛత్రస్థాపనం జరగనుంది. శ్రీవేంకటేశ్వరస్వామి కలియుగంలో ఆవిర్భవించిన తొలిరోజుల్లో మొదటగా ఇక్కడ కాలుమోపినట్లు పురాణాల కథనం. ప్రతి ఏటా శ్రావణ శుద్ధ ద్వాదశిరోజు ఛత్రస్థాపనోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా 9వతేదీ శ్రీవారిపాదాలకు స్నపనతిరుమంజనం అభిషేకాదులు నిర్వహించి, అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్టిస్తారు.

# గవర్నర్‌కు రాష్ట్రపతి, సిఎం జన్మదిన శుభాకాంక్షలు

**విజయవాడ.ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు జన్మదినం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది మూర్ము ఫోన్లో శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు సిఎం జగన్మోహనరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం గవర్నర్ హరిచందన్ పుట్టిన రోజు. తన జన్మదిన కార్యక్రమాలను సాదా సీదాగా జరుపుకోవాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. శ్రీకనకదుర్గాలయానికి చెందిన వేదపండితులు గవర్నర్‌కు వేదాశీస్సులు అందించారు. ఈ నేపథ్యంలో ఫోన్లో గవర్నర్ బిశ్వభూషణ్‌కు ముఖ్యమంత్రి జగన్ జన్మదిన శుభాభివందనాలు తెలిపారు. దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని.ఆయన జీవితంలో సంతోషం నింపాలని జగన్ కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రాభ్యున్నతికి ఆయన అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ట్వీటరు వేదికగాను, సీఎంవో విడుదల చేసిన ప్రకటనల్లో జగన్ గవర్నర్ హరిచందన్‌ను ప్రశంసించారు. ఒక విశిష్ట వ్యక్తిత్వం, సమాజం పట్ల అత్యంత చైతన్యవంతంగా వ్యవహరించే గవర్నర్ బిశ్వభూషణ్ గొప్ప సాహిత్యవేత్తగా,మానవతావాది స్ఫూర్తి _దాయకులన్నారు.కేంద్రమంత్రి అమిత్‌షా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ అధినేతలు చంద్రబాబు, నారా లోకేష్‌లు,ఎంఎల్‌సీలు తలశిల రఘురామ్, లేళ్ళ అప్పిరెడ్డి, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీసీ సిసోడియా తదితరులు గవర్నర్ హరిచందన్‌కు



గవర్నర్ హరిచందన్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న ఎంఎల్‌సీలు తలశిల రఘురామ్,లేళ్ళ అప్పిరెడ్డి

# కెఏ పాల్‌పై తిరుపతిలో పోలీసుకేసు



**తిరుపతి, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాశాంతిపార్టీ అధ్యక్షుడు కెఏ పాల్‌పై తిరుపతి పోలీసు జిల్లా పశ్చిమ సబ్ డివిజన్ పరిదిలోని ఎంఆర్‌పల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎలాంటి అనుమతిలేకుండా తిరుపతిలోని పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆవరణలోనికి వెళ్లడం, ఐదు కార్లతో ఏడుమంది బౌన్సర్లతో విశ్వవిద్యాలయంలోనికి ప్రజాశాంతిపార్టీ అధ్యక్షుడు కెఏ పాల్ మంగళవారం రాత్రి వెళ్లి ఇష్టానుసారం వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. అంతేగాక అక్కడ విద్యార్థినులు కొందరు కాబోయే సిఎం పాల్ అంటూ వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు మరింత చర్చకు దారితీస్తోంది. ఈ నేపద్యంలో అనుమతి లేకుండా పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలోనికి వెళ్లడంపై విశ్వవిద్యాలయం అధికారుల ఫిర్యాదుతో ఎంఆర్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైమ్ నంబర్ 316/22గా, ఐపిసి 353, 448,506 సెక్షన్‌ల క్రింద కేసును నమోదుచేసి 41 సిఆర్‌పిసి క్రింద నోటీసు ఇచ్చి పాల్‌ను పంపినట్లు పశ్చిమ విభాగం డిఎస్‌పి నరసప్ప తెలిపారు. విశ్వవిద్యాలయంలో హాల్‌చల్ చేయడం, అనుమతి లేకుండా మహిళ విశ్వవిద్యాలయంలోనికి ప్రవేశించి, ప్రశ్నించినవారిపై వాగ్వాదానికి దిగడం మరింత వివాదాలకు దారితీసింది. ప్రశ్నించిన పోలీసులపై కూడా పాల్ దురుసుగా వ్యవహరించారనేది ఆరోపణ.

# పోలవరం సందర్శించిన సిపిఐ రామకృష్ణ



**పోలవరం ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు అన్ని ఏకతాటిగా ముందుకు వచ్చి పోలవరం ప్రాజెక్ట నిర్మాణ విషయంలో కేంద్రంపై వత్తిడి తీసుకుని రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. బుధవారం పోలవరం ప్రాజెక్టులోని కాపర్ డ్యాం స్పిల్‌వే స్పిల్ చానెల్,ఎగువ,దిగువ కాపర్ డ్యాం డయాఫ్రం వాల్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు లక్షల త్యాగాల ఫలితంగా ఇక్కడ ప్రాజెక్ట నిర్మాణం జరుగుతుందన్నారు. నిర్వాసితుల ఇళ్లు, పొలాలు, ఊళ్లు కోల్పోతున్నారని, అంతటి త్యాగం చేసిన నిర్వాసితులను వరదలలో ముంచేశారని చెప్పారు.21 రోజుల పాటు కరెంటు లేక నిర్వాసితులు నానా ఇబ్బందులు పడ్డారని, నిర్వాసిత భాదితుల పిల్లలకు సరిగా పాల ప్యాకెట్ కూడా సరఫరా చేయలేకపోయారని, ప్రక్కనే ఉన్న తెలంగాణా ప్రభుత్వం వరద బాదితులకు కుటుంబానికి పదివేల రూపాయలు ఇచ్చిందన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం రెండు వేల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు.
పోలవరం ప్రాజెక్ట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోభివృద్ధికి వర ప్రసాదమని లక్షలాది ఎకరాలకు సాగునీరు, వేలాది గ్రామాలకు త్రాగునీరు, 960 మెగావాట్ల జల విద్యుత్ ఈ ప్రాజెక్ట ద్వారా అందుబాటులోకి వస్తాయని అన్నారు. రాయలసీమ, కృష్ణా డెల్టాలకు సమృద్ధిగా నీరు అందించగల సత్తా పోలవరం ప్రాజెక్టుకు ఉందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2021 జూన్ నాటికి ప్రాజెక్టను పూర్తి చేసి నీళ్ళు ఇస్తామని వాగ్దానం చేశారని,కానీ ఇప్పటి వరకు ప్రాజెక్టులో మెయిన్ డ్యాం (ఈ సి ఆర్ ఎఫ్) నిర్మాణం ప్రారంభం కాలేదని రామకృష్ణ అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ ప్రజెక్టును జతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది కాబట్టి ఈ ప్రాజెక్ట నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని వేగతంగా నిధులు ఇవ్వాలని రామకృష్ణ అన్నారు.రాష్ట్రం ఖర్చు పెట్టిన 2700 కోట్లు రూపాయలు ఇప్పటి వరుకూ కేంద్రం ఇవ్వలేదు,ఇంకా 30 వేల కోట్ల రూపాయలు ఇస్తే కానీ పోలవరం సమస్య పరిష్కారం కాదన్నారు.గిరిజన సంఘూలు కలుపుకుని కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడానికి పెద్ద ఎత్తున పనిచేస్తామని చెప్పారు.సిపిఐ ఆల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్షుడు రావుల వెంకయ్య, అక్కినేని వనజ, తాటిపాక మధు,ముప్పాళ్ల సుబ్బారావు, బండి వెంకటేశ్వరరావు ఉన్నారు.

# వైఎస్సార్సీ నాయకులు మానసిక రోగులుగా మారుతున్నారు: ఉమేష్ రావు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ నాయకులు మానసిక రోగులుగా మారి ఒక్కొక్క రోజు ఒక్కొక్క విధంగా మాట్లాడుతున్నారని రాష్ట్ర తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసివెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి వారి సొంతూరు పులివెందుల కాదని విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, నటరత్న, పద్మశ్రీ తదితర పలు బిరుదులును అలంకరించుకుని ప్రజలకు మంచిచేయాలన్న తలంపుతో యుగపురుషుడుస్వర్గీయ యన్టీఆర్ పూర్వీకులైన నందమూరి వారి సొంతూరు పులివెందుల కాదనే విషయాన్ని వైఎస్సార్సీకు చెందిన కొందరు మానసిక రోగులు తెలుసుకుంటే మంచిదన్నారు. సొంతమనుషులను మోసం చేయడం, ఎదురు తిరిగితే అంతమొందించి పైశాచిక ఆనందం పొందడానికి నందమూరి కుటుంబం పులివెందులలో పుట్టిపెరగలేదనే విషయం వైఎస్సార్సీ నాయకులు ముందు తెలుసుకుని మాట్లాడాలన్నారు. అనైతిక దాడులతో ప్రత్యర్థులపై అసత్య ప్రచారం చేయడంలో వైఎస్సార్సీ నాయకులైన విజయసాయిరెడ్డికి, గుర్రంపాటిదేవేందర్‌రెడ్డికి ప్రపంచంలో మరొకరు సాటిరారని ఉమేష్‌రావు ఎద్దేవాచేశారు. సొంతబాబాయ్ మృతిపైనే వివిధ రకాల నాటకాలు ఆడించిన ఘనాపాటి జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో గల కార్యకర్తల నుంచి మంచి ప్రవర్తన ఆశించడం మన ఆత్యాశ అవుతుందన్నారు. జగన్‌వ్యక్తిత్వం నందమూరి మరియు నారా వారి కుటుంబంలో ఎవ్వరికీ లేదని ఉమేష్ తెలిపారు. కార్యక్రమంలో భీమాల భాస్కర్, వాణిజ్యవిభాగం తిరుపతి పార్లమెంటు కమిటీ కార్యదర్శి బాలసుబ్రమణ్యం, యస్సీ విభాగంగ నాయకుడు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణికి పితృవియోగం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి తండ్రి నారాయణ మూర్తి బుధవారం సాయంత్రం గుండె పోటుతో స్వగ్రామం దొరమామిడిగ్రామంలో మృతి చెందారు. తొలుత గుండె నొప్పి రావడంతో జంగారెడ్డిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద వైఎస్సార్సీ నాయకులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి, కౌన్సిలర్లు చిటికెల అచ్యుతరామయ్య, లోకారపు వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న, నాయకులు కంచర్ల విష్ణు, దిర్శిపాము రాజేష్ తదితరులు పూల మాలవేసి నివాళులర్పించారు. గురువారం స్వగ్రామం దొరమామిడిలో అంత్యక్రియలు జరుగుతాయని బంధువులు తెలిపారు. కాగా, గతంలో ఈయన ఇదే మండలంలో ఉపాధ్యాయునిగా పని చేసి పదవీ విరమణ పొందారు. నారాయణమూర్తి మృతికి పలువురు సంతాపం ప్రకటించారు.

# రెవిన్యూశాఖలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

## సంఘ నాయకులు బొప్పరాజు, చేబ్రోలు కృష్ణమూర్తి

**సచివాలయం. ఆగస్టు 3, ప్రభాతవార్త:** రెవిన్యూశాఖలో విఆర్‌ఏ నుండి డిప్యూటీ కలెక్టర్లు వరకు ఉన్న అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని మంగళగిరిలో ఉన్న సీసీఎల్‌ఏ చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీని రెవిన్యూ సంఘాల నాయకులు బొప్పరాజు, చేబ్రోలు కృష్ణమూర్తిలతో పాటు రెవిన్యూ శాఖలో ఉన్న ప్రధాన సంఘాలైన ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోషియేషన్, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ కలెక్టర్ల సంఘం, ఏపీ గ్రామ రెవిన్యూ (విఆర్‌ఓ) అధికారుల మూడు సంఘాలు, ఏపీ గ్రామ రెవిన్యూ (విఆర్‌ఏ) సహాయకులు సంఘాల పక్షాన రెవిన్యూ సంఘ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ రెవిన్యూ సహాయకులకు అనాదిగా మంజూరగుచున్న డీఏ ను 2018 వ సంవత్సరంలో ఆర్థిక శాఖ రద్దు పరిచినందున, సదరు డీఏను తిరిగి జూలై 2018 నుండి పునరుద్ధరించాలని కోరారు. గ్రామ రెవిన్యూ సహాయకులకు కరోనా సమయంలో నిలుపుదల చేసిన 10 శాతం జీతభత్యములు తిరిగిచెల్లించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయములలో విధులు నిర్వహిస్తున్న 3474 మంది గ్రేడ్-2 గ్రామ రెవిన్యూ అధికారుల యొక్క ప్రొబేషన్ డిక్లరేషన్ కొరకు సర్వే శిక్షణ పూర్తి చేయవలెనన్న నిబంధనను సడలింపు చేసి తక్షణమే వారందరి ప్రొబేషన్ డిక్లేర్ చేసి వారికి కూడా గ్రేడ్-1 స్కేల్ వర్తింపజేయాలని కోరారు. గ్రామ రెవిన్యూ అధికారులకు కూడా డీడీఓగా (డ్రాయింగ్ అధికారిగా) తహసీల్దార్‌ను నియమించాలని కోరారు. సర్వే శిక్షణకు సంబంధించి రెవిన్యూ సబార్డినేట్లకు నిర్వహిస్తున్న పరీక్షలలో 60 శాతం ఉత్తీర్ణతను తక్షణమే రద్దు చేసి గతంలో మాదిరిగా మరియు ఏపీపీఎస్‌సీ వారి నిబంధనలప్రకారం ఉత్తీర్ణతను 40 శాతంగా కొనసాగించాలన్నారు. వార్డు సచివాలయములలో (అర్బన్ ప్రాంతాలలో) విధులు నిర్వహిస్తున్న గ్రేడ్-2 గ్రామ రెవిన్యూ అధికారులకు రీ సర్వే నిమిత్తము డిప్యూటేషన్ వేసిన యెడల వారికి సదరు గ్రామం నుండే బయోమెట్రిక్ అటెండన్స్ ఇచ్చే వెసులుబాటు కల్పించాలని కోరారు. డైరెక్టు రిక్రూట్మెంట్ ద్వారా నియామకమైన గ్రేడ్-1 గ్రామ రెవిన్యూ అధికారికి సినియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిలో సెపరేట్ కోట కల్పించాలన్నారు.స్పందిస్తూ, రెవిన్యూ శాఖ పట్ల ప్రజల్లో గౌరవ భావం పెరిగేటట్లు అందరు కృషి చేయటంతో పాటు భూ సంబంధసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. ఉద్యోగ సంఘ నాయకులు బొప్పరాజు, చేబ్రోలు కృష్ణమూర్తి, ఈర్ల శ్రీరామమూర్తి సంఘ కోశాధికారి గిరి కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేష్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వర నాయుడు, ఉపాధ్యక్షులు సంఘం అధ్యక్షులు కోనా ఆంజనేయ కుమాం పాల్గొన్నారు.

# ఆస్పత్రుల అభివృద్ధికి రూ.100కోట్ల వరకు ఋణాలు

## యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఛీఫ్ జనరల్ మేనేజర్ బ్రహ్మానందరెడ్డి

**విజయవాడ, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రీజియన్ పరిధిలోని ఆసుపత్రులను అభివృద్ధి చేసుకొనుటకు రూ.100కోట్ల మేర ఋణాలు అందిస్తామని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఛీఫ్ జనరల్ మేనేజర్ బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం విజయవాడలో ఒక హోటల్‌లో డాక్టర్స్ మీట్‌లో ఆయన ప్రసంగిస్తూ డాక్టర్లకు వారి వారి అవసరాల మేర ఆసుపత్రులకు అతి తక్కువ వడ్డీతో రూ.100 కోట్ల వరకు ఋణాలు అందిస్తామని, సద్వినియోగపరచుకొనవలసినదిగా ఆయన కోరారు. విజయవాడ రీజినల్ హెడ్ డిజిఎం ఎన్.శ్రీనివాస రావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రేమకోసం వేధింపులు

# తిరస్కరించిన యువతిపై హత్యాయత్నం

**కళ్యాణదుర్గం, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ప్రేమించాలని, పెళ్లి చేసుకోవాలని వేధింపులకు గురి చేయడంతో, తనకు అన్న వరుస అవుతాయని పెళ్లి చేసుకో వడం భావ్యం కాదని తిరస్కరిస్తే, ప్రేమోన్మాదంతో కన్నుమిన్నుకానకుండా కారుతో ఢీ కొట్టి హత్య చేసేందుకు యత్నించడంతో తీవ్రంగా గాయపడి చావుబతుకుల మద్య అసుపత్రిలో చికిత్సలు పొందుతున్న సంఘటన కళ్యాణ దుర్గం ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం అమ్మవారిపేట గ్రామానికి చెందిన మహిళా ఉద్యోగికి ఇంటర్ చదువుతున్న కూతురుంది. అ అమ్మాయిని భాస్కర్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో వేదిస్తూ పెళ్లి చేసుకోవాలని వత్తిడి తెచ్చేవాడని తెలిపారు. ఇటీవలే ఆమె కళ్యాణదుర్గంకు బదలీ కావడంతో కూతురుతో కలసి పట్టణంలోని గుండ్లప్పదొడ్డి వీధిలో నివాసం ఉంటోంది. బుక్కరాయ సముద్రం అమ్మవారిపేటకు చెందిన భాస్కర్ కళ్యాణదుర్గం వచ్చి కంబదూరు రోడ్డులోని బోయలపల్లి వద్ద ఆ అమ్మాయిని కలుసుకుని, తనను పెళ్లి చేసుకో వాలని లేకపోతే చంపేస్తానని బెదిరించాడన్నారు. అయితే తనకు అన్నవరుస అవుతావని, పెళ్లి చేసుకోవడం భావ్యం కాదని తిరస్కరించింది. దీంతో కోపోద్రేకుడైన ప్రేమోన్మాది భాస్కర్ స్కూటీపై కళ్యాణదుర్గం బయలుదేరిన ఆ అమ్మాయిని వెనుక నుండి కారుతో ఢీ కొట్టి హత్య చేసేందుకు యత్నించాడు. కారు వేగంగా వెనుకవైపు నుండి ఢీ కొట్టడంతో స్కూటీపై వెళుతున్న యువతి తీవ్ర గాయాలతో కిందపడిపోయింది. ఈ సంఘటనను గమనించిన బోయలపల్లి గ్రామస్థులు గాయపడిన అమ్మాయిని అంబులెన్సులో కఅనంతరం మెరుగైన చికిత్సల కోసం అనంతపురం అసుపత్రికి పంపారు.

రిఖ.నెం.186/2022/టి2/తేది.21.07.2022

కలెక్టర్ వారి కార్యాలయం, విజయనగరం

ఫారం( నమూనా) నెం 6(ఎ)

2013 వ సంవత్సర 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయమైన నష్టపరిహారం పొందుహక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూలు 25, సబ్ రూలు(1) ననుసరించి

రూఢీ ప్రకటన

విజయనగరం జిల్లా, డెంకాడ మండలంనకు సంబంధించిన అమకాం గ్రామంలో ఈ దిగువ సుదహరించిన షెడ్యూల్ దాఖలా భూములను ప్రజా ప్రయోజనముకై అనగా తారక రామ తీర్థ సాగర రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రధాన కుడి కాలువకు సంబంధించిన నిర్మాణం కి.మీ.14.000 నుండి కి.మీ.15.000 వరకు నిర్మాణం కొరకు భూమి కావలెనని జిల్లా కలెక్టర్, విజయనగరం వారు భావించినందున, 2013వ సంవత్సరము 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబందిత వ్యక్తులనుండి వచ్చిన అభ్యంతరంలపై విచారణ జరిపిన పిమ్మట విజయనగరం జిల్లా కలెక్టరు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్ దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017/-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

విజయనగరం జిల్లా కలెక్టరు వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ సుదహరించిన షెడ్యూల్ దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముకై అనగా తారక రామ తీర్థ సాగర రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రధాన కుడి కాలువకు సంబంధించిన నిర్మాణం కి.మీ.14.000 నుండి కి.మీ.15.000 వరకు నిర్మాణం కొరకు భూమి అవసరమైనదని ఇందు మూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

మండలం: డెంకాడ | గ్రామం: అమకాం (సంబంధించిన కి.మీ.26.675 ప్రధాన కుడి కాలువకు నిర్మాణం కి.మీ.14.000 నుండి కి.మీ.15.000 వరకు నిర్మాణం)

| వ.సం | సర్వే నెంబరు | మొత్తం విస్తీర్ణం ఎ.సెం | భూసేకరణ కొరకు ఎ.సెం | [illegible] | భూ స్వభావం | పేరు మరియు చిరునామా | పట్టాదారు/ అనుభవదారు | సరిహద్దులు ఉత్తర | దక్షిణ | తూర్పు | పడమర | చెట్లు మరియు కట్టడములు వివరములు ఉన్నచో |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | | | | (10) |
| 1 | 53-4బి | 0.16 | 0.09 | 435.60 | [illegible] | అడ్డూరి అప్పారావు తండ్రి రామస్వామి [illegible] | పట్టాదారు అనుభవదారు | సర్వే నెం. 54 | 53-5బి | 53-22 | 53-4ఎ | |
| 2 | 53-5బి | 0.16 | 0.12 | 580.80 | [illegible] | అడ్డూరి బీమునాయుడు తండ్రి సూర్యనారాయణ [illegible] (లేఅవుట్) | పట్టాదారు అనుభవదారు | 53-4బి | 53-6బి | 53-22 | 53-5ఎ | టేకు మొక్కలు-8, సిలగిరి తోట |
| 3 | 53-6బి | 0.16 | 0.15 | 726.00 | [illegible] | అడ్డూరి కృష్ణమ్మ తండ్రి పోలయ్య [illegible] (లేఅవుట్) | పట్టాదారు అనుభవదారు | 53-5బి | 53-21 | 53-22 | 53-6ఎ,7బి | టేకు మొక్కలు-20 |
| 4 | 53-7బి | 0.23 | 0.01 | 48.40 | [illegible] | రాంపల్లి సూరి తండ్రి పోలయ్య [illegible] (లేఅవుట్) | పట్టాదారు అనుభవదారు | 53-6ఎ | 53-20బి | 53-21 | 53-7ఎ | |
| 5 | 53-17ఎ | 0.30 | 0.26 | 1,258.40 | [illegible] | దుర్గాసి సూరిబాబు తండ్రి అప్పలస్వామి [illegible] (లే అవుట్) | పట్టాదారు అనుభవదారు | 53-2 | 53-16ఎ | 53-23ఎ, 25ఎ | 53-18, 19బి | |
| 6 | 53-18 | 0.15 | 0.15 | 726.00 | [illegible] | దుర్గాసి సోములు తండ్రి సోములు [illegible] (లే అవుట్) | పట్టాదారు అనుభవదారు | 53-19బి | 53-15, 16ఎ | 53-17ఎ | 53-11బి, 12బి | కాంపౌండ్ గోడ |
| 7 | 53-19బి | 0.16 | 0.14 | 677.60 | [illegible] | రాంపల్లి అప్పలనాయుడు తండ్రి పర్రి [illegible] (లే అవుట్) | పట్టాదారు అనుభవదారు | 53-20బి | 53-18 | 53-17ఎ | 53-19ఎ, 11బి | కాంపౌండ్ గోడ |
| 8 | 53-20బి | 0.11 | 0.04 | 193.60 | [illegible] | దుర్గాసి నర్సింహులు తండ్రి శ్రీరాములు [illegible] (లే అవుట్) | పట్టాదారు అనుభవదారు | 53-7బి | 53-19బి | 53-21 | 53-20ఎ | |
| 9 | 53-21 | 0.25 | 0.25 | 1,210.00 | [illegible] | దుర్గాసి అప్పలనర్సయ్య తండ్రి అప్పలస్వామి [illegible] (లే అవుట్) | పట్టాదారు అనుభవదారు | 53-6బి | 53-21 | 53-22 | 53-6ఎ, 7బి | |
| 10 | 53-23ఎ | 0.33 | 0.03 | 145.20 | [illegible] | రాంపల్లి శ్రీరాములు తండ్రి పర్రి [illegible] (లే అవుట్) | పట్టాదారు అనుభవదారు | 53-22 | 53-23బి | 53-23బి | 53-21,17ఎ | |
| 11 | 53-25ఎ | 0.24 | 0.01 | 48.40 | [illegible] | దుర్గాసి రాములు తండ్రి అప్పలనరసయ్య [illegible] (లే అవుట్) | పట్టాదారు అనుభవదారు | 53-17ఎ | 53-25బి | 53-25బి | 53-17ఎ | |
| | Total | | 1.25 | 6050.00 | | | | | | | | |

ఈ భూముల ప్లాను, శ్రీ ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్, యూనిట్-2, విజయనగరం వారి కార్యాలయములో ఉంచడమైనది దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును. ఆర్ ఎ ఆర్ ఆర్ చట్టము, 2013 సెక్షన్ 16 నుండి 18 ప్రకారము జరిపిన విచారణలో సెక్షన్ 3(c)(ii) క్రింద నిర్వాసిత లేదా నష్టపోయిన కుటుంబములు ఏమియును లేవు.

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటె అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- శ్రీమతి.ఎ.సూర్య కుమారి, ఐ.ఎ.ఎస్.,
జిల్లా కలెక్టరు, విజయనగరం.

వార్త

తమ నాయకులు తీసుకున్న ప్రతి నిర్ణయాన్నీ పొగిడేవారు మూర్ఖులు.

-ఒవిడ్

# చేజారుతున్న శాంతిభద్రతలు!


రాష్ట్రంకానీ, దేశం కానీ పురోగాభివృద్ధివైపు పయనించాలంటే సంక్షేమం, నిర్మాణాత్మక పథకాలు, ప్రాజెక్టులు ఎంత ముఖ్యమో శాంతిభద్రతలు కూడా అంతకంటే ఎక్కువ ముఖ్యం. ప్రజాసంక్షేమ కార్యక్రమాల కోసం వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా శాంతిభద్రతలను పరిరక్షించకపోతే అవి ఆశించిన ఫలితాలు ఇవ్వవు. శాంతిభద్రతలు క్షీణించిన నాడు అరాచకం ప్రబలి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు, ప్రజావుపయోగ కార్యక్రమాలు నిరుపయోగం అవుతాయి. లక్ష్యాన్ని చేరుకోలేవు. అందుకే గతంలో పాలకులు సంక్షేమ కార్యక్రమాలకు ఎంతటి ప్రాధాన్యత ఇచ్చేవారో శాంతిభద్రతల విషయంలో కూడా ఏమాత్రం తక్కువ చేసేవారు కాదు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కానీ, విడిపోయిన రెండు తెలుగు రాష్ట్రాలకు కానీ హోంమంత్రులుగా ఎవరిని నియమించినా శాంతిభద్రతల పోర్టుపోలియో మాత్రం ఏదోఒక్కసారి తప్ప నేటివరకు ముఖ్యమంత్రి గుప్పెట నుండి బయటకు రాలేదని చెప్పొచ్చు. ఎంతటి సమర్థవంతులైన నేతలు హోంమంత్రులుగా ఉన్నా శాంతిభద్రతలు మాత్రం ముఖ్యమంత్రి వద్దనే ఉన్నాయి. శాంతిభద్రతలు అనేవి అంత కీలకం. ఇతర ఎంతో ప్రాముఖ్యం ఉన్న శాఖలతో సహా ఉపముఖ్యమంత్రిత్వం కట్టబెట్టిన ముఖ్య మంత్రులు శాంతిభద్రతల విభాగాన్ని మాత్రం ఏ పరిస్థితుల్లోనూ ఇతరులకు కేటాయించడానికి అంగీకరించకపోయేవారు. పాలకులు ఎంతటి జాగ్రత్తలు తీసుకున్నామని చెప్తున్నా అధికారుల మీద అధికారులను నియమిస్తున్నా నేరగాళ్లను ఉక్కుపాదంతో అణచివేస్తామని బీరాలు పలుకుతున్నా నేరం చేసినవారు చట్టం నుంచి ఏ పరిస్థితుల్లో తప్పించుకోలేరని హెచ్చరికలు చేస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తున్నదేమోననిపిస్తున్నది. ఇది ఇప్పటికిప్పుడు దాపురించిందని చెప్పడం లేదు. రానురాను దిగజారిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు ఒకటేమిటి ఎలాంటి నేరాలు చేయడానికి కూడా కొందరు వెనుకాడడం లేదు. చట్టం, ఆ చట్టాన్ని కాపాడే అధికారులన్నా, ప్రభుత్వాలన్నా భయభక్తులు సన్నగిల్లుతున్నాయేమోననిపిస్తున్నది. సోమవారం ఉమ్మడి వరంగల్‌జిల్లాకు చెందిన న్యాయవాది మల్లారెడ్డిని దారి కాచి అత్యంత పాశవికంగా కత్తులతో పొడిచి చంపారు. భూసమస్యపై ములుగు కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి తిరిగి సాయంత్రం ఆరుగంటల సమయంలో హన్మ కొండకు వెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు ములుగు మండలం పండికుంట బస్టేజ్ వద్ద ఆయన కారును ఢీకొట్టి కారులో నుంచి బయటకు లాగి సమీపంలోని పొదల్లోకి తీసుకువెళ్లి కత్తులతో పొడిచి హత్య చేశారు. ఇక హైదరాబాద్ శివారులో భూమికి సంబంధించిన వివాదంలో రెండు గ్రూపుల మధ్య జరిగిన కాల్పుల్లో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించగా మరోకరికి తీవ్ర గాయాలయ్యాయి. మాదాపూర్ సమీపంలో పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో సోమవారం తెల్లవారు జామున జరిగిన తుపాకి కాల్పులు కలకలంసృష్టించాయి. ఇక మంగళవారం తెల్లవారు జామున ఆర్మూర్ శాసన సభ్యుడు జీవన్‌రెడ్డిని హత్య చేసేందుకు గ్రామసర్పంచ్ భర్త ప్రయత్నం చేస్తూ ఆయన భద్రతాసిబ్బందికి దొరికిపోయాడనేది పోలీసుల కథనం. ఏకంగా రెండు పిస్టళ్లు, కత్తితో ఆయన జీవన్‌రెడ్డి నివసిస్తున్న ఇంట్లోకి ప్రవేశించడమేకాదు మూడోఅంతస్తులోకి వెళ్లి బెడ్‌రూమ్ తలుపులు తెరిచి పిస్టల్ చూపి భయపట్టే ప్రయత్నంలో ఉండగా సిబ్బంది నిందితున్ని పట్టుకున్నట్లు పోలీసు వర్గాలు చెప్తున్నాయి. అంతకు ముందురోజు కారులో వెళుతున్న ఎంపి కుమారుడ్ని అడ్డగించి కారు ఆపి అందులోకి ఎక్కి బెదరించి 75 వేలరూపాయలు ఏకంగా ఆన్‌లైన్‌లో తమ అకౌంట్‌లో వేసుకొన్న సంఘటనకు సంబంధించి పోలీసులు కేసునమోదు చేయడమే కాదు నిందితులను పట్టుకొన్నారు. ఆ ఇక అత్యాచారాలు, కిడ్నాప్‌లకు, అదృశ్యాలకు అంతే లేకుండాపోతున్నది. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా శాంతిభద్రతల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుంది. యేటా వేలసంఖ్యలో అదృశ్యమైపోతున్నారు. ఇలా అదృశ్యమైన మిస్టరీ కేసుల్లో ఆ కుటుంబాలు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. బతికి ఉన్నారో లేదో తెలియదు. ఉంటే వస్తారన్న ఆశతో ఎదురుచూపులు. కనపడ్డ బాబాలకు, దేవుళ్లకు మొక్కుబడులు చెల్లించుకుంటూ డబ్బులు ఖర్చు చేసుకుంటూ కాలికి బలపం కట్టుకొని ఇక్కడా, అక్కడా అని కాదు అనుమానం ఉన్న అన్ని ప్రాంతాల్లో తమ వారికోసం గాలిస్తున్న కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయి. పెద్దల సంగతి దేవుడెరుగు. పసిపిల్లల అదృశ్యమైన కేసుల్లో కూడా అంతగా పురోగతి సాధించలేకపోతున్నారు. భారత్‌లో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒకచిన్నారి తప్పిపోతున్నట్లు అంచనా. 2015-19 మధ్య బాలల అదృశ్యం సంఘటనలు అరవై శాతానికి పెరిగాయి. దేశ వ్యాప్తంగా యేటా సగటున అరవైవేల మందికిపైగా చిన్నారులు తప్పిపోతుంటే యాభై శాతానికి సంబంధించి ఆచూకీ కనుక్కోలేని పరిస్థితి. అదృశ్యమవుతున్న వారిలో డెబ్బైశాతం బాలికలే ఉంటున్నారు. పంజాబ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు అధికశాతం చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. ఈ వ్యవస్థలో రానురాను పెరిగిపోతున్న అవినీతి, అసమర్థతతోపాటు రాజకీయజోక్యం కూడా ఒక కారణం అవుతున్నది. నేరాలకు పాల్పడితే ఎంతటివారైనా తప్పించుకోలేరనే పరిస్థితులు కల్పించాలి. అటు డబ్బు కానీ, ఇటు పలుకుబడి కానీ తమను రక్షించలేవని భయం కలిగిన నాడు ఈ నేరాలు తగ్గుముఖం పడతాయి.

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.



వి.జాన్సన్

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్.లాంగ్‌ఫెలో

# సంబరాలు సరే.. అన్నదాతల హామీల సంగతేమిటి?

*వ్యవసాయ గణాంక కార్యాలయం 2012-13, 2018-19 మధ్య రైతులు ఆదాయం గురించి నివేదిక వెల్లడించింది. 2012-13 నెలసరి వ్యవసాయ కుటుంబాల ఆదాయం 6426 కాగా 2018-19లో 10,218 రూపాయలుగా నివేదిక పేర్కొన్నారు. పంటలపై వచ్చే నెలసరి ఆదాయంకన్నా కూలికి వచ్చే నెలసరి ఆదాయం ఎక్కువగా ఉందని కూడా నివేదిక చెప్పింది. దేశంలో 52.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పులో ఉన్నాయని ఒక్కో కుటుంబానికి 74,121 అప్పు ఉందని నివేదిక పేర్కొంది. సర్వే నివేదిక వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసు కోనప్పటికీ కొన్ని నిజాలను బహిర్గతపరిచింది. రైతులు పొందుతున్న ఆదాయం కంటే అప్పుల భారమే ఎక్కువగా పెరుగుతున్న దని ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి.*



గౌని ఐలయ్య

భారతదేశం 75సంవత్సరాల స్వాతంత్ర్య మహోత్సవ సంబరాలు జరుపుకునే నాటికి దేశంలోని ప్రతిరైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, అందుకు తగిన చర్యలు తీసుకుంటామని దేశ ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా 2016 ఫిబ్రవరిలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోనూ, ఆ తర్వాత వివిధ సందర్భాల్లోనూ రైతుల ఆదాయరెట్టింపు హామీని మరింత గట్టిగా పునరుద్ఘాటించారు. 2015లో కేంద్ర వ్యవసాయశాఖ అదనపు కార్యదర్శి నేతృత్వంలో రైతుల ఆదాయ రెట్టింపు కమిటీని ఏర్పాటు చేశారు. అమలు కోసం ఏడు అంచ నాల కార్యాచరణ వ్యూహాన్ని కూడా ప్రకటించారు. ఇప్పుడు అమృతోత్సవాల సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' 75 సంవత్సరాల సంబరాలు కనీవినీ ఎరుగుని రీతిలో జరపడానికి జాతీయస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. 75వారాల పాటు దేశవ్యాప్తంగా 75కార్యక్రమాలకు ప్రణాళిక సిద్ధంచేశారు. గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమంనుండి ప్రధాని జెండా ఊపి అమృతోత్సవ కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ ఉత్సవాలు 2023 ఆగస్టు 15వరకు జరుగుతాయి. ఈ75 సంవత్సరాల స్వాతంత్ర్య మహోత్సవ సంబరాల సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన అన్నదాతల ఆదాయం పెరుగుదల హామీ గురించి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. రైతుల ఆదాయం రెట్టింపు అమలుపై దేశంలో చర్చజరుగుతున్న సందర్భంగాప్రధాని ఆయన అనుచరబృందం చిత్రగుప్తుడి లెక్కలు చెబుతూ తమ హామీ అమలు జరిగినట్లేనని దబాయిస్తున్నారు. అసలు దేశంలో రైతాంగం పరిస్థితిఎలా ఉంది? గతం కంటే పురోగతి సాధించిందా లేక తిరోగమనంలోకి వెళ్లిందా అనేది పరిశీలించాలి. అశోక్ దళ్వాయి ఆధ్వర్యంలోని డిఎఫ్ఐ కమిటీ ఒక్కోరాష్ట్రంలో రైతుల ఆదాయం 2022-23 నాటికి ఎంత పెరగాలో గణాంకాలతో సహా వివరించింది. 2015-16లో రైతుల నెలవారీ సగటు ఆదాయం 8059 ఉన్నట్లు కేంద్రం తెలిపింది. 2015-19లో కేంద్రం జరిపిన అధ్యయనం ప్రకారం రైతుల నెలవారీ సగటు ఆదాయం 10,218 మాత్రమే ఉంది. ఇప్పటివరకు నమోదవుతున్న వృద్ధిరేటులో లెక్కించినా అమృతోత్సవాలు ముగిసే నాటికి రైతు సగటు ఆదాయం 12,955 దాటదు. ద్రవ్యోల్బణం పెరుగుతున్న ధరల ప్రకారం 24వేల నెలసరిఆదాయం వస్తేనే రైతుల ఆదాయం రెండింతలైనట్లు లెక్క. తెలంగాణలో 2015-16లో రైతుల సగటు వార్షికాదాయం రూ.86,291గా ఉంది. ఇందులో పంట సాగుపై వచ్చింది 63,492 కాగా మిగతాది ఇతర పనుల వల్ల సంపాదించింది. ప్రస్తుత ధరల ప్రకారం 2022-23 కల్లా 2,01,431 రూపాయలకు పెరిగితే రైతుల ఆదాయం రెట్టింపు అయినట్లు అవుతుందని కమిటీ తెలిపింది. 2016 నుండి ఏడాదికి 14శాతం చొప్పున పెరిగితేనే రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. కానీ ఇదిఏనాడు 3.3శాతానికి మించలేదు. బిజెపి ఎంపి నేతృత్వంలోని స్థాయీసంఘం ఇటీవల బడ్జెట్ సమావేశాలకు ముందు పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో రైతుల ఆదాయ స్థితిగతులను తెలియచేసింది. రెండింతల ఆదాయం హామీ వైఫల్యాన్ని వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం ఆ నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టలేదు. రైతుల ఆదాయంపెరగలేదు సరికదా వారు మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోయారు. రైతుల ఆత్మహత్యలు ఏడాదికేడాదికి పెరుగుతూనే ఉన్నాయి. 1995 నుంచి ఇప్పటి వరకు మూడు లక్షలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పార్లమెంటులోనే ప్రభుత్వం ప్రకటించింది. గతసంవత్సరంలోనే



12600 మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకొనేవేళ దేశంలోని రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ద్రవ్యోల్బణం పెరిగిన విధంగా రైతుల ఆదాయం పెరగలేదని డిఎఫ్ఐ కమిటీ నివేదిక ఇచ్చింది. ప్రధాని అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిదిసార్లు పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ముఖ్యంగా 2016 ఫిబ్రవరిలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతుల ఆదాయ రెట్టింపు గురించి గట్టిగా హామీఇచ్చిన తర్వాత ఆరు బడ్జెట్లు పూర్తయ్యాయి. ఈ బడ్జెట్లలో రైతుల ఆదాయ రెట్టింపునకు సంబంధించిన ఊసే లేదు. రైతులకు ఎంఎస్పీ అందించడానికి ఉపయోగపడే పిఎం ఆశా, ధరల స్థిరీకరణ లాంటి పథకాలకు బడ్జెట్లో కోతలు విధిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులలో ప్రపంచంలో చైనా తర్వాత రెండవస్థానం మనదేశానిదే. దేశంలో సగం మందికి పైగా ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం మందికి వ్యవసాయరంగమే జీవనాధారం. అలాంటి వారి జీవన పరిస్థితిని మెరుగుపరచడానికి, వారి ఆదాయాన్ని స్వాతంత్ర్య అమృతోత్సవ సంబరాల నాటికి రెట్టింపు చేయడానికి కంకణం కట్టుకున్నామని ప్రధాని మోడీ ప్రకటించారు. ఆయన తన హామీని అమలులో పెట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరల నిర్ణయంలో కేంద్ర ప్రభుత్వం హేతుబద్ధతని పాటించడం లేదు. సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు 50శాతం అదనంగా కలిపి మద్దతు ధరను ప్రకటించాలని 2007లోనే స్వామినాథన్ కమిషన్ సూచించింది. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తాము స్వామినాథన్ కమిషన్ సిఫారసులని అమలు చేస్తామని ప్రకటించింది. కానీ ఆ తర్వాత సుప్రీంకోర్టులో తాము దాన్ని అమలు చేయలేమని 2015లో స్వయానా కేంద్ర ప్రభుత్వమే అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రభుత్వం అరకొరగా నిర్ణయించిన మద్దతు ధరల ప్రకారం కూడా పంటలను ప్రభుత్వం సేకరించడం లేదు. మద్దతుధరకు మార్కెట్లో కొనుగోలు చేసే పరిస్థితిలేదు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకంటే అతి తక్కువ ధరలకు వ్యాపారస్తులు రైతుల పంటలను కొనుగోలు చేస్తున్నారు. ఈ-నామ్ మార్కెట్ పద్ధతి ద్వారా పంటలకు ఎక్కువ ధర లభిస్తుందని ప్రకటించి ఆ విధానాన్ని గత ఐదు సంవత్సరాలుగా అమలు చేస్తున్న మార్కెట్లలో కూడా మద్దతు ధర లభించడంలేదు. పాత పద్ధతిలో మార్కెట్‌లో వ్యాపారులు పంటచుట్టూ నిలబడి కొంతమేరకైనా పోటీపడి వేలం ద్వారా ధర నిర్ణయించేవారు. ఆ మాత్రం ధర కూడా ఈనామ్ విధానంవల్ల లభించడం లేదు. వ్యవసాయంలో విత్తనాల సేకరణ అత్యంత ప్రధానమైనది. కానీ నేడు విత్తనాలు రైతుల చేతుల్లో నుండి బహుళజాతి సంస్థల చేతుల్లోకి వెళ్లాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఎఆర్) ఎంతో కృషి చేసి సాధించిన విత్తనాభివృద్ధి టెక్నాలజీని కూడా ప్రైవేట్ కంపెనీలు కాపీ కొట్టి లాభాలు దండుకొంటున్నాయి. వ్యవసాయంలో పెట్టుబడి అనేది కీలకం. డిఎఫ్ఐ కమిటీ కూడా వ్యవసాయానికి పెట్టుబడి కల్పనపై కేంద్రీకరణ చేయాలని నొక్కి చెప్పింది. కానీ నేటికీ మూడో వంతు రైతులకు కూడా బ్యాంకులు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు. ప్రైవేట్ పెట్టుబడిదారుల చేతుల్లో చిక్కి రైతులు విలవిల్లాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకు శాఖలను ఏర్పాటు చేసి రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడి సమకూర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నప్పటికీ ఆపని చేయడం లేదు. నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలోని గ్రామీణ బ్యాంకుశాఖలను మూసివేసే చర్యలు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ గణాంక కార్యాలయం 2012-13, 2018-19 మధ్య రైతులు ఆదాయం గురించి నివేదిక వెల్లడించింది. 2012-13 నెలసరి వ్యవసాయ కుటుంబాల ఆదాయం 6426 కాగా 2018-19లో 10,218 రూపాయలుగా నివేదిక పేర్కొన్నారు. పంటలపై వచ్చే నెలసరి ఆదాయంకన్నా కూలికి వచ్చే నెలసరి ఆదాయం ఎక్కువగా ఉందని కూడా నివేదిక చెప్పింది. దేశంలో 52.2శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పులో ఉన్నాయని ఒక్కో కుటుంబానికి 74,121 అప్పు ఉందని నివేదిక పేర్కొంది. సర్వే నివేదిక వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసు కోనప్పటికీ కొన్ని నిజాలను బహిర్గతపరిచింది. రైతులు పొందుతున్న ఆదాయం కంటే అప్పుల భారమే ఎక్కువగా పెరుగుతున్న దని ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి. ●

(రచయిత: కార్యదర్శి అఖిలభారత రైతుకూలీ సంఘం)

# గల్ఫ్‌లోని భారతీయ కార్మికులను ఆదుకోవాలి

రామ కిష్టయ్య సంగనభట్ల

దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్‌దేశాల్లో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించిపెడుతున్నారు. దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వలసవెళ్లే వారు 95శాతం ఒంటరిగానే వెళుతున్నారు. కార్మికులు తమ భార్యాబిడ్డలను, తల్లిదండ్రులను, కుటుంబాన్ని, కన్నఊరును, దేశాన్ని వదిలి విదేశాల్లో ఒంటరిగా జీవిస్తున్నారు. బతుకుతెరువు కోసం ఎడారి బాటపట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల, వారి కుటుంబాలవి దుర్భర జీవితాలు. వలస వెళ్లిన అభాగ్యులు ఎందరో వివిధ కారణాలతో గల్ఫ్‌దేశాల్లోఅసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మందిఎన్నారైలు మృత్యువాతపడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో, రాత్రి ఎసి వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవనశైలి, నిద్రలేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్‌ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్‌దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, పనిలో ఒత్తిడి, అధమస్థాయిలో జీవన పరిస్థితులు, సరైన వేతనాలు లేకపోవడం, భౌతికదోపిడీ, మోసం ద్రవ్యోల్బణం, కుటుంబసభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం, సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒకసర్కిల్‌లేకపోవడం, నిరాశ, మద్యానికి బానిస అవడంలాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు ఆరుసంవత్సరాల కాలంలో ఆరుఅరబ్ గల్ఫ్‌దేశాలలో 33,930 మంది ప్రవాసభారతీయులు మృతిచెందారని ప్రభుత్వం 20 నవంబర్ 2019న లోక్‌సభకు తెలిపింది. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబరు 2021న ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాలలో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతి చెందారు. విదేశాలలో కొవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతిచెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021న లోక్‌సభకు తెలిపింది. అన్నిదేశాల మొత్తం మరణాలలో పోలిస్తే గల్ఫ్‌లోనే 88 శాతం మంది కొవిడ్‌తో మృతి చెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాల కాలంలో 125 దేశాలలో మృతి చెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్‌కు తెప్పించామని ప్రభుత్వం 5 ఫిబ్రవరి 2020న లోక్‌సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్‌దేశాలలో సంభవించడం గమనార్హం. ఇదిలావుండగా మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.ఒక లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తూ 9మే 2008నాడు జిఓ.నెం. 266ను జారీ చేసింది. తర్వాతికాలంలో గల్ఫ్‌దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థికసహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్‌గ్రేషియాఅందింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15లక్షలమంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం 500కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని, గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఎన్నారైపాలసీ ఏర్పాటు చేయాలని, ఆరోగ్యబీమా, జీవిత బీమా, ప్రమాదబీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ●

# జనం పాటల ఝుజ్జనకరి వంగపండు



రమాప్రసాద్ ఆదిభట్ల

ఝుజ్జనకరి జానపదం వంగపండు. ఝునకుఝునా ఝునారె, జనం పాట ఝునారె వంగపండు. పల్లెపదపు 'బిరుసు' తనం పల్లెపట్లు మెరుపుదనం వంగపండు. జనం పాటల వెలుగు పథం వంగపండు. పదునెక్కిన ప్రజా పాటల జనం ఆశల చైతన్యదండు వంగపండు. ఆటాపాటల జానపద పసందు వంగపండు. జనభాషా, జనయాసల, ఎగరేసిన ఉద్యమ పాటల జానపద ఝుజ్జనకరి జెండా వంగపండు. ఉద్యమ ఎజెండా వంగపండు. మకిలి అంటని మట్టితనం వంగపండు. తడి ఆరని మట్టి సుగంధపు పాటల చెండు వంగపండు. పల్లెపాట వెచ్చదనం, పల్లెపాట 'కచ్చాదనం వంగపండు. జనం గుండె చప్పుడు వంగపండు. జనం మెచ్చిన పాటల పొందు వంగపండు. ఘాటైన భావాల మర ఫిరంగి వంగపండు. పల్లెప్రాంత పలకరింత వంగపండు. పల్లె ప్రజల పులకరింత వంగపండు. జనం పాట ఆనవాలు వంగపండు. జనావాసాల, జనావేశాల చేవ్రాలు వంగపండు. ఉద్యమ ఊపిరి, ఉద్యమ ఒరిపిడి వంగపండు. ఉద్యమ చెలిమీ, ఉద్యమ బలిమీ వంగపండు. ఉద్యమ పాటల వాడీ, ఉద్యమ పాటల వేడీ వంగపండు. ఉద్యమ పాటల శ్వాసా, ఉద్యమ పాటల ధ్యాసా వంగపండు. ఉత్తరాంధ్ర ఒయ్యారం వంగపండు. ఉత్తరాంధ్ర సింగారం వంగపండు. ఉత్తరాంధ్రా ఉద్యమ పాటల బంగారం వంగపండు. పదాలలో పిడిబాకులు పరుగులిడితే వంగపండు పాటలవుతాయి. పాటలో ఉద్యమం పరుగుపెడితే వంగపండు గీతాలవుతాయి. మనిషిలో ఆలోచన చెరగులిడితే అవి వంగపండు పాటలు. ఉద్యమం ఉరకలెత్తి, పదం తొక్కితే అవి వంగపండు గీతాలు. పదం పదం పోటెత్తిన, పోరు బాట చూపెట్టిన ఆశల దివిటీలు వంగపండుపాటలు. చేతనను చైతన్యాన్ని జనం మెదళ్లలో నింపే సెలయేర్ల పరవళ్లు వంగపండుపాటలు. చిర్రెత్తి చివాలువ జనానికి శివమెత్తితే, ఫలితంగా ఉవ్వెత్తున శిరసు ఎత్తితే, ఉద్యమానికది ఊపిరిలూదితే, ఆ రూపాలకు ప్రతిరూపాలు వంగపండు ఆటాపాటలు. వంగపండు పాట పెత్తందారీ వ్యవస్థ మీద ఎక్కుపెట్టిన తూటా. వంగపండు పాట పెత్తందారుల పక్కలో బల్లెం. వంగపండు గీతం బడాబాబుల ఆగడాలకు ముకుతాడు వేసే కళ్లెం. బుగతలకు, బుగతల దాష్టీకాలకు అడ్డుకట్ట వేసే చైతన్యపు గొళ్లెం వంగపండు గీతం. అణగారిన వర్గాల ఆశల పూతోట వంగపండు పాట. అమాయకుల అన్నార్తుల, ఆకలి ఆక్రందనల పొలికేక వంగపండుపాట. అన్యాయాల అక్రమాలను ఎదిరించే అగ్నికణాల ఆట. అరుణోదయపు మేలుకొలుపుల తేట వంగపండుపాట. వృధార్తదృశ్యాల, యధార్థ చిత్రాల రణగొణధ్వనుల రణాన్నినాదం వంగపండు గీతం. బీదాసాదలకు, తాడిత పీడితులకు, ఆసరాగా నిలిచే నిలువెత్తు ఊతం వంగపండు గీతం. వంగపండు పాటలలో పల్లె పట్టులలో కనిపించే సాదాసీదా ఉపమానాలు ఊసులాడుతాయి. మామూలు మాటలే మహా ఆయుధాలవుతాయి. మహాశక్తులవుతాయి. వంగపండు పాటలు ప్రజలను ఊగిస్తాయి ఉవ్వెత్తున ఎగసి పడేలా చేస్తాయి. వంగపండు పాటలలో మట్టి సుగంధం అంటుకున్న



నేడు వంగపండు వర్ధంతి

అందం ఉంటుంది. మానవతా చందనం కనిపిస్తుంది. మట్టి పొరల్లో దాగుండే పోరాట పటిమ ఊరుతుంది. ఉరుకుతుంది. వంగపండు గీతాలు జనాలను కలకత్తా కాళికలుగా మారుస్తాయి. మరో ప్రపంచపు మహా ద్వారాలను తెరిపిస్తాయి. అమాయకపు జనుల గుండెల్లో వెలుగు రవ్వల వెలుతురు దివ్వెలు వెలిగిస్తాయి. వంగపండు గీతాలలో సామాన్యుల ఆక్రందనలు వినిపిస్తాయి. అవ్యక్తమైన అనురాగం కనిపిస్తుంది. ఎలుగెత్తిన నెత్తుటి ఎర్రదనపు పోకడ అగుపిస్తుంది. అలుపెరుగని పోరాటం ధ్వనిస్తుంది. వంగపండు పాటలలో విగత జీవులు కూడా విప్లవానికి ప్రతీకలవుతాయి. వంగపండు గీతాలలో నిశానీలు సైతం నిప్పులు చెలగే అన్ని రవ్వలవుతారు. అగ్ని చిందులవుతారు. వంగపండు గీతాలు ప్రతి వారినీ శివమెత్తే సివంగిలుగా మారుస్తాయి. జాలు దులిపి దుమ్ము దులిపేలా చేస్తాయి. కత్తులు దులపరించే చిలుకలు, శంఖ మూదే చెవుల పిల్లులు, బడితెలు పట్టిన మిడతలు, పులుల్ని వేటాడే మేకలు, పాముని వెంటాడే ఎలకలు, తుపాకి పట్టిన తూరీగలు, గద్దెను తన్నే గేతులు వంగపండు గీతాలలో దర్శనమిస్తాయి. కంపెనీ కూత కారుగేదె అరిచే అరుపులా వంగపండుకి వినిపిస్తుంది. ఎన్నాళ్ల నుంచో తిండిలేని వ్యక్తి వంగపండు కళ్లకు ఎండు తొక్కలా అనిపిస్తాడు. తెగబలిసిన దున్నపోతుల్లా భూస్వాములు అగుపిస్తారు. కూలన్నల నాలన్నల సంఘం పెట్టి, దొరల సంగతేంటో చూద్దాం అనే నిఖార్సైన ధైర్యం వంగపండుది. వీరుని చావుని చూసి ఎర్రని సూర్యుడేమో నల్లగా మారేడని, చంపబడ్డ వీరుని రక్తం తుళ్లి, చంద్రుడేమో ఎర్రగా అయ్యేడని అనగలిగే అచ్చమైన కవిత్వం వంగపండుది. మడిలోని బెద్దలన్నీ మా నెత్తుటి గెడ్డలు, ఆరిన బుడ్డీలాగ గుడ్డోడైపోయేడు. నరం నరం తీగ చేసి కరంటెలుగు తెచ్చినోడ, కిర్సనూనె లైనుకాడ కర్సుకు పడి సత్తన్నవ అని అనగలగటం వంగపండుకే సాధ్యం. ఉత్తరాంధ్ర మాండలీకం పాటకు వంగపండు ఓ ఐకాన్. ప్రతి అంశం మీద స్పందించి పాటలు కట్టేరు వంగపండు. గళం విప్పి కదం తొక్కేరు. కాలికి గజ్జెలు కట్టి, నల్లని గొంగళి భుజం మీద వేసుకుని, కదులుతూ, రివ్వున చెంగున ఎగురుతూ ఎన్నెన్నో ప్రదర్శనలిచ్చేరు. భూస్వాముల గుండెల్లో పాటల గుళ్లు కురిపించేరు. ఎందరికో స్ఫూర్తి వంతమయ్యేరు. మహాకవి శ్రీశ్రీ చేత అసలైన 'ప్రజాకవి' అని పిలిపించుకున్నారు. ఉత్తరాంధ్ర జానపద వాగ్గేయకారుడని అందరి చేతా అనిపించుకున్నారు. ప్రజాకవి గద్దరుతో కలిసి జననాట్యమండలి స్థాపించి ప్రదర్శన లిచ్చేరు. సిక్కోలు యుద్ధం, భూమి భాగోతం, కంపెనీ భాగోతం లాంటి రూపకాలు రాసేరు. 'ఏం పిల్లడో ఎల్దు మొస్తవ' 'ఓడ నువ్వెళ్లి పోకే' యంత్రమెట్టా నడుస్తు ఉందంటే' పాటలు వంగపండుకి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టాయి. సినిమాలకు ముప్పైకి పైగా పాటలు రాసేరు. పాడేరు. కొన్ని సినిమాల్లో నటించేరు కూడా. కత్తిమొనకు ఉండే చురుకుదనం వంగపండు పాటలలో ఉంటుంది. విషయ లోతులను స్పృశించే గంభీరత్వమూ ఉంటుంది. ఇతర భాషలలోనికి వంగపండు గీతాలు అనువాదం అయ్యేయి. పురస్కారాలు కూడా అందుకున్నారు. వెరసి ప్రజాపాటకు మారుపేరు మరో పేరు వంగపండు. పూర్తిపేరు వంగపండు ప్రసాదరావు. పార్వతీపురం దగ్గర్లోని పెదబొండపల్లి గ్రామంలో జగన్నాథం, చినతల్లి దంపతులకు 1943లో వంగపండు జన్మించేరు. కలకాలం నిలిచిపోయే జనంపాటై 2020 ఆగస్టు నాలుగున పెదబొండపల్లెలో కళామతల్లి ఒడిలో కలిసిపోయేరు. ●

# ప్రజావాక్కు



## అభివృద్ధి ముఖ్యం!

గడపగడపకు కార్యక్రమంలో అధికార పార్టీనేతలను ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందని వారు నిలదీస్తున్నారు. అయితే ప్రజలు అసలు అడగవలసింది అభివృద్ధి కార్యక్రమాల అమలును. ప్రభుత్వం నెలనెలా వేల కోట్లు అప్పుతెచ్చి, పంచుతుంది. ఆపైన పన్నుల భారం విపరీతంగా పెంచారు. ఇసుక, మద్యం పెట్రోల్ ధరలు పెంచారు. ఈ డబ్బంతా ఎక్కడికి పోతుంది? అటు కాగ్‌కు, కేంద్రానికి కూడా లెక్కలు చెప్పడం లేదు. ఈ అప్పుల భారంపెరిగి, ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలపై మరింత పన్నుల భారం మోపుతారు. అదే అభివృద్ధి జరిగితే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ప్రజలపై అధిక పన్నులు వేయకుండా పాలన సాగించవచ్చు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళినగర్, విశాఖపట్నం

## ఇంటింటా జ్వరాల విజృంభణ

వరుసగా కురుస్తున్నవర్షాలు, వాతావరణంలో మార్పులు, పారిశుద్ధ్య లేమి కారణంగా ఇంటింటా జ్వరాలు ప్రబలుతున్నాయి. జ్వరపీడితులసంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఏది సాధారణ జ్వరమో, ఏవి విష జ్వరాలో తెలియక ప్రజలు వైద్యులు, రక్తపరీక్ష కేంద్రాల చుట్టూ తిరుగుతూ వేలాది రూపాయలను ఖర్చు చేసుకుంటున్నారు. టైఫాయిడ్, ఫ్లూ, మలేరియా, డెంగీ తదితర జ్వరాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దోమలు కుట్టకుండా చూసుకోవడం, అప్పుడే వండిన ఆహారం తినడం, కాచి చల్లార్చిన నీటిని తాగడం ద్వారా పలు రకాల జ్వరాలను నివారించుకోవచ్చు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాలు, జ్వరాలపైన ప్రజలకు అవగాహన కల్పించాలి. కళాశాలల్లో, పాఠశాలల్లో వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులకు వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి రక్తపరీక్షలు చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విశాఖలో కృష్ణా రివర్‌బోర్డు!

కృష్ణా రివర్ బోర్డు కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరడం విచిత్రంగా ఉంది. ఆకార్యాలయం విధులు కృష్ణానది పరిధిలోకి వస్తాయి. అలాగే అది రెండు తెలుగు రాష్ట్రాల కృష్ణా నదిపై నిర్మించిన ఉమ్మడి ప్రాజెక్టుల నిర్వహణను పర్యవేక్షణ చేయవలసి ఉంటుంది. మరి ఆ కార్యాలయానికి విశాఖ ఏ విధంగా అనువుగా ఉంటుందో రాష్ట్ర పాలకులు ఆలోచించరా? కేంద్రం ఇటువంటి తలతిక్క, తుగ్లక్ ప్రతిపాదనలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## పౌష్టికాహార లోపం

మహిళలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో దేశవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాలు 10, 11 స్థానాలలో నిలబడ్డాయన్న జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే నివేదిక పాలకులకు కనువిప్పు కావాలి. వీరి ఆరోగ్య పరిరక్షణ కోసం రెండు రాష్ట్రాలు పెక్కు పథకాల ద్వారా గణనీయమైన ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలురావడం లేదని సదరు సర్వే అభిప్రాయ పడింది. రెండు సంవత్సరాల లోపు చిన్నారులలో కేవలం తొమ్మిది శాతం మాత్రం పౌష్టికాహారం పొందగలుగుతుండగా 70 శాతం మంది సగటున రక్తహీనతతో బాధపడుతున్నారు. పౌష్టికాహారం లోపం కారణంగా అత్యధిక మరణాలు తెలుగు రాష్ట్రాలలోనే సంభవిస్తున్నాయన్న గణాంకాల పట్ల ప్రభుత్వాలు తక్షణం స్పందించాలి. మహిళల్లో రక్తహీనత సమస్య కూడా ఇక్కడా ఎక్కువగా ఉంది. ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరి, అధికారుల పర్యవేక్షణా లోపంకారణంగా ప్రభుత్వ పథకాలు అక్రమార్కుల జేబులు నింపుతూ క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలను అందించడం లేదన్నదిసుస్పష్టం. ప్రభుత్వాలు తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టి పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలి.

-ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

## కృతజ్ఞత! ఎక్కడ నీ చిరునామా?

మహాభారతంలో కృష్ణుడు, కుంతి ఎన్ని ఆశలు పెట్టినా మరెన్ని ప్రలోభాలకు గురి చేసినా కర్ణుడు లొంగలేదు. తనని చేరదీసిన మిత్రుడిపట్ల కృతజ్ఞత చూపాడు. కడదాకా విశ్వాస బద్ధుడిగా ఉన్నాడు. అయితే ఈ రోజుల్లో ఇలాంటి వారు చాలా తక్కువగా ఉంటున్నారు. ఉప్పుతిన్న విశ్వాసం లేని వారు తిన్న ఇంటి వాసాలు లెక్కిస్తున్న వారే ఎక్కువగా ఉంటున్నారు. ఒక్క స్నేహితుల విషయంలోనే కాదు తల్లిదండ్రులు, తోడబుట్టిన వారు, పదవులిచ్చి గౌరవించిన సంస్థపట్ల కూడా విశ్వాస ఘాతుకులుగా ఉండేవారు కోకొల్లలు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## వి.ఆర్.యేల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామాలలో పనిచేస్తోన్నవి.ఆర్.యేలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతూఉన్నారు. గత పది రోజులుగా అన్ని మండల కేంద్రంలలో నిరవధిక సమ్మెకు దిగారు. చాలిచాలని వేతనాలతో బతుకులు వెళ్లదీ స్తున్న వీరి డిమాండ్లు న్యాయ సమ్మతమైనవే. ఉద్యోగ భద్రత కల్పించాలని, అసెంబ్లీలో సియం చెప్పినవిధంగా పే స్కేల్స్ వర్తింపచేయాలని, వేతనాలుపెంచాలనికోరుతూ సమ్మె చేస్తున్నారు. వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒక్కరోజులోనే 4.85 లక్షల మందికి వైరస్

**ప్రపంచంలో 58.44 కోట్లకు పెరిగిన వైరస్‌బాధితులు**

**64.24 లక్షలకు చేరుకున్న మృతులు**

**జెనీవా,ఆగస్టు 3:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ ఉధృతి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. రోజు రోజుకూ లక్షల్లోనే కేసులు నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో ప్రపంచ వ్యాప్తంగా 4.85 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 74,979 మందికి వైరస్ సోకితే వారిలో 824 మంది చని పోతున్నారు. ప్రపంచదేశాల్లో బుధవారం నాటికి 58.44 కో ట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 64.24 లక్షలమంది చనిపోయారు. మరో 42,213 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 55.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.29కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోనే సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మ ఒత్తం 21.63 కోట్లమందికి కరోనా సోకి 18.79 లక్షలమంది చనిపోయారు. మరో 8009 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.68 కోట్లకుపైగా నమోదుకాగా మరో 76.36 లక్షలమంది ఇప్పటికీ ఆసు పత్రు ల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.08 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.05 లక్షలమంది చనిపోయారు. మరో 9932 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.36 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.93 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.09 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.49 లక్షలమంది చనిపోయారు. మరో 12, 538 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 71.21 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.23 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.16 లక్షలమంది చనిపోయారు. మరో 10, 558 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 5.96 కోట్లవరకూ ఉంటే మరో 14.52 లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కేసులు నమోదు కాగా 2,56,964 మంది చని పోయారు. రికవరీలు 1.17 కోట్లకు పైగా నమోదుకాగా మరో 5.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు.



# నెహ్రూ - జెండా

# రాహుల్ ప్రొఫైల్ పిక్

## మోడీ పిలుపునకు కొత్త ట్విస్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు3:** స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15) సమీపిస్తోన్న తరుణంలో ప్రధాని నరేంద్రమోడీ తన సామాజిక మాధ్యమ ఖాతాల ప్రొఫైల్ చిత్రంగా జాతీయ జెండాను ఉంచారు. హర్ ఘర్ తిరంగా ఉత్సవంలో భాగంగా తాను డిపిని మార్చానని మీరు కూడా మార్చాలంటూ దేశ ప్రజలను కోరారు. ఆ పిలుపుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వీకరించారు. తన సామాజిక మాధ్యమాల డిపిని మార్చి, తనదైన ట్విస్ట్ ఇచ్చారు. ఈ త్రివర్ణ పతాకం దేశానికి గర్వకారణం. ఇది ప్రతి భారతీయుడి గుండెల్లో ఉంది అంటూ దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ జెండాను చేతబట్టిన చిత్రాన్ని డిపిగా ఉంచారు. రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ, పలువురు కాంగ్రెస్ నేతలు కూడా ఇదే చిత్రాన్ని ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకున్నారు. ఒకవైపు తమ దేశభక్తి చాటుతూనే తమ రాజకీయ ప్రత్యర్థికి కౌంటర్ ఇచ్చారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 యేళ్లు గడుస్తున్న వేళ నిర్వహిస్తున్న 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకను ప్రజా ఉద్యమంగా మార్చాలని ఇటీవల ప్రధాని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 2,15 తేదీల మధ్య ప్రతిఒక్కరు తమ సోషల్ మీడియా ఖాతాల ప్రొఫైల్ పిక్చర్‌గా త్రివర్ణ పతాకాన్ని ఉంచాలని కోరారు.

అలాగే ఆగస్టు 13 నుంచి 15 వరకు దేశ ప్రజలంతా తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాలు ఎగరేయాలని వెల్లడించారు.

# వరదలతో కేరళలో 12 మంది మృతి

# 10 జిల్లాలకు రెడ్ అలెర్ట్

**తిరువనంతపురం, ఆగస్టు 3:** వరదలతో కేరళ అతలాకుతలం అవుతోంది. వరదల కారణంగా ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య 12కు పెరిగింది. మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా ఉంది. ముగ్గురు జాలర్లు గల్లంతయ్యారు. 11 జిల్లాలకు చెందిన 2 వేలమందికిపైగా సహాయక శిబిరాల్లో తలదాచు కున్నారు. పది జిల్లాలలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ విభాగం రెడ్ అలెర్ట్ జారీచేసింది. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు భారీ ఆస్తినష్టం సంభవించింది. రాష్ట్రంలో 23 ఇళ్లు పూర్తిగా ధ్వంసం కాగా, 72 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. మరోవైపు భారీ వర్షాల కారణంగా ఇడుక్కి, ముల్లపెరియార్ డ్యామ్‌లలో నీట మట్టం ప్రమాదకరస్థాయికి చేరు కుంది. జలాశయాల్లో నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని చీఫ్ సెక్రటరీని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆదేశించారు. రాష్ట్రంలోని 9 జిల్లాలో ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు మోహరించాయి. అలాగే రెండు జిల్లాల్లో డిఫెన్స్ సెక్యూరిటీ కార్ప్స్‌ను మోహరించారు. భారీ వర్షాల నేపథ్యంలో శబరిమల యాత్రికుల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం హెచ్చరించింది. పంపానదిలో స్నానాలకు భక్తులను అనుమతించబోమని కలెక్టర్ దివ్య ఎస్ అయ్యర్ తెలిపారు. నిరపుథారి పండుగ కోసం బుధవారం ఆలయం తెరిచి ఉంటుందని, గురువారం పూజలు కొనసాగుతాయని పేర్కొ న్నారు. ఈ రెండు రోజుల్లోనూ ఆ జిల్లాలో ఆరెంజ్ హెచ్చరిక జారీ చేశారు. వర్షాల కారణంగా నేడు జరగాల్సిన కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్ పంపిణీ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే తేదీలు ప్రకటిస్తారు.



# తైవాన్‌కు అమెరికా మద్దతు అత్యంత కీలకం

## అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసి

**న్యూఢిల్లీ, ఆగస్టు3:** యావత్ ప్రపంచానికి ఉత్కంఠ రేపిన అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసి తైవాన్ పర్యటన ఎట్టకేలకు ముగిసింది. చైనా హెచ్చరికలు బేఖాతరు చేస్తూ నిన్న రాత్రి ఆ దేశ రాజధాని తైపేలో అడుగుపెట్టిన పెలోసి ఈ ఉదయం తైవాన్ అధ్యక్షురాలు త్సాయి యింగ్ వెన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమె సాయంత్రం తైపీ నుంచి దక్షిణకొరియా బయల్దేరారు. తైవాన్ అధ్యక్షురాలితో భేటీ అనంతరం పెలోసి విలేకరులతో మాట్లాడారు. తైవాన్‌ను తాము ఒంటరిగా వదిలేయబోమని, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశానికి అమెరికా మద్దతు అత్యంత కీలకమని అన్నారు. దాన్ని స్పష్టం చెప్పేందుకే తాను ఇక్కడికి వచ్చానన్నారు. తైవాన్‌లో స్వయం పరిపాలనకు తాము సంఘీభావంగా ఉంటామని స్పష్టం చేశారు. మరోవైపు పెలోసి తైవాన్ పర్యటనపై చైనా అగ్గిమీద గుగ్గిలమవుతోంది. ఆమె తైపేలో అడుగుపెట్టిన వెంటనే డ్రాగన్ లైవ్ ఫైర్ మిలిటరీ డ్రిల్స్‌ను ప్రారంభించింది. తైవాన్‌కు సమీపంలో భారీగా ఆయుధాలను మోహరించింది. పెలోసి పర్యటనపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాస్వామ్యం ముసుగులో చైనా సార్వభౌమత్వాన్ని అమెరికా ఉల్లంఘిస్తోంది. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. ఇదంతా కేవలం ఓ డ్రామా. నిప్పుతో చెలగాటమాడాలనుకునేవారు ఆ మంటల్లోనే కాలిపోతారు. చైనాను అవమానించాలని చూసేవారిని తప్పకుండా శిక్షిస్తాం అని వాంగ్ హెచ్చరించారు. పెలోసి పర్యటనకు ప్రతీకారంగా తైవాన్‌పై చైనా పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తైవాన్ నుంచి చేపలు, పండ్ల దిగుమతిని నిషేధించింది.

వాటిల్లో అధిక పురుగు మందులు ఉన్నాయని ఆరోపించింది. ఇక శీతలీకరించిన చేపల్లో కరోనా వైరస్ ఆనవాళ్లను గుర్తించినట్లు పేర్కొంది. దీంతోపాటు తైవాన్‌కు చైనా నుంచి ఎగుమతయ్యే ఇసుకపై కూడా నిషేధం విధించింది.

# వ్యక్తిగత డేటా ప్రొటెక్షన్ బిల్లుపై వెనక్కి తగ్గిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** వ్యక్తిగత డేటా ప్రొటెక్షన్ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈ బిల్లుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ 81 సవరణలు ప్రతిపాదించడంతో పాటు చట్టపరమైన సమగ్ర విధానం దిశగా 12 కొత్త సిఫారసులను చేసింది. దీంతో ప్రస్తుతానికి ఈ బిల్లును ఉపసంహరించుకుంటున్నట్లు కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభకు వెల్లడించారు. త్వరలోనే కొత్త బిల్లు తీసుకొస్తామని తెలిపారు. దేశంలో వ్యక్తిగత వివరాలకు భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019లో ఈ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లును ప్రతిపాదించింది. అయితే దీనిపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు, విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ బిల్లు పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని విపక్షాలు ఆరోపించాయి. దీంతో ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపింది. ఈ కమిటీ దీనిపై అధ్యయనం చేసి, నివేదికను రూపొందించింది. గతేడాది డిసెంబరులో ఈ నివేదికను పార్లమెంట్ ఉభయసభలకు సమర్పించింది. వ్యక్తిగత డేటాతో పాటు వ్యక్తిగతేతర డేటాను ఈ ముసాయిదా చట్ట పరిధిలోకి తీసుకురావాలని, తదనుగుణంగా దీన్ని విస్తృత పరచాలని కమిటీ సూచించింది. సామాజిక మాధ్యమాలను ప్రచురణకర్తలుగా పరిగణించి, వాటిని స్థానిక, విదేశీ సంస్థలు నిబంధనలను సక్రమంగా పాటించేలా పర్యవేక్షించాలని సూచించింది. ఇలా ఈ బిల్లుకు కమిటీ 81 సవరణలు ప్రతిపాదించింది. దీంతో కేంద్రం ఈ బిల్లును వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 17,135, మృతులు 47

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,40,67,144

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 17,135 కేసులు నమోదయ్యాయి. 47 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,67,144కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,34,03,610మంది కోలుకోగా 1,37,057 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,477కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.49 శాతంగా ఉంది.

# హర్యానా కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజీనామా

## నేడు బిజెపిలో చేరిక

**చండీఘర్,ఆగస్టు 3:** హర్యానాలో సీనియర్ శాసనసభ్యుడు కుల్‌దీప్ బిష్ణోయ్ తన పదవికి రాజీనామాచేసారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన ఆయన శాసనసభ సభ్యత్వానికి గుడ్‌బై చెప్పారు.



బుధవారం ఆయన స్పీకర్ జ్ఞాన్‌చంద్‌గుప్తాను కలిసి తన రాజీనామా పత్రం అందచేసారు. గురువారమే ఆయన బిజెపిలో చేరతారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇక ఎక్కువ కాలం మనుగడ సాగించబోదని కుల్‌దీప్ బిష్ణోయ్ వ్యాఖ్యానించారు. నాలుగుసార్లు శాసనసభకు ఎన్నికైన బిష్ణోయ్ మరో రెండుసార్లు లోక్‌సభకు కూడా ప్రాతినిధ్యం వహించారు. 2019నాటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన హిసార్‌జిల్లాలోని ఆదంపూర్ నియోజకవర్గంనుంచి 29వేలకుపైగ ఓట్ల ఆధిక్యతతో బిజెపికి చెందిన సొనాలి ఫొగట్‌ను ఓడించారు. ఆయన రాజీనామావల్ల ఆదంపూర్‌స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతోంది. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనే కారణంతో హర్యానా కాంగ్రెస్ ఆయనపై సస్పెన్షన్‌వేటు వేసింది.



# మొదటిసారి మమతా బెనర్జీ భారీగా కేబినెట్ విస్తరణ

- మంత్రవర్గంలో ఐదుగురు కొత్తముఖాలు
- బిజెపి నుంచి వచ్చిన బాబుల్‌సుప్రియోకు కేబినెట్ ర్యాంక్

**కోల్‌కత్తా,ఆగస్టు 3:** తృణమూల్‌కాంగ్రెస్ ఆవిర్భవించిన తర్వాత మొట్ట మొదటిసారిగా బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన కేబినెట్‌ను భారీగా విస్తరించారు. ఇపుడు కేబినెట్‌లో ఐదుగురు కొత్తముఖాలు కనిపిస్తున్నాయి. మంత్రివర్గశాఖలను కూడా పునర్వ్యవస్థీకరించారు. కేంద్ర మాజీ మంత్రి బిజెపికి రాజీనామాచేసి టిఎంసిలో చేరి ఉప ఎన్నికల్లో గెలుపొందిన బాబుల్ సుప్రియోకు కేబినెట్‌ర్యాంకు పదవి లభించింది. బాబుల్ సుప్రియోతోపాటు స్నేహాశిష్ చక్రవర్తి, పార్థా భౌమిక్, ఉదయన్‌గుహా, ప్రదీప్ మజుందార్‌లకు కేబినెట్‌లో స్థానం కల్పించారు. మరో నలుగురు జూనియర్ మంత్రులు బిర్బాహ హాంస్‌దా, బిప్లబ్‌రాయ్ చౌదరి, తాజహుల్ హుస్సేన్, సత్యజిత్ బర్మన్‌లకు కూడా కేబినెట్‌లో చోటుదక్కింది. ఐదుగురు కొత్త మంత్రులు బుధవారం మధ్యాహ్నం పదవీప్రమాణంచేసారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడిగా కొనసాగిన పార్థా ఛటర్జీ మనీలాండరింగ్‌కేసులో అభియోగాలు ఎదుర్కొనడం, ఆయన అనుయాయి అర్పితా ముఖర్జీ ఇంటినుంచి భారీ ఎత్తున నోట్లకట్టలను స్వాధీనంచేసుకోవడం వంటివి సంభవించడంతో పార్థాను మంత్రిపదవినుంచి పార్టీనుంచి కూడా సస్పెండ్‌చేసారు. పార్థా ఐదు కీలక శాఖలకు ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. పరిశ్రమలు, వాణిజ్యం, పార్లమెంటరీ వ్యవహారాలశాఖల ఇన్‌ఛార్జిగా ఉండేవారు. అలాగే రాష్ట్రంలో ఏడు కొత్తజిల్లాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన మమతా రాష్ట్రంలో మొత్తం 30 జిల్లాలకు పెంచుతున్నట్లు తెలిపారు.

సుబ్రతా ముఖర్జీ, సాధన్ పాండేలకు మంత్రిపదవులు లభించలేదు. పార్థా ప్రస్తుతం జైలులో ఉన్నారు. వారి ముగ్గురి శాఖలను కూడా ఇతరులకు కేటా యించాలి. అన్ని శాఖలు నేనొక్కరినే చూసుకోలేనని మమతా బెనర్జీ చెప్పారు. అలాగే పార్టీపరంగా కూడా భారీ ప్రక్షాళన చేసారు. మొత్తం 35 సంస్థాగత జిల్లాల్లో 16 జిల్లాల నాయకత్వాలను మార్చివేసారు. పార్టీపనితీరు సక్రమంగా లేనివారిపై వేటువేసారు. మరికొందరిని సంస్థాగత విధులనుంచి తప్పించారు.

# ఇష్టలింగదీక్ష

## చేపట్టిన రాహుల్‌గాంధీ

**చిత్రదుర్గ(కర్ణాటక), ఆగస్టు 3:** కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి దైవభక్తి ఎక్కువనే చెప్పుకోవాలి. క్రమం తప్పకుండా ఆయన దేవాలయాలు సందర్శిస్తారు. ముఖ్యంగా తాను శివభక్తుడిని అని ఆయన చెప్పుకుంటారు. తాజాగా బుధవారం ఆయన కర్ణాటకలోని చిత్రదుర్గలో ఉన్న శ్రీమురుగరాజేంద్ర మఠంలో 'ఇష్టలింగ దీక్ష'ను తీసుకున్నారు. దీక్ష సమాచారాన్ని రాహుల్ స్వయంగా తన ట్విట్టర్‌ద్వారా వెల్లడించారు. మఠాధిపతి శ్రీశివమూర్తి మురుగ శరణారుచేతులమీదుగా ఆయన దీక్షను స్వీకరించారు. దీక్షను తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈసందర్భంగా కార్ణటక పిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్‌కూడా ఆయనతో ఉన్నారు. స్వామి గురుబసవన్న బోధనలు ఎప్పటికీ నిలిచి పోతాయని, వాటిగురించి తాను తెలుసుకోవడం సంతో షంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమం సంద ర్భంగా మఠంలోని స్వాముల్లో ఒకరైన హావేరీ హోసమఠ్ స్వామి మాట్లా డుతూ రాహుల్‌గాంధీ కచ్చితంగా ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా శివమూర్తి శరణారు కల్పించుకుంటూ తమ మఠానికి ఎవరు వచ్చినా వారికి మంచే జరుగు తుందని అన్నారు.

# లోన్ యాప్‌ల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

## భారీగా నగదు జప్తు చేసిన ఇడి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** అమాయకులను రుణాల ఊబిలో దించుతూ వారిని నిండా ముంచుతూ ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు కల్పిస్తున్న లోన్ యాప్‌లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) ఉచ్చు బిగించసాగింది. ఈ యాప్‌ల కారణంగా ఇప్పటికే పలువురు ఆత్మహత్యలకు పాల్పడగా యాప్ నిర్వాహకుల తిట్లను, మార్ఫింగ్ ఫోటోలు సోషల్ మీడియాలో వస్తుండడాన్ని భరించలేక అనేక మంది పోలీసులను ఆశ్రయించారు. ఈ దారుణాలపై నిత్యం మీడియాలో వార్తలు వస్తుండడం తో ఈడీ మరోసారి స్పందించి చర్యలు చేబట్టింది. ఇప్పటికే పోలీసులు స్పందించి పలు యాప్‌ల నిర్వాహకులపై కేసులు నమో దు చేసి అరెస్టు చేయడంతో పాటు యా ప్‌ల బ్యాంకు ఖాతాలలోని నగదును స్తంభింప చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో చైనా దేశీయులు కూడా వున్నారు. కాగా ఇప్పుడు ఈడీ కూడా దీనిపై వేగంగా స్పందించసాగింది. తాజాగా బుధవారం నాడు 12 నాన్ బ్యాకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్లు, పిన్ టెక్ సంస్థలకు చెందిన బ్యాంకుల ఖాతాలలోని 105 కోట్ల రూపాయల ఆస్తులను ఈడీ జప్తు చేసింది. తాజాగా వెలుగు చూస్తున్న లోన్ యాప్‌ల మాయాజాలంలో చైనా సంస్థల ప్రమేయం వున్నట్లుగా ఈడీ గుర్తించింది. చైనా నుంచి వచ్చిన పిన్‌టెక్ సంస్థల ద్వారా చైనీయులు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్లలో పెట్టుబడులు పెట్టారు. లోన్ యాప్స్ రూపొందించి వాటి ద్వారా స్వల్పకాలిక పద్ధతిన రు ణాలు ఇవ్వసాగారు. ఏడు రోజుల నుంచి 30 రోజుల వ్యవధిలో చెల్లింపులు జరిపే విధంగా అధిక వడ్డీకి రుణాలు ఇవ్వసాగారు. లోన్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్ నమోదు చేసుకుంటే చాలు రుణాలు మంజూరవుతున్నాయి. చైనీయుల సంస్థలైన 12 లోన్ యాప్‌లు ఇలా 4430 కోట్ల రూపాయల రు ణాలు ఇచ్చినట్లు ఈడీ గుర్తించింది. వీటితో 819 కోట్ల రూపాయల లాభాన్ని సంపాదించినట్లు ఈడీ గుర్తించింది.

లోన్ యాప్‌లపై గతంలో ఈడీ నాలుగు సంస్థలపై కొరడా ఝుళిపించి 158.9 కోట్ల రూపాయలను జప్తు చేసింది. తాజాగా మరో 105 కోట్ల రూపాయల నగదును జప్తు చేయడంతో మొత్తం జప్తు అయిన నగదు 264.3 కోట్లకు చేరింది.

# ప్రజలకిచ్చే ఉచితాలకంటే ముందు

## ఎంపిల పెన్షన్లపై చర్చ జరగాలి: ఎంపి వరుణ్‌గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు3:** దేశవ్యాప్తంగా ఉచితాలపై చర్చ నడుస్తోంది. ఉచిత పథకాలు ప్రమాదకరమంటూ ఇటీవల ప్రధాని మోడీ వీటి గురించి ప్రస్తావించారు. ఎన్నికల్లో లబ్ధికి ఉచితాలను ప్రకటించడంపై సుప్రీంకోర్టు సైతం ఈ మధ్య ఆవేదన వెలిబుచ్చింది. దీనిపై చర్చించాలంటూ తాజాగా రాజ్యసభలో బిజెపి ఎంపి సుశీల్‌మోదీ నోటీసులిచ్చారు.



ఈ నేపథ్యంలో అదే పార్టీకి చెందిన ఎంపి వరుణ్‌గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజలకిచ్చే ఉచితాల గురించి చర్చించే ముందు ఎంపిల పెన్షన్లు, వారికిచ్చే సదుపాయాల గురించి చర్చించాలంటూ ఆయన ట్వీట్ చేశారు. ప్రజలకిచ్చే ఉచితాల గురించి చర్చించే ముందు ఎంపిలు పొందుతున్న సౌకర్యాలు, వారు పొందుతున్న పెన్షన్ల రద్దు చేయడం గురించి చర్చిస్తే బాగుంటుందని వరుణ్‌గాంధీ అభిప్రాయపడ్డారు. ఎల్‌పిజి సిలిండర్ల ధరలపైనా ఆయన మరో ట్వీట్ చేశారు. పెరిగిన సిలిండర్ ధర, అరకొర సబ్సిడీ కారణంగా ఉజ్వల స్కీమ్ అసలు లక్ష్యం నెరవేరడం లేదని పేర్కొన్నారు. గత అయిదేళ్లలో 4.13 కోట్ల మంది ప్రజలు ఒక్క గ్యాస్ సిలిండర్‌నూ రీఫిల్ చేసుకోలేదని, 7.67 కోట్ల మంది కేవలం ఒక్కసారి మాత్రమే గ్యాస్‌ను రీఫిల్ చేసుకున్నారని పేర్కొన్నారు.

కేంద్రమంత్రి రామేశ్వర్ తేలి పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు ఇచ్చిన సమాధానాన్ని ఉటంకిస్తూ ఇలాగైతే పథకం లక్ష్యం ఎలా నెరవేరుతుందంటూ ప్రశ్నించారు.



# బెయిల్‌పై వచ్చి మళ్లీ అదేయువతిపై లైంగిక దాడి

**జబల్‌పూర్,ఆగస్టు 3:** ఓమైనర్‌పై లైంగిక దాడికి పాల్పడి అరెస్టు అయిన వ్యక్తి బెయిల్‌పై విడు దలయి అదే బాధితురాలిపై అదే దుశ్చర్యకు మళ్లీ ఒడిగట్టాడు. ఈ దారుణ ఘటన మధ్యప్రదేశ్ లోని జబల్‌పూర్‌జిల్లాలో చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన జరిగిన నెలరోజుల తర్వాత బాధితురాలు పోలీసులకు ఫిర్యాదుచేసింది. వివరాల్లోకెళితే ప్రస్తుతం 19 ఏళ్ల వయుగల యువతిపై రెండేళ్లక్రితం అంటే 2020లో ఆమె మైనర్‌గా ఉన్న సమయంలో నిందితుడు వివేక్‌పటేల్ లైంగికదాడికి పాల్ప డ్డాడు. దాంతో ఆతడిని అరెస్టుచేయగా ఏడాది తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. అయితే నెలరోజులక్రితం నిందితుడు తన స్నేహితుడితో కలిసి మరోసారి ఆ యువతి ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించాడు. ఆమెను కత్తితో బెది రించి మరోసారి లైంగిక దాడికి పాల్ప డ్డాడు. ఈ ఘటనను విడియోతీసి సోషల్‌మీడియాలో పోస్టుచేస్తానని బెదిరించాడని బాధిత యువతి పోలీసులకు ఫిర్యాదుచేసింది. గతంలో నమోద యిన కేసును కూడా ఉపసంహరించుకోవాలని కూడా నిందితుడు బెదిరించాడని పోలీసులకు వివరించింది. కేసు నమోదు చేసుకుని నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇంట్లో ఆమె ఒంటరిగా ఉన్న టైమ్‌లో కత్తితో బెదిరించి తన స్నేహితుడితోకలిసి మరీ ఈ లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదుచేసింది. పరారీలో ఉన్న వివేక్‌నుంచి తనకు ప్రాణహాని ఉందని బాధితురాలు చెపుతోంది.

# ధరణితో మారిన భూ హక్కులు

**వ్యక్తిగత అవసరాల కోసం భూములు విక్రయిస్తున్న రైతులు**

**వెంచర్లుగా మారుస్తున్న రియల్టర్లు .. ఒకే భూమికి రెండు రకాల రిజిస్ట్రేషన్లు**

**హైదరాబాద్, ఆగస్టు 03, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని భూ సమస్యలకు పరిష్కారంగా రూపొందించిన ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. వ్యక్తిగత అవసరాల కోసం రైతులు సాగుభూమిని విక్రయిస్తుండగా ఆ భూమిని కొన్న వ్యక్తులు వెంచర్లుగా మారుస్తున్నారు. అయితే, ధరణి పోర్టల్‌లో ఇంకా భూమిని విక్రయించిన వారినే యజమానులుగా చూపించడంతో పాటు రైతు బంధు డబ్బులు కూడా అందుతుండటంతో భూ విక్రేతలు, కొనుగోలుదారులకు మధ్య యాజమాన్య హక్కుల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ శివారు జిల్లాలలో ఈ సమస్యలు ఎక్కువగా తలెత్తుతున్నాయి. వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి రియల్టర్లు నాన్ అగ్రికల్చర్ ఫీజు చెల్లించి వెంచర్లుగా మారుస్తుండగా, ధరణి పోర్టల్‌లో వాటిని మళ్లీ వ్యవసాయ భూములుగా మారుస్తున్నారు. దీంతో ఒకటే భూమిని సాగుభూమిగా, ప్లాట్లుగా రిజిస్ట్రేషన్లు చూపిస్తున్నాయి. దీంతో రెవెన్యూ అధికారులు సదరు భూములను పట్టా భూములుగా పరిగణించి పాసు పుస్తకాలు జారీ చేస్తున్నారు. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం ప్లాట్లుగా విక్రయించిన భూములను మళ్లీ సాగు భూములుగా మారుస్తున్నారు. ఆ తరువాత రైతు బంధు సొమ్ము ఖాతాలో జమ చేస్తున్నారు. దీంతో ఏనాడో భూములను అమ్మేసుకున్న వారికి కొత్త పాసు పుస్తకాలు జారీ చేస్తున్నారు. దీని ప్రకారం...భూమిని విక్రయించిన వారికి యాజమాన్య హక్కులు రావడంతో అప్పటికే వారి వద్ద కొనుగోలు చేసి వెంచర్లుగా మార్చిన రియల్టర్లు, ఆ ప్లాట్లను కొనుగోలు చేసిన యజమానులతో సంబంధిత భూమిపై తమకే హక్కులు ఉన్నాయంటూ గొడవలకు దిగుతున్నారు. దీంతో ధరణి పోర్టల్ తప్పిదాల కారణంగా రియల్టర్ల వద్ద ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోయామని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితమే కొనుగోలు చేసినట్లుగా సేల్ డీడ్ చూపించి నప్పటికీ విని పించుకోవడం లేదనీ, తమ వద్ద పాసు పుస్తకాలు ఉన్నాయంటూ దాడులకు దిగుతున్నారని పేర్కొంటు న్నారు.

అయితే, సమస్యను గుర్తించినప్పటికీ ధరణి పోర్టల్‌లో ఎలాంటి ఆప్షన్లు లేని కారణంగా ప్లాట్లుగా మారిన భూముల క్లాసిఫికేషన్ మార్చలేక పోతున్నామని రెవెన్యూ అధికారులు పేర్కొంటుండటం విశేషం.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా టాటా-యశ్వంతపూర్-టాటా వీక్లీ ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే టాటా-యశ్వంతపూర్-టాటావీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గురువారం నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో రద్దు చేసిన రైళ్లను రైల్వే శాఖ దశలవారీగా పునరుద్ధరిస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో తాజాగా ఉభయ తెలుగు రాష్ట్రాలమీదుగా టాటా-యశ్వంతపూర్-టాటా వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు నెంబర్ 18111/12 వారాంతపు సర్వీసులను ఈ నెల 04 గురువారం నుంచి పునరుద్ధరిస్తున్నారు. టాటా-యశ్వంతపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ : టాటానగర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 18111 వీక్లీ ఎక్స్‌ప్రెస్ సర్వీసు ఈ నెల 04 నుండి ప్రతి గురువారం సాయంత్రం 6:35 గంటకు టాటానగర్ నుంచి బయలుదేరి, చక్రధర్‌పూర్ 07:20/30, రూర్కేల రాత్రి 9:00/05, జర్సుగుడ 10:35/40, సాంభల్పూర్ 11:26/35, బార్ఘర్ అర్థరాత్రి 12:17/19, బాలన్గీర్ 01:15/20, తిత్లాఘర్ 02:20/30, కశింగా 02:43/45, మునిగుడ 3:53/55, రాయఘడ్ 05:20/25, పార్వతీపురం శుక్రవారం ఉదయం 6:05/07, బొబ్బిలి 6:30/32, విజయనగరం 07:15/20, విశాఖపట్నం 08:35/55, పామర్లకోట 11:04/05, రాజమండ్రి 11:48/50, ఏలూరు మధ్యాహ్నం 01:04/05, విజయవాడ 02:20/35, ఖమ్మం సాయంత్రం 5:01/02, వరంగల్ 06:29/31, మౌలాలి రాత్రి 09:02/03, సికింద్రాబాద్ 09:19/29, లింగంపల్లి 10:04/05, వికారాబాద్ 10:41/42, తాండూరు 11:29/30, చిత్తాపూర్ అర్థరాత్రి 12:14/15, యాద్గీర్ 12:57/58, రాయచూర్ 02:08/10, మంత్రాలయం 02:34/35, ఆధోని 03/09/10, బళ్లారి తెల్లవారుజామున 04:50/55, మొలకల మూరు శనివారం ఉదయం 6:14/15, చెల్లికెర 6:54/55, చిత్రదుర్గ 07:23/25, బిరూర్ 08:53/55, కదూర్ 09:04/05, అరిసికెర 09:40/45, తుమకూరు 11:10/12, చిక్‌బన్వారా 12:01/02, యశ్వంతపూర్‌కు మధ్యాహ్నం 1:40 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి టాటా నగర్ వెళ్లే నెంబర్ 18112 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 నుంచి ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12 : 30 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, తుమ్కూర్ 1 :19/20, అరిసికెర 2:35/40, కదూరు 03:11/12, బీరూర్ 03:21/22, చిత్రదుర్గ సాయంత్రం 04:43/45, చెల్లికెర 05:19/20, మొలకలమూరు 6:09/10, బళ్లారి రాత్రి 09:35/40, ఆధోని 11:39/40, మంత్రాలయం అర్థరాత్రి 12:09/10, రాయచూరు 12:41/43, యాద్గీర్ 01:46/47, చిత్తాపూర్ 02:41/42, తాండూరు తెల్లవారుజామున 03:27/28, వికారాబాద్ 4:07/08, లింగంపల్లి 4:46/47, సికింద్రాబాద్ సోమవారం ఉదయం 05:58/6:05, మౌలాలి 6:19/20,

వరంగల్ 9:04/05, ఖమ్మం 10:17/18, విజయవాడ మధ్యాహ్నం 12:05/20, ఏలూరు 01:04/05, రాజమండ్రి 02:24/25, సామర్లకోట 03:14/15, విశాఖపట్నం రాత్రి 8:05/25, విజయనగరం 09:23/28, బొబ్బిలి 10:16/18, పార్వతీపురం 10:40/42, రాయఘడ్ 11:25/30, మునిగడ్

అర్థరాత్రి 12:18/20, కశింగ 1:13/15, తిత్లాపూర్ 01:40/50, బలన్గీర్ 02,:41/46, బార్ఘర్ 03:48/50, సాంబల్పూర్ తెల్లవారుజామున 4:40/50, జర్సుగుడ మంగళవారం ఉదయం 6:20/25, రూర్కేలా 07:45/50, చక్రధర్‌పూర్ 9:18/20, టాటానగర్‌కు 10:50గంటలకు చేరుకుంటుంది.

# ఆర్టీసి చైర్మన్ మల్లికార్జున రెడ్డికి అనంతలో ఘనంగా సన్మానం




**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** ఆర్టిసి చైర్మన్ మల్లికార్జున రెడ్డి బుధవారం అనంతపురం నగరానికి వచ్చిన సందర్భంగా వైఎస్ఆర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టిసి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్టిసి సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి చేయాల్సిన పనులను వైఎస్ఆర్ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్, రీజనల్, డిపో నాయకులు మల్లికార్జున దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్టిసి సంస్థ చేస్తున్న కార్యక్రమాలను, వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఆర్టిసి చైర్మన్ మల్లికార్జున రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోషియేషన్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ఎస్.నాయక్, జోనల్ విశ్వనాథ్‌రెడ్డి, జోనల్ యూనిట్ సెక్రెటరీ ఎంవిఆర్.రెడ్డి, డిపో సెక్రెటరీ డి.సోమశేఖర్, రీజనల్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, రీజనల్ సెక్రెటరీ సి.గోపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డుపైన ప్రసవ నొప్పులతో మహిళ సేవలందించిన 108 వాహన సిబ్బంది



**అద్దంకి , ఆగష్టు 03 ప్రభాతవార్త :** రోడ్డుపైనే ఒక గర్భిణీ స్త్రీ ప్రసవ వేదన పడుతుండగా 108సిబ్బందికి సమాచారం అందింది. వెంటనే 108 వాహనం సంఘటనా స్థలానికి చేరుకొని గర్భిణీ స్త్రీని వాహనంలోకి ఎక్కుంచుకొని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు బయలుదేరారు. ప్రసవ నొప్పులు అధికం కావడంతో 108 సిబ్బందిలోని ఇఎంటి రవికుమార్, ఆమెకు వాహనంలోనే కాన్పుచేశారు. ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఎక్కడో పక్క రాష్ట్రం నుండి బ్రతుకుదెరువు కోసం వచ్చిన వారు వసతులు లేక సరైయిన సమాచారం లేక, జె.పంగులూరు మండలంలోని జాగర్లమూడి వారిపాలెం ఫ్లైఓవర్ ప్రక్కన ప్రసవ వేదన పడుతుండగా, పరిశరాల వారు 108కి సమాచారం ఇచ్చారు. ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. 108 వాహనంలో సిబ్బంది తల్లి, బిడ్డను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనలో 108 సిబ్బందిలోని రవికుమార్, ఫైలట్ కరింబాషాలు చూపిన చోరవకు పలువురు అభినందిస్తున్నారు. ఇది ఇలా వుండగా, ఈ సంఘటనపై సమాచారం అందుకున్న కొరిశపాడు ప్రాజెక్టు సిడిపిఒ కృష్ణకుమారి, అద్దంకిలోని ఏరియా సూపర్‌వైజర్ పద్మావతికి జరిగిన విషయంపై సమాచారం ఇచ్చి అంగన్‌వాడీ కార్యకర్తను వెంటనే వెంటబెట్టుకొని ఆసుపత్రికి వెళ్లి తల్లిబిడ్డకు అవసరమైన సేవలు అందించాలని అదేశించారు. వెంటనే స్పందించిన సూపర్‌వైజర్ అందుబాటులో వున్న అంగన్‌వాడీ టీచర్లు చంద్రమతి, ధనలక్ష్మి, పుష్పమ్మ, పార్వతి లక్ష్మీదుర్గ తదితరలను వెంటబెట్టుకొని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆ బాలింతకు అవసరమైన నూనె, పాలు, తదితర సామాగ్రిని కూడ అందజేశారు. అయితే బాలింత రాజస్థాన్ రాష్ట్ర వాసిగా భావిస్తున్నారు. భాషా పరమైన సమస్యతో అంగన్‌వాడీ సిబ్బందికి ఆమె ఏమి చెబుతుందో అర్థం కాకపోయినప్పటికీ గర్భవతి ప్రసవించినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలో, ఎటువంటి సేవలను, వస్తు సామాగ్రిని, ఆహార పదార్థాలను అందించాలో అందించి సేవలందించారు.

## మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**చిన్నగంజాం, ఆగష్టు 3, ప్రభాతవార్త:** మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని మున్నంవారిపాలెం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై పీతా నాగబాబు కథనం ప్రకారం.. మండలంలోని మున్నంవారిపాలెం గ్రామానికి చెందిన కోకి పుష్పలమ్మ(40) చిన్న చితక పనులు చేస్తూ జీవించేది. నాలుగు సంవత్సరాల క్రితం మృత్యురాలు భర్త చనిపోయాడు. అప్పటి నుండి పిల్లలతో ఉండేది. గత కొంత కాలం నుండి సోపిరాల నూనె నాగరాజుతో వివాహేతర సంబంధం పెట్టుకొని తనకు సంబంధించిన 3 లక్షల నగదును అతనికి ఇచ్చింది. ఈ డబ్బులు తిరిగి తీసుకునే విషయమై మంగళవారం ఉదయం ఘర్షణ జరగగా మనస్థాపంతో చిన్నగంజాం పెట్రోల్ బంకు సమీపంలో పురుగు మందు తాగి అపస్మారక స్థితికి చేరింది. స్థానికులు గమణించి బంధువులకు సమాచారం ఇవ్వగా చిన్నగంజాం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లేలోగా పరిస్థితి విషమించడంతో చీరాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మంగళవారం రాత్రిమరణించారని ఎస్సై తెలిపారు. దీంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఆసుపత్రికి పంపి మృతురాలు కుమారుడు కోకి శివనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఉమామహేశ్వరి బలవన్మరణం వెనుక పాత్ర ఎవరిది?

### చంద్రబాబు పెట్టిన మానసిక క్షోభకు ఎందరో బలయ్యారు..

### సిబిఐ విచారణ కోరవచ్చు కదా!: విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగష్టు 3, ప్రభాతవార్త:** స్వర్గీయ ఎన్టీఆర్ కూతురు ఉమామహేశ్వరి బేలగా ఆత్మహత్య చేసుకుందంటే ఎవరూ నమ్మడం లేదని, సీబీఐ దర్యాప్తు కోరి నిజం నిజం నిగ్గు తేల్చాలి బాబన్నా? అంటూ వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆయన ట్వీట్టర్ వేదికగా పలు అంశాలను ప్రస్తావించారు. స్వర్గీయ ఎన్టీఆర్ కూతురు ఉమామహేశ్వరి మరణంపై అనుమానాలున్నాయని, మా చంద్రన్న వేధించాడా? లేదా ఇంకెవరైనా చంపి ఉరివేశారా? అనేది నిగ్గుతేల్చాలన్నారు. ఉమామహేశ్వరి బలవన్మరణం వెనుక తమ పాత్ర లేకుంటే తండ్రీకొడుకులిద్దరూ సీబీఐ విచారణ కోరవచ్చు కదా? అని ప్రశ్నించారు. టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం ఎన్టీఆర్ మరణానికి ఆయన అల్లుడు, పూర్వ సీఎం నారా చంద్రబాబునాయుడు పెట్టిన మానసిక క్షోభే కారణమనేది నిర్వివాదాంశం అని విజయసాయిరెడ్డి వివరించారు. 1994 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడింటే రెండు వంతుల మెజారిటీతో గెలిచి రామారావు మూడోసారి సీఎంగా ప్రమాణం చేశారన్నారు. కనీవినీ ఎరగని ఆధిక్యంతో సీఎం పదవి అధిష్టించిన మామ ఎన్టీఆర్‌ను ఏడాది కూడా తిరగకుండానే పదవీచ్యుతిడిని చేయాలని అప్పట్లో చంద్రబాబు ఆరంభం నుంచే కుట్రలు, కుతంత్రాలకు తెరతీశాడన్నారు. అప్పటికి ఏడాది ముందే ఎన్టీఆర్ రచయిత్రి లక్ష్మీపార్వతిని పెళ్లాడారన్నారు. 1985లో భార్య బసవరామ తారకం మరణానంతరం కుటుంబసభ్యులు తన ఆలనాపాలనా పట్టించుకోకుండా ముఖం చాటేయడంతో ఏకాకి అయిన ఎన్టీఆర్‌కు దగ్గరయ్యారు లక్ష్మీపార్వతి అని పేర్కొన్నారు.

అయితే, ఆమెతో తమ తండ్రి రెండో వివాహాన్ని ఆయన కుటుంబ సభ్యులు ఆమోదించకపోవడం చంద్రబాబుకు పదునైన ఆయుధంగా మారిందన్నారు. టీడీపీలో గ్రూపు రాజకీయాలు ఉధృతస్థాయిలో మొదలుబెట్టారు చంద్రబాబు అని విజయసాయిరెడ్డి వివరించారు. లక్ష్మీపార్వతి పేరు చెప్పి చంద్రబాబు టీడీపీ శాసనసభా పక్షంలో చెప్పుకోదగ్గ సంఖ్యలో పార్టీ ఎమ్మెల్యేలను తన వర్గంగా కూడగట్టడాన్ని ఎన్టీఆర్ స్వయంగా చూశారని, అయినా.. అల్లుడ్ని అదుపు చేయలేపోయారని వివరించారు. ఎప్పుడు లేని విధంగా రెండు శాఖలను అంటే ఆర్థిక, రెవెన్యూ శాఖలను చంద్రబాబుకు ఎన్టీఆర్ అప్పగించారని, స్పీకర్‌గా కూడా చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన యనమల రామకృష్ణుడ్ని నియామకం చేసేందుకు ఎన్టీఆర్ అంగీకరించారని పేర్కొన్నారు. ప్రజల కోర్కెల ఆధారంగా నా విధానాలు రూపొందించాను. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నేను కృషిచేస్తున్నాననే భావనతో వారు నాపై నమ్మకం ఉంచారు' అని 1995 ఆగస్టు 16న జరిగిన ఓ కార్యక్రమంలో రామారావు ఆవేశపూరితంగా మాట్లాడారన్నారు. బాబు వెన్నుపోటు పొడుస్తారని కానీ... రహస్య సమాలోచనలతో కుట్ర చేస్తారని అని కానీ రామారావు అంచనా వేయలేకపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇంటెలిజెన్సీ విభాగాన్ని సైతం చంద్రబాబు గుప్పెట్లో పెట్టుకున్నారన్నారు.

వాస్తవాలు ఎన్టీఆర్‌కు తెలియకుండా అన్ని రకాల ప్రభుత్వ వ్యవస్థలను తన కనుసన్నల్లో చంద్రబాబు నడిపించారని విజయసాయిరెడ్డి ట్వీట్టర్ వేదికగా వివరించారు. చంద్రబాబు క్షోభ హారికృష్ణకూ తప్ప లేదన్నారు.

కోడెల శివప్రసాదరావును సైతం దారుణంగా వాడుకుని వదిలేశారన్నారు. ఎన్టీఆర్ నాలుగో, ఆఖరి కూతురు కంఠంనేని ఉమామహేశ్వరి ఆత్మహత్య చేసుకోవడానికి ఆమెపై ఉన్న మానసిక ఒత్తిడి కారణమని, ఆమె కుటుంబ సభ్యులే మీడియాకు వెల్లడించారని విజయసాయిరెడ్డి వివరించారు. ఉమామహేశ్వరి చివరి రోజుల్లో ఎదుర్కొన్న మానసిక ఒత్తిడి, భరించలేకపోయిన క్షోభకు చాలా వరకు కారణం ఆమె బావ నారా చంద్రబాబునాయుడు, ఆయన కొడుకు నారా లోకేష్ అనే అరోపణలు కూడా వచ్చాయన్నారు.

# బాలిక స్కూటీని ఢీకొట్టిన కారు

### బాధితురాలిని పెళ్లి చేసుకోవాలని భయపెట్టిన నిందితులు


బాధితురాలి కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకుంటు్న వడిత్యా శంకర్ నాయక్

**అనంతపురం, ఆగస్టు 03, ప్రభాతవార్త బ్యూరో:** బాధితురాలు మైథిలికి తాము అండగా నిలబడతామని, నిదింతులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని ఎస్‌టి కమీషన్ సభ్యులు వడిత్యాశంకర్ నాయక్ తెలియజేశారు. కళ్యాణదుర్గం పట్టణంలో నివశిస్తున్న మైథిలి అనే ఇంటర్ రెండవ సంవత్సరం బాలిక స్కూటీపై వెళుతుండగా కారుతో ఢీ కొట్టి, అడవిలోకి తీసుకెళ్ళి పెళ్ళి చేసుకోవాలని తమ్ముడు వరుసయ్యు బాస్కర్, కుళ్ళాయప్పలు బలవంతం చేసిన సంఘటనపై స్పందించిన ఎస్‌టి కమీషనర్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ బాలికను బుధవారం విద్యుత్ నగర్ సమీపంలోని కుమార్ ఆసుపత్రికి చికిత్స పొందుతుండగా నేరుగా పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందులో మూడవ వ్యక్తి అయిన వివేక్ సహకారంతో వారి నుండి తప్పించుకొని బయటపడినట్లు బాధితురాలు తెలిపిందన్నారు. ఇలాంటి సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధితురాలికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం, ఎస్‌టి కమీషన్ అండగా ఉంటుందని, నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా కఠినంగా శిక్షించడమేకాకుండా కమీషన్ తరఫున బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. గిరిజన స్త్రీలేకాకుండా రాష్ట్రంలో ఏ ఇతర స్త్రీలపైనా ఎలాంటి అత్యాచారాలు జరిగకుండా ఉండేందుకు ప్రభుత్వం దిశ చట్టాన్ని, దిశాయాప్‌ను తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జున నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులునాయక్, జిల్లా అధ్యక్షులు సాక్షి ఆనంద్, రాయలసీమ యువజన అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాకే చిరంజీవి, జిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవనాయక్, వైఎస్ఆర్‌సిపి ఎస్‌టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ నాయక్, అనంతపురం మార్కెట్‌కమిటీ మెంబర్ రాజునాయక్, శ్రీశైలం రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాకేం జరిగినా.. పూర్తి బాధ్యత సిఎం జగన్‌దే!

### - సిఐ సురేందర్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి

### - ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా॥కెఎ.పాల్



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 3 ప్రభాతవార్త:** రాయలసీమకు చెందిన గత ముఖ్యమంత్రుల పాలనలో రాష్ట్రానికి అంతా నష్టమే తప్ప లాభం జరగలేదని,ఆ విషయాలను ప్రజలకు వివరించాలని తాను రాయలసీమ పర్యటనకు వస్తే అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ నాపై దాడులు చేయిస్తున్నారని,తనకు జరగరానిది ఏమైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా॥కెఎ.పాల్ అన్నారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం 5 గంటలకు తాను ఎస్వీ యూనివర్సిటీ హాస్టల్‌కు వెళ్లి అక్కడున్న విద్యార్థులతో వారి సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు.వారు వివిధ కారణాలు చెప్పారని,తాను కూడా ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పానన్నారు.అలాగే పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వద్దకు వెళ్లడానికి అవకాశం ఉందా అని అడిగితే ఎస్వీయూకు చెందిన వైసిపి విద్యార్థి యూనియన్ నేత ప్రేమ్‌కుమార్ ఉందన్నాడు.అతని మాటలు నమ్మి తాను అనుచరులతో కలిసి వెళ్లేలోపే అతను ఎవరికి ఫోన్ చేశాడో కానీ 5-45 గంటలకు ఎంఆర్.పల్లి సిఐ సురేందర్‌రెడ్డి పోలీసు సిబ్బందితో అక్కడికొచ్చి అనుమతి లేకపోయినా అక్రమంగా వచ్చావని, తనపై కేసు నమోదు చేయడమే కాకుండా తన చేతులు మెలితిప్పారని వాపోయారు.200 కోట్ల మంది ప్రజలకు,9 మంది ప్రధానులకు, ఆరుగురు ముఖ్యమంత్రులకు నా చేతులతో ఆశీర్వాదం చేశాను.అలాంటిది నా చేతులనే ఆ సిఐ మెలితిప్పాడు.గంటన్నర సేపు తనను కదలనివ్వకుండా సిఐ కట్టుదిట్టం చేశాడు.డిఎస్పీ నరసప్ప సంఘటనా స్థలానికి చేరుకుని పూర్వాపరాలు పరిశీలించి తనను వదిలిపెట్టడం జరిగిందన్నారు.తనను అవమానం చేసిన సిఐ సురేందర్‌రెడ్డిని తక్షణం సస్పెండ్ చేయాలని,లేని పక్షంలో తానే ఆ పని చేస్తానని సిఎం జగన్‌ను హెచ్చరించారు.జగన్ తండ్రి వైఎస్ఆర్ సిఎం కాక ముందు నుండి తన శిష్యుడేనని,జగన్ తాత,తల్లి,చెల్లెలు షర్మిల,బావ బ్రదర్ అనిల్,చిన్నాన్న వివేకానందరెడ్డి అందరూ తనవద్ద ఆశీర్వాదం తీసుకున్నవారేనన్నారు. తనకు సెక్యూరిటీ ఇప్పించాలని సెంట్రల్ యూనియన్ మినిస్టర్ సిఎం జగన్‌కు లేఖ రాస్తే ఇంతవరకు స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను సిబిఐ డైరెక్టర్‌కు పలుమార్లు జగన్ బెయిల్ రద్దు చేయవద్దని లేఖలు రాయడం జరిగిందన్నారు. ఈ అహంకారం చూపించే చంద్రబాబు ఇంటికి పరిమితమయ్యాడు. 2019లో అతను గెలవకూడదని రాత్రి పగలు ప్రార్థనలు చేశాను. అందుకే ఘోరంగా ఓడిపోయాడు. ఇప్పుడు జగన్ కూడా అదే తరహాలో ప్రవర్తిస్తున్నాడు.తాను శపిస్తే 2024లో చంద్రబాబు లాగే జగన్ కూడా డిపాజిట్లు కోల్పోయి ప్రతిపక్షంలో ఉంటాడని ధ్వజమెత్తారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ ఈరోజు కడపలో సాయంత్రం సమావేశం ఉందని,అలాగే గురువారం అనంతపురంలో,శుక్రవారం కర్నూలులో ఉంటుందని, సోమవారం సాయంత్రంలోపు సిఐ సురేందర్‌రెడ్డి తనకు క్షమాపణ చెప్పాలని,లేని పక్షంలో అతనిని సస్పెండయినా చేయించాలని సిఎం జగన్‌ను డిమాండ్ చేశారు.

# పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

## నీట మునిగిన పంటలు - ఇళ్లలోకి చేరిన వర్షపునీరు

**ఆస్పరి,ఆగస్టు 3,ప్రభాతవార్త:** మండలంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షానికి వాగులు,వంకలు పొంగిపొర్లి పంటలు నీటిమయమయ్యాయి. మంగళవారం అర్థరాత్రి నుండి ఓ మోస్తారు నుండి భారీ వర్షం కురవడంతో మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్లలోకి వర్షపునీరు చేరి పంటలు జలమయమయ్యాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాగులు,వంకలు నిండి పొలాల్లోకి వర్షపునీరు చేరడంతో రైతులు పంట పొలాలు దెబ్బతిన్నాయి. మండలంలోని ఆస్పరి,





తంగరడోన,బిల్లేకల్లు,పుటకలమర్రి,వలగొండ, ముత్తుకూరు,అట్టేకల్లు,కారుమంచి,డి కోటకొండ,చిగలి తదితర గ్రామాల్లోని లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్లలోకి వర్షపునీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పుప్పాలదొడ్డి వంక,హంద్రీనీవా నల్లవాగు వంక ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ వర్షం కురవడంతో పత్తి,వేరుశనగ,ఉల్లి,మిరప పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు.బిల్లేకల్లు,అట్టేకల్లు గ్రామాల్లో వర్షపునీరు ఇళ్లలోకి చేరడంతో కాలనీవాసులు డీజిల్ మోటర్లు పెట్టి పైపుల ద్వారనీటిని బయటకు తీశారు. అలాగే పలుచోట్ల చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి. పంటనష్టం అంచనా వేసి ప్రభుత్వానికి పంపుతాం. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి పంటలు నీట మునిగి దెబ్బతిన్న పంటలను సర్వేచేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని వ్యవసాయాధికారి మునెమ్మ తెలిపారు.

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 113.23 | 18,000 | 18,000 |
| నారాయణపూర్ | 37.64 | 36.35 | 20,000 | 23,310 |
| ఉజ్జయిని | 117.24 | 106.48 | 3,108 | 625 |
| జూరాల | 9.66 | 8.07 | 52,600 | 46,848 |
| తుంగభద్ర | 105.86 | 100.76 | 69,233 | 85,136 |
| శ్రీశైలం | 215.81 | 199.27 | 71,235 | 75,305 |
| నాగార్జునసాగర్ | 312.05 | 232.14 | 10,488 | 9,711 |
| మూసి | 4.46 | 2.80 | 4,876 | 4,876 |
| పులిచింతల | 45.77 | 38.41 | 3,780 | 10,400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.04 | 4,133 | 6,381 |
| సింగూరు | 29.91 | 28.51 | 3,125 | 3,125 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 12,600 | 12,600 |
| శ్రీరామసాగర్ | 90.31 | 76.42 | 17,210 | 13,150 |
| మధ్యమానేరు | 27.50 | 20.28 | 7,500 | 9,859 |
| దిగువ మానేరు | 24.07 | 21.14 | 15,637 | 14,361 |
| కడెం | 7.60 | 3.91 | 2,763 | 2,763 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.85 | 15,513 | 15,513 |



# శవరాజకీయాలను 'బాబు' వదులుకోలేక పోతున్నారు..

**ఎన్టీఆర్ కూతురు బేలగా ఆత్మహత్య చేసుకుందంటే ఎవరూ నమ్మరు**

**చంద్రబాబుకు దగ్గర వాళ్లే ఎందుకిలా అర్థాంతరంగా చనిపోతున్నారు?**

**ట్వీట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

చంద్రబాబుకు అచ్చొచ్చిన శవరాజకీయా లను మాత్రం వదులుకోలేక పోతున్నారంటూ వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ట్వీట్టర్ వేదికగా విమర్శించారు. 'ఇంట్లో పార్థివదేహం పెట్టుకొని టీడీపీ జూం మీటింగ్ పెట్టడాన్ని సొంతపార్టీ నేతలే చంద్రబాబుని ఛీ కొడుతున్నారు. ప్రజలు ఛీకొట్టి, సొంత పార్టీ నేతలతో ఛీ కొట్టించుకున్నా.. అలవా టైన అచ్చొచ్చిన శవరాజకీయాలు మాత్రం బాబు వదులుకోలేకపోతున్నాడు' అంటూ పేర్కొ న్నారు. మరో ట్వీట్‌లో 'ఉమామహేశ్వరి మరణంపై అనుమానాలున్నాయి. మా చంద్రన్న వేధించాడా? లేదా ఇంకెవరైనా చంపి ఉరివేశారా? ఎన్టీఆర్ కూతురు బేలగా ఆత్మహత్య చేసుకుందంటే ఎవరూ నమ్మడం లేదు. సీబీఐ దర్యాప్తు కోరి నిజం నిజం నిగ్గ తేల్చాలి బాబన్నా.' అంటూ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అప్పట్లో మిగతా 11లో





# ప్రమాదాలకు కారణాలు తెలిసే వరకూ సీడ్స్ మూసివేత

**కార్మికులకు అండగా సీఎం జగన్మోహన్ రెడ్డి -బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు -పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై ఉన్నత స్థాయి కమిటీ**

**రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి అమర్‌నాథ్**

విశాఖపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త

అచ్యుతాపురం బ్రాండిక్స్ ఆవరణలోని సీడ్స్ పరిశ్రమలో మంగళవారం జరిగిన గ్యాస్ లీక్ ప్రమాదంలో అస్వస్థతకు గురై అనకాపల్లి వైద్య శాలలో చికిత్స పొందుతున్న బాధితులను రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌న్నాథ్ బుధవారం పరామర్శించారు. ఇతర ఆరోగ్య పరిస్థితులపై డిఎం అండ్ హెచ్ఓ హేమంత్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్‌ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు పూర్తిగా నయం అయ్యేవరకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు. కంపెనీలో మంగళవారం రాత్రి వెలువడిన విషవాయువుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే బాధితులతో మంత్రి అమర్‌నాథ్ స్వయంగా మాట్లాడి ఘటన జరిగినప్పటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం తాము క్యాంటీన్‌కి వెళ్తున్నప్పుడు కాలిన వాసన వెలువడిందని అప్పటికే తమకు కళ్లు తిరిగి, వాంతులు అవడంతో వెంటనే తాము పనిచేస్తున్న స్థలానికి వచ్చేశామని చెప్పారు. మరి కాసేపట్లో అందరం కళ్లు తిరిగిపోయామని చెప్పుకొచ్చారు. వెంటనే యాజమాన్యం తమను ఆసుపత్రికి తరలించిందని పేర్కొన్నారు. దీనిపై మంత్రి అమర్‌నాథ్ స్పందిస్తూ మీరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, పూర్తిగా నయం అయ్యే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి అమర్‌నాథ్ మీడియాతో మాట్లాడుతూ సీడ్స్‌లో ఇటువంటి సంఘటన రెండోసారి జరగడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తోందని అన్నారు. దాదాపు 121 మంది అస్వస్థతకు గురైనట్లు తెలిసిందని ఇది చాలా బాధాకరమని అన్నారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారని అమర్‌నాథ్ తెలిపారు. గతంలో కూడా ఈ కంపెనీలో గ్యాస్ లీక్ అయినప్పుడు అందుకు గల కారణాలు తెలుసుకునేందుకు ఒక కమిటీని వేశామని, అందులో జిల్లా స్థాయి అధికారులు, పరిశ్రమల శాఖకు చెందిన అధికారులు, ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఉన్నారని చెప్పారు. ఈ కమిటీ సీడ్స్ నుంచి కొన్ని శాంపిల్స్ సేకరించి పరీక్షించగా అందులో కాంప్లెక్స్ గ్యాస్ ఉన్నట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చిందని మంత్రి అమర్‌నాథ్ మిగతా 11లో

## రూ.470 కోట్లతో ఏలేరు ఎడమ

# ప్రధాన కాలువకు మరమ్మతులు

**తక్షణం చేపట్టాలంటూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి దాడిశెట్టి రాజా అధికారులకు ఆదేశం**



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

ప్రజల తాగునీటి అవసరాలకు, స్టేక్ హోల్డర్ కంపెనీలకు నీటికి ఎటువంటి ఇబ్బంది రాకుండా ఏలేరు ఎడమ ప్రధాన కాలువ మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి దాడిశెట్టి రాజా అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏలేరు కాలువ మరమ్మతుల నిర్వహణకు సంబంధించి పలు అంశాలపై మంత్రి దాడిశెట్టి రాజా సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏలేరు ఎడవ ప్రధాన కాలువ నిర్వహణ పనులు ప్రాధాన్యతా అంశమని, ప్రజలకు, స్టేక్ హోల్డర్ కంపెనీలకు నీటి సమస్య రాకూడదని, ఇది దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఏలేరు ఎడమ ప్రధాన కాలువ మరమ్మతులకు ప్రభుత్వం సుమారు రూ.470 కోట్లు కేటాయించిందన్నారు. తూర్పు గోదావరి జిల్లా నుంచి విశాఖ వరకు సుమారు 150 కిలోమీటర్లు కాలువ వున్నదని, దీనిలో చాలా వరకు నిర్వహణ లేక నీరు వృధా అవుతుందని, తక్షణం మరమ్మతులు చేయాల్సిందేనని పేర్కొన్నారు. దీనిలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 68 కిలోమీటర్లు ఉన్నదని తెలిపారు. మొదటగా తూర్పు గోదావరి జిల్లాలో మరమ్మతులు ప్రారంభించేనట్లయితే విశాఖ జిల్లాలో నీటి అవసరాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఏలేరు ప్రధాన కాలువ నుంచి విశాఖ జిల్లా ప్రజల తాగునీరు, ఆర్ఐఎన్ఎల్, ఎన్టీపీసీ, ఏపీఐఐసీ తదితర పరిశ్రమల అవసారలకు నీటిసరఫరా జరుగుతుందని తెలిపారు. కాలువ మరమ్మతులు చేపట్టినట్లయితే, అది పూర్తయ్యే వరకు వీరికి నీటి సమస్య లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. జీవీఎంసీ పరిధిలో ప్రజల నీటి అవసరాల కోసం స్టీల్‌ప్లాంట్, మేఘాద్రిగెడ్డల నుంచి నీటి సరఫరా ఉంటుందని ఇంజనీర్లు వివరించారు. స్టేక్ హోల్డర్ కంపెనీలకు 60 రోజుల నీటి అవసరాలకు సరిపడా స్టోరేజ్ ట్యాంకులు కలిగి వున్నాయని మిగతా 11లో

## నత్తనడకన జరుగుతున్న

# జలజీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలి

**లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ వేచలపు**



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలంలోని లంకవానిపాలెం గ్రామంలో నత్తనడకన జలజీవన్ మిషన్ పనులు నడుస్తున్నాయని ఆ గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు వివరించారు. బుధవారం లంకవానిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జల జీవన్ మిషన్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ఆ ప్రజలు దాహార్తిని తీర్చాలన్నారు. పనులు మొదలుపెట్టి నెలలు గడస్తున్నప్పటికీ ఏ మాత్రం కూడా పూర్తికాకుండా ఉండడం విడ్డూరంగా వుందన్నారు. మంచినీళ్ల లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఏ పార్టీ అయినా, ఏ రాజకీయ నాయకులైనా మండలానికి ఈశాన్య గ్రామమైన లంకవానిపాలెం నుంచే ప్రచారాలు ప్రారంభిస్తారని, ప్రచారాలకు మాత్రమే పరిమితమైన లంకవానిపాలెం గ్రామ ప్రజల సమస్యలను ఎవరు కూడా తీర్చడం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల కు శుద్ధ తాగునీరు నేటికీ దొరకడం లేదనీ, త్రాగునీరు బాగుంటే పలు రోగాలకు చెక్ పెట్టవచ్చునని వైద్యులు చెబుతున్నారనీ అన్నారు. అన్ని ఇళ్ళకూ కుళాయి కనెక్షన్లు ఇచ్చి మంచినీటిని అందివ్వాలని ప్రభుత్వాలు మిగతా 11లో

# జగనన్న చేదోడు 5వ విడత పంపిణీ

**అనకాపల్లి కలెక్టరేట్‌లో సీఎంతో వర్చువల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి అమర్‌నాథ్**



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న చేదోడు పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు ఐదవ విడత లబ్ధిని బుధవారం ఆయన విడుదల చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని కలెక్టర్, ప్రజాప్రతినిధులు, మంత్రులతో వర్చువల్‌గా మాట్లాడారు. అనకాపల్లి కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే కన్నబాబురాజు, జిల్లా పరిషత్ ఛైర్మన్ సుభద్ర, కలెక్టర్ రవి సుభాష్, జాయింట్ కెలెక్టర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లాలో రూ.17.47 కోట్లు విడుదల

అనకాపల్లి జిల్లాలో 17,478 మందికి ఐదవ విడత లబ్ది కింద రూ.17.47 కోట్ల విడుదల చేశారు. ఈ పథకం కింద తీసుకున్న రుణాన్ని తిరిగి సక్రమంగా చెల్లించిన 42,878 మందికి 77.58 లక్షల రూపాయల వడ్డీని తిరిగి చెల్లించారు. మంత్రి అమర్‌నాథ్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీచేశారు.

# నేడే పాయకరావుపేటకు జగన్‌రాక

**అధికారులు కట్టుదిట్టమైన బందోబస్తు**



పాయకరావుపేట, ఆగష్టు 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి4వతేదీగురువారం పాయకరావుపేటకురానున్నారు. పెదపాటి మే ఘరంజన్ ఎపిఎస్సీకార్పోరేషన్ ఛైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీ దంపతుల కుమార్తె దయానా చంద్ర కాంతం అల్లుడు సుధీర్‌కుమార్ వివాహం స్థానిక వైజంక్షన్ జగతాఅప్పారావు పంక్షన్ హాలు వద్ద ఉద యం 10గంటల ప్రాంతంలో జరగనున్నందున ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ వివాహ కార్యక్రమంనకు ముఖ్యమంత్రి జగన్ విచ్చేస్తున్నారు.

ఈనేఫధ్యంలో జిల్లాకలెక్టర్, ఎస్పీ స్థాయిఅధికారులు మూడురోజుల ముందుగానే భద్రతాపరమైన చర్యలు పట్ల ప్రత్యేక దృష్టిసారించారు. ముఖ్యమంత్రి జగన్ వచ్చి వెళ్ళే ప్రాం తాల వద్ద కట్టుదిట్టమైన భద్రతాచర్యలు చేపడు తున్నారు. ఆప్రాంతాలన్నీ బ్లీచింగ్‌తో ఇప్పటికే పరిశుభ్ర వాతావరణంగా స్థానిక అధికారులు తీర్చిదిద్దారు. జగన్‌ముందుగా ప్రక్కజిల్లా తునిలో హెలీప్యాడ్‌లో దిగు తారు. అనంతరం 11.40నుంచి మిగతా 11లో

# యాజమాన్యం అప్రమత్తం

**వైద్య సంరక్షణ కోసం పలువురి ఆస్పత్రికి తరలింపు**

**సహచరుల భద్రత, శ్రేయస్సు అత్యంత ముఖ్యం**

**సీడ్స్ యాజమాన్యం స్పష్టత**

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండంలోని సీడ్స్ ఇంటిమేట్ అపరల్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్(సీడ్స్)లో మంగళవారం జరిగిన సంఘటనకు సంబంధించి బాధితులకు తాము తక్షణం వైద్య సేవలందించినట్టు ఆ సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. సంఘటనకు జరగక ముందు కొంతమంది వాతావరణంలో అసహ్యకరమైన వాసన వస్తోందని సమాచారం అందించారని, ఆ సమాచారం నేపధ్యంలో తాము అప్రమత్తమై మిగతా 11లో

# 10న 'గ్రేటర్' కౌన్సిల్

**6 అంశాలతో అజెండా రూపకల్పన**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని ఈ నెల 10వ తేదీన నిర్వహించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన జరగనున్న ఈ కౌన్సిల్ సమా వేశంలో ఆరు అంశాలతో కూడిన అజెండాను రూపొందించారు. వీటితో పాటు టేబుల్ అజెండా కూడా రూపొందించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. జీవీఎంసీలో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీల్లో అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులకు అప్కాస్ ద్వారా చెల్లింపు జరిగే వరకు స్థానిక టిఎల్ఎఫ్ ద్వారా చెల్లించేందుకు, జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 12 సంవత్సరాలు సర్వీసు మిగతా 11లో



# రాజన్న రాజ్యంలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు

విశాఖపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త

విశాఖపట్నం పశ్చిమ నియజకవర్గం సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్ బుధవారం 57వ వార్డు ఊర్వశి జంక్షన్ ఏరియాలో తుమ్మడ పాలెం సచివాలయం నెం.1086301 పరిధిలో వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని 300 ఇళ్లు సందర్శించి, సంక్షేమ పథకాలు కోసం అడిగి తెలుసుకోగా జగనన్న ప్రభుత్వం వచ్చాక సంక్షేమ మిగతా 11లో



# 8 మంది ఎస్సైలకు స్థాన చలనం

విశాఖ క్రైం - ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎనిమిది మంది ఎస్సైలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. సిటీ విఆర్‌లో ఉన్న కె.భాస్కరరావును గాజువాక క్రైంకు విఆర్‌లో ఉండి త్రీ టౌన్ ట్రాఫిక్‌కు అసిస్టెంట్ చేయబడిన రెడ్డి అసిరితతను పెందుర్తి లా అండ్ ఆర్డర్‌కు విఆర్‌లో మిగతా 11లో

**విశాఖకు తలమానికంగా క్రూజ్ టెర్మినల్ ప్రాజెక్టు : ఎంపి జివిఎల్**

వార్త12లో

# గడప గడపలో ఎమ్మెల్యే అవంతికి సాదర స్వాగతం

**-ప్రజా సమస్యలపై నేనున్నానని ఎమ్మెల్యే అవంతి హామి**



జగదాంబ,ఆగస్టు 3, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలంలో పద్మనాభం పంచాయతీలో తొలిరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావుకు అడుగు అడుగున సాదరస్వాగతం లభించింది. అనంతరం అవంతి పద్మనాభం మండలంలోనిఇసుకపాలెంలో ఇంటింటికి తిరిగి ప్రజలవద్దకు మిగతా 11లో

## సీడ్స్‌ను సందర్శించిన మంత్రి అమర్‌నాథ్


# గ్యాస్ లీక్ ఘటనపై ఆరా



విశాఖపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త

బ్రాండిక్స్ కంపెనీ ఆవరణలో ఉన్న సీడ్స్ పరిశ్రమలో గ్యాస్ లీకై పలువురు అస్వస్థతకు గురైన ప్రదేశాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ బుధవారం పరిశీలించారు. మంత్రి వెంట ఎమ్మెల్యే కన్నబాబు రాజు, కలెక్టర్ రవి సుభాష్ తదితరులు ఉన్నారు. గ్యాస్ లీక్ అయిన ఎం-1 యూనిట్‌ను పరిశీలించారు. కార్మికులు ఎన్ని గం.లకు బయటకు వచ్చారు? ప్రమాదకర గ్యాస్ ఎక్కడ నుంచి బయటకు వచ్చింది? వరుసగా రెండుసార్లు ఇటువంటి మిగతా 11లో

# చెప్పిందే చేస్తున్నాం.. చేసేదే చెప్తున్నాం : ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక, ఆగష్టు3, ప్రభాతవార్త.

ఎన్నికల ముందు ఏమైతే చెప్పామో అదే అమలుచేస్తున్నామని ఇప్పుడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేసిందే చెబుతున్నామని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత ఆధ్వర్యంలో సింహగిరికాలనీ సచివాలయం పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నవరత్నాలు అమలుతో పేద ప్రజల జీవితాల్లో సంతోషం నెలకొందన్నారు. ఇంటి నిర్మాణం చేసుకునే వారికి అడిగిందే తడువుగా పక్కా గృహాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ మిగతా 11లో

## మూడు పిఏసిఎస్‌లకు చైర్‌పర్సన్లు నియామకం

పాయకరావుపేటరూరల్, ఆగష్టు 3 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలంలో పాయకరావుపేట, శ్రీరామపురం, నామవరం ఈమూడు గ్రామాల్లోదేవవరపురాజేష్‌ఖన్నా నియమి తులు కాగా పర్సన్‌లుగా దేవవరపుశ్రీను వాస రావు, అల్లుచంటి నియమించబడ్డారు. శ్రీరామ పురం పిఏసిఎస్ చైర్‌పర్సన్‌గా చిక్కాలసత్య సుబ్బలక్ష్మి నియమితులు అయ్యారు. పర్సన్ లుగా గంగిరెడ్డి వెంకటరమణ, నీలాపు బాలకృ ష్ణారెడ్డి నియమితుల య్యారు. నామవరం పిఏసిఎస్ చైర్‌పర్సన్‌గా సుందరీలత నియమితులు కాగా పర్సన్‌లుగా పక్కుర్తి మాధవరావు, అడపా నాగ సత్యనారాయణ నియమితులయ్యారు.

## మూసివేసిన చక్కెర కర్మాగారాలను తెరిపించాలి

పాయకరావుపేట, ఆగష్టు 3 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో మూసివేసిన చక్కెరకర్మాగారాలను తెరిపించి ఆధునీకీకరణ చేయాలనిగత3ఏళ్ళుగా జీతాలు లేక పస్తులతో జీవిస్తున్న తాండవా, ఏటికొప్పాక చక్కెరఫ్యాక్టరీకార్మికులకు జీతాలు చెల్లించాలని ఏపిరైతు సంఘం అనకాపల్లి జిల్లాకార్యదర్శి ఎంఅప్పలరాజు డిమాండుచేసారు. ఈమేరకు బుధవారం అప్పలరాజు ఒకప్రకటన విడుదలచేసారు. విభజింపబడ్డ అనకాపల్లి జిల్లాలో వ్యవసాయరంగం చాలాప్రాధాన్యతతో కూడుకున్నదని ముఖ్యంగా చెరుకుపంట షుగర్‌ఫ్యాక్టరీలు అత్యంత కీలకంగా చెప్పారు. రా ష్ట్రంలో వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తాండవా ఏటికొప్పాకషు గర్‌ఫ్యాక్టరీలను మూసివేసి జిల్లారైతాంగానికి షుగర్‌ఫ్యాక్టరీలకు అన్యాయంచేసారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మహాసంకల్పపాదయాత్ర సంధర్భంగా జిల్లా రైతాంగానికి అనేక హామీలు ఇచ్చారన్నారు. వైఎస్‌ఆర్‌సిపి అధికారంలోనికి వచ్చిన వెంటనే చక్కెరకర్మాగారాలనుఆధునీకీకరించి లాభాలలో నడిపిస్థామని తెలిపారన్నారు. అయితే ప్రభుత్వంఅధికారంలోనికి వచ్చి 3ఏళ్ళు అవుతున్నా షుగర్‌ఫ్యాక్టరీలను ఆధునీకీకరించడానికి నయాపైసా నిదులు మంజూరు చేయలేదని తెలిపారు. స్వాతంత్రపోరాటస్ఫూర్తితో1932 సంవత్సరంలో ఏర్పాటుచేసిన ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఏటికొప్పాక షుగర్‌ఫ్యాక్టరీని కూడా మూసివేయడం అత్యంత దారుణమైనపని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి తాను ఇచ్చిన హామీలకు కట్టుబడి షుగర్‌ఫ్యాక్టరీలనుతెరిపించి ఆధునీకీకరించి నడిపించాలని 3ఏళ్ళగా జీతాలులేక పస్తులతో జీవిస్తున్న తాండవా ఏటికొప్పాక షుగర్‌ఫ్యాక్టరీ కార్మికులకుజీతాలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్‌చేసారు.

## పాఠశాల గ్రంథాలయానికి బీరువా బహూకరించిన పూర్వ విద్యార్థులు

నక్కపల్లి, ఆగష్టు 3 ప్రభాతవార్త



నక్కపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు 1997-98వ విద్యాసంవత్సరంలో 10వతరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు పాఠశాల గ్రంధాలయానికి రూ10వేల విలువచేసే బీరువాను బుధవారం బహూకరించారు. పూర్వ విద్యార్థులు మేడేటిశంకర్ కోసూరిశ్రీను, దాకారపు అప్పారావు, మామిడి నూకరాజు చేతుల మీదుగా హెచ్‌ఎం రాణిలలితకు అందించారు. పూర్వవిద్యార్థులు పాఠశాల కుచేస్తున్న సేవలను హెచ్‌ఎం రాణిలలిత ప్రశంసించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలనికోరారు. ఈకార్యక్ర మంలో ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్‌ఆచార్యులు టివిరమణ తదితరులు పాల్గొన్నారు.

## దాడిశెట్టిరాజాను కలిసిన వీసం

నక్కపల్లి, ఆగష్టు 3 ప్రభాతవార్త



రాష్ట్రమంత్రి దాడిశెట్టిరాజాను నక్కపల్లిలో వైసీపీ నాయకులు బుధవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిసారు. కాకినాడజిల్లా తునినుండి అనకాపల్లి వైపుగా వెళుతున్నమంత్రి రాజా నక్కపల్లిలో కాస్తంతసేపు ఆగారు. వైసీపీనాయకులు వీసం రామకృష్ణ, తళ్ళా భార్గవ్, గంటాతిరుపతిరావు, బంగారాజు తదితరులు కలిసారు. 4వతేదీ గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తుని పాయకరావుపేట పట్టణాలకు వస్తున్న సంధర్భంగామంత్రులంతా ఏర్పాట్ల పర్యవేక్షణలో బిజీగా కనిపించారు.

## చోడవరం నియోజకవర్గానికి 1659 పింఛన్లు మంజూరు

చోడవరం, ఆగష్టు 3, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గానికి కొత్తగా 1659 పింఛన్లు మంజూరయ్యాయని అందులో చోడవరం మండలానికి 490మందికి మంజూరయ్యాయని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులందరికీ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలను వివరించారు. కొత్తగా ఎవరికైనా అర్హత వున్నవారు అర్జి పెట్టుకోవాలని పార్టీలకు అతీతంగా పింఛన్లు మంజూరు చేసిన ఘనత సీఎం జగన్ దేనని సంవత్సరంలో జూన్, డిసెంబర్ నెలలో కొత్త పింఛన్లు మంజూరు చేస్తారని తెలిపారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో 175స్థానాల్లో వైసీపీ గెలిచి ప్రభంజనం సృష్టిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడువాక సత్యారావు, జెడ్పీటీసీ మారిశెటి విజయశ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసులమ్మ, వైస్ ఎంపీపీ బైన కుమారి, ఈశ్వరరావు, వల్లా నరసింహారావు, బొడ్డేడ సూర్యనారాయణ, మూడెడ్ల శంకరరావు, దొడ్డి వెంకట్, వార్డుమెంబర్ మరియు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఒరుగంటి నెహ్రూబాబు, ఉపసత కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, చందు రాంబాబు, బండి శ్రీను, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ తంగడబిల్లి జగ్గారావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు ఈవోఆర్డీ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరం పాఠశాలలో ఆటల పోటీలు

చోడవరం, ఆగష్టు 3, ప్రభాతవార్త



చోడవరం మండలం లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఘనంగా ఆటల పోటీలను లక్కవరం సర్పంచ్ రమణ క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుపై ఎంత శ్రద్ధ అవసరమో అలాగే క్రీడలపై కూడా అంతే అవసరమని ఆటలు ఆడటం వలన మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా మన పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జీజేసుందర్‌సింగ్, వంటాకు గోవింద, పీఈటీ సింగంపల్లి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 5వ మెగా జాబ్ మేళా

నర్సీపట్నం, ఆగష్టు 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు అవంతి గ్రూప్స్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన విశాఖ జిల్లా తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజ్ లో 20కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ అధికారి సాయిచైతన్య తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 20కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు వుంటాయని తెలిపారు. పదవ తరగతి నుంచి పీజీ, ఐటీఐ, డిప్లమా, ఎని బీటెక్, ఎంటెక్ పూర్తి చేసిన యువతి యువకులు ఈ జాబ్‌మేళాకు హాజరు కావచ్చున్నారు. కంపెనీ వివరాలను ఏపీఎస్‌ఎస్‌డీసీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చుని వివరించారు. మరిన్ని వివరాలకు సంపత్ 7989330319 నెంబరులో సంప్రదించవచ్చన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే యువతీ, యువకులకు స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం వుంటుందన్నారు. జిల్లాలో వున్న ప్రముఖ ఐటీ కంపెనీ మరియు ఆటో మొబైల్ కంపెనీలు, ఫార్మా కంపెనీలు, సేల్స్ అండ్ సర్వీస్ కు సంబంధించి కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థి అప్‌డేటెడ్ రెస్యూమ్ తో హాజరు కావాల్సి వుంటుందన్నారు.

## నాలుగు వందల మంది ఇంజనీర్లకు రిక్రూట్‌మెంట్

జగదాంబ, ఆగష్టు 3, ప్రభాతవార్త

రానున్న రెండు నెల్లలో టెక్రియాన్ టాలెంట్ అక్విజిషన్ బృందాలు దేశంలోని అనేక ఇంజనీరింగ్ కళాశాలలను సందర్శించి నాలుగు వందల మంది ఇంజనీర్లను రిక్రూట్ చేసుకోనుందని రిక్రూట్‌మెంట్ క్యాంపస్ డ్రైవ్ ను ప్రారంభించిన టెక్రియాన్ సిఇఒ జె.విజయన్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎంపికైన ఇంజనీర్లు గ్లోబల్ ఇన్నోవేషన్ జట్టులో భాగం అవుతారని తెలిపారు. టెక్రియాన్ భారతదేశం, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ వ్యాప్తంగా రెండు వేల ఇన్నోవేటర్లతో వేగంగా అభివృద్ధి చెందుతోందని సిఇఒ విజయన్ తెలిపారు.

## దేదీప్యమానంగా సింహగిరి అభివృద్ధి

ధర్మకర్తలమండలి సభ్యులతో చర్చించిన ఇఓ భ్రమరాంబ -మూడు ప్రాంతాల్లో అప్పన్న స్వాగత ద్వారాలు ఏర్పాటు

సింహాచలం, ప్రభాతవార్త -



శ్రీవరహాలక్ష్మీనసింహా స్వామివారి దేవస్థానంను అందరి సహకారంతో మరింతగా అభివృద్ధి చేయనున్నట్లు ఆలయ ఇవో దర్భముళ్ళ భ్రమరాంబ అన్నారు. నూతన ఇవోగా బాధ్యతలు స్వీకరించిన భ్రమరాంబను బుధవారం కొండదిగువన ఇవో కార్యాలయము పలువురు ధర్మకర్తలమండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. శ్రావణమాసంలో గర్భలయంలో నిర్వహిం చాల్సిన ఆర్జిత సేవలు ,ఇతర పూజాది కార్యక్రమాలు ,ఇతరత్రా అంశాలపై ఇవో సభ్యులు అభిప్రా యాలు అడిగి తెలుసుకున్నరు. శ్రావణమాసం వరకు మాత్రమే భక్తుల సౌకర్యార్థం సహస్రనామార్చన లక్షతులసి పూజ స్వర్ణ పుష్పర్చన ,స్వరణతులసిదలార్చన సేవలను ప్రతిపాదనలు తయారు చేశారు. వీటిని సభ్యులకు వివరించి తదుపరి రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ అనుమతి కి పంపిస్తున్నట్లు ఇవో చెప్పారు. అక్కడ నుండి తగిన అనుమతులు రాగానే శ్రావణమాసంలో ఆయా ఆర్జితసేవలును గర్భాల యంలో భక్తులకు అందుబా టులోకి తీసుకువస్తామన్నారు. ఇదే సమయంలో ఆలయము బయట కూడా ఆయా ఆర్జిత సేవలు యధాతధాంగా కోనసాగుతాయని ఇవో చెప్పారు.

### కమిషనర్‌కి పంపిన ఆర్జిత సేవలు ప్రతిపాదనలు

స్వర్ణపుష్పార్చన ఆర్జిత సేవలు ప్రతి గురువారం ఉదయం 7నుండి 8గంటలు మధ్య గర్భాలయంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. 5,116 రూపాయలు టికెట్ పై దంపతులు ఈ సేవ కు అనుమతిస్తామన్నారు. పూజ చేయించుకున్న వారికి కల్యాణం లడ్డు ,చక్రపోంగలి రెండు పెలిహోర ప్యాకెట్లు ,రెండు లడ్డూలు ,ఒక కండువా ఒక రవికను అందజేస్తామన్నారు.గర్భాలయం బయట ఆది వారం నిర్వహించే స్వరణపుష్పార్చనకు మాత్రం రెండు వేల నూట పదహారు రూపాయలు స్వర్ణ తులసిదళార్చన కూడా ఏకాదశి పర్వదినం రోజు గర్భాలయం లో నిర్వహిస్తామన్నారు. ఆలయం బయట మాత్రం 2,116 చెల్లించి గతంలో మాదిరిగా ఈ సేవలో పాల్గోనవచ్చు అన్నారు. లక్షతులసి పూజకు సంబందించి మంగలవారం ఉదయం 7నుండి 9 గంటలు మధ్య రెండు గంటల పాటు గర్భాలయంలో నిర్వహించడం జరుగతుందన్నారు.ఈ సేవలో పాల్గోనే భక్తులు 5,116 చెల్లించి దంపతులు పాల్గోనవచ్చు అన్నారు.ధర్మకర్తల మండలి సభ్యుడు గంట్ల .శ్రీనుబాబు దినేష్‌రాజు, సంపంగి శ్రీనివాసరావు ,పాత్రుడు సతీష్, శ్రీదేవివర్మ ,ఎం.రాజేశ్వరి ,డి.రామలక్ష్మి ప్రత్యేక ఆహ్వానితులు చందుయాదవ్ గేదెల వరలక్ష్మి తదితరలు పాల్గోన్నారు.

## ప్రముఖుల జీవిత చరిత్రలు చదవాలి

-సెంట్రల్ యూనివర్శిటీ ఆచార్య కె.రామచంద్రరావు

జగదాంబ, ఆగస్టు 3, ప్రభాతవార్త



విద్యార్థులు పాఠ్యపుస్తకాలతపాటు, ప్రముఖుల జీవితచరిత్రలను కూడా చదవాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ఎకనామిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆచార్య కె.రామ చంద్రరావు అన్నారు. బుధవారం మారికవలసలోని విద్యాలయ స్కూల్‌ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ వంటి ప్రముఖుల జీవిత చరిత్రలనుంచి ఎంతో ప్రేరణ లభిస్తుందన్నారు. చిన్న చిన్న టెక్నిక్స్‌తో మనిషి మెదడులోని కుడి, ఎడమ భాగాలు రెండింటినీ ఎలా సమర్థవంతంగా వాడుకోవచ్చో వివరించారు. విద్యార్థులు తమ సబ్జెక్టుల అధ్యయనంలో పాఠ్యపుస్తకాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ప్రస్తుత సిసిఇ విధానంలో ప్రైవేట్ స్టడీ మెటీరియల్ కంటే పాఠ్యపుస్తకాలను కూలంకషంగా చదవడం వల్ల అత్యధిక మార్కులు పొందవచ్చన్నారు. అనంతరం పాఠశాలభధనా సిబ్బదితో మాట్లాడి, నూతన విద్యావిధానం అమలుతో ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆచార్య రామచంద్రరావుకు పాఠశాల డైరెక్టర్ జి.శివానంద్,సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

## స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ ఎన్జీవో సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలి

జగదాంబ, ఆగస్టు 3, ప్రభాతవార్త



స్మార్ట్ యోజన ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ,ఎఐటియుసి అల్లూరి జిల్లాకో కన్వానర్ అమర్‌లు పాల్గొని మాట్లాడుతూ 2018లో ప్లానింగ్ డిపార్ట్‌మెర్ట్ పేరుతో, లిఫ్ట్ రూరల్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ,స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీల ఎన్జీవో సంస్థలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అవుట్ సోరి ్సంగ్ ఉద్యోగాల పేరిట రాష్ట్రవ్యాప్తంగా 6 వేల మందిని లక్షలాది రూపాయలు ఉద్యోగాల పేరుతో వసూలు చేసి మోసం చేయడం జరిగిందని ఆరోపించారు. అలాగే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గవరన్మఎంట్ ఆప్ ఆంధ్రప్రదేశ్ అని ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఉద్యోగాలు పేరిట లక్షా యాభైవేల నుండి ఏడు లక్షల రూపాయల వరకూ డబ్బులు వసూలు చేయడం జరిగిందన్నారు.ఈ సంస్థలో పనిచేసిన ఎంప్లాయ్‌లకు 11 నెలల నుండి జీతాలు బకాయిలు ఉన్నాయన్నారు. వీరికి న్యాయం జరిగేంత వరకు ఎఐటియుసి పోరాటం చేస్తుందన్నారు. పాత ఉమ్మడి జిల్లాలో దాదాపు ఆరువేల మంది కార్మికులు రోడ్డుపాలయ్యారన్నారు.జీతాల విషయం అడిగితే సెంట్రల్ గవర్నమెంట్ ఉండి, రాష్ట్ర ప్రభుత్వం నుండి పండింగ్‌రావాల్సి ఉందని వచ్చిన మరుక్షణమే ఇస్తానని చెప్పడం జరుగుతుందన్నారు. వీరికి సంబంధించిన ప్రాజెక్ట్ వివరాలు, ఇతర వివరాలు తెలపకపోవడమే కాకుండా జీతాలు అడిగిన ఎంప్లాయిస్‌పై దుర్భాషలాడి బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. వీళ్ళకు న్యాయం జరిగేంతవరకు ఎఐటియుసి వీరి పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఈ మోసాలకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ యోజన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎన్.శంకర్, కె.రాజేష్, ఎస్.శ్రీను, పి.రాజేష్,ఎస్.శ్రీను, వరప్రసాద్, మూర్తి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిటీ ప్లానర్ ఆదేశాలు సైతం భేఖాతర్

గాజువాక, ఆగష్టు3, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు బొట్టవానిపాలెంలో జరుగుతున్న అక్రమ నిర్మాణం పై వార్త పత్రికలో కధనం రావడంతో స్పందించిన డిప్యూటీ సిటీ ప్లానర్ పరిశీలించి చర్యలు తీసుకోమని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసారని సమాచారం. అయితే సంభందిత జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారిని ఉన్నత అధికరి తప్పుడు నివేదిక ఇచ్చి తప్పుతోవ పట్టించారనే సమాచారం లేకపోలేదు. దీనితో అక్రమ నిర్మాణాలుకి పరోక్షంగా జీవీఎంసీ అధికారులే సహకరిస్తున్నారని నాడు శెట్టిబలిజ వీధిలో నేడు బొట్టవానిపాలెంలో కూడా సదరు అధికారినే సహకరిస్తున్నారని అందుకే చర్యలు తీసుకోవడం లేదు అని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఈఓ భ్రమరాంబను కలిసిన సతీష్ కుమార్

గాజువాక, ఆగష్టు3, ప్రభాతవార్త



శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఈఓగా బాధ్యతలు స్వీక రించిన భ్రమరాంభను రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రటరీ గుండుపలి సతీష్‌కూర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్చెం అందజేశారు. ఈ సందర్భంగా జలధారలు, ప్రకృతి రమణీయత నడుమ భక్త ప్రహ్లాదుని రక్షణార్థం కృతయుగంలో ఆవిర్భవించిన పుణ్యక్షేత్రం సింహాచలం అని సతీష్ అన్నారు. భ్రమరాంభ హయాంలో ఆలయ అభివృద్ధి వరింత జరగాలని అన్నారు.

## మంత్రి అమర్‌నాథ్‌ను కలిసిన సతీష్ కుమార్



గాజువాక, ఆగష్టు3, ప్రభాతవార్త.

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను బుధవారం రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రటరీ గుండుపిల్లి సతీష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిజుశమల అభివృద్ధి, నూతన ఎరిజుశమలు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని సతీష్‌కూర్‌కు మంత్రి అమర్‌నాథ్ పిలుపునిచ్చారు.

## ఘనంగా భక్తులచే సుందరకాండ పారాయణం

జగదాంబ, ఆగస్టు 3, ప్రభాతవార్త



జాతీయరహదారి సూర్య నగర్లో వేంచేసిఉన్న శ్రీయోగ సిద్ధాంజనేయ స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీపాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో సింధూర అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు సామూహికంగా సుందర కాండ పారాయణ చేసారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగనం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి, రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## పలు వార్డుల్లో కొత్త పింఛన్లు అందజేత







గాజువాక, ఆగష్టు3, ప్రభాతవార్త.

గాజువాక నియోజకవర్గంలో వివిద వార్డుల్లో బుధవారం కొత్తగా మంజూరయిన ఫించన్లును ఆయా వార్డు కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జిలు చేతుల మీదుగా లబ్దిదారులకు అందజే శారు. 68వ వార్డులో వార్డు కార్పొరేటర్ గుడవాడ అనూష, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ ఇతర నాయకుల చేతుల మీదుగా 95మంది కొత్త ఫించన్లను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.72వ వార్డులో వార్డు వైసీపీ ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా కొత్తగా మంజూరయిన ఫించన్లను అందజేశారు. కార్యక్రమంలో సీఓ లక్ష్మీ, సచివలయం సిబ్బంది పైడమ్మ, జాకబ్, భాగ్యలక్ష్మీ, నూకాంభిక, ఆర్పీలు నాగమణి, శ్రీలక్ష్మీ, వరలక్ష్మీ, జయలక్ష్మీ, అధిక సంఖ్యలో వాలంటీర్లు పాల్గొన్నారు.70వ వార్డులో వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు చేతుల మీదుగా 187మంది లబ్దిదారులకు కొత్త ఫించన్లు అందజేశారు. కార్యక్రమంలో నీలాతి అచ్చిబాబు, కొణతాల రాము, సరిబాబు, పల్లా రమణ, భాస్కర్‌రావు, బాబులునాయుడు, కెఎన్ నాయుడు, ఆచరి, చిన్నారావు, కృష్ణంరాజు, రాజేశ్వరమ్మ, రమణమ్మ, రాజ్యలక్ష్మీ, సావిత్రి, విజయలక్ష్మీ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆగస్టు 13 నుంచి ప్రతీ ఇంటిపై జాతీయ జెండా

గాజువాక, ఆగష్టు3, ప్రభాతవార్త.



గాజువాక పాతకర్ణవానిపాలెం బీజెపి కార్యాలయంలో ముఖ్య నాయకులు సూవేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రధానక్యాదర్శి దిలీప్‌వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆజాదికా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 13నుండి 15వరుకు హర్‌గర్ తిరంగా పేరుతో ప్రతీ ఒక్కరి ఇంటి పైన జాతీయ జెండా ఎగరువేసి దేశ ఐక్యతను దేశ భక్తిని ప్రపంచానికి చాటిచెప్పాలని అన్నారు.గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన గాజువాకలో వెయ్యి బైకులతో యువ సంఘర్షణ యాత్ర పేరుతో కూర్మన్నపాలెం జంక్షన్‌లో ప్రారంభమయి జగ్గు జంక్షన్ వంటిల్లు, కొత్త గాజువాక, పాత గాజువాక, బీహెచ్‌పీవీ, షీలానగర్ మీదుగా జిల్లాకి కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా సాగే ఈ ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకుల బొండా యల్లాజీరావు, రోహిని, జిలకర్ర భువనేశరి, బొండా శ్రీదేవి, పుష్పలత, గీతాసింగ్, తాతారావు, నాగేశ్వరరావు, రమణ, పేర్ల అప్పారావు, అప్పలరాజు, సత్తిబాబు, రాంబాబు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

-మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

జగదాంబ, ఆగస్టు 3, ప్రభాతవార్త



ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ సమావే శాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాఇగ డిమాండ్‌చేసారు. ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపకులు మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 1 నుండి 12వ తేదీ వరకు రిలే నిరాహారదీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంను పురస్కరించుకుని జివిఎంసి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన రిలే నిరాహారదీక్షను మాజీ కార్పొరేటర్‌కొత్ర కన్నారావు మాదిగ ప్రారంభించారు.బిజెపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్మాని మాట ఇచ్చి నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి 8 ఏళ్ళు గడిచినా వర్గీకరణ విషయంలో అడుగు ముందుకు వేయలేదని ఆరోపించారు.అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమ సమస్యలు, విప్లవ పార్టీలు వర్గీకరణకు అనుకూలంగా మద్దతు ఇచ్చాయన్నారు. జస్టిస్ ఉసా మెహార్ కమిషన్ ,జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ వర్గీకరణ విషయంలో తీర్పునివ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో 3 సార్లు ఏకగ్రీవ తీర్మాణం జరిగినఅంశం వర్గీకరణ మాత్రమేఅన్నారు. ఎటువంటి ఆర్థిక భారంలేనటువంటి వర్గీకరణ అంశాన్ని కేంద్రప్రభుత్వం వుంటపూ ,టకటబదకదత రలికసం,ఆలపి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు,, మీా కార్పొరేటర్ నిమిడితల్లి అసాకసనావే. ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ తత్తమూడి శ్రీనివాసుమాదిగా, ఎమ్మార్పీఎస్ మాజీ వర్కింగ్ ప్రసిడెంట్ తతతమూడి శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు చెంగల చిన్నారావు, సీనియర్ నాయకులు సవరపు జయకుమార్,పెద్దాడ కాంతారావు, ఉత్తరాంధ్ర మీడియా ఆర్గనైజర్ మోర్తా ప్రేమ్ , ఎంఇఎఫ్ ఇజల్లా అధ్యక్షులు అత్తోటరవి, సెక్రటరీ దేవతి రాజేష్, ఎంఇఎఫ్ సీనియర్‌నాయకులు గంట్యాడ చలం, కడితి సాదూరావు,కణిగి మరియదాసు,బాదం హనుమంతురావు, గొట్టివాడ నర్సింగరావు, కింతాడ రాజశేఖర్, రంగిరీజు వీధి నుంచి ఓదూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 76వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


పెదగంట్యాడ, ఆగష్టు3, ప్రభాతవార్త



జీవీఎంసీ 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వార్డు ఎరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాన చేశారు. బర్మాకాలనీ సీసీ రోడ్డు నిర్మాణానికి, డైరీ కాలనీ సీసీ రోడ్డు నిర్మాణానికి, రామచంద్రనగర్‌లో కమ్యూనిటీ హాల్ ప్రహరీ ప్రారంభం, గోపాల్‌రెడ్డినగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి, కృష్ణానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగాయి. ముఖ్య అతిధిగా హాజరయిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచం, వార్డు అధ్యక్షుడు బాసెట్టి అప్పారావు, జిత్తుక రాజు, వియ్యపు వెంకన్న, కూన వెంకటరావు, సత్యారావు, నాయుడు, నారాయణ, అశోక్, దొడ్డి రమణ, జగదీష, జీవీఎంసీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంగసాయి నాటక సంఘం 12వ వార్షికోత్సవం

-ఆకట్టుకున్న హాస్యనాటికలు -సంగమం సంజయ్ కిషోర్‌కు రంగసాయి ప్రతిభా పురస్కారం



జగదాంబ, ఆగస్టు 3, ప్రభాతవార్త

రంగసాయి నాటక సంఘం 12వ వార్షికోత్సవ వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి.మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియం వేదికగా జరిగిన ఈ వేడుకలలో నాలుగు హాస్యనాటికలను ప్రదర్శించారు. పుటుక్కు జరజర డుబుక్కుమే హాస్యనాటికతో మొదలైన ఈ ఉత్సవాలలో ఆలీతో సరదాగా, నటులున్నారు జాగ్రత్త, పెట్రోల్ మాక్స్ పంచాయతీ నాటికలను ప్రదర్శించారు. ఇదే వేదికపై ప్రముఖ హిందీ గాయకులు ఆర్.వి.వి.సత్యనారాయణ అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయంనంతో రంగస్థలం ఆరంగేట్రం చేసారు. రంగసాయి నాటకసంఘం వ్యవస్థాపకులు బాదంగీర్‌సాయి ఆద్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు జివిఎంసి కార్మిక నాయకులు, శ్రమశక్తి అవార్డుగ్రహీత వి.వి.వామనరావు చైర్మన్‌గా వ్యవహరించారు.ఈ సందర్భంగా ప్రముఖ సినీ చరిత్రకారులు, రచిత సంగమం సంజయ్ కిసోర్‌కు రంగసాయి ప్రతిభ పురస్కారాన్ని అంద చేసారు. విజయ్‌నిర్మాణ్ కంపెనీ అధినేత డాక్టర్ సూరపునేని విజయ్‌కుమార్, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి, ఎయు సెక్యూరిటీ డీన్‌కాన్, రంగస్థల నటులు,దర్శకులు దండు నాగేశ్వరరావు, బిజెపి అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, కళాభిమాని కొణతాల రాజు, స్కూల్ ఆఫ్ వండర్‌కిడ్స్ అధినేత మల్లరామానాయుడు తదితరులు అతిధులుగా హాజరయ్యారు. సీనియర్ జర్నలిస్టు ఎన్‌ఎన్‌ఆర్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో పి.శివప్రసాద్ దర్శకత్వంలో పుటుక్కుజరజర డుబుక్కుమే, నరవసమూర్తి దర్శకత్వంలో నటులు ఉన్నారు జాగ్రత్త, హైదరాబాద్‌ఉ చెందిన సురభి సంతోస్ దర్శకత్వంలో పెట్రోమాక్స్ పంచాయతీ చిలకలూరిపేటకు చెందిన షఫీ దర్శకత్వంలోఆలీతో సరదాగా నాటికలు ఆహుతులను అలరించాయి.చిన్నపిల్లలు ప్రదర్శించిన నటులున్నారుజాగ్రత్త నాటిక ఆహుతుల మనసు దోచుకుంది. బాదంగీర్‌సాయి మాట్లాడుతూ ఇటీవలకాలంలో నాటకానికి ఇంతమంది ప్రేక్షకులు చాలా ఆనందంగా ఉందని,ఈ ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించిన కార్మిక నాయకులు వి.వి.మామన రావుకు, మంతెన సత్యనారాయణరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జమ్మా చినబాబు, సేనాపతిసాయిబాబు,కళాభారతి రమేష్, సిహెచ్.రాజు, హేమ, హనీ, బంగార్రాజు, శివజ్యోతి, ఆదినారయణరాజు,సహాయకులుగా వ్యవహరించారు.సీనియర్ జర్నలిస్టు ఎన్‌ఎన్‌ఆర్ వందనసమర్పణతో కార క్రమం ముగిసింది.

## చెప్పిందే చేస్తున్నాం చేసేదే చెప్తున్నాం : ఎమ్మెల్యే నాగిరెడ్డి




7వ పేజీ తరువాయి



పధకాలతో పాటు అభివృద్ధి పనులు కూడా ఎక్కువగా చేపట్టినట్లు స్పష్టం చేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే లక్షకు పైగా సచివాలయం సిబ్బందిని నియమించి వారికి తాజాగా ప్రొబేషన్ డిక్లేర్ చేసి వారి జీవితాలకు బంగారుబాట వేశారన్నారు. ఇంత కంటే గొప్పగా ఎవరిపాలించే వారు ఇంకెవరు ఉంటారని అన్నారు. దేవన్‌రెడ్డి మాట్లాడుతూ గడపగడపకు కార్యక్రమంలో ప్రజల సంక్షేమ పథకాలు అమలు చాలా బాగున్నాయి అని ఎటువంటి అవినీతికి తావు లేకుండా నేరుగా పేద ప్రజలకు అందుతున్నట్లు చేస్తున్నారని అందుకే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు భూపతిరాజు శ్రీనివాసరాజు,కంది పైడినాయుడు, విశ్వనాధరాజువర్మ, భగవాన్, రామకృష్ణ, కొండపల్లి లక్ష్మీ, పిల్లా సూర్యకుమారి, మూల ధనుంజయ్, కర్రి ప్రసాద్, శంకర్ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

**విశాఖపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త**



యలమంచిలి మండలం పోతిరెడ్డి పాలెం గ్రామంలో శాసనసభ్యులు యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డీసీసీబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ది గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపిపిల జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులుగా గొలుగొండ ఎంపిపి గజ్జలపు మణికుమారి

**గొలుగొండ అగస్టు 3, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా ఎంపిపిల సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎంపిపి గజ్జల మణికుమారిని ఏన్నుకోన్నట్లు తెలిపారు. అనకాపల్లిలో ఏర్పాటు చేసిన ఎంపిపిల సమావేశంలో సంఘంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంధ్రప్రదేశ్ ఎంపిపిల సంఘం కన్వీనర్ మేకల హనుమంతురావు అధ్యక్షతన జరిగనన అనకాపల్లి ఎంపిపిల కార్యవర్గ ఏర్పాటుకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా జిల్లా సంఘాన్ని ఏన్నుకోన్నారని తెలిపారు. ఎంపిపిల సమస్యలపై ఐక్యంగా గళం విప్పేందుకే సంఘంగా అన్ని జిల్లాల్లో సమన్యం చేస్తున్నామని కన్వీనర్ తెలిపారు. ఎంపిపిలలో మెజార్టి సభ్యుల అభిప్రాయం సరిగణన మేరకే కార్యవర్గం నిర్ణయాలు ఉంటాయని ప్రకటించారు. జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏన్నుకోన్నట్లు ఎంపిపి మణకుమారి తెలిపాం

## ప్రపంచ ఫొటో గ్రాఫర్ల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార**




ప్రపంచ ఫొటో గ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా ఆగస్టు 18,19 తేదీల్లో మెగా ఫొటో ప్రదర్శన నిర్వహిస్తున్న వాల్తేర్ ఫొటో గ్రాఫిక్ సొసైటీ పోస్టర్‌ను ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొ.పివిజిడి ప్రసాద్ రెడ్డి బుధవారం విసి ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి.ఎన్.సేథ్, కార్యదర్శి ఎం.వి.శ్రీనివాసరెడ్డిలతో పాటు గౌరవ అధ్యక్షులు వెంకటేశ్వర రావు, సొసైటీ సభ్యులు వివి రామరాజు, అబ్దుల్ భాషా, ఎంవి నరసింగరావు, జగపతి రాజు, అప్పలరాజు, శ్రీనివాస్ మూర్తి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## తోటగరువు మురళీకృష్ణ యూత్ నూతన కార్యవర్గం

**ఆరిలోవ, ఆగస్టు 3, ప్రభాతవార్త**



తోటగరువు శ్రీ మురళీకృష్ణ యూత్ నూతన కార్యవర్గాన్ని గ్రామ పెద్దలు సమక్ష ంలోఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు మొల్లి రాంబాబు, అధ్యక్షులుగా ఒమ్మి వెంకట్,ఉపాధ్యక్షులు మొల్లి శ్రీను, ఆర్గనైజర్‌గా వాసు కేటరింగ్ ప్రొప్రైటర్ పీతల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మొల్లి హేమంత్ కుమార్, సహాయ కార్యదర్శి మన్యల వాసు, కోశాధికారి మొల్లి చిన్న , సహాయ కోశాధికారి మొల్లి కిరణ్‌బాబు, యూత్ కమిటీ సలహాదారులుగా మొల్లి గోవిందరాజు, ఒమ్మి రమేష్, ఒమ్మి గోవింద్, సబ్బియాాాాాాాాా
యాద్రాజు,ఒమి ్మకనకరాజును ఎన్నుకోవడం జరిగినట్లు మురళీకృష్ణ యూత్ సభ్యులు తెలిపారు.

## క్యూ 1 హాస్పటల్స్‌లో బోన్ అండ్ జాయింట్ వీక్

**ఆరిలోవ, ఆగస్టు 3, ప్రభాతవార్త**



స్ట్రాంగర్ బోన్ - స్ట్రాంగర్ ఇండియా అనే నినాదంతో ఈ సంవత్సరం బోన్ అండ్ జాయింట్ వీక్‌ను నిర్వహిస్తున్నట్లు క్యూ 1 హాస్పటల్స్ జాయింట్ రీప్లేస్‌మెంట్ చీఫ్ సర్జన్ డాక్టర్ రమణమూర్తి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ 2012 నాటి నుండి మన దేశంలో జరిగే మరణాల్లో 11% మరణాలు రోడ్ ఆక్సిడెంట్స్ వల్ల సంభవిస్తున్నాయన్నారు. దేశంలో ప్రతి గంటకు 53 యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని, వారిలో ప్రతి 4 నిముషాలకు ఒకరు చనిపోతున్నారన్నారు. ఒకప్రదేశంలో ఆక్సిడెంట్ జరిగితే ఆ క్షతగాత్రులను ఎక్కడకు తీసుకెళ్ళాలి...? ఎలా ట్రీట్ చేయాలి...? ఎలా ఉంచాలనేది సమాజంలో అందరికీ సరైన అవగాహన వుంటే దాదాపు 20% మర ణాలను తగ్గించ వచ్చునన్నారు. ప్రస్తుతం చాలా మంది వృద్ధుల్లో సాధారణంగా కని పించే ఆస్టియపోరోసిస్ వ్యాధి 50 సంవత్సరాలు పైబడిన వారిలో ఆడవారిలో ప్రతి ముగ్గురిలో ఒకరికి, మగ వారిలో ప్రతి అయిదుగురులో ఒక్కరికి వస్తోందన్నారు. దీన్ని ముందుగా గుర్తిస్తే కొన్ని రకాల ఆధునిక మందులతో చికిత్స చేసి సులువుగా బాగు తెలిపారు.






# పేదలకు పళ్లు పంపిణీ



**విశాఖపట్నం, ఆగస్టు3 ప్రభాతవార్త**

పవన్ గ్రూప్ ఆఫ్ యాచరీస్ పార్టనర్ కురసాల సురేష్ బాబు జయంతి సందర్భంగా విశాఖ నగరంలో బుధవారం పేదలకు పళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ, ఆర్య వైశ్య నాయకులు, పవన్ గ్రూప్ ఆఫ్ మేనేజింగ్ పార్టనర్ గోగుల రామారావు, సీనియర్ జర్నలిస్ట్ రాజేష్, ప్రముఖ వైద్యులు డా.మస్తాన్, వ్యాపార వేత్త లెక్కల నాయుడు, సూర్యనారాయణ, లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు తదితరులు పాల్గొన్నారు.




## తెదేపా ఆధ్వర్యంలో సమావేశం

**విశాఖపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి ఆధ్వర్యంలో సెక్షన్ ఇన్‌చార్జిల నియామకం గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతీ బూత్ లోని ఎంత మంది ఓటర్స్ ఉన్నారో చూసుకుని, ఆ బూత్‌లో ఓటరుగా ఉన్న ఒక మంచి వ్యక్తిని సెక్షన్ ఇన్ చార్జిలుగా నియమించాలని, దీని వలన రాబోయే ఎన్నికల్లో ప్రతీ బూత్‌లో పార్టీ తరపున ఈ సెక్షన్ ఇన్‌చార్జిలు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా శిఖరం ఆర్ట్ థియేటర్స్ డాన్స్ ఫెస్టివల్

**జగదాంబ, ఆగస్టు 3, ప్రభాతవార్త**




'శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ వ్యవస్థాపకుడు జి.కృష్ణ ఆధ్వర్యంలో (హైదరాబాద్) విశాఖ నాట్యోత్సవంలో భాగంగా డాన్స్ ఫెస్టివల్- 2022 ను స్థానిక మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నాట్యోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీడర్ అధినేత వి.వి.రమణమూర్తి,బాదంగీర్‌సాయి నందూరి రామకృష్ణ, యాద్‌కుమార్ (నటులు, దర్శకులు), యం.వి. సుబ్రహ్మణ్యం (ఫ్రెండ్స్ కామెడి క్లబ్), నాట్యగురువులు, ఆర్.రాధికారాణి (నర్తనశాల డాన్స్ అకాడమి, విజయనగరం), ఆర్.టి.సందీప్‌కుమార్ (కళారాధన మ్యూజిక్ అండ్ అకాడమి డాన్స్ విశాఖపట్నం) ముఖ్యఅతిధులుగా పాలొగన్న నాట్య గురువులు చిన్నారులను ఆశీర్వదించారు.టి.సాయిమాధవి (శివసాయి కూచిపూడి నత్య కళానికేతన్)యంజినజనసరస్వతి (ఓంకారమే నృత్యాంజలి) వి. వాణిచంద్ర (శ్రీలలితాంబిక నృత్యాలయం)కె.కావ్యశ్రీ, కావ్యాంజలి డాన్స్ అకాడమి) అతిదుల మీదుగా పాల్గొన్న వారి చేతుల మీదుగా సత్కారంజరిగింది.ఈ కార్యక్రమానికి సుమారు 30 మంది చిన్నారులు పాల్గొని కూచిపూడి, భరతనాట్యం, పేరిని డాన్స్ ప్రదర్శనలిచ్చారు. అనంతరం చిన్నారులకు అతిధుల చేతుల మీదుగా ఘన సత్కారం జరిగింది. హైదరాబాద్‌నుంచి వచ్చి, విశాఖలో సాంప్రదాయక నృత్యప్రదర్శనలు, నాట్యోత్సవం జరిపిన సంస్థ అధినేత, వ్యవస్థాపకుడు జి.కృష్ణఅభినందనీయుడని ప్రశంసించారు. జణగణమణ గీతంతో కార్యక్రమం ముగిసింది.

## కార్మికులు గడ్డితింటూ నిరసనలు

**గొలుగొండ అగస్టు 3, ప్రభాతవార్త**



పంచాయితీ కార్మికుల వేతనాలు అడిగతే..నోటీసులు ఇస్తామంటూ అధికారులు బెదిరిస్తున్నారని పారిశుధ్యం కార్మికులు అందోళన వ్యక్తం చేసారు. రెండు రోజులుగా ఎంపిడిఓ కార్యలయం ఏదుట నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికలు 18నెలులగా వేతనాలు అందక అకల కేకలు వేస్తుంటే అధికారులు నోటీసులు అంటూ బెదిరించడంపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరసనగా పచ్చిగడ్డి తింటూ కార్మికులు నిరసన కోనసాగించారు. ఇదేనా కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అంటూ సిఐటియూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు,రైతు సంఘ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి అన్నారు. కారి ్మకుల కష్టాలను గాలికి వదిలి అధికారులు ఏదురుదాడికి దిగడం ఏమిటిని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వేతనాలు తక్షణం ఇప్పించాలని వీరు డిమాండ్ చేసారు. నిసనకు మద్దత్తుగా అంగనవాడీ వర్కర్సు అండ్ హెల్పర్సు నాయుకులు ఎం మంగతాయారు,ఎపి గ్రామ సంచాయితీ ఉద్యోగ,వర్కర్సు యూనియన్ మండల నాయుకులు వై రాజు,కార్యదర్సి దేవత,అర్జున్,లోవరాజు,రాజు,27గ్రామాల పారిశుధ్య కార్మికులు పాల్గోన్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి

**జగదాంబ, ఆగస్టు 3, ప్రభాతవార్త**



శ్రీసాయిసుధామయి కల్చరల్ ఆర్గనైజేషన్ , సుస్వరమాలిక విశాఖపట ం ఆధ్వర ్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహిం చిన చుక్కల తోటలో ఎక్కడున్నావో పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని అలరించింది. ఈ కార్యక్రమం ఆద్యంతం సంస్థ వ్యవస్థాపకురాలు జగదాంబ, సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో సంస్థ గాయనీ,గాయకులు పలు చిత్రాల్లోని మధుర గీతాలను ఆలపించి అందరిమన్ననలు పొందారు.

## తిరుమలలో తొలిశాఖను తెరిచిన హెచ్‌డిఎఫ్‌సి



**జగదాంబ, ఆగస్టు 3, ప్రభాతవార్త**

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నేడు ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయ పట్టణం తిరుమలలో తమ మొదటి శాఖను ప్రారంభించినట్టు వెల్లడించింది. ఈ శాఖలో నూతన తరపు బ్యాంకింగ్ ఉత్పత్తులు, సేవలను ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల ఉంచి తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)ను సందర్శించే భక్తులకు అందించనుంది. ఈ శాఖను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సీనియర్ అధికారుల సమక్షంలో టిటిడిఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఐడి ఇఎస్ ఎవి.ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ నూతన శాఖ తెరవడం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ శాఖల సంఖ్య ఇప్పుడు తిరుపతి జిల్లాలో 12కు చేరిందని, ఈ బా ంకుకు రాష్ట్రంలో 26 జిల్లాల్లో 139 నగరానల్లో 262 శాఖలున్నాయని తెలిపారు. తిరులలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బ్రాంచ్ బ్యాంకింగ్ హెడ్ శ్రీతరుణ్‌చౌదరి వివరించారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**మాకవరపాలె ం అగష్టు 3 ప్రభాతవార్త ః**



అరోగ్యమే మహాభాగ్యం-తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం నినాదంతో తామరం అంగన వాడి కేంద్రం వారోత్స వాలు నిర్వహిం చారు. ఈమేరకు బుదవారం మండలంలోని తామరం అంగవాడి కేంద్రంలో ఐసిడిఎస్ అధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలు భాగంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తామరం గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు గొంతినహరిబాబు మాట్లాడారు. జన్మించిన ప్రతీ బిడ్డకు తు,చ తప్పకుండా సంపూర్ణంగా తల్లిపాలు ఇవా ్వలన్నారు. అప్పడే అబిడ్డ చిన్నతనం నుంచే సంపూర్ణ అరోగ్యవంతునిగా పెరిగేందుకు అవకాసం ఉందన్నారు. పట్టుపాలు పిల్లలకు తాగించడం వలన వారిలో దృడత్వం కోల్పోవడమే కాకుండా చిన్నపాటి రోగాన్ని తుట్టుకునే వ్యాధినిరోధ శక్తిని కోల్పోవలసి వస్తుందన్నారు. దీనిపై ప్రధానంగా తమ పిల్లలు శ్రేస్సు కోరే బాలింతలు తప్పనిసరిగా వారిపాలకు తన బిడ్డకు తాగించాలని హరిబాబు సూచించారు. కార్యక్రమంలో తామరం ఉపసర్పంచ్ ప్రసాద్ అరోగ్యకార్యకర్తలు అశా అంగనవాడి కార్యకర్తలు బాలింతలు గర్భిణిస్త్రీలు ప్రజలు హాజరయ్యారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

**జగదాంబ, ఆగస్టు 3, ప్రభాతవార్త**



తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని సన్ ఇనిస్టిట్యూట్ ఇంటర్నేషనల్ విద్యా ర్థులకు, అంగన్వాడీ కేంద్రాల్లోని తల్లులకు అవగాహన కల్పించామని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశాజాస్తి తెలిపారు. సన్‌బీచ్ క్యాంపస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాలు వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు.బీచ్ క్యాంపస్ పరిధిలోని అంగనా ్వడీ కేంద్రంలోని,వివిధ ప్రాంతాల్లో సదీర్ఘంగా తల్లులకు వాటి ఉపయోగంపై ఐసిడిఎస్ పిఒ నీలవేణి,సూపర్‌వైజర్ సరిత సమక్షంలో అవగాహన కలి ్పంచారు. అనేక సామాజిక కార్యక్రమాలను ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి వారిలోని మనోధైర్యాన్ని నింపడమే తమ లక్ష్యమని తెలిపారు.ముఖ్యంగా ఐదేళ్ళలోపు చిన్నారులకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా వారి అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**

మహారాణిపేట బ్రాంచ్, డోర్ నెం.13-26-2, అపురూప ఆర్కెడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020, ఫోన్: 0891-2706218

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీతలు:** 1) మెస్సర్స్ సాయి షణ్ముఖ్ గోల్డ్ మరియు సిల్వర్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్: శ్రీ అత్యం దుర్గ ప్రసాద్ మరియు శ్రీ మదరపు సూరిబాబు, ఫ్లాట్ నెం.103, డి.నెం.53-17-56, శివాలయం వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022. 2) శ్రీ మదరపు సూరిబాబు, తండ్రి: వెంకటేశ్వర రావు, పార్టనర్: మెస్సర్స్ సాయి షణ్ముఖ్ గోల్డ్ మరిఉ సిల్వర్, ఫ్లాట్ నెం.103, డి.నెం.53-17-56, శివాలయం వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022. 3) శ్రీ అత్యం దుర్గా ప్రసాద్, తండ్రి: నాగేశ్వర రావు, పార్టనర్: మెస్సర్స్ సాయి షణ్ముఖ్ గోల్డ్ మరియు సిల్వర్, ఫ్లాట్ నెం.103, డి.నెం.53-17-56, శివాలయం వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022. **హామీదారులు:** 1) శ్రీ మదరపు సూరిబాబు, తండ్రి: వెంకటేశ్వర రావు, డి.నెం.6-585 మరియు 6-586, వెంకటేశ్వర గుడి దగ్గర, తాడితోట సెంటర్, శ్రీరాంపురం గ్రామం, దివాన్‌చెరువు పంచాయితీ, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533296 **వేరొక చిరునామా:** శ్రీ మదరపు సూరిబాబు, తండ్రి: వెంకటేశ్వర రావు, డి.నెం.5-49, శ్రీరాంపురం గ్రామం, దివాన్‌చెరువు పంచాయితీ, రాజానగరం మండలం, జియస్‌యల్ మెడికల్ కాలేజ్, తూర్పు గోదావరి జిల్లా-533296. 2) శ్రీమతి నాగ ప్రసన్న మదరపు, భర్త: మదరపు సూరిబాబు, డి.నెం.6-585 మరియు 6-586, వెంకటేశ్వర గుడి దగ్గర, తాడితోట సెంటర్, శ్రీరాంపురం గ్రామం, దివాన్ చెరువు పంచాయితీ, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533296, **వేరొక చిరునామా:** శ్రీమతి నాగ ప్రసన్న మదరపు, భర్త: మదరపు సూరిబాబు, డి.నెం.5-49, శ్రీరాంపురం గ్రామం, దివాన్‌చెరువు పంచాయితీ, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533296. 3) శ్రీ అత్యం దుర్గా ప్రసాద్, తండ్రి: నాగేశ్వర రావు, డి.నెం.49-24-13, ఫ్లాట్ నెం.102, సత్యమాణిక్యం గుడి, తాడితోట సెంటర్, శ్రీరామపురం గ్రామం, దివాన్‌చెరువు పంచాయితీ, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533296. 4) శ్రీమతి అత్యం వీర వెంకట యామిని రాఘవ, భర్త: దుర్గా ప్రసాద్, డి.నెం.49-24-13, ఫ్లాట్ నెం.102, సత్యమాణిక్యం గుడి, తాడితోట సెంటర్, శ్రీరామపురం గ్రామం, దివాన్‌చెరువు పంచాయితీ, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533296. **వేరొక చిరునామా:** శ్రీమతి అత్యం వీర వెంకట యామిని రాఘవ, భర్త: అత్యం దుర్గా ప్రసాద్, 49-52-1/8, ఫ్లాట్ నెం.103, కొల కుంగ్ అపార్ట్‌మెంట్, రామకృష్ణ నగర్, శంకరమఠం రోడ్డు, శాంతిపురం, విశాఖపట్నం (అర్బన్), అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016.

**విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచి, విశాఖపట్నం, వి.స్వదేశీ అకౌంట్ నెం.75550500000033 మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.14-07-2022**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.16-06-2022** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది.09-07-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.35,35,822.33 పై.** (అక్షరాల ముప్పై ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై రెండు రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే) + ఇతర ఖర్చులతో పాటు చట్టపరమైన/ఇతర ఛార్జీలు ఏవైనా ఉంటే మరియు తదుపరి వడ్డీ మరియు ఏవైన ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తులు వివరములు:**

**ఆస్తి నెం-1: శ్రీ మదరపు సూరిబాబు గారి పేరున కల ఆస్తి: దాక్యుమెంట్ నెం.10163/2015, తేది.03-10-2015 ప్రకారం:** ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం యస్ఆర్ఓ, రాజానగరం మండలం, శ్రీరామపురం గ్రామం, దివాన్‌చెరువు గ్రామ పంచాయితీ, సమీప డి.నెం.5-586, సర్వే నెం.823/2లోని ప్లాట్ నెం.32తోగల మొత్తం 66.66 చ॥గ॥ల విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, **పడమర:** ఇతరుల భూమి, **ఉత్తరం:** ఈ ప్లాట్ నెం.32లోని బి.శ్రీరాములు గారి మిగిలిన స్థలం, **దక్షిణం:** ఈ ప్లాట్ నెం.32లోని పి.సునీత గారి మిగిలిన స్థలం.

**ఆస్తి నెం-2: శ్రీ మదరపు సూరిబాబు గారి పేరున కల ఆస్తి: దాక్యుమెంట్ నెం.4318/2018, తేది.02-07-2018 ప్రకారం:** ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం యస్ఆర్ఓ, రాజానగరం మండలం, శ్రీరామపురం గ్రామం, పలచర్ల రెవిన్యూ, దివాన్‌చెరువు పంచాయితీ, కెనాల్ రోడ్డు, అమరావతి లేఅవుట్ దగ్గర, సర్వే నెం.604/2డి1బిలోని మొత్తం 376.35 చ॥గ॥ల విస్తీర్ణం.

**ఐటమ్ నెం-1: ప్లాట్ నెం.1లోని ఎ.136.26 చ॥గ॥ల విస్తీర్ణంకు హద్దులు: తూర్పు:** ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.2లోని స్థలం, **పడమర:** ఉల్లి వెంకటేశ్వర రావు మరియు ఇతరులకు చెందిన భూమి, **ఉత్తరం:** ఉల్లి వెంకటేశ్వర రావు మరియు ఇతరులకు చెందిన భూమి, **దక్షిణం:** కెనాల్ రోడ్డు. **ఐటమ్ నెం-2: ప్లాట్ నెం.2లోని ఎ.150.76 చ॥గ॥ల విస్తీర్ణంకు హద్దులు: తూర్పు:** ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.3లోని స్థలం, **పడమర:** ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.1లోని స్థలం, **ఉత్తరం:** ఉల్లి వెంకటేశ్వర రావు మరియు ఇతరులకు చెందిన భూమి, **దక్షిణం:** కెనాల్ రోడ్డు. **ఐటమ్ నెం-3: ప్లాట్ నెం.3లోని ఎ.89.33 చ॥గ॥ల విస్తీర్ణంకు హద్దులు: తూర్పు:** ఈ ప్లాట్‌లోని కోనల భాస్కర రెడ్డి గారి స్థలం, **పడమర:** ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.2లోని స్థలం, **ఉత్తరం:** ఉల్లి వెంకటేశ్వర రావు మరియు ఇతరులకు చెందిన భూమి, **దక్షిణం:** కెనాల్ రోడ్డు.

**ఆస్తి నెం-3: శ్రీ మదరపు సూరిబాబు గారి పేరున కల ఆస్తి: దాక్యుమెంట్ నెం.3533/2018, తేది.04-06-2018 ప్రకారం:** ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం యస్ఆర్ఓ, రాజానగరం మండలం, శ్రీరామపురం గ్రామం, పలచర్ల రెవిన్యూ, దివాన్‌చెరువు పంచాయితీ, తాడితోట ఏరియా, సాయిబాబా గుడి దగ్గర, డి.నెం.5-21, సర్వే నెం.821/2లోని ప్లాట్ నెం.8వ భాగంతో గల మొత్తం 109 చ॥గ॥ల విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** ఇతరులకు చెందిన స్థలం, **పడమర:** లేఅవుట్ ప్రకారం ప్లాట్ నెం.7,8లోని స్థలం, **ఉత్తరం:** మదరపు సూరిబాబు గారి స్థలం, **దక్షిణం:** లేఅవుట్ ప్లాన్ ప్రకారం 30 అ॥ల వెడల్పు రోడ్డు.

**ఆస్తి నెం-4: శ్రీ మదరపు సూరిబాబు గారి పేరున కల ఆస్తి: దాక్యుమెంట్ నెం.3504/2017, తేది.12-09-2017 ప్రకారం:** ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం యస్ఆర్ఓ, రాజానగరం మండలం, శ్రీరామపురం గ్రామం, పలచర్ల రెవిన్యూ, దివాన్‌చెరువు పంచాయితీ, తాడితోట ఏరియా, వెంకటేశ్వర గుడి దగ్గర, డి.నెం.6-585 మరియు 586, సర్వే నెం.822లోని ప్లాట్ నెం.2తోగల 100 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం.3 భాగంలోని 210 చ॥గ॥లు మొత్తం 310 చ॥గ॥ల విస్తీర్ణంకు **హద్దులు: తూర్పు:** ప్లాన్ ప్రకారం 20 అ॥ల వెడ్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.3లోని మిగిలిన స్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం.2లోని మిగిలిన స్థలం, **దక్షిణం:** జి.నాగ రామచంద్ర మూర్తి గారి ప్లాట్ నెం.3లోని స్థలం.

**తేది : 03-08-2022** **సం/- అధీకృత అధికారి**
**ప్రదేశం : విశాఖపట్నం** **బ్యాంక్ ఆఫ్ బరోడా**

## బాల్య వివాహాలపై అవగాహన

**అరకులోయ, ఆగస్టు 3 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఆర్.డుంబ్రిగూడ, లిట్టిగుడలలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ ఆదేశాల మేరకు బాల్యవివాహాలు, మత్తుపానీలు పౌష్టికాహారం, కోవిడ్-19పై ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మిల ఆధ్వర్యంలో 20 మంది యూనిసెఫ్ వాలంటీర్‌లు ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కలిగిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓలు మాట్లాడుతూ బాల్యవివాహాలు, మత్తుపానీయాలు వలన కలిగే అనర్థాలను, పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను, కోవిడ్-19పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి అవగాహన కలిగించారు.

## ప్రతి ఇంటిపైనా జాతీయ జెండా ఎగరాలి : సర్పంచ్

**అరకులోయ, ఆగస్టు 3, ప్రభాతవార్త**



మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలందరూ ప్రతి ఇంటిపైనా జాతీయ జెండా ఎగుర వేయాలని, దానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పెదలబుడు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు కోరారు. పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు ఎంపీడీఓ రాంబాబు, పంచాయితీ కార్యదర్శి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు అరకులోయలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసుబాబు మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతి ఇంటిపైనా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జాతీయతను నింపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 17వ తేదీ వరకూ ప్రతి ఇంటిపైనా, దుకాణంపైనా, భవనాలపైనా, ప్రభుత్వ కార్యాలయాలపైనా మన జాతీయ జెండాను ఎగరవేయాలని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాల డీపీల్లో కూడా జాతీయ జెండా ఉండేలా చూసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ విజయనిర్మల, వార్డు సభ్యులు సోమరాజు, త్రినాథ్, లక్ష్మణరావు, ఎంపీటీసీ భీమ్‌రాజు, టీడీపీ నాయకులు కిల్లో నాగరాజు, చందు, మాజీ వార్డు సభ్యులు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు, వాయు పుత్ర మోటర్ యూనియన్ సంయుక్తంగా స్వచ్ఛభారత్

**అరకులోయ ఆగస్టు 3 ప్రభాతవార్త**



అరకులోయ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా బుధవారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జిడి బాబు నేతృత్వంలో ఎస్ఐ సతీష్, పోలీసు సిబ్బంది, వాయుపుత్ర మోటార్ యూనియన్ సభ్యులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పిలుపుమేరకు పోలీసులు వాయుపుత్ర మోటార్ యూనియన్ సభ్యుల సహకారంతో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ జిడి బాబు మాట్లాడుతూ పోలీస్ శాఖ ఎక్కడైతే క్లీన్ అండ్ గ్రీన్ ఉండదో అక్కడికి వెళ్లి ఆ ప్రాంత ప్రజల చేత, యువత చేత, జనచైతన్యం తీసుకొచ్చి స్వచ్ఛభారత్ అనే కార్యక్రమమును నిరంతరం కొనసాగిస్తామన్నారు. ప్రతి ఒక్కరు సహకరించి అందాల అరకులోయని ఆహ్లాదకరంగా, ఆనందంగా ఉండేటట్లుగా చేయటానికి పోలీస్ శాఖ మీ అందరికీ అండగా ఉంటుందని చెప్పారు. గ్రామ గ్రామాన ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టాలని, ముఖ్యంగా మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించే విధంగా మీరందరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జీడి బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మోటార్ యూనియన్ నాయకులు రాము, వినోద్, పెద్ద సాంబ చిన్న సాంబ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**అరకులోయ ఆగస్టు 3, ప్రభాతవార్త**




అరకులోయ మండలంలోని మారుమూల బస్కి పంచాయితీ పరిధిలో ఉన్న 26 గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఆ పంచాయతీ 12వ వార్డు సభ్యులు గొల్లూరి అప్పలనాయుడు, 6వ వార్డు సభ్యులు సమర్ది మొస్య డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ బస్కి పంచాయితీలో మంచి నీరు, సిసి రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. పంచాయితీలో పరిసరాల పరిశుభ్రత విషయంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయితీ లో వార్డుల పరిధిలో ఉన్న ప్రజలు మంచినీళ్ల రోడ్లు సిసి రోడ్లు, డ్రైనేజ తదితర సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అయితే పంచాయితీ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదని వారు పేర్కొన్నారు. పలుచోట్ల కాలం చెల్లిన విద్యుత్ స్తంభాలతో గ్రామాల్లో గిరిజనులు భయం భయంతో కాలం గడుపుతున్నట్లు తెలియజేశారు. మంచినీరు లేక బురద నీరు సేవిస్తున్నారని, దీని వలన అనారోగ్యం పాలై తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు మెంబర్‌గా గ్రామంలో అభివృద్ధి చేయాలి కాని ఈ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వలన పంచాయతీకి వచ్చిన నిధులు వెనక్కి మళ్లించడం వలన ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోతున్నామని వాపోయారు. ఈ నేపథ్యంలో పంచాయతీ అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. నూతన అటవీ పాలసీ విధానం రద్దు చేయాలని, పోడు భూమి సాగు చేస్తున్న గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలన్నారు. తరతరాలుగా అనుభవిస్తున్న అడవిని, ఫారెస్ట్ ప్రైవేట్ వారికి అప్పగిస్తే ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## పింఛన్ అందజేసిన వాలంటీర్ ... శభాష్ వాలంటీర్

**నక్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**



విశాఖపట్నంలోని ఆరోగ్య రీత్యా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నక్కపల్లి పట్టణానికి చెందిన వృద్ధుడు అలెటి వీరభద్రరావుకు పింఛన్‌ను ఆ వార్డు వాలంటీరు అందజేసిన సంఘటన. పింఛన్ సమయం ఒక్కరోజే ఉండడంతో ఇది గమనించిన కార్యదర్శి పిపిపి రాజశేఖర్ వీరభద్రరావు వీధికి సంబంధించిన బందారుపేట జ్యోతి విశాఖపట్నం వెళ్లి ఆసుపత్రిలో పింఛన్‌ను అందజేశారు. వాలంటీరు జ్యోతిని సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం అచ్చిరాజులు అభినందించారు.

## పేదల కోసం ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి : అయినంపూడి

**నక్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**



పేద ప్రజల సంక్షేమమే కోసం ఎన్నికల్లో ఏ హామీలు ఇచ్చారో ఆ హామీలను ఈ నాటికి మరవకుండా అమలు చేసే ముఖ్యమంత్రి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డియని పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు (బంగార్రాజు) అన్నారు. మండలంలోని వేంపాడు గ్రామానికి నూతనంగా మంజూరైన వివిధ రకాల పింఛన్లను సర్పంచ్ ఏడిద సూరకర్తం ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. ఒకానొక దశలో పింఛన్లు పొందాలంటే సంవత్సరాలు తరబడేదని కాని ఇప్పుడు ఈ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హత ఉండే చాలు ప్రతి నెల పింఛన్లు అందజేస్తున్నారన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ కుంచె మధు, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు స్కూల్ ఛైర్మన్ మొల్లి శ్రీను, పంచాయితీ కార్యదర్శి ఎం.శ్రీను, ఏడిద సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లి పాలవారోత్సవాలు

**నక్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**





మండలంలోని పెదతీనార్ల చందనాడ అంగన్వాడీ కేంద్రాల్లో సీడీపీవో శ్రీవిద్య, సూపర్‌వైజర్ హైమావతుల ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ కార్యకర్తలు రామలక్ష్మి తళ్లా వరలక్ష్మిలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు హాజరైన సర్పంచ్, ఎంపీటీసీలు తళ్లా రోహిణి మైలపల్లి శ్రీను, గంటా తిరుపతిరావు, మేరుగు నాగేశ్వరరావులు తల్లిపాలలో ఉన్న పోషక విలువలను వివరించారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో బలాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తళ్లా భార్గవ్, ఎఎన్ఎంలు సత్యవేతి, వార్డు సభ్యులు కోటి, ఆశావర్కర్లు ద్వారక తదితరులు పాల్గొన్నారు.

## నేతల లేని లోటు ఉపాధ్యాయ లోకానికి తీరనిది : అంబేద్కర్

**నక్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**




ఉపాధ్యాయ ఉద్యమ నేత ఈ ప్రాంతంలో ఉపాధ్యాయులకు అండగా నిలబడిన వ్యక్తి విశ్రాంతి ఉపాధ్యాయులు నేతల నాగేశ్వరరావు మన మధ్య లేకపోవడం యూటీఎఫ్ సంఘానికి తీరని లోటు అని జిల్లా సంఘ నాయకులు అంబేద్కర్ అన్నారు. బుధవారం నక్కపల్లిలో జరిగిన సంస్మరణ సభలో అంబేద్కర్ ముందుగా నేతల నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కాదు తోటి వ్యక్తికి సహాయం అందించడంలో మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అన్నారు. నాగేశ్వరరావు మాస్టార్ కుటుంబానికి అండగా మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి యన్నారు. నాగేశ్వరరావు మాస్టార్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో యూ టీఎఫ్ జిల్లా నాయకులు పంపన బోయిన వెంకట్రావ్ గారా రాజబాబు, నాగమణి, వి.పద్మావతి, నేతల ప్రభాకర్, సెల్వరాజు, ప్రసాద్, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 247వ రోజుకు చేరిన మత్స్యకార దీక్షలు



**నక్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**

ఔషధ పరిశ్రమ వ్యర్థ జలాలను సముద్రంలోనికి విడిచి పెట్టేందుకు వేసే పైపు లైన్లకు వ్యతిరేకంగా ఆంధ్రా మత్స్యకార జేఏసీ తలపెట్టిన శాంతియుత ధర్నా 247వ రోజుకు చేరింది. పైపులైన్లు పూర్తిగా తొలగించే వరకు ఉద్యమం కొనసాగుతుందని సంఘ జిల్లా నాయకులు పిక్కి స్వామి, చేపల సోమేష్, పిక్కి రమణ, వాసపల్లి స్వామి, కొత్వాల కాశీలు బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు.

## లుంగుపర్తిలో తల్లిపాల వారోత్సవాలు

**అనంతగిరి, ఆగస్టు 3 ప్రభాతవార్త**



లుంగుపర్తి పంచాయితీ కేంద్రం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దీసరి గంగరాజు పాల్గొని మాట్లాడుతూ అప్పుడే పుట్టేబిడ్డకు ముర్రుపాలు పెట్టాలన్నారు. డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అన్నారు. తల్లి పోషకాలు కల్గిన ఆహారం తీసుకోవడం వల్ల తల్లిబిడ్డ ఆరోగ్యం ఉంటారన్నారు. అంగన్వాడీలో అందించే ఆహారం తీసుకోవాలన్నారు. లుంగుపర్తి పీహెచ్‌సీ సిబ్బంది పి.వెంకటలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ డి.ఝాన్సీ లక్ష్మీ, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు జి.కళవతి, మహిళ పోలీసు ప్రతిభ, ఎఎన్ఎం రోజా, భవానీ, జన్ని సుబ్బారావు, మానసి సిబ్బంది డి.ఈశ్వరావు, అప్పలకొండ గర్భిణులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీడిగుమ్మలలో అజాది కా అమృత్ మహోత్సవ్



**గొలుగొండ, ఆగస్టు 3 ప్రభాతవార్త**

గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో అజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం జడ్పీటీసీ ఎస్.వి.గిరిబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు గడిచినందున అనాటి సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ వారి విలువలతో కూడిన నడవడిక యువతరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ అప్పలనాయుడు, సర్పంచ్ చిన్నబ్బాయి, కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ రామకృష్ణ, వైస్ సర్పంచ్ సత్యనారాయణ, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాది కా అమృత్ కార్యక్రమం

**యలమంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త**



75 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవం సందర్భంగా యలమంచిలి పట్టణంలో ఆజాది కా అమృత్ కార్యక్రమంలో భాగంగా బుధ వారం పట్టణంలో ర్యాలీ అనంత రం మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవింద్ మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి వైస్ చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ భారత దేశం స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల గురించి గుర్తు చేశారు. ఆజాది కా అమృత్ కార్యక్రమాన్ని పట్టణంలో ఆగస్టు 15 తారీకున నిర్వహిస్తామని మున్సిపల్ చైర్మన్ కమిషనర్ కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు బద్ధపు ఎర్రయ్య దొర, కోఆప్షన్ సభ్యుడు దూది నరసింహమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు సచివాలయం ఉద్యోగులు మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఆదివాసి దినోత్సవం

### సీఎంను ఆహ్వానించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

**పాడేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త**

తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని బుధవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్న దొర పాడేరు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మీ, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి, ఆంధ్రా రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.నరసింగరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 9న అల్లూరి సీతారామ రాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం కేంద్రంలో జరగనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని సీఎం జగన్‌ను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి. డా.తమర్భ నరసింగరావు ఆహ్వానించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పలు సమస్యలపై ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సీఎం జగన్‌తో చర్చించారు.

**డా.తమర్భ నర్సింగ రావు వైద్య సేవలను సీఎం ప్రశంసలు**

ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి సభ్యులు డా.తమర్భ నర్సింగరావుకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రశంసలు వర్షం కురిపించారు. ఇటీవల అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుల సతీమణికి నిర్వహించినటువంటి మేజర్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేస్తున్నందుకుగాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ డా.నర్సింగరావు కి ప్రశంసలు లభించాయి. డాక్టర్ తమర్భ నర్సింగ రావు ఆధ్వర్యంలో పాడేరు జిల్లా ఆసుపత్రి వైద్య బృందం ఆమెకు మూడు భారీ కణితులను తొలగించారు. అల్లూరి పాడేరు జిల్లా ఆసుపత్రి చరిత్రలోనే అతిపెద్ద ఆపరేషన్‌గా రికార్డు సృష్టించిందని ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి భాగస్వాములైన వైద్యుల గురించి, ఆపరేషన్ జరిగిన తీరు గురించి ముఖ్యమంత్రి జగన్‌కు డా.నర్సింగ్ రావు వివరించారు.

## సత్యా కళాశాల ఎన్‌సిసి ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ర్యాలీ

**మాధవధార, ఆగస్టు 3 ప్రభాతవార్త**



సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా బుధ వారం కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో ప్రతి ఇంటిపై ఆగస్టు 13 నుంచి 15వ తారీకు వరకు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రధాని పిలుపుమేరకు దానిపై అవగాహన కల్పించేందుకు 100 అడుగుల మువ్వన్నెల జెండాను పట్టుకొని విద్యార్థులు ర్యాలీని చేపట్టారు. ఈ అవగాహన ర్యాలీని సత్యా కళాశాల నుంచి కాంప్లెక్స్, మయూరి కూడలి మీదుగా ఎన్‌సీసీ కెడేట్స్, విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించారు. ఈ ర్యాలీలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశిభూషణ్ రావు, రెండవ ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఏకే నౌ టియాల్ ముఖ్య అతిథులుగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో వీరితోపాటు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయి దేవమణి ఎన్సిసి ఆఫీసర్స్ కెప్టెన్ ఎం సత్యవేణి, ఎం.ఉదయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపు నాయుడు ఎన్‌సీసీ కెడేట్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో దేవాదాయ ధర్మాదాయ శాఖలోకి శ్రీ బ్రహ్మానంద ఆశ్రమం

**నర్సీపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త**



శ్రీ బ్రహ్మానందం ఆశ్రమం ఆగస్టు 3న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయశాఖ ట్రిబ్యునల్ కోర్టు ఓఏ నెం: 1645/2010 జడ్జిమెంట్ అండ్ డిక్రీ సూట్ షెడ్యూల్ ప్రాపర్టీ భూములు, భవనములు ఎండోమెంట్ కోర్టు ఉత్తర్వులు మేరకు బుధవారం నర్సీపట్నం టౌన్ పోలీస్ డిపార్ట్మెంట్, వీ.ఆర్.ఓ.లు, దేవాదాయశాఖ తనిఖీదారు వి.శ్రీనివాసరాజు కార్యనిర్వాహణాధికారి మురళి కృష్ణ గ్రామ పెద్దలు, పూర్వ కమిటీ సభ్యులు సలుగులు అచ్చియలు, శెట్టి దాలయ్య నాయుడు, గౌరెడ్డి బెన్నయ నాయుడు, బ్రహ్మానంద ఆశ్రమం వ్యవస్థాపక ధర్మకర్త సిరసపల్లి శేఖర్ సమక్షంలో ఓఏ షెడ్యూల్ ప్రకారము దేవస్థానము వారు స్వాధీన పరుచుకోబడినదని తెలిపారు.

## ఒక మంచి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరం

### కుటుంబానికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు

**నక్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**



మంచి వ్యక్తిని మనం కోల్పోవడం బాధాకరమని, ఆ కుటుంబానికి అండగా ఉంటామని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ లెజిటేటివ్ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్లబాబూరావు అన్నారు. నక్కపల్లి మేజర్ పంచాయితీ సర్పంచ్ నేతల జయరత్నకుమారి భర్త విశ్రాంతి ఉపాధ్యాయులు నేతల నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం నక్కపల్లిలో జరిగిన సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే బాబూరావు నాగేశ్వరరావు చిత్రపటానికి పువ్వులమాలలు వేసి ఘనంగ నివాళ్లు అర్పించారు. అనంతరం




జయరత్నకుమారి కుమారులు రాజ్‌కుమార్, సన్ని, కుమార్తె కిరణ్మయిలను ఓదార్చారు. మీ కుటుంబానికి వైఎస్సార్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తన సంతాపంలో ధైర్యం చెప్పారు. సభలో మాట్లాడుతూ ఉపాధ్యాయులకే నేతల నాగేశ్వరరావు ఇక దిక్సూచి లాంటి వారని, నమ్మిన సిద్ధాంతాలకు ఇచ్చిన మాటకు కట్టుబడిన వ్యక్తియని, అటువంటి వ్యక్తి ఆశయాల నెరవేర్చుకోవడం కోసం కృషి చేయాలన్నారు. నేతల నాగేశ్వరరావు లేని లోటు ఆయన సహ చరులకే కాదు, ఈ ప్రాంత వాసులకు, తోటి ఉపాధ్యాయులకు తీరని లోటు అన్నారు. ఈ సంద ర్భంగా నేతల చిత్రపటానికి ఫాస్టర్లు కిషోర్, శేఖర్ మాస్టార్ రవికిరణ్, ప్రసాద్, డేవిడ్‌రాజు, శాంతి రాజు, రాజు (కాగిత) ఇస్సాక్, నాగరాజు లతో పాటు సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక సభ్య రాలు జనపరెడ్డి శేషారత్నం, వైకాపా నాయకులు సుందరీలత, గొర్లబాబురావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, అంబేద్కర్ గారా రాజుబాబు, నేతల ప్రభాకర్, పి.వెంకట్రావ్, వి.పద్మావతి, సెల్వరాజు, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, మేడేటి శంకర్‌లు ఉన్నారు.

## ఉత్తమ కో ఆపరేటివ్ సొసైటీగా నక్కపల్లి

### మొదటి స్థానం దక్కడం గర్వకారణం : వీసం



**నక్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**

నక్కపల్లి కో ఆపరేటివ్ సొసైటీ ఏపీ కో ఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్రంలో నక్కపల్లి పిఎస్ఎస్ ఉత్తమ వ్యాపారం చేయడం పట్ల రాష్ట్ర స్థాయిలో మొదటిస్థానం దక్కిం చుకుంది. ఇందుకు సంబంధించి 2021-22 వ్యాపార రంగంలో వసూళ్లు, రుణాలు మంజూరు విషయంలో ఊహించని విధంగా వ్యాపారం దక్కడంతో రాష్ట్ర స్థాయిలో విశాఖ సెంట్రల్ బ్యాంకు నిర్ధారించిన మేరకు మొదటి స్థానాన్ని పొందినట్లు ప్రకటిస్తూ గురువారం విజయవాడలో జరిగే 60వ వసంతాల పండుగలో ఉత్తమ సొసైటీ అవార్డును బహూకరించనున్నారు. సొసైటీ ఎంపికైనట్లు ఇడిడి డిప్యూటీ జర్నల్ మేనేజర్ నుంచి ఆహ్వానం అందించింది. ఈ మేరకు సంతోషం వ్యక్తం చేస్తూ సొసైటీ అధ్యక్షులు వీసం రామకృష్ణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎంతో గర్వకారణమని, ఇటువంటి గుర్తింపు రావటానికి సొసైటీ సిబ్బంది, సభ్యులు, రైతులే కారణమన్నారు. సొసైటీకి సహకరించిన రైతుల సహకారాన్ని మరువలేనిదన్నారు. సొసైటీ అభివృద్ధిని మరింతగా కష్టపడతానని వీసం అన్నారు.

## ఆ మూడు పిఎసీఎస్‌లకు అధ్యక్షులు వారే

### పట్టు నిలుపుకున్న వైకాపా నేత వీసం

**నక్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**



రాష్ట్రంలో పరపతి సంఘాలకు కాలపరిమితి ముగియడంతో ఆయా నియో జకవర్గాల్లో ఆ శాసనసభ్యులు సిఫార్సుల మేరకు పిఎసిఎస్‌లకు నూతన అధ్యక్షులు, పాలక వర్గాల నియామకాలు చేపట్టగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో ఉన్న ఆ మూడు సొసైటీలకు మాత్రం ఎవ్వరి సిఫార్సులు లేకుండా పాత అధ్యక్షులే కొనసాగేటట్టు హైకోర్టు స్టే ఇచ్చింది. పాయకరావుపేట నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులకు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణల మధ్య ఎడముఖం.. పెడముఖంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ మేరకు సొసైటీల పాలకవర్గాల కాలపరిమితి ముగియడంతో మార్పు చేసేందుకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సిద్ధపడి నక్కపల్లి సొసైటీకి వీసం రామకృష్ణ, గొడిచెర్ల సొసైటీకి అయినంపూడి మణిరాజు (బంగార్రాజు)లను మార్పు చేసి కొత్తవారిని నియమించేందుకు సిద్ధపడ్డారు. అంతే ఈ ముగ్గురుకు సొసైటీ రంగంలో ఉన్న అనుభవాలు, ఎమ్మెల్యే సిఫార్స్‌తో వెళజ్లన ముగ్గురు పరిస్థితులపై హైకోర్టును వీసం రామకృష్ణ వర్గం ఆశ్రయించింది. అంతే రాష్ట్రంలో కో ఆపరేటివ్ సొసైటీలకు మార్పులు చేసిన వివిధ జిల్లాల సొసైటీల అధ్యక్షులతో పాటు రాష్ట్రంలో మమ్మల్ని కొనసాగించండని హైకోర్టుకు వెళ్లిన ఏకైక మూడు సొసైటీలను పాలక అధ్యఓఉలతోనే కొనసాగించమని, ఎన్నికలు జరిగేంతవరకు వారే ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొనడంతో నక్కపల్లి, గొడిచెర్ల, వేంపాడు సొసైటీల అధ్యక్షులు నియామకం ఉత్కంఠత వీడింది. ఈ సొసైటీల కొనసాగింపులో వైకాపా నేత వీసం రామకృష్ణ తన సహచరులకు అండగా ఉండి పట్టు నిలుపుకున్నట్లు కనిపిస్తుంది. జిల్లాలో 98 వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉన్నాయి. వీటికి మరో ఆరునెలలు పదవీకాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు ఆరు నెలకు ఇచ్చారు. అందులో సొసైటీలకు ఎన్నికలు జరిగేంతవరకు నక్కపల్లి సొసైటీకి (వీసం రామకృష్ణ) వేంపాడు సొసైటీకి (అయినంపూడి మణిరాజు) గొడిచెర్ల సొసైటీకి) పాడగట్ల పాపారావులను నియమించింది. ఈ మేరకు బుధవారం ఆయా సొసైటీల్లో కార్యదర్శుల సమక్షంలో అందిన ఉత్తర్వులు మేరకు ప్రమాణ స్వీకారం చేసే బాధ్యతలు చేపట్టారు. స్థానిక విలేకరులతో వీసం రామకృష్ణ అయినంపూడి మణిరాజు, పాడగట్ల పాపారావులు మాట్లాడుతూ న్యాయం ఎప్పుడు గెలుస్తుందని రాష్ట్రంలో ఎన్నికల ద్వారా గెలిచిన వ్యక్తులమని కోర్టును ఆశ్రయించామని, కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో కొనసాగించమని కోర్టుకు వెళ్లిన ఏకైక సొసైటీలు రాష్ట్రంలో కుమారుడు సొసైటీ లేనన్నారు. వీరితో పాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు (అదనపు) వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీ గొర్ల గోవిందు ఉన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్నాథ్

పాయకరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త




పాయకరావుపేటకు చెందిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్ పర్సన్ పెద్ద పాటి అమ్మాజీ కుమార్తె వివాహానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గురువారం పాయకరావుపేట రానున్నారు. ముఖ్యమంత్రి గురువారం ఉదయం 11.20 గంటలకు తునిలోని రాజా జూనియర్ కాలేజీ గ్రౌండ్‌కు హెలికాప్టర్‌లో చేరుకుంటారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పాయకరావుపేట వెళ్లారు. హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే వివాహ వేదిక వద్దకు వెళ్లి అక్కడ తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ పర్యటనలో మంత్రి దాడిశెట్టి రాజా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, అనకాపల్లి, కాకినాడ జిల్లాల కలెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.

## ఐదవ విడత జగనన్న తోడు

### జిల్లాలో 3,688 మంది లబ్దిదారులకు రూ.368.80 లక్షల రుణాలు పంపిణీ -8,075 మంది లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా రూ.20,35,191లు వడ్డీ జమ -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఆగస్టు3 ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన, సాధికారత సాధించడమే జగనన్న తోడు కార్యక్రమం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జగనన్న తోడు 5వ విడత రుణాల పంపిణీ, లబ్ధిదారులకు వడ్డీ జమ బటన్ నొక్కి ప్రారంభించే కార్యక్రమం బుధవారం తాడేపల్లి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జగనన్నతోడు పథకం 5 వ విడత క్రింద బుధవారం అందిస్తున్న రూ.395కోట్ల రుణంతో కలిపి 15,03,558 మంది లబ్దిదారులకు ఇప్పటి వరకు అందించిన వడ్డీలేని రుణాలు రూ.2,011 కొట్లు అందించటం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి బటన్ నొక్కి ఋణం, వడ్డీలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ లాంఛనంగా ప్రారంభించి లబ్ధిదారులకు నమూనా చెక్కులను అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న తోడు పథకం 5వ విడత క్రింద 3,688 మంది లబ్దిదారులకు (అరకు నియోజకవర్గంలో 1621మంది, పాడేరు నియోజకవర్గంలో 1415మంది, రంప చోడవరం నియోజకవర్గంలో 652 మంది) పదేసి వేల రూపాయలు చొప్పున రూ.368.80 లక్షల రుణాలు పంపిణీ నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమ చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా 8,075 మంది లబ్దిదారులు బ్యాంకర్లకు చెల్లించ వలసిన వడ్డీ చెల్లించినందున లబ్దిదారులు చెల్లించిన వడ్డీ రూ.20,35,191లు ఆయా లబ్దిదారుల ఖాతాలకు నేరుగా జమ చేయటం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఎటువంటి పూచీకత్తులు లేకుండా నిరుపేద చిరు వ్యాపారులకు, సాంప్రదాయ వృత్తి వ్యాపారులకు ఆర్థిక సాయంగా రూ.10వేలను 12 నెలసరి వాయిదాలలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకుల ద్వారా ప్రభుత్వం రుణాన్ని మంజూరు చేసిన విషయాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. క్రమం తప్పకుండా రుణం మరియు వడ్డీని తిరిగి చెల్లించిన లబ్దిదారులందరికీ ప్రభుత్వమే పూర్తి వడ్డీని రీయింబర్స్ చేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో అర్హత గల చిరు వ్యాపారులకు చేదోడుగా నిలుస్తున్న జగనన్న చేదోడు పథకం క్రింద లబ్ధిదారులను గుర్తించి అత్యధిక మంది లబ్దిదరులుకు రుణాలు అందచేయాలని డిఆర్డిఎ అధికారులను ఆదేశించారు. అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తి కళాకారులు, ఫుట్ పాతులపైన, ప్రజా, ప్రయివేట్ స్థలాల్లో తోపుడుబండ్లపై వ్యాపారాలు చేసుకుంటున్న వారు, తల మీద గంపలో వస్తువులు మోస్తూ అమ్ముకునే వారు, సైకిలు, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యా పారం చేసుకునే వారికి ఈ ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడు తుందని, అంత మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి ఎప్పటికీ రుణపడి ఉండాలని సూచించారు. అలాగే తీసుకున్న రుణాలను సక్రమంగా కట్టిన వారికి వడ్డీని ప్రభుత్వం ద్వారా జమచేయడం జరుగుతుందని తెలిపారు. తమ రోజు వారీ వ్యాపారాల మూలధనం కోసం ప్రయివేటు వ్యక్తులు, వడ్డీ వ్యాపారుల నుండి అప్పు తీసుకొని దానిపై రూ.3ల నుండి రూ.10లు వరకు అధిక వడ్డీ చెల్లించే వారికి స్వస్తి పలికి వారికి వారే జగనన్న తోడు పథక ద్వారా స్వయం ఉపాధి పొందాలని, ముఖ్యమంత్రి తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని సాకారం చేయాలని ఎంఎల్ఎ ఆకాక్షించారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ మాట్లాడుతూ అర్హులందరూ జగనన్న తోడు పథకం క్రింద లబ్ది పొందటానికి గ్రామ వాలంటీర్లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు అవశ్యం : కలెక్టర్

పాడేరు, ఆగస్టు 3 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ సమతుల్యానికి మొక్కలు దోహదపడతాయని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ జన్మ దినాన్ని పురస్కరించుకొని బుధవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఆర్ఒ బి.దయానిధి తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విస్తారమైన వర్షాలు కురిసి గిరిజన రైతులు వ్యవసాయానికి అనుకూలంగా వాతావరణం ఉండటానికి కారణం జిల్లాలో విస్తారమైన చెట్లు ఉండటమే కారణం అన్నారు. మొక్కల వల్ల పచ్చదనం పెరగటమే కాకుండా స్వచ్ఛమైన గాలి దొరకటం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ఊపిరి తిత్తుల వ్యాధులకు దూరంగా ఉండవచ్చని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్‌లో ఉన్న రక్త నిల్వల గూర్చి, రక్త సేకరణ గూర్చి ఆరా తీసిన కలెక్టర్ రక్త సేకరణకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని, రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. వివిధ స్వచ్ఛంద సంస్థలను, కళాశాలల విద్యార్థులను, ఉద్యోగులను, ప్రజలను రక్తదానం చేయడాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ బి. దయానిధి, రెడ్ క్రాస్ చైర్మన్ కే.వి.ఆర్.కే.రాజు, వైస్ చైర్మన్ ఎస్. గంగరాజు, కోఆర్డినేటర్ కోటేశ్వర రావు, సభ్యులు పి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసిన వానిపై ఫోక్సో చట్టం కేసు నమోదు చేయాలి


పాడేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త



మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వానిపై ఫోక్సో చట్టం పెట్టి కఠినంగా శిక్షించాలని గిరిజన మహిళా సంఘం డిమాండ్ చేసింది. చింతపల్లి మండలంలో ఇంటి దగ్గర ఉన్న మైనర్ బాలికపై యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన సూరిబాబుని కఠినంగా శిక్షించాలని రాష్ట్రంలో మైనర్ బాలికలపై, మహిళలపై రోజురోజుకు అత్యాచారం విపరీతంగా పెరిగాయని, సినిమాలు, మీడియాలో మహిళలపై అసభ్యంగా చూపించడమే దీనికి కారణమని శిక్షలు కూడా సక్రమంగా అమలు కాకపోవడం వలన రెచ్చిపోతున్నారని, మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలతో మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయని మద్యం అరికట్టాల్సిన ప్రభుత్వం మద్యాన్ని విచ్చలవిడిగా వీధి వీధికి అమ్ముతుందని అన్నారు. మహిళలపై దాడులు అరికట్టడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.హైమావతి, కౌసల్య, శ్రీలత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నూతన కార్యవర్గం

పాడేరు, ఆగస్టు 3 ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నూతన కార్యవర్గం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పలు జిల్లా స్థాయిలో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో నూతన రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు పలాసి కృష్ణారావు, జిల్లా అధ్యక్షులు కుర్రాడి రామారావు, కిల్లు గంగన్న పడాల్ జీవీవీ ప్రసాద్, కిట్లంగి ప్రసాద్ మాసాడ చిట్టి దొర బాణం శ్రీనివాస్ దొర, కోడా చిట్టిబాబు, ముక్కల గణేష్ రావు, రేణుక ప్రసాద్ పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 14500

పాడేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త

స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో వారు గంజాయి, నాటు సారా, ఇసుక, మద్యం, గుట్కా అక్రమ రవాణాను అరికట్టేదుకు టోల్ ఫ్రీ నెంబర్ ప్రవేశపెట్టారు. కావున వాటికోసం సమాచరం తెలియ చేయాల్సిన వాళ్ళు 14500 టోల్ ఫ్రీ నెంబర్ కి తెలియ చేయవలెను.

## నేడే పాయకరావుపేటకు జగన్‌రాక

7వ పేజీ తరువాయి

12గంటలలోపు వివాహవేదికవద్దకు నియమిత ప్రత్యేక సెక్యూరిటీ ఆధ్వర్యంలో కాన్వాయ్‌పై చేరుకుంటారు. జగన్ వస్తున్న తరుణంలో మంత్రులు ఎమ్మెల్యేలు వీరంతా స్వాగతంపలికేందుకు సిద్దంగా ఉన్నారు. ఇది ఇలా ఉండగాముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డి బందోబస్తు తదితర అంశాలను మంత్రి అమర్‌నాద్‌బుధవారం ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఎమ్మెల్యేగొల్లబాబూరావుతో మాట్లాడారు.

## అర్హులందరికీ సంక్షేమం..ప్రభుత్వధ్యేయం..

### నూతన పింఛన్ల పంపిణీలో ఎంపిపి బడుగురమేష్

కొయ్యూరు, ఆగస్టు3, ప్రభాతవార్త



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమపథకాలు అందించడమే వైసిపిప్రభుత్వధ్యేయమని గత టిడిపిప్రభుత్వ మాదిరిగా తమ వైసిపిప్రభుత్వానికి రాజకీయ,కులమత, వర్గ విభేదాలు లేవని ఎంపిపి బడుగురమేష్‌బాబు అన్నారు. బుధవారం మండలంలోని మంప, మర్రివాడ, బూదరాళ్ల, ఎం.మాకవరం గ్రామసచివాలయాల్లో నూతనంగా పింఛన్లు మంజూరుకాబడిన లబ్దిదారులకు పించన్లు పంపిణీచేసారు. ఈ సంధర్భంగా సిఎంజగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ-రాష్ట్రంలో అభివృద్ధితోపాటు, సంక్షేమాన్ని పెద్దఎత్తున అమలుచేస్తున్న వైసిపిప్రభుత్వాన్ని విమర్శించడమేపనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నాయన్నారు. రూ.కోట్ల అప్పులుచేస్తున్నారంటూ సిఎంజగన్‌ను విమర్శిస్తున్న టిడిపి,జనసేననేతలు ఆ అప్పులు ఏంచేస్తున్నారో? తెలుసుకోవాలని, అధికారంలోనికి వస్తే జగన్ ఇప్పుడు చేస్తున్న సంక్షేమపథకాలను నిలుపుదలచేస్తామని చెప్పే ధైర్యం టిడిపిఅధినేత చంద్రబాబుకు ఉందా?అని ఆయన ప్రశ్నించారు. గతంలో అర్హుడికి ఒకపింఛన్ మంజూరుచేయాలంటే ఎన్నో అవాంతరాలు ఏర్పడేవని, జన్మభూమికమిటీలకు లంచాలు ఇచ్చుకోవాల్సిన పరిస్తితి ఉండేదన్నారు. కాని ఇప్పుడు ఎటువంటి లంచాలకు తావులేకుండా జగన్ సృష్టించిన వాలంటీర్ వ్యవస్థవల్ల అర్హులందరికీ పింఛన్లు మంజూరౌతున్నాయని, అవి ఇంటిముంగిటకే చేరుతున్నాయన్నారు. గతంలో గ్రామాల్లో ఎంతసంఖ్యలో పింఛన్‌దారులుండేవారో? ఇప్పుడు ఎంతమంది ఉన్నారో? ప్రతిపక్షాలవారు లెక్కలుకట్టుకోవాలన్నారు. గతంలో 250మంది పింఛన్‌దారులుండే బూదరాళ్లలో ఇప్పుడు 530మంది ఉండటమే దీనికి నిదర్శనమన్నారు. మారుమూల గ్రామాల్లో మరిన్నిరోడ్లు, మంచినీటిపథకాల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నోఏళ్లగా ఉన్న కొండపోడుభూముల పట్టాల సమస్యను సిఎం జగన్ ఆర్ఒఎఫ్‌ఆర్‌పట్టాల రూపంలో పరిష్కరించాలరని కితాబిచ్చారు. బూదరాళ్ల ప్రాథమికపాఠశాలను సందర్శించిన ఎంపిపి బడుగురమేష్ విద్యార్థులను పలుప్రశ్నలువేసి పాఠశాలతీరుపై సంతృప్తివ్యక్తంచేస్తూ ఉపాధ్యాయులు గోకిరిరామకృష్ణ, గణేష్‌లను అభినందించారు. కాగా మంప, మర్రివాడ, బూదరాళ్ల, ఎం.మాకవరం సచివాలయాల్లో వేర్వేరుగా సాగిన ఈ పింఛన్‌పంపిణీ కార్యక్రమాల్లో ఆయాసచివాయాల కార్యదర్శులు శ్రీను, ఆగూరుఅశోక్‌కుమార్, వెల్ఫేర్‌అసిస్టెంట్లు శ్రీలక్ష్మి, కృష్ణ, బూదరాళ్లలో మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, ఆయాపంచాయితీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, చీడిపాలెం సర్పంచ్ సోమన్నదొర, వైసిపినేతలు పొత్తూరుతాతారావు, రత్నంపేటశేఖర్, బూదరాళ్లవార్డుమెంబర్ సాగినసంజీవ్, సచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

## గంజాయితోటల ధ్వంసం ప్రభుత్వాల నిర్ణయం..!

### పోలీసులకు ఎవరిపైనా కక్షలుండవు-మంప ఎస్సై లోకేష్

కొయ్యూరు, ఆగస్టు3, ప్రభాతవార్త



గంజాయితోటల ధ్వంసంచేయడం ప్రభుత్వాల నిర్ణయమని, గంజాయిని సమూలంగా నిర్మూలించడమే దీని ఉద్దేశ్యమని, అంతేతప్పా పోలీసులకు ప్రత్యేకంగా ఎవరిపైనా కక్షలుండవని మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ తెలిపారు. బుధవారం బూదరాళ్ల గ్రామసచివాలయంలో నిర్వహించిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ-ఇటీవల బూదరాళ్లపంచాయితీ పిట్టలపాడు, గొర్రెలమెట్ట, గరిమండ తదితర గ్రామాల్లో గంజాయితోటలను ధ్వంసంచేయడం జరిగిందని, ఇది కేవలం గంజాయిని నిర్మూలించే ఉద్ధేశ్యంతో ప్రభుత్వాదేశాలమేరకు చేపట్టిన కార్యక్రమం మాత్రమేనన్నారు. అయితే కేవలం పోలీసులే గంజాయితోటను ధ్వంసంచేసినట్టు దుష్ప్రచారం సాగడంపై ఆయనిలా వివరించారు. జీవితాలను ఛిన్నాభిన్నంచేస్తూ జైళ్లపాలుచేసే గంజాయిని అందరూ విడనాడాలన్నారు. గంజాయిబదులుగా ప్రత్యమ్నాయపంటలసాగుపై గిరిజనరైతులు దృష్టిసారించాలన్నారు. ప్రత్యమ్నాయపంటలకు అవసరమైన విత్తనాలపంపిణీ తదితర ప్రోత్సాహాన్ని అందించాలని తమశాఖ ద్వారా ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. అలాగే గంజాయిసాగుచేయడమే గాక, సాగువిషయం చూసి సమాచారమివ్వకపోవడం కూడా నేరమేనన్నారు. ఏదిఏమైనా ప్రభుత్వపథకాలను సద్వినియోగపర్చుకుని వ్యక్తిగతంగానూ, సామాజికంగాని అభివృద్ధిచెందాలని గంజాయిసాగు, రవాణావంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు విడనాడాలని ఆయన హితవుపలికారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, బూదరాళ్ల కార్యదర్శి శ్రీను, వెల్ఫేర్‌అసిస్టెంటు శ్రీలక్ష్మి, ఎంపిటిసి వంతలకుమారి, వార్డుమెంబరు సాగినసంజీవ్, వైసిపినేతలు పొత్తూరుతాతారావు, సోమన్నదొర, రత్నంపేటశేఖర్, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

## తల్లిపాలే అమృతం..బిడ్డకు శ్రేయస్కరం

### మర్రివాడవారోత్సవాల్లో పాల్గొన్న ఎంపిపి బడుగురమేష్

కొయ్యూరు, ఆగస్టు3, ప్రభాతవార్త



తల్లిపాలు అమృతంవంటివని, తల్లిపాలు బిడ్డకు ఎంతోశ్రేష్కరమని ఎంపిపి బడుగురమేష్ అభిప్రా య పడ్డారు. బుధవారం మండలంలోని రాజేంద్రపాలెం, శింగవరం, మర్రివాడలలోని అంగనవాడికేంద్రాలు, హెల్త్‌సబ్‌సెంటర్లలో తల్లి పాలవారోత్స వాల ర్యాలీలు నిర్వహించారు. తల్లిపాలయొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ నినాదాలు చేసారు. ఈ సంధర్భంగా మర్రివాడలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ-ప్రతితల్లి విధిగా తమ పిల్లలకు తమ పాలనే పట్టిం చాలన్నారు. బిడ్డలు తల్లిపాలవలనే ఆరోగ్యంగా ఉంటారన్నారు. వేర్వేరుగా సాగిన ఈ కార్యక్రమాల్లో 'తల్లిపాలు ముద్దు, డబ్బాపాలు వద్దు'అంటూ నినాదాలు చేసారు. కాగా మర్రివాడలో ఎఎన్ఎం కుశల, అంగనవాడికార్యకర్త, ఆశావర్కరు, వాలంటీరు సుర్లసత్యవతి, వైద్యసిబ్బంది పాల్గొనగా రాజేంద్రపాలెం, శింగవరంలలో అంనవాడికార్యకర్తలు రమణమ్మ, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఓ బోడంనాయుడుకి భార్యావియోగం

కొయ్యూరు, ఆగస్టు3, ప్రభాతవార్త



మండల విద్యాశాఖాధికారి జి,బోడంనా యుడుకి భార్యా వియోగం కలిగింది. గత కొంతకాలంగా మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న బోడంనాయుడు చింతపల్లి మండలఇన్‌ఛార్జి ఎంఇఓగా పనిచేస్తున్నారు. ఇతనిభార్య శ్రీమతి పార్వతి(40) గతకొద్ది రోజు లుగా అనారోగ్యంతో బాధపడు తూ బుధవారం సాయంత్రం నర్సీపట్నంలో మృతిచెందారు. ఆమె మృతదేహాన్ని అంత్యక్రియలనిమిత్తం స్వగ్రామమైన జి.మాడుగుల మండలం, గెమె మ్మలి తరలించారు. హఠాత్తుగా జరిగిన ఈ దురదృష్ట సంఘటనతో కొయ్యూరు, చింతపల్లి మండలాల విద్యాశాఖలో విచారం అలముకొంది. పలువురు ఉపాధ్యాయసంఘనేతలు టి.మల్లేసు, కుంచెమురళి, పలువురు ఉపాధ్యాయులు తీవ్రవిచారం వ్యక్తంచేస్తూ ఎంఇఓకి తమ ప్రగాఢసాగుభూతిని తెలియపరుస్తున్నారు.

## అన్నివర్గాల ప్రజలు జీవనం మెరుగుపడేలా ముఖ్యమంత్రి పాలన

మాకవరపాలె ం అగష్టు 3 ప్రభాతవార్త



రాష్ట్రంలో అన్నివర్గాలు వారు పూర్తి స్థాయిలో సంతృప్తి జీవనం సాగించాలన్నదే ముఖ్యమ ంత్రి జన్మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంర్‌గణేష్ అన్నారు. ఈమేరకు బుదవారం మండలంలోని జి.గంగవరంతోపాటు పంచాయితీ శివారు గ్రామాల్లో గడప,గడపకు ప్రభుత్వ కార్యక్రమం చేపట్టారు.మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో జగన్మోహారెడ్డి పాలనలో అన్నివర్గాలు ప్రజలు స ంతృప్తికంగా ఉన్నారని దీనికి నిదర్శనం ప్రజలు అదరిస్తున్న తీరే ఉదాహరణగా చెప్పవచ్చున్నారు. ప్రధానంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమపథకాలు నేరుగా గ్రామవాలంటీర్ల ద్వారా అబ్ధిదారుని ఇంటివద్దకు చేరే విధంగా పాలన సాగిస్తున్న ఘణత జగన్మోహాన్‌రెడ్డికే చెల్లిందన్నారు. కార్యక్రమంలో భాగంగా గంగవరం పంచాయితీలో ప్రతీ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు గూర్తి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఈనెల నుంచి కొత్తగా మంజూరయిన ఫించను అబ్ధిదారులు ఈసందర్భంగా ఎమ్మెల్యే గణేష్‌కు అభినందనలు తెలయజేసారు. కార్యక్రమంలో తహాశీలా ్ధర్ ప్రసాద్‌రావు ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండలపార్టీ అధ్యక్షులు రుత్తలశ్రీనివాసు మండల వైఎస్సార్‌పార్టీ యూత్ అధ్యక్షులు పిల్లా శ్రీను వైస్,ఎంపిపి తుల్లిరాజారావు పార్టీ సీనియర్ నాయకులు పెట్ల బద్రాచలం గొంతినహరిబాబు జి.గంగవరం వైసిపి నాయకులు గౌరినాయుడు అధక సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గోన్నారు.

## ప్రమాదాలకు కారణాలు తెలిసే వరకూ సీడ్స్ మూసివేత

7వ పేజీ తరువాయి

తెలియజేశారు. పెస్ట్ కంట్రోల్ కు వాడే క్రిమిసంహారక మందు ఏసీ యంత్రాల్లోకి వెళ్లిందని ఏసీ యంత్రాలను వినియోగిస్తున్నప్పుడు అందులో నుంచి ప్రమాదకర వాయువు బయటకు వచ్చిందని దీని వల్ల అప్పుడు అక్కడ పనిచేస్తున్న కార్మికులు అస్వస్థతకు గురయ్యారని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు మంత్రి అమర్‌నాథ్ తెలియజేశారు. ఈ నివేదిక ఆధారంగా కంపెనీ యాజమాన్యానికి సెక్షన్ 41 కింంద జూన్ 30 షోకాజ్ నోటీసులు జారీ చేశామని రెండు నెలల్లో ఈ నోటీసుకు సమాధానం ఇవ్వకుంటే ప్రాసిక్యూట్ చేస్తామని హెచ్చరించామని మంత్రి అమర్‌నాథ్ చెప్పారు. సంబంధిత యాజమాన్యం దీనిపై స్పందించాల్సి ఉందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని ప్రమాదకర పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలపై ఉన్నత స్థాయి కమిటీ వేసి సేఫ్టీ ఆడిట్ జరిపిస్తామని చెప్పారు. అదే విధంగా అస్వస్థతకు గురైన వారు ఆరోగ్యపరంగా ఏ విధమైన ఇబ్బందులు పడుతారన్న విషయమై స్పష్టత వచ్చేందుకు ఐసిఎంఆర్ రాశామని చెప్పారు. ఈలోగా ఇక్కడే మరో ఘటన జరగడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీవ్రంగా స్పందిస్తూ, ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలిసినంతవరకు కంపెనీని మూసి వేయాల్సిందిగా ఆదేశించారని అమర్‌నాథ్ చెప్పారు. సీడ్స్ కంపెనీలో జరిగిన ప్రమాదాలకు కంపెనీ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని మంత్రి అమర్‌నాథ్ స్పష్టం చేశారు. కంపెనీ మూత పడడం వల్ల కార్మికులకు ఇటువంటి నష్టం వాటిల్లకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## శవరాజకీయాలను 'బాబు' వదులుకోలేక పోతున్నారు..

7వ పేజీ తరువాయి

కోడెలది గుండెపోటు అన్నారు. తర్వాత ఉరి వేసుకున్నారని చెప్పారు. ఆయన మొబైల్ మాయం చేశారు. ఉమామహేశ్వరి గారిదీ సహజ మరణమని నమ్మించాలని చూశారు. చంద్రబాబుకు దగ్గరి వాళ్లే ఎందుకిలా అర్ధాంతరంగా చనిపోతున్నారు? అంటూ ప్రశ్నించారు. మరణించాక ఎన్టీఆర్ శవాన్ని లాక్కున్నారు! కోడెల శివప్రసాద్ కంటే ముందుగా ఆయన సెల్‌ఫోన్‌కు అంత్యక్రియలు చేశారు! ఇప్పుడు... పప్పుగాడి పిన్ని గారు చున్నీతో ఉరి వేసుకుందంటున్నారు! ఏం క్రిమినల్స్ ఫ్యామిలీరా బాబూ మీది! అంటూ చంద్రబాబును విమర్శించారు. వైఎస్ గారి మరణంపై అవమానకరంగా మాట్లాడారు. జగన్ గారిపై హత్యాయత్నం చేయించి కోడి కత్తి అంటూ హేళన చేశారు. బరితెగించి నోళ్లకి చంపడం, సుపారీ హత్యలు చేయించడం ఒక లెక్కా? అంటూ ట్వీట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు.

## రూ.470 కోట్లతో ఏలేరు ఎడమ ప్రధాన కాలువకు మరమ్మతులు

7వ పేజీ తరువాయి

ఇంజనీర్లు మంత్రికి వివరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ, సుమారు జిల్లాలో ప్రతిరోజు 90 ఎంజీడీ నీటి అవసరాలు ఉన్నాయని, దీనిలో సుమారు 44 ఎంజీడీ ఏలేరు కాలువ ద్వారా వస్తోందన్నారు. ఒకవేళ మరమ్మతులు చేపట్టినట్లయితే 8 ఎంజీడీ కెబీఆర్ నుంచి, మేఘాద్రి గెడ్డ రిజర్వాయర్ నుంచి 30 ఎంజీడీ తీసుకోవచ్చని తెలిపారు. సుమారు రెండు నెలల వరకు ఇబ్బందులు లేకుండా కొనసాగించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, జీవీఎంసీ ఇంజనీర్లు రవికృష్ణరాజు, ఎస్ఇ కెవిఎన్ రవి, ఏలేశ్వరం ఇరిగేషన్ ఈఈ, ఇరిగేషన్ ఎస్ఈ, ఆర్ఐఎన్ఎల్, ఎన్టీపీసీ, ఎపీఐఐసీ ప్రతినిధులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## నత్తనడకన జరుగుతున్న జలజీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలి

7వ పేజీ తరువాయి



లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. జలజీవన్ మిషన్(జేజేఎం) పథంకలో భాగంగా 2024 ఆగస్టులోపు ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని సంకల్పించాయనీ, క్షేత్ర స్థాయిలో పనులు జరుగుతున్న తీరు చూస్తే ఆ లోగా పూర్తయ్యే అవకాశాలు ఏమాత్రం కనిపించడం లేదనీ వివరించారు. వాస్తవం చెప్పాలంటే జేజేఎం పనులు నత్తతో పోటీ పడుతున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని దొరబాబు విమర్శించారు. లంకవానిపాలెం గ్రామంలో జేజేఎం కింద 169 కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు రూ.20లక్షలు మంజరయ్యాయని, పైపులైను పనులు సగం కూడా కాలేదన్నారు. ఇప్పటికే రెండు నెలలవుతోందని, ఇప్పటికీ చాలా చోట్ల మాత్రమే అరకొరగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం చెరువులు, నదులు, నీటి చెలమలు, వ్యవసాయ బోర్లు వెతుక్కుంటూ వెళ్తున్నారని లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ దొరబాబు ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణం సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని, గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## యాజమాన్యం అప్రమత్తం

7వ పేజీ తరువాయి

పలువుర్ని వైద్య సంరక్షణ కోసం అస్పత్రికి తీసుకొనివెళ్లారని పేర్కొంది. మా సహచరుల భద్రత, శ్రేయస్సు అత్యంత ముఖ్యమైనదని, సంఘటన జరిగిన ప్రాంతంలో సహచరులను తక్షణం ఖాళీచేయించామని యాజమాన్యం పేర్కొంది. బాధిత సహచరుల ఆరోగ్యపరిస్థితి స్థిరంగా వుందని వివరించారు.

## 10న 'గ్రేటర్' కౌన్సిల్

7వ పేజీ తరువాయి

అదే క్యాడర్‌లో పూర్తిచేసిన నేపథ్యంలో వారికి స్పెషల్ గ్రేడ్ స్కేలు వర్తింపు చేసేందుకు, ప్రభుత్వం ఉత్తర్వులనుసరించి ఎయిడెడ్ స్కూల్ టీచర్స్‌ను జీవీఎంసీలో విలీనం చేసే అంశంపై ఆమోదం నిమిత్తం, జీవీఎంసీలో టౌన్ వెండింగ్ కమిటీని మూడు సంవత్సరాల పాటు ఎను న్నకొనుట, ఆమోదం కోరేందుకు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు కౌన్సిల్ ఆమోదం, కొత్తగా ఎన్నికైన పది మంది స్టాండింగ్ కమిటీ సభ్యులకు సంబంధించిన ఫారం-12ను కౌన్సిల్ ముందుంచే అంశాలపై చర్చ జరగనున్నది.

## రాజన్న రాజ్యంలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు

7వ పేజీ తరువాయి



పథకాలు అన్నీ ఉన్న ప్రతీ ఇంటికి అందాయని సంతృప్తి చెందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముర్రు నానాజీ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సచివా లయం సిబ్బంది పాల్గొన్నారు. బెహరా భాస్కరరావు జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుల ఆధ్వర్యంలో 91వ వార్డు గోపాలపట్నం బాలుర, బాలికొన్నత పాఠశాల నందు 84 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం నందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రజనీ దేవి, హెప్సిబా, తోటి ఉపాధ్యాయులు, వార్డు అధ్యక్షులు గొర్లే అప్పలస్వామి నాయుడు, వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ గునిశెట్టి శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మన్లు గౌరోజు సురేష్, అర్పిలు, స్కూల్ కమిటీ సభ్యులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## సీడ్స్‌ను సందర్శించిన మంత్రి అమర్‌నాథ్ గ్యాస్ లీక్ ఘటనపై ఆరా

7వ పేజీ తరువాయి

సంఘటనలు ఎందుకు జరిగాయని కంపెనీ ప్రతినిధులను మంత్రి అమర్‌నాథ్ ప్రశ్నించారు. అలాగే కార్మికుల భద్రత కోసం తసుకున్న జాగ్రత్తలపై కూడా అమర్‌నాథ్ అడిగి తెలుసుకున్నారు. దీనికి కంపెనీ ప్రతినిధులు సమాధానం ఇస్తూ విషవాయువు బయట లోపల రాలేదని కంపెనీ ఆవరణలో వచ్చిందని తెలిపారు. గ్యాస్ ఈ విధంగా ఎందుకు వస్తుందన్న విషయం తెలియడం లేదని చెప్పారు. వెంటనే పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ అధికారులను మంత్రి అమర్‌నాథ్ పిలిచి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి త్వరగా నివేదిక అందించాలని ఆదేశించారు.


## 8 మంది ఎస్సైలకు స్థాన చలనం

7వ పేజీ తరువాయి

ఉండి స్టాఫ్ దిశకు అసిస్టెంట్ చేయబడిన దేగల శ్యామ్‌లను కంచరపాలెం లా అండ్ ఆర్డర్‌కు అసిస్టెంట్ చేయబడిన మద్దు శ్రీనును ఎంవిపి లా అండ్ ఆర్డర్‌కు, విఆర్‌లో ఉన్న వెంకట సురేష్, చిన్నం నాయుడులను స్పెషల్ బ్రాంచ్‌కు విఆర్‌లో ఉన్న సూర్య నారాయణను ఆరిలోవ లా అండ్ ఆర్డర్‌కు, ఎమ్మార్ పేట ట్రాఫిక్‌లో ఉన్న కిలపర్తి శ్రీలక్ష్మిని టూ టౌన్ ట్రాఫిక్‌కు బదిలీ చేశారు.

## గడప గడపకులో ఎమ్మెల్యే అవంతికి సాదర స్వాగతం

7వ పేజీ తరువాయి



వెళ్ళి సంక్షేమ పథకాలుకోసం అడిగి తెల్సుకోగా జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అన్ని అర్హత ఉన్న ప్రతీ ఇంటికి అందా యని సంతృప్తి చెందామని సంతోషం వ్యక్తం చేసారు. ఇసకలపాలెం గ్రామంలో ఏమై నా సమస్యలున్నాయా అని ఎమ్మెల్యే అవంతి అడుగగా సిసిరోడ్లు వేయాలని, డ్రైనేజీలు నిర్మించాలని, ట్రాన్స్‌ఫార్మర్లు రెండు వేయాలని అడుగగా తమ సమస్యలు ఓపికతో విని నునున్నానని భరోసా ఇచ్చి త్వరితగతిన పూర్తిచేస్తామని హామి ఇచ్చిన అవంతిశ్రీనివాసరావుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేసి జై జగన్ జై అవంతి అని నినదించారు. ఈ కార్యక్రమంలో యంపిపిలు వైఎస్, యంపిపిలు, జెడ్పీటిసిలు, సర్పంచ్‌లు యంపిటిసిలు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేగుపాలెంలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం

**యలమంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త**



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మండలం రేగుపాలెంలో బుధవారం నాడు ఎమ్మెల్యే రమణమూర్తి రాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొన్నారు. ఎమ్మెల్యే రమణ మూర్తి రాజు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ వస్తున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరిస్తానని తెలిపారు. ఎంపీపీ గోవింద్, సర్పంచ్ మహాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరావు తహ శీల్దార్ రాణి అమ్మాజీ, యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు దొర రూరల్ అధ్యక్షుడు త్రినాథ్ ప్రభుత్వ అధికారులు రూరల్ ఎస్సై సన్నీ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులకు మంజూరైన పెన్షన్లు

**యలమంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త**



యలమంచిలి మండలం పులపర్తి గ్రామంలో వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా బుధవారం నాడు కొత్తగా మంజూరైన పెన్షన్లను ఎంపీపీ గోవింద్ అర్హులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన అందరికీ పెన్షన్లను అందజేయాలని సూచించారని అందులో భాగంగానే కొత్తగా మంజూరైన పెన్షన్లను అర్హులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంపీటీసీ, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ డిపోల ఆకస్మిక తనిఖీ



**యలమంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలో రేషన్ డిపోలను జిల్లా పౌరసరఫరాల అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం పట్టణంలో రేషన్ డిపోలను జిల్లా పరిసరఫలాలు అధికారి ప్రసాదరావు తనిఖీలు నిర్వహిం చారు. అనంతరం సచివాలయ సిబ్బందితో వాలంటీరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తున్న కూపన్స్ సక్రమంగా ఇస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. తర్వాత వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం చేసిన మనం చారిటబుల్ ట్రస్ట్

**యలమంచిలి ఆగస్టు 3 ప్రభాతవార్త**



మనం ఛారిటబుల్ ట్రస్ట్ యలమంచిలిలో నిరుపేదలకు విద్యా విషయంలో చేస్తున్న సహాయ, సహకారాలు తెలుసుకొని జనగణదేవి అనే నిరుపేద అమ్మాయి బిపిఈడీ కోర్సు చేయడానికి (అంటే స్కూల్లో డ్రిల్ టీచర్ పోస్ట్కు) అవకాశం ఉన్నంత మేరకు సహాయం చేయమని మనం చారిటబుల్ ట్రస్ట్ని సంప్రదించ డం జరిగింది. దేవి వాళ్ళ అమ్మ కూలి పనులు చేసుకొని తనను డిగ్రీ వరకు చదివించడం జరిగింది. ఇక మీదట తన ను చదివించడం నా వల్ల కాదు అని వాళ్ళ అమ్మ మనం ట్రస్ట్ సభ్యులను సహాయం చేయమని కోరడం జరిగింది. దేవి వాళ్ళ అమ్మతో కలిసి శేషుకొండ కాలనీలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. తాను ఒక పక్క వాలంటీర్గా పని చేస్తూ బిపిఈడి పూర్తి చేసి డ్రిల్ టీచర్ కావాలని దేవి తన కోరికని తమకు తోచిన సహాయం చేయమని మనం ట్రస్ట్ని కోరడం జరిగింది. తనకు రిజర్వేషన్ సౌక ర్యం కూడా ఉందని కష్టపడి చదివి జాబ్ తెచ్చుకొని నేను కూడా పదిమందికి సహాయం చేస్తానని అందుకు మీకు తోచిన సహాయం చేయమని వాళ్ళ అమ్మ, దేవి మనం చారిటబుల్ ట్రస్ట్ని కోరడంతో మనం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దేవి చదువు నిమిత్తం రూ.25000 నగదును చెక్కు రూపంలో యలమంచిలి టౌన్ ఎస్ఐ అమ్మనరావు చేతుల మీదుగా మనం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అమన్ రావు మాట్లాడుతూ పక్క వారికి ఎక్కడ సహాయం చేస్తే మన పని ఆగిపోతుంది మనకెందుకులే అనుకునే ఈ రోజుల్లో మనం చారిటబుల్ ట్రస్ట్ వారు యలమంచిలిలో చేస్తున్న మంచి పనులకు హర్షం వ్యక్తం చేసి మనం సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ అమన్ రావు, కానిస్టేబుల్ దుర్గా ప్రసాద్, ట్రస్ట్ ప్రెసిడెంట్ మురుకుర్తి గోపి, కార్యదర్శి పండూరి సురేష్, కోశాధికారి శ్యామలరావు, కర్రి వీరు నాయుడు మాస్టారు, దొడ్డి వెంకటేష్, శరపాక సతీష్, ఎస్ శివప్రసాద్, జే.నాగేశ్వరావు, జంగాల కళ్యాణ్, బోనం రాజేష్, గారా సత్తిబాబు, తంగేటి సూర్య ప్రకాష్, లొట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



**యలమంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త**

యలమంచిలి రూరల్ ఎస్సై సన్నీ బాబు అందించిన వివరాలు ప్రకారం అనకాపల్లి నుండి యలమం చిలి పెద్దపల్లి ప్రాంతంలో ఇటుకలు బట్టికి లారీ తీసుకుని వచ్చింది. ఆ ప్రాంతంలో బురద ఎక్కువ గా ఉండటంతో లారీ బురదలో కూలిపోయింది. ఈ క్రమంలో లారీని బయటికి తీసే సమయంలో లారీ ఒక్కసారిగా రావడంతో ట్రాక్టర్ బోల్తాపడడంతో కసింకోట గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై శనిబాబు తెలిపారు. యలమంచిలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మిగిలిన శిలాఫలకం... మంజూరు కాని సిమెంట్ రోడ్డు : జనసేన

**నర్సీపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త**



నర్సీపట్నం నియోజకవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో గల మరిడిమాంబ కాలనీకి వెళ్ళే ప్రధాన రహదారి, నర్సీపట్నం మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయమునకు ఆనుకొని ఉన్న రోడ్డు సిమెంట్ రోడ్డుగా ఎప్పుడు కనపడుతుంది ఎమ్మెల్యే సార్? అంటూ నర్సీపట్నం జనసేన ఇన్చార్జ్ రాజానా వీర సూర్య చంద్ర ప్రశ్నలు సంధించారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డు సంబంధించి మరిడిమాంబ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్నటువంటి ఆ సమస్యలు చూడండి బాబు అంటూ కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు బుధవారం సందర్శించడం జరిగిందని అక్కడ చూస్తే 14వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు 22 లక్షల రూపాయల ఖర్చుతో సిమెంటు రోడ్డుకు శిలాఫలకం వేసి ఉంది కానీ ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చేసేయ్ 14వ ఆర్థిక సంఘం నిధులు లో 22 లక్షలు కేటాయించారు కానీ ఇప్పటికి రోడ్డు వేయకపోవడం ఏమిటని 16 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ సిమెంట్ రోడ్ వేయలేదని ఇది మరిడిమాంబ కాలనీవాసుల ప్రధాన సమస్యగా నెలకొని ఉందని రోడ్ల కోసం శిలాఫలకాలు అయితే వేస్తున్నారు గానీ రోడ్లు వేయడం కనబడ లేదంటూ ప్రజల ఆవేదన చెందుతున్నారని సంక్షేమం ఒకటే సరిపోదని తక్షణమే రోడ్డు వేయాలంటూ జనసేన తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు పూడి చక్రవర్తి, 13వ వార్డు నాయకులు జి.తాతబాబు, రేగువల్ల శివ, కొత్తకోట రామశేఖర్ పాల్గొన్నారు.

## ఎర్రబొమ్మల పంచాయతీలో అత్యధిక పింఛన్లు

**చింతపల్లి (నర్సీపట్నము)ఆగస్టు 3 ప్రభాతవార్త**



మండలంలోనే అత్యధిక పింఛన్లు మంజూరైన పంచాయితీ తమదేనని ఎర్ర బొమ్మల పంచాయతీలో సర్పంచ్ లోత పండయ్య అన్నారు. బుధవారం ఎంపిపి వంతల బాబూరావు, జెడ్పిటిసీ పోతురాజు బాలయ్యలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో 32 వివిధ పింఛన్లు మంజూరయ్యాయన్నారు. ప్రభుత్వం పేద ప్రజానీకానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఎన్నడూ లేని విధంగా పింఛన్లు అధిక మొత్తంలో ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సత్తిబాబు, పార్టీ నాయకులు బాలరాజు, సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నీలంపేటలో పొలంబడి కార్యక్రమం

**నర్సీపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త**



నర్సీపట్నం మండలంలో గల గబ్బడు రైతు భరోసా కేంద్రంలో గల నీలంపేట గ్రామంలో పొలంబడి కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. పొలంబడి కార్యక్రమంలో ఒక గ్రామంలో పది హెక్టార్లలో 30 మంది రైతులతో పొలంబడి కార్యక్రమంను, 14 వారాలపాటు పంట వేసింది మొదలు కొని, కోత దశ వరకు ఉన్న వివిధ దశల గురించి రైతులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని వ్యవసాయ అధికారి డి.అప్పారావు తెలిపారు. ముఖ్యమైన అంశాలు ఏమనగా ఆరోగ్యకరమైన పంటను పండించడం, మిత్ర పురుగులను సంరక్షించుకోవడం, రైతును తన పొలంలో తానే శాస్త్రవేత్తగా తయారు చేయడం, వారం వారం చేనును క్షుణ్ణంగా పరిశీలించడం అనే అంశాలపై ఆధారపడి ఉంటుందని వ్యవసాయ అధికారి తెలిపారు. పొలంబడి కార్యక్రమంలో రైతులకు విత్తన శుద్ధి చేసుకోవడం, విత్తన మొలక పరీక్షలు నిర్వహించడం, మానవునిపై పురుగు మందుల విషప్రభావం ఏ విధంగా ఉంటాయి రైతులకు బ్యాలెట్ బాక్స్ విధానం ద్వారా పరీక్షలు నిర్వహించడం, మట్టి నమూనాలు సేకరణ, కాలిబాటలు తీయడం వలన లాభాలు, రక్షిస్తావురాలు ఏర్పాటు, మొక్కల సాంద్రత, ఎరువులు వినియోగం, విత్తన మోతాదు, కలుపు నివారణ, రైతులతో కచ్చితంగా శత్రువులను మిత్ర పురుగులను గుర్తించడం, సాగు ఖర్చు తగ్గించుట, కీలకదశలో తీసుకునే జాగ్రత్తలు అనవసరంగా ఎరువులు వినియోగం పురుగు మందులు వినియోగం గురించి తెలియజేయడం జరిగింది. పొలంబడి కార్యక్రమంలో రైతును శాస్త్రవేత్తగా తయారు చేయడం పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశం అని వ్యవసాయ అధికారి డి.అప్పారావు తెలిపారు. రైతులు విఏఏలు పి.వెంకటరమణ, డిటి లక్ష్మణరావు, విహెచ్ఏలు నీలవేణి, మౌనిక, అహల్య, ఎంపీఈఓలు ప్రసాదు, సుజాత, దివ్య పాల్గొన్నారు.

## విశాఖకు తలమానికంగా క్రూజ్ టెర్మినల్ ప్రాజెక్టు : ఎంపి జివిఎల్

**విశాఖపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త**

దాదాపు 2000 చదరపు మీటర్ల వైశాల్యంతో 96 కోట్ల రూపాయల అంచనాతో సుమారు 50 వేల నుండి లక్ష వరకు సామర్థ్యం కలిగిన గ్రాస్ రిజిస్టర్ టన్నేజి కంటైనర్ల సామర్థ్యంతో విశాఖలో క్రూజ్ టెర్మినల్ను అతి త్వరలో ప్రారంభించనున్నట్లు బుధవారం పార్లమెంటులో బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్ర పోర్టులు షిప్పింగ్ జలరవాణా శాఖ మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ ఇప్పటికే టూరిజంలో ప్రపంచంలోనే తొలి పది పర్యాటక ప్రదేశాలలో స్థానం సంపాదించవలసిన విశాఖపట్నం గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఎంతో వెనుకబడిందని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో త్వరలో ప్రారంభించబోతున్న క్రూజ్ టెర్మినల్ ఆ ఘనతను సాధించే అవకాశం ఉందని, విశాఖను అతి త్వరలో ప్రపంచ పర్యాటక ప్రదేశాల్లో మొదటి వరుసలో నిలుపగలదని ధీమా వ్యక్తం చేస్తూ ఈ విషయంపై తాను మరింత చొరవ తీసుకొని వీలైనంత తొందరగా క్రూస్ టెర్మినల్ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని తెలియజేశారు.

## తల్లి పాలు ఆరోగ్యానికి శ్రేయస్కరం : సర్పంచ్

**ముంచంగిపుట్టు, ఆగస్టు 3 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం దారెలా గ్రామ పంచాయతీ దారెల అంగన్వాడి కేంద్రంలో బుధవారం జరిగిన తల్లిపాల వారోత్సవాలు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం అని ఆరోగ్యానికి, ఎదుగుదలకి ఎంతో మంచిదని, డబ్బాపాలు నుండి ప్రజలు దూరం కావాలని గర్భిణులు బలంగా ఉండేందుకు అంగన్వాడి ద్వారా ఇచ్చే పౌష్టికాహారం సకాలంలో అందించాలని, ఒక తల్లి బిడ్డకు పాలు ఎలా పెట్టాలి ఎలా చూసుకోవాలి అన్నది గర్భిణీ స్త్రీ ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యం పట్ల సలహాలు సూచనలు చేస్తూనే ఉండాలని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా పుడతారని ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా, దేనినైనా సాధించుకోగలమని, ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వ సూచనలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ఉండాలని సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్లిఖార్జున్, హెచ్వి వేదవతి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, ఇంజినీరింగ్ అసిస్టంట్ గిరిష్ దొర, స్థానిక టీచర్ వాసుదేవ్, అంగన్వాడి కార్యకర్తలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**ముంచంగిపుట్టు, ఆగస్టు 3 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం బరోడా గ్రామపంచాయితీ బరడ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పాంగి జయలక్ష్మి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.సత్యనారాయణమ్మ ఆధ్వర్యంలో బుధవారం తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన లబ్బూరు వైద్యాధికారిణి గీతాంజలి, అంగన్వాడి సూపర్వైజర్ సత్యనారాయణ అమ్మలు మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు పుట్టిన నాటి నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని తల్లిపాలలో అనేక రకాల పోషక విలువలు ఉంటాయని అంతేకాకుండా రోగనిరోధక శక్తిని పెంపొందించే ప్రోటీ న్లు ఉంటాయని వారన్నారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని చక్కటి ఆరోగ్యం మంచి ఎదు గుదలకు తోడ్పడతాయని తల్లిపాలల్లో కొలెస్ట్రామ్ అనే వ్యాధి నిరోధక శక్తినిచ్చే ప్రోటీన్ ఉంటుందని అందువలన బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు అందించాలని అది జీవితకాలం బిడ్డ ఆరోగ్యానికి దోహదపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బరడా పంచాయతీ పరిధిలో గల సబ్ సెం టర్కు చెందిన ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మహిళా పోలీసులు సచివాలయ సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్ కృష్ణవేణితో పాటు అధిక సంఖ్యలో గర్భిణులు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దేవన్నకు టీడీపీ సంతాపం

**ముంచంగిపుట్టు, ఆగస్టు 3 ప్రభాతవార్త**



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయితీ కొండపడ గ్రామంలో తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కిముడు దేవన్న అనారోగ్యంతో బాధపడుతు తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మండల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అనంతరం దారెల సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ మాజీ సర్పంచ్ కిముడు దేవన్న గత 15 సంవత్సరాల నుండి తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని దేవన్నలేని లోటు తెలుగుదేశం పార్టీకి కుటుంబ సభ్యులకు తీరనిలోటని దేవన్న కుటుంబ సభ్యులకు తెలుగు దేశం పార్టీ అండగా ఉం టుందని ఏ అవసరం వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ధైర్యంగా ఉండాలని సర్పంచ్ పాండు రంగ స్వామి భరోసా ఇచ్చారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కిలో బలరాం, మండల జనరల్ సెక్రటరీ జగత్ రాయ్, టీడిపి మండల టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మజ్జి చిన్నిబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తీరని గత్తుమలడ గ్రామస్తుల కష్టాలు



**ముంచంగిపుట్టు, ఆగస్టు 3 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు (జిల్లా) ముంచింగిపుట్టు మండలం గత్తుమలడ గ్రామంలో స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా గ్రామస్తులకు రవాణా సౌకర్యం తీరని కష్టాలు మిగిలాయన్నారు. ఎంతో మంది అధికారులను సంప్రదించినా ఎన్ని దరఖాస్తులు పెట్టినా మీ బ్రతుకు మీరే బతకండి అన్నట్టు ఎవరు కూడా పట్టించుకోలేని పరిస్థితి కనబడుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు కచ్చితంగా వేస్తారని అధికారుల్ని కోరుకుంటున్నామన్నారు. గ్రామంలో జబ్బు, జ్వరం వచ్చిన 108 వాహనం గాని 104 వాహనం రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారుతుందని గ్రామంలోనే ఉండిపోవాల్సి వస్తుంది తప్ప హాస్పటల్కి వచ్చే మార్గం అయితే వర్షాకాలంలో కనిపించటం లేదన్నారు. కావున అధికారులు ఈ విషయాన్ని వెంటనే స్పందించి రోడ్డు గ్రాంట్ చేస్తారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూడ దాసు మఠం అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు కిముడు దేవన్న శ్రద్ధాంజలి

**ముంచంగిపుట్టు, ఆగస్టు 3 ప్రభాతవార్త**



మండలం ఏనుగురాయి పంచాయతీ కొండపడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిముడు దేవన్న మంగళవారం రాత్రి కాలం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా పరిషత్ చైర్పర్సన్ భర్త జల్లిపల్లి మూర్తి దేవన్న మృత దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. దేవన్నకి కుటుంబానికి ధైర్యం చెబుతూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా సీనియర్ నాయకులు దేవన్నని ఈయన మృతి వారి కుటుంబానికే కాకుండా కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే వారందరికీ తీరని లోటని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఏ విషయంపైనా అయినా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేయడంలో దేవన్న దిట్ట అని అందరూ బాగుండాలని కోరుకునే అతి తక్కువ మంది వ్యక్తుల్లో ఈయనొకరని అన్నారు. ఏనుగురాయి పంచాయతీకి మూడు దఫాలు సర్పంచ్గానూ, ఓసారి ఎంపీటీసీ గానూ సేవలందించిన దేవన్న ఆత్మకు శాంతి చూకూరాలని ప్రార్థిస్తున్నట్టు మూర్తి తెలిపారు. మూర్తితో పాటు జయ్దేవ్, దామోదరం తదితరులు దేవన్న మృతిదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు.

## విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అవసరం

**విశాఖపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త**

విద్యార్థులు చిన్నప్పటి నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎన్ఏడీ బ్రాంచ్ ప్రిన్సిపాల్ మహేష్ తెలిపారు. పాఠశాలలో బుధవారం స్టూడెంట్ లీడర్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలే ప్రామాణికమని, ఎన్నికల వ్యవస్థ గురుంచి చిన్న నాటి నుంచి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రతి అంశంపై పట్టు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అభిలషించారు. విశాఖపట్నం శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ రీజినల్ ఇన్చార్జ్ వై.అసిబాబు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పుడు లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి సాధనకు అకుంఠిత దీక్షతో కృషి చేయాలన్నారు. అలాగే పోరాట ప్రతిమను అలవర్చుకోవాలన్నారు. పాఠశాలలో కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అనుగుణంగానే బోధన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి




### కుటుంబాన్ని ఆదుకోండి : సిపిఐ

**పెదబయలు 3 ఆగస్టు ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా మారుమూల ప్రాంతమైన ఇంజెరి పంచాయతీ ఇంజెరి జమదంగి గ్రామంలో నిన్న 3:30 గం.కు కురిసిన భారీ వర్షానికి పిడుగుపాటు పడడంతో ఇంజరిగ్రామంలో 26 పశువులు 7 మేకలు, అదే విధంగా జమదంగి గ్రామంలో 50 ఆవులు మేకలు చనిపోవడంతో, పశువుల కాపు కు వెళ్లిన వంతల సన్నీ కూడా పిడుగుపాటుతో మృతి చెందిన విషయం విధితమే, ఆవులు, మేకలపై ఆధారపడి జీవిస్తున్నటువంటి కుటుంబ సభ్యులు ఆవులు మేకలు చనిపోవడంతో రోడ్డున పడ్డారని ఆ కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని, సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా సమితి సభ్యులు కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

## నర్సీపట్నం ఆర్డీవోగా భవానీ శంకర్ బాధ్యతలు

**నర్సీపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త**



నర్సీపట్నం ఆర్డీవోగా బుధవారం భవానీ శంకర్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విజయనగరం ఆర్డీవోగా పని చేసిన ఆయన నర్సీపట్నం ఆర్డీవోగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రోణంకి గోవిందరావు మంచి భవానీ శంకర్ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ తాము తొలిసారిగా అమలాపురం ఆర్డీవోగా పరి చేశానని, ఆ తర్వాత నూజివీడు, విజయనగరం ప్రాంతాల్లో ఆర్డీవోగా పని చేసినట్లు తెలిపారు. నాల్గో దశ పోస్టింగ్ నర్సీపట్నం రావడం జరిగిందన్నారు. తాను పార్వతీపురం ప్రాంతంలో జన్మించానని, తండ్రి రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహశీల్దార్గా పన చేశారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంతో శక్తివంచన లేకుండా పని చేస్తానని చెప్పారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవోను నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల తహశీల్దార్ల ఆర్డీవోకార్యాలయ ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

## ఫ్రాన్సిస్ అండ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ కార్యక్రమం




**నర్సీపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రాన్సిస్ అండ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత యేడాది 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు, నగదు పారితోషకాన్ని సంస్థ ఫౌండర్ చెండా ఫ్రాన్సిస్ ప్రకటించారు. మొదటి స్థానంను పొందిన విద్యార్థిని ఎ.హిమవర్థినికి రూ.1500, రెండవ స్థానం పొందిన విద్యార్థిని ఎన్.పూర్ణకు రూ.1000, 3వ స్థానం పొందిన 3 విద్యార్థినులు వరుసగా డి.శర్వాణి, బి.జ్యోతి, పి.కీర్తికి రూ.500 చొప్పున నగదు బహుమతిని బహూకరించారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ సిహెచ్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తిని కలిగించేందుకు ప్రేరణగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బి.విజయ్కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుని కె.లక్ష్మీబాయి పాల్గొన్నారు.

## ఎస్.రాయవరం సొసైటీ అధ్యక్షుడిగా అల్లాడ నాగరాజు

**ఎస్.రాయవరం. ఆగస్టు 3 ప్రభాతవార్త**



మేజర్ పంచాయితీ ఎస్ రాయవరం సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా అల్లాడ నాగరాజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఉదయం రాయవరం సహకార సంఘం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన లాంఛనంగా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అల్లాడ నాగరాజును సంఘ డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. అనంతరం అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆశీస్సులతో లభించిన పదవికీ న్యాయం చేస్తానన్నారు. సొసైటీ పరిధిలోని రైతాంగానికి అందుబాటులో వుంటూ వారికి అవసరమైన సేవలు సకాలంలో అందేలా చూస్తానన్నారు. తనకు గుర్తింపు నిచ్చిన ఎమ్మెల్యే బాబూరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడిగా రాముురాజు బాధ్యతల స్వీకరణ



**ఎస్.రాయవరం. ఆగస్టు 3 ప్రభాతవార్త**

కొరుప్రోలు ప్రాథమిక సహకారసంఘం అధ్యక్షుడిగా చేకూరి శ్రీరామచంద్ర రాజు అలియాస్ రామురాజు పదవీ బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఉదయం పది గంటలకు బ్యాంకు ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనను గ్రామ నాయకులు బ్యాంకు డైరెక్టర్లు సన్మానించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఆశీస్సులతో అందిన ఈ బాధ్యతను రైతాంగ సమస్యల పరిష్కారానికి, సొసైటీ ద్వారా మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలవరపు లోవలక్ష్మి, ఉపసర్పంచ్ కొరపాటి గోపాలం, బ్యాంకు సెక్రటరీ యరమాటి వరప్రసాద్, యర్రా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**



గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ నెల1వ తేదీ ఉదయం 6:45 గం.లకు గుర్తు తెలియని సుమారు 35 ఏళ్ల వ్యక్తి గోపాలపట్నం సప్తగిరి పెట్రోల్ బంక్ ఎదురుగా బి.ఆర్.టి.యస్ డివైడర్ చెట్టు కింద అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. స్థానికులు గమనించి 108లో కేజీహెచ్కు పంపించగా ట్రీట్మెంట్ పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుడిచేతి పైన రమాదేవి అని పేరు కలదు. సంబంధిత వ్యక్తి బంధువులు ఎవరైనా వుంటే 9440 796020, 08912520933, 9441262353లకు సంప్రదించాలని గోపాలపట్నం పోలీసులు తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25

గురువారం 04 ఆగస్టు 2022

# తెలుగుదేశం నేత మజ్జి సీతారాం ఆకస్మిక మృతి



**పాలకొండ, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
పాలకొండ మండలం గోపాలపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టిడిపి కీలక నేత మజ్జి సీతారాం మంగళవారం అకస్మికంగా స్వర్గస్తులయ్యారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి దేశం పార్టీలో వుంటూ పలు పదవులను అదిరోహించారు. ఆయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్టుగా కుటుంబీకులు తెలిపారు. మజ్జి సీతారాం మృతి పట్ల పాలకొండ దేశం పార్టీ క్యాడర్ తన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. పాలకొండ నియోజకవర్గంలో కీలక నేతగా, మంచి వ్యక్తి, స్నేహశీలి, సౌమ్యుడుగా పేరుగాంచిన మజ్జి సీతారాం మృతి చెందిన విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు, పలువురు టిడిపి నాయకులు సీతారం ఇంటి వద్దకు వెళ్లి కుటుంబీకులను పరామర్శించి, ఆయన మృతిపై తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. బుధవారం స్వగ్రామమైన గోపాలపురంలో బుధవారం జరిగాయి. ఆయన కుమారుడు మజ్జి జయశంకర్ తెలుగుదేశం పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. మాజీ ఎంపిపి మృతి పట్ల టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకటరావు, కర్నేన అప్పలనాయుడు, మాజీ జెడ్‌పిటిసి సామంతుల దామోదరరావులు తమ ప్రఘాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయాలి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
మున్సిపాలిటీ పరిధిలో అర్బన్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలను విజయ వంతం చేయాలని మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. ఫకీరుపేట ప్రీస్కూల్ ఆవరణలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. గర్భిణీలకు, తల్లులకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయాలని కోరారు. ప్రసవం జరిగిన వెంటనే బిడ్డలకు ముర్రుపాలు ఇవ్వడం శ్రేష్టకరమని, ఆరోగ్యమని చెప్పారు. అనంతరం వంటలను పరిశీలించారు. గర్భిణీలతో కలిసి పౌష్టికాహారాలు రుచి చూశారు. అక్కడే జరుగుతున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో మహిళా పోలీస్ గీతారాణి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

**22వ వార్డు పరిధిలో..:**
22వ వార్డు పరిధిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ర్యాలీని కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ ప్రారంభించారు. అంగన్వాడీ కార్యకర్తలు కుండల సురేఖ, పాతిమ, కోమలి, జ్యోతి, పుణ్య, జయ, ఢిల్లేశ్వరి, మహిళా పోలీస్ సుమిత్ర పాల్గొన్నారు. ప్రాజెక్టు పరిధిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి, సూపర్‌వైజర్లు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

# కంచిలి పిఎసిఎస్ అధ్యక్షునిగా రాందాసు



**కంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
కంచిలి మండలం పిఎసిఎస్ అధ్యక్షునిగా గుమ్మడి రాందాసు నియమితులైనట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయని పిఎసిఎస్ సిఇఓ బల్లెడ రామారావు పేర్కొన్నారు. బుధవారం ఒక ప్రకటనలో కార్యవర్గ సభ్యులుగా కొనపల కోమలాంగి, బల్లెడ ప్రకాశరావులు నియమితుల య్యారని చెప్పారు. రాందాసుకు వైఎస్సార్ పార్టీలో జిల్లా కార్యదర్శిగా అలాగే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్‌గా ఉన్నట్లు తెలిపారు. అంతేగాక సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయంగా డబ్బులు ఇస్తుంటానని చెప్పారు. రాందాసును ఎంపిక చేసినందుకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్, పిరియా సాయిరాజ్, ఎంపిపి పైల దేవదాసురెడ్డి, జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, ప్రస్తుత పిఎసిఎస్ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయంలకు రాందాసు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తూరులో వైఎస్సార్ ఉచిత కంటి వైద్య శిబిరం



**కొత్తూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన కొత్తూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకి రామయ్య నేతృత్వంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో బుధవారం అవ్వా తాతలకు డాక్టర్ వైఎస్సార్ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య మాట్లాడుతూ 34 మంది కాటరాక్ట్ ఆపరేషన్లుకు ఎంపికైనట్లు స్థానిక విలేకర్లకుతెలిపారు. ఆపరేషన్‌కు ఎంపిక కాబడిన వీరందరికీ శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఇప్పిలి జానకిరామయ్య, శంకర్ ఫౌండేషన్ క్యాంపు కోఆర్డినేటర్ తెంబ రామారావు, శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి వైద్యులతో పాటు పలువురు రోగులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో పాటు జగనన్న తోడు రుణాలు

## - ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి



**ఆమదాలవలస, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
మీరందరూ కోరుకునే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీకు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలతో పాటు వీధి వ్యాపారస్తులు, చిన్న చిన్న చిల్లర వ్యాపారాలు చేస్తున్న అర్హులందరినీ గుర్తించి వడ్డీ లేకుండా మీ వ్యాపారానికి పెట్టుబడి సహాయం కింద పది వేల రూపాయలు జగనన్న తోడు పేరుతో రుణ సహాయం అందిస్తున్నట్లు ఆమదాలవలస ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి తెలిపారు. బుధవారం తోటాడ సచివాలయం పరిధిలో గల అక్కివరం పంచాయతీలో గల రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్న తోడు లబ్ధిదారుల అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. సర్పంచ్ ప్రతినిధి గురుగుబెల్లి నీలారావు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులకు అందిస్తున్న అన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపిటిసి లక్ష్మి, ఎంపిడిఓ ఎం.రేణుక, ఎపిఎం పైడి కూర్మారావు,పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ భాస్కరరావు, వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్స్ రమణ, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్‌కా అమృత్ మహోత్సవంపై గ్రామ సంఘాలకు అవగాహన



**సంతకవిటి, ఆగస్టు 3 ప్రభాతవార్త**
సంతకవిటి మండలం జావాం గ్రామంలో బుధవారం ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా గ్రామసంఘాలతో సభలు, ర్యాలీ నిర్వహించారు. 13, 14, 15 తేదీల్లో అందరి ఇంటిపై మన జాతీయ జెండా ఎగరాలి. ఇంటి ముందు ముగ్గు వేసుకోవాలని సమావేశంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎపిఎం, సిసిలు,సిఎఫ్‌లు, గ్రామాల్లో ఉండే సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఒంద్రుజోలలో తల్లిపాలు వారోత్సవాలు



**కొత్తూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఒంద్రుజోల పంచాయతీలో సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర అధ్యక్షతన ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంధవరపు నాగేంద్ర మాట్లాడుతూ పుట్టినప్పటి నుంచి ఆరు మాసాల వరకు పసి పిల్లలకు తల్లిపాలు అందించి పిల్లల ఆరోగ్యాలు కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే గ్రామంలో రాగోలు జెమ్స్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో డాక్టర్ అప్పలకొండ నేతృత్వంలో స్థానిక సర్పంచ్ గంధవరపు ఈశ్వరి సర్పంచ్ ప్రతినిధి నాగేంద్రల సమక్షంలో ఉచిత వైద్య శిబిరాన్ని చేపట్టారు. ఉచిత వైద్య శిబిరానికి సుమారు 80 మంది హాజరై పలు రకాల ఆరోగ్య తనిఖీలు చేయించుకున్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్ ఈశ్వరి, సర్పంచ్ ప్రతినిధి జి.నాగేంద్ర, స్థానిక వైకాపా నేత వరాహలింగంతో పాటు అంగన్వాడీ టీచర్ అరుణ సచివాలయ మహిళా పోలీస్ రోజా, ఎఎన్ఎం కమల, ఆశా కార్యకర్త కన్నమ్మ పలువురు తల్లులు, పిల్లలు మరియు సుమారు వంద మంది వరకు రోగులు పాల్గొన్నారు.

# ప్రజలపై ఆర్థిక భారం పెంచేస్తున్న జగన్

**సారవకోట, ఆగస్టు 3 ప్రభాతవార్త**
మండలం కోదడ్డపనస గ్రామంలో టీడీపీ పార్టీ చేపడుతున్న బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా బుధవారం మాజీ ఎంఎల్ఎ బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టారు. ప్రజలపై ఇప్పటికే 8లక్షల కోట్లు రూపాయలు ఆర్థిక భారం మోపిందని అన్ని ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు, ఉచిత పథకాలు పేరుతో ప్రజలను సోమరితనం నేర్పించేస్తున్నారన్నారు. రాష్ట్రం ప్రజల జీవనోపాధికారి దెబ్బ తీస్తున్నారని అన్ని రకాల వస్తువులపై అధిక రేట్లు పెంచేస్తున్నారని తెలిపారు. మద్యం, ఇసుకతో వేలకు వేలు కోట్లు రూపాయలు అక్రమంగా సంపాదించుకుంటున్నారన్నారు. పెట్రోలు, డీజిల్, ఐరన్, విద్యుత్ చార్జీలు, బస్సు టిక్కెట్లు, గ్యాస్, నిత్యావసర వస్తువులపై ఒకటే బాదుడుగా రేట్లు పెంచుకుపోతూ రాష్ట్రాభివృద్ధి ఏమీ చేయలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నిలిపి వేసి, చేయించిన కాంట్రాక్ట్ పనులు బిల్లులు ఎత్తిపోతల పథకాల బిల్లులు నిలిపి వేస్తున్నారన్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించి ప్రజలందరూ గమనించి ఓట్లుతో బుద్ధి చెప్పి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కరపత్రాలు ఇంటింటికి పంచిపెట్టే కార్యక్రమం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు కె.వెంకటరమణ, మాజీ సర్పంచ్ బోర ధర్మారావు, మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఐతమ్ అధ్యాపకునికి 'డాక్టరేట్'

**టెక్కలి, ఆగస్టు 3 ప్రభాతవార్త**
టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న విభూతి భూషణ్ రత్‌కు ఉత్తరాఖండ్ టెక్నికల్ యూనివర్శిటీ, డెహ్రాడూన్ పిహెచ్‌డి పట్టాను మంజూరు చేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిబిపిఐఈటి ప్రొఫెసర్లు డాక్టర్ మనోజ్‌కుమార్, డాక్టర్ భోలాజా మార్గదర్శకత్వంలో డిజైన్ ఆఫ్ ఇంటెలిజెంట్ కంట్రోలర్స్ ఫర్ మేగ్జిమమ్ పవర్ పాయింట్ ట్రాకింగ్ ఆఫ్ సోలార్ ఫోటో వాల్‌టాక్ పవర్ సిస్టమ్స్ అనే అంశంపై చేసి పరిశోధనకు ఈపట్టాను జారీ చేసిందన్నారు. ఐతమ్ అధ్యాపకుడు డాక్టర్ బిభూతి భూషణ్ రత్ పిహెచ్‌డి పట్టాను సాధించడంపై డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావుతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్.శ్రీనివాసరావు, డీన్ ఆర్అండ్‌డి డాక్టర్ దుప్పల ఆజాద్, ఈఈఈ హెచ్ఓడి డాక్టర్ కిరణ్‌కుమార్ కళ్యాణ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# నమ్ముకున్న వారే అన్యాయం చేశారు



**కోటబొమ్మాళి, ఆగస్టు 3 ప్రభాతవార్త**
మేము నమ్ముకుని ఓట్లు వేస్తే వారే మమ్మల్ని అన్యాయం చేశారని మండలంలోని గంగరాం గ్రామానికి చెందిన పేడాడ లక్ష్మి, రమణమ్మ, గురునాధరావు, రోణంకి లక్ష్మి, తదితరులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మేము నివాసం ఉంటున్న ఎదురుగా పోరంబోకు స్థలంలో మొక్కలు నాటుకున్నామని, అదే స్థలంలో రైతుభరోసా కేంద్రం నిర్మాణం కోసం బుధవారం అధికారులు మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వృక్షాలను యంత్రాల సహాయంతో తొలగించారని వారు వాపోయారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని మరి ఆ స్థలంలో రైతు భరోసా కేంద్రం నిర్మించుకోవచ్చు కదా అని వారు ప్రశ్నించారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులుగా గెలిపించిన వారే మాకు అన్యాయం చేశారన్నారు. గ్రామంలోని నాయకులు చెరువులు, గెడ్డలు ఆక్రమించుకున్నారని అవన్నీ దర్యాప్తుచేయాలని పేదలకు సరైన న్యాయం చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి : టౌన్ సిఐ



**రాజాం, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించిన రాజాం టౌన్ రవికుమార్ మాట్లాడుతూ దిశా యాప్‌పై అవగాహన ప్రతి విద్యార్థిని తెలుసుకోవాలని, విద్యార్థులలో సత్ప్రవర్తన, పాఠశాల పరిశుభ్రత కోసం బాధ్యతగా విద్యార్థులు ఉండాలని, పాఠశాల ఆవరణలో విద్యార్థి నడవడిక చక్కగా ఉండాలని, విద్యార్థుల హెయిర్ స్టైల్, వస్త్రధారణ విషయంలో పద్ధతిగా విద్యార్థి మాదిరి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు స్కూల్ యూనిఫాం ధరించాలని, అల్లరిగా తిరిగే విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి ఉంచి అవసరం అనుకుంటే విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడి వినకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు. విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండకపోతే ఎటువంటి పరిణామాలు ఉంటాయో వివరించి, విద్యార్థుల భవిష్యత్తు పాడు చేసుకోవద్దని హెచ్చరించారు. మరి ముఖ్యంగా మాయమాటలు చెప్పి ఆడపిల్లలను ప్రేమ పేరుతో వంచించే బాయ్స్ పట్ల మొదటి నుంచి అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని అవసరం అనుకుంటే ఉపాధ్యాయుల ద్వారా సహాయం తీసుకోవాలని విద్యార్థులు భవిష్యత్తును బంగారు బాటగా తీర్చిదిద్దుకోవాలని ఆశీస్సులు తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగయ్య, పీడీ ఇన్‌చార్జ్ శంకరరావు, పిఇటి బి.శ్రీనివాస్, నాగరత్నం, శారద, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జ్ఞానభారతిలో ఆజాద్ అమృత్ మహోత్సవ్ వారోత్సవాలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశంలో నిర్వహిస్తున్న ఆజాద్‌కి అమృత్ మహోత్సవ్ వారోత్సవాల్లో భాగంగా జ్ఞానభారతిలో కార్యక్రమాలు నిర్వహించారు. 6, 8 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదాసుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ప్రేమ్ సత్తాజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు 3 నుంచి 5 తరగతుల విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధులు మరియు జాతీయ జెండా చిత్రాలపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.

# సువర్ణపురంలో గడప గడపకు మన ప్రభుత్వం



**పలాస, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
మందస మండలం సువర్ణపురం పంచాయతీలో బుధవారం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధకశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకోవడానికి, అలాగే సంక్షేమ పథకాలు రాని వారి వివరాలు తెలుసుకుని ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మందస మండల ఎంపిపి డొక్కరి దానయ్య, జెడ్పీటిసి సవర చంద్రమ్మ, వైస్ ఎంపిపిలు సీర ప్రసాద్, ఆదినారాయణ, మందస మండలపార్టీ అధ్యక్షులు అగ్గున సూర్యారావు, తహశీల్దార్ పాపారావు, ఎంపిడిఓ తిరుమలరావు, పిఎసిఎస్ చైర్మన్ ఢిల్లీరావు, పంచాయతీ ఇన్‌చార్జ్ జుత్తు శంకర్, పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# బడుగుల నెత్తిన బాదుడే బాదుడు : తెదేపా నేతలు



**కంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త**
బడుగు బలహీన వర్గాల నెత్తిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్ రెడ్డి బాదుడే బాదుడు చేశారని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. సంక్షేమ పథకాలు పేరిట రాష్ట్రాన్ని అప్పులపాలు చేసారని అన్నారు. కంచిలి మండలం కొక్కిలిపుట్టుగ పంచాయతీ నాతపుట్టుగ, ఆమదాలపుట్టుగ గ్రామాల్లో ఈ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, బుడ్డెపుకామేష్‌రెడ్డి, బొడ్డ హరిబాబు, శ్రీను, మర్రిపాటి పూర్ణ, భూదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# సారవకోటలో జగనన్న తోడు కార్యక్రమం



**సారవకోట, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
జగనన్న తోడు కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం వర్చువల్ పద్ధతిలో సిఎంఓ వెలగపూడి నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతి పంచాయతీ ఆర్‌బికె సెంటర్‌లో సంబంధించిన సర్పంచ్, ఎంపిటిసి, విఓఎలు జగనన్నతోడు లబ్ధిదారులు హాజరయ్యారు. సారవకోట మండలంలో మొత్తం 278 మంది లబ్ధిదారులకు 27,80,000 రూపాయలు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. సారవకోట గ్రామ పంచాయతీలో 23 మంది లబ్ధిదారులకు 2,30,000 రూపాయల చెక్కును పంచాయతీ సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# ప్రజా సమస్యలపై స్పందించిన కమిషనర్



**పాలకొండ, ఆగస్టు 3 ప్రభాతవార్త**
పాలకొండ పట్టణం నగరపంచాయతీ కస్పావీధి సచివాలయ పరిధిలో గారమ్మ కాలనీ సమస్యలపై కమిషనర్ స్పందించారు. బుధవారం గారమ్మకాలనీ వీధుల్లో పర్యటించి అక్కడ ప్రజలు విన్నవించిన సమస్యలపై తక్షణ పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్కడి కాలువల్లో పిచ్చిమొక్కలు, సిల్ట్ క్లియరెన్స్ దగ్గరుండి చేయించారు. ప్రైవేట్ స్థలంలో ఉన్న చెత్తమొక్కలు, మురికికూపాల్లా కనిపించడంతో తక్షణమే సంబంధిత యాజమానులకు నోటీసులు జారీచేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే మంచినీటిపై ప్రజలు ఏకరువు పెట్టడంతో తక్షణమే వారికి మంచినీటి సదుపాయం కల్పించాలని ఎఇను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి జనావాసాలకు సూచించారు.

# పార్టీలకతీతంగా సామాజిక పింఛన్లు పంపిణీ



**ఆమదాలవలస, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
కులం, మతం, వర్గం, ప్రాంతం వంటి వాటికి అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అర్హులైన వారికి సామాజిక పింఛన్లును పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ఆమదాలవలస, పొందూరు, బూర్జ, సరుబుజ్జిలి మండలాలకు మరియు మున్సిపాలిటీకి సంబంధించి నూతనంగా సుమారు 1200 సామాజిక పింఛన్లు మంజూరయ్యాయి. ఆమదాలవలస మండలానికి సంబంధించి నూతనంగా 240 పింఛన్లు మంజూరు అయ్యాయి. వీటిని స్పీకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటిసి బెండి గోవిందరావు, వైస్ ఎంపిపిలు సోమరాజు జగన్నాధం, మానుకొండ రమణ, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, ఎంపిటిసిలు, కుటికుప్పల సన్యాసిరావు, పొన్నాడ అనసూయమ్మ, సర్పంచ్‌లు దశరథ, కిషోర్, దాసునాయుడు, నాయకులు ప్రభాకర్, అనిల్, టిర్లంగి రామారావు, నీలారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌ఎసి ఇఓగా యోగేశ్వరరావు



**కోటబొమ్మాళి, ఆగస్టు 3 ప్రభాతవార్త**
మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి ఎఫ్‌ఎసి ఇఓగా యోగేశ్వరరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయనకు సచివాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, వార్డుసభ్యులు బోయిన కృష్ణారావు తదితరులు ఉన్నారు.

# 'కార్తికేయ 2' రిలీజ్ డేట్ ఫిక్స్



విభిన్న కథలతో నిర్మాణాన్ని కొనసాగిస్తూ విజయాలను సొంతం చేసుకుంటున్నక్రేజీ నిర్మాణ సంస్థలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై యంగ్ హీరో నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ జంటగా చందు మొండేటి దర్శకత్వంలో 'కార్తికేయ'కు సీక్వెల్‌గా రాబో తున్న చిత్రం కార్తికేయ2.. ఈచిత్రంలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రాన్ని టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు... ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్‌ఖేర్ ఇందులో కీలకపాత్రలో కన్పించనున్నారు. అదిరిపోయే డైలాగులతో సాగే ట్రైలర్-1 ఇప్పటికే ఆకట్టుకుంటోంది. .విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది.. ఆగస్టు 6న కార్తికేయ2 థియేట్రికల్ ట్రైలర్ విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఆగస్టు 13న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో నిఖిల్ మాట్లాడుతూ, సినిమాకు పనిచేసిన శ్రీనివాస్‌రెడిడ్డ, వైవా హర్ష సత్య వీరందరూ ఆరిస్టులు హీరోలుగా బిజీగా ఉన్నా ఈ కథను, కాన్సెప్ట్‌ను నమ్మి సినిమాను నమ్మి మాతో ట్రావెల్ అయ్యారన్నారు.. చాలా సపోర్ట్‌చేశా రన్నారు.. మేకర్స్ పాండమిక్ టైంలో కూడ ఎన్నికష్టాలు వచ్చినా ఈ సినిమాను తెరకెక్కించారని తెలిపారు. ఆగస్టు 13న వస్తున్న ఈచిత్రం కచ్చితంగా అందరికీ నచ్చుతుందన్నారు.. ట్రైలర్1కు మంచి స్పందన వచ్చిందన్నారు. మాకు సపోర్ట్‌చేస్తున్న అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు..గ్రాఫికల్ షాట్స్ గానీ,మంచి లొకేషన్‌స గానీ సెలక్ట్ చేసుకుని గ్రీస్, గుజరాత్, కశ్మీర్, ఇలా అనే ప్రదేశాల్లో తీశామన్నారు..ఈచిత్రంతో అందరికీ ఓ కొత్త అనుభూతి మిగులుతుందన్నారు.. నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ,, మంచి కాన్సెప్ట్‌తో, మంచి విజువల్స్‌తో వస్తున్న ఈసినిమాకు నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ సహకరించారని అనానరు.. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందన్నారు.. మరో నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, శ్రీ కృష్ణుడును మోటివ్‌గా తీసుకుని ఈ చిత్రాన్ని తీయటం జరిగిందన్నారు.. నిఖిల్, అనుపమ ఇలా అందరు నటీ నటులు చాలా బాగా చేశారన్నారు. ప్రేక్ష కులకు నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమలో హీరోయిన్ అనుపమ పరమే శ్వరన్, నటుడు శ్రీనివాస్‌రెడ్డి, నటుడు ప్రవీణ్, నటుడు సత్య, వైవా హర్ష, వెంకటేష్, సహనిర్మాత వివేక్ తదితరులు మాట్లాడారు.

# నాని గెస్ట్‌గా 'మసూద' టీజర్



సక్సెస్‌ఫుల్ బ్యానర్‌గా పేరుతెచ్చుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో తెరకెక్కుతున్న మూడవ చిత్రం 'మసూద'.. ఇప్పటికే విడుదలైన టైటిల్ లుక్ పోస్టర్ ట్రెమండస్ రెస్పాన్స్ సొంతం చేసుకోగా, తాజాగా నాచురల్‌స్టార్ నాని ఈచిత్రం టీజర్‌ను ఆవిష్కరించారు. టీజర్ ప్రామిసింగ్‌గా ఉందని ప్రతి ఒక్కరూ ప్రాణం పెట్టి ఈ చిత్రంలో చేసినట్టుగా అన్పిస్తోందన్నారు. హారర్ డ్రామా జోనర్‌లో రూపుదిద్దుకుంటున్న ఈచిత్రంతో సాయికిరణ్ అనే మరో నూతన డైరెక్టర్‌ను పరిచయంచేస్తున్నారు.. హీరోగా జార్జిరెడ్డి ఫేమ్ తిరువీర్ నటిస్తుండగా, గంగోత్రి చిత్రంలో బాలనటిగా అలరించిన కావ్య కళ్యాణ్‌మ్ ఈచిత్రంతో హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. సీనియర్ నటి సంగీత అత్యంత ముఖ్యమైన పాత్రలో నటి స్తున్నారు.. నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడుతూ, సాయికిరణ్ ఈచిత్రాన్ని తెరకెక్కించిన తీరు ప్రేక్షకులను మెప్పిస్తుం దన్నారు. మూవీ విడుదలతేదీ వివరాలను త్వరలో వెల్లడిస్తామన్నారు.




# 'లక్కీలక్ష్మణ్' లిరికల్ వీడియో

ఓ యువకుడి జీవితంలో జరిగిన అనేక ఆసక్తికరమైన పరిణామాలతో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన చిత్రం లక్కీ లక్ష్మణ్...దత్తాత్రేయ మీడియా పతాకంపై బిగ్‌బాస్ ఫేమ్ సోహైల్ ,మోక్ష జంటగా నటించారు.. ఎఆర్ అభి దర్శకత్వం వహించారు.. హరిత



గోగినేని ఈచిత్రాన్ని నిర్మించారు. అన్నికార్యక్రామలను పూర్తిచేసుకుని త్వరలో విడుదల కానుంది.. ఈసందర్భంగా ఈసినిమా నుంచి అదృష్టం హలో అంది రో. అనే లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఇందులో సోహైల్ డానన్స ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన శివ నిర్వాణ మాట్లాడుతూ, టైటిల్ సాంగ్ చాలా బాగుందన్నారు. మేకర్స్‌కు ఇది మొదటి చిత్రమైనా చాలా చక్కగా తెరకెక్కించారని అన్నారు. అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. సోహైల్ తదితరులు మాట్లాడారు.

# ఓటిటిలోకి పృధ్వీరాజ్ 'కడువ'



ప్రముఖ మలయాళ నటుడు పృధ్వీరాజ్ సుకుమార్ 'కడువ' చిత్రంతో మంచి విజయం అందుకున్నారు. ఈనెల 8న విడుదలైన ఈచిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియెలో డిజిటల్‌గా రావటానికి సిద్ధమైంది.. ఈవిషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఆగస్టు 4న కడువా చిత్రం ప్రైమ్ వీడియోలోకి రాబోతోంది.. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటించారు.. ఈ పీరియాడిక్ యాక్షన్ మూవీ లో సంయుక్త మీనేన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. పృధ్వీరాజ్ ప్రొడక్షన్స్ , మ్యూజిక్ ప్రైమ్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి.

# 'విజయానంద్' టీజర్ రిలీజ్

ఇండియన్ సినిమాలో బయోపిక్స్ హవా సాగుతోంది.. ఈ కోవలో మరో బయోపిక్ సినీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ బయోపిక్ మరెవరిదో కాదు.. సామాన్యుడిగా తన జీవితాన్ని ప్రారంభించి ఓపెద్ద లాజిస్టిక్ కంపెనీకి అధినేతగా ఎదిగి, ఎందరికో ఆదర్శప్రాయులైన డాక్టర్ ఆనంద్ శంకేశ్వర్‌ది.. ఆయన జీవితాన్ని విజయానంద్ అనే పేరుతో రూపొందిస్తున్నారు.. దేశంలో అతిపెద్ద లాజిస్టిక్ కంపెనీల్లో ఒకటైన విఆర్‌ఎల్‌కు సంబంధించిన విఆర్‌ఎల్ గ్రూప్ ఆఫ్



కంపెనీస్ ఇప్పటికే లాజిస్టిక్ రంగంతోపాటు మీడియా సహా పలు రంగాల్లో తనదైన ముద్ర వేసుకుంది.. విఆర్‌ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌తో సినీరంగ ప్రవేశంచేశారు. ఈ బ్యానర్‌లో రాబోతున్న తొలి చిత్రం విజయానంద్... తెలుగు,తమిళ,కన్నడ, హిందీ భాషల్లో సినిమాన ప్రేక్షకులకు అందించటానికి సన్నాహాలుచేస్తున్నారు. ఆనంద్ శంకేశ్వర్ సమర్పణలో విఆర్‌ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రిషికా శర్మ దర్శకత్వంలో ఆనంద్ శంకేశ్వర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈసినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేశారు.. విజయానంద్ తన తండ్రిపై ఆధారపడకుండా తన సొంత తెలివితేటలతో లారీల వ్యాపారంలోకి ఎలా ప్రవేశించారు.. అటు నుంచి ఆయన క్రమక్రమంగా ఎలా ఎదుగుతూ వచ్చారు. ఆ క్రమంలోఎ ఆయనకు సపోర్ట్‌గా నిలిచింది ఎవరు? అనే విషయాలను టీజర్‌లో చూపించారు..టీజర్ చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉంది..ఇందులో విజయ్ శంకేశ్వర్‌పాత్రలో నిహాల్ నటించారు.. ఆనంద్‌నాగ్, వినయప్రసాద్, వి.రవిచంద్రన్, ప్రకాష్ బెలవాడి, అనీష్ కురివిల్లా కీలకపాత్రల్లో నటించారు..

# ముంబై లోకల్ ట్రైన్‌లో

దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రం లైగర్..ఆగస్టు 25న విడుదల కాబోతోంది.. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతోంది.. ఈ పాన్ ఇండియా స్పోర్ట్స్ డ్రామాలో అనన్యపాండే హీరోయిన్‌గా నటించింది. కాగా ఈచిత్ర హీరోహీరోయిన్లు విజయ్‌దేవరకొండ అనన్యపాండే ఇటీవల ముంబై లోకల్ రైలు ఎక్కారు. రేడియో ట్రయల్స్ కిక్‌స్టార్ట్ చేయటానికి వెళ్తున్నారు.. యూనిట్ జోరుగా ప్రమో షన్స్ స్టార్ట్‌చేసింది..రైలులో ఈ జోడీ ఫొటో ఇపుడు వైరల్‌గా మారింది.. ఈ చిత్రంలో బాక్సింగ్ లెజెండరీ మైక్‌టైసన్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఇంకా ఈచిత్రంలో రమ్యకృష్ణ, గెటప్ శీను నటిస్తున్నారు.



'బింబిసార' హిట్ కావాలని కోరుకోవటం నాకు ఒక దీవెన.. ప్రేక్షకుల అంచనాలకు భిన్నంగా సినిమా ఉంటుంది. ట్రైలర్‌లో చాలా కొంత మాత్రమే చూపించాను.. థియేటర్‌కు వచ్చే ప్రేక్షకుడికి చాలా సర్‌ప్రైజ్ ఉంటుంది.. బింబిసార కొత్త అనుభూతిని కల్గించే చిత్రమని ప్రముఖ నటుడు నందమూరి కళ్యాణ్‌రామ్ అన్నారు..

నందమూరి కళ్యాణ్‌రామ్‌నటించిన తాజా చిత్రం బింబిసార అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది.. ఈసందర్భంగా కళ్యాణ్‌రామ్ బింబిసారుడి ప్రజా దర్బార్ పేరుతో యూట్యూబ్స్‌తో కలిసి ఓ ప్రోగ్రామ్ చేశారాయన , తాజాగా ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రోమోను యూనిట్ సోషల్ మీడియాలో విడుదల చేసింది..

## నేను సినిమా గురించి మాత్రమే ఆలోచిస్తా




ఈసందర్భంగా కళ్యాణ్‌రామ్ పలు ఆసక్తికరమైన విషయాలు తెలిపారు. బింబి సారలో చాలా రొమాన్స్ ఉందా అంటే లేదనే చెబుతానని, నేను చేసిన రొమాంటిక్ సినిమా ఇదేనా కాదనే చెబుతానని అన్నారు బింబిసార పాత్రకు రొమాన్స్ తక్కువ అన్నారు. నా కెరీర్‌లో రొమాంటిక్ సినిమా చేసి చేదు అనుభవాలను చవిచూశానని అన్నారు.. ఇక ముందు రొమాంటిక్ సినిమాలు చేయను అని అన్నారు. నా బాడీకి అలాంటి సినిమాలు సరిపడవు అన్నారు.. నందమూరి బాలకృష్ణ, ఎన్టీఆర్‌తో కలిసి నేను మల్టీస్టారర్ చేయాలంటే చాలా కసరత్తు చేయాలి.. మల్టీస్టారర్ చేయాలంటే ఈజీ కాదు.. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకు



ఇద్దరు స్టార్స్‌తో సినిమా చేయాలంటే కష్టమే అన్నారు. ఒక మల్టీస్టారర్ సినిమా చేయాలంటే ఏళ్లుపడుతుందని, కథ దొరకాలని అన్నారు. నటీనటుల కూర్పు కుదరాలి అన్నారు.. అతనొక్కడే సినిమా తర్వాత సురేందర్‌రెడ్డితో సినిమా చేయలేదంటే. అందుకు సరైన కథ లభించలేదనానరు.. నాతో సినిమా ఎందుకు చేయటం లేదని సురేందర్‌రెడ్డిని అడగండి.. అతను ప్రపోజల్‌తో సినిమా చేయాలని నేను ఎపుడు సిద్ధమే అన్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లో తారక్‌తో సినిమా ప్రకటించామని, తారక్ ప్రస్తుతం పాన్‌ఇండియా హీరో అన్నారు. గ్లోబల్‌స్టార్ అన్నారు. ఆయనతో సినిమా తీయాలంటే చాలా ప్రెజర్ ఉంటుందని, ఎన్టీఆర్ ఆర్ట్స్‌లో తారక్ భాగస్వామిగా మారటం ఏంటి? ఇది బ్యానర్ మా కుటుంబానిది. ఈ బ్యానర్‌లో వాటాలు ఉంటాయా? మా మధ్య బిజినెస్ లావాదేవీలు లేవు. ఎన్టీఆర్ ఆర్ట్స్‌లో తారక్ భాగస్వామి అవుతాడనటం అర్థంలేదు.. నిర్మాతగా నేను సినిమాను నిర్మిస్తే.. ఆ ఒత్తిడిని నేను తీసుకోను.. నేను సినిమా గురించి మాత్రమే ఆలోచిస్తాను.. నా బడ్జెట్‌లోనే తీయాలి.. బిజినెస్ ఇంతే అవుతాయి.. బింబిసార విషయంలో నేను చాలా హ్యాపీ... డిజిటల్ బిజినెస్ బాగా జరిగింది.. సినిమా పరిశ్రమలో సమ్మె గురించి వివరాలు తెలియవు... నేను బింబిసార ప్రమోషన్‌లో బిజీలో ఉన్నాను.. ఆ సమ్మె గురించి నేను పెద్దగా ఆలోచించలేదు అని అన్నారు.

# రిలీజ్ వాయిదా

గణేష్, వర్ష బొల్లమ్మ జంటగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన స్వాతిముత్యం సినిమా ఈనెల 13న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని కారణాల రీత్యా వాయిదా వేస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఈనిర్ణయం పట్ల మేం సంతోషంగా లేనప్పటికీ వాయిదా వేయక తప్పటం లేదన్నారు..



విడుదల తేదీని ముందుగానే ప్రకటించి, విడుదల ప్రణాళికలతోపూర్తి సిద్ధంగా ఉన్నప్పటికీ పరిశ్రమ గురించి ఆలోచించి మేం వెనక్కి తగ్గుతున్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితి చూసి ఇతర చిత్రాల నిర్మాతల పరిస్థితి చూసి మా సినిమాను వాయిదా వేయాలని నిర్ణయించుకున్నామని త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.

# అనుకున్న దానికంటే బాగా వచ్చింది

మంచి కథ పుట్టాలన్నా. మంచి సినిమాలు ప్రేక్షకుల ముందుకు రావాలన్నా కూడ దాని వెనుక నిర్మాత అభిరుచి, ఇష్టం దాగి ఉంటుంది.. ఓ నిర్మాతకు కథ, కథనం నచ్చితే అది తెరపైకి వస్తుంది.. నిర్మాతల అభీష్టం మేరకు సినిమాలు కార్యరూపం దాల్చుతాయి.. ఎంతో మంది నిర్మాతలు సినిమా మీద ప్యాషన్‌తో ఇండ్రస్టీకి వస్తుంటారు. గొప్పగొప్ప సినిమాలను నిర్మిస్తుం టారు. అలాంటి ఓ ధ్యేయం తోనే నిర్మాత ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ నాగం తిరుపతిరెరడ్డి. ఇండ్రస్టీలోకి వచ్చా రు. విజన్‌సినిమాస్ బ్యానర్‌పై సినిమాలను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆదిసాయికుమార్, పాయల్ రాజ్‌పుత్ హీరో హీరో యిన్లుగా తీన్‌మార్ ఖాన్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కల్యాణ్ జి.గోగణ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం ఈనెల 19న విడుదల కానుంది.. ఈసం దర్భంగా నిర్మాత మాట్లాడారు..ఆయన ముందుగానే వీక్షించినట్టు తెలిపారు. ఎంతో అద్భుతంగా వచ్చిందన్నారు. అనుకున్నదానికంటే చాలా బాగా వచ్చిందన్నారు. ఆది సాయికుమార్ చాలా కొత్తగా కన్పిస్తారని, ఆది, పాయల్ కెమిస్ట్రీ బాగా వర్కవుట్ అయ్యిందన్నారు.. సినిమాను వీక్షించిన తర్వాత మరింత కాన్ఫిడెన్స్ వచ్చిందన్నారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిం చామని, నటీనటులందరూ అద్భుతంగా చేశారన్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కంటెంట్‌కు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం ఉంద న్నారు.. ఆగస్టు 19న భారీస్థాయిలో విడుదల చేస్తున్నామని ఆయన వివరించారు.



విజయనగరం వార్త
గురువారం, 04 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

# ప్రతీ కుటుంబానికి వైద్య సేవలు



**పార్వతీపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త :** జిల్లాలో ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. కుటుంబ వైద్యుడు అంశంపై జనహిత కళాశాల ప్రాంగణంలో ఎ.ఎన్.ఎంలకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి వైద్యం దరి చేరాలని కుటుంబ వైద్యుడు విదానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ విధానంలో బాగస్వాములైన ప్రతి సిబ్బంది అంకితభావంతో వైద్యసేవలు అందించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలవాలని మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి అంటువ్యాధులతో పాటు, అంటు వ్యాధులు గాని క్యాన్సర్, బి.పి, మధమేహం వంటి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం, అవశ్యకతను తెలియజేయాలని ఆయన అన్నారు. కుటుంబ వైద్యుడు విదానంలో వైద్యునితో కూడిన బృందం గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి మంచి సేవలను అందించుటకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ప్రోగ్రాం అదికారి డాక్టర్ టి.నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామ సచివాలయం పరిధిలో సాధారణ ఆరోగ్య సమస్యలతో పాటు గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు వైద్యసేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్షయ, హెచ్ఐవి, కామెర్లు వంటి అంటువ్యాధులు, బి.పి.మధుమేహం క్యాన్సర్ వంటి అంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరగ్యోశాఖాదికారి డాక్టర్ బి.జగన్నాథరావు, జిల్లా ఇమ్యునైజేసన అధికారి టి.జగన్మోహన్, డిప్యుటీ డిఎంఅండ్హెచఒ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఒకరికి గాయాలు



**శృంగవరపుకోట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో ఒకరికి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో బొడ్డవర గ్రామంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. కిల్తంపాలెం పంచాయతీ కరకవాని జోరు గ్రామానికి చెందిన ఒంటి అప్పారావు ప్రైవేటు ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తున్నారు. ఈయన బొడ్డవర గ్రామంలో పంచాయతీకి సంబందించి విద్యుత్ స్తంభం ఎక్కి వీధిలైట్లు బిగిస్తుండగా ఆకస్మాత్తుగా విద్యుత్ సరఫరా జరిగి షాక్‌తో స్తంభం నుంచి కిందకు పడిపోయాడు. ఎలక్ట్రిషియన్ అప్పారావుకు వెనుక బాగం కింద కాళ్ల వద్ద తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ మేరకు స్థానికుల సహాయంతో 108కు సమాచారం అందించారు. అప్పారావును 108 వాహనంలో హుటాహుటీన విజయనగరం మహారాజా ఆసుపత్రికి తరలించారు. విద్యుత్ షాక్ ఎలా సంభవించిందో ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గ్రామ సర్పంచ్ మీనా, కార్యదర్శులు బంగారునాయుడు, పలువురు సంఘటన స్థలం వద్దకు చేరుకుని ప్రమాదంపై ఆరా తీశారు.

# సచివాలయ పనులు పరిశీలించిన ఎంపిడిఒ



**పాచిపెంట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండలంలోని కేసలి పంచాయతీ సచివాయానికి మంజూరైన భవన నిర్మాణ పనులను ఎంపిడిఒ ఉమామహేశ్వరి బుధవారం పరిశీలించారు. అలాగే పంచాయతీ పరిధిలో గల రైతు భరోసా కేంద్రం, పిల్లలకు ఏర్పాటు చేసిన ఆసుపత్రి భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని ఆమె సంబందిత అధికారులకు ఆదేశించారు. సచివాలయ నిర్మాణానికి 45 లక్షలు రూపాయలు రైతుభరోసా కేంద్రం నిర్మాణానికి 27 లక్షల రూపాయలు అదేవిధంగా పిల్లలు ఆరోగ్యం నిమిత్తం మంజూరైన ఆసుపరతి భవనానికి 14.6 లక్షలు నిధులు మంజూరుయ్యాయని ఆమె అన్నారు.

# కలెక్షన్ సెంర్‌ను పరిశీలించిన ఉద్యానశాఖ డిడి



**బాడంగి, ఆగస్టు 3 ప్రభాతవార్త :** స్థానిక ఎత్తుఖానా సమీపన గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో నడుస్తున్న అక్షయ వ్యవసాయ ఉత్పత్తిదారుల సహకార సంఘాన్ని ఉద్యానశాఖ డిడి ఎవిఎస్ జమదగ్ని బుదవారం కలెక్షన్ సెంటర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. అక్షయ వ్యవసాయ ఉత్పత్తిదారుల సహకార సంఘం ద్వారా బాడంగిలో నిర్మిస్తున్న నూతన కలెక్షన్ సెంటర్‌ను పరిశీలించి అనంతరం అక్షయ సిఇఒ లక్ష్మితో మాట్లాడుతూ కలెక్షన్స్ సెంటర్‌ను నిర్మించాలని అలాగని దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ సిఇఒ శాంతికి ఆయన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆయనతోపాటు ఉద్యానవనశాఖ హెచ్ఒ మోహన్‌కృష్ణ సచివాలయ సిబ్బంది జయశ్రీ, ఇంజనీరింగ్ సిబ్బంది వెంకటరమణ ఆయనతోపాటు అక్షయ సిబ్బంది, దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# అభాగ్యులను ఆదుకుంది జగన్ సర్కారే



**గరివిడి, ఆగస్టు 3 ప్రభాతవార్త :** గరివిడికి చెందిన ఇద్దరు దివ్యాంగులకు ఎస్.ఎం.ఎస్ డైరెక్టర్ వాకాడ గోపి ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్ పైకాన్ని పంపిణీ చేశారు. శ్రీనివాసరావు, లోకేష్ అనే ఇద్దరు వికలాంగులకు వాకాడ గోపి పింఛన్లు అందించారు. ప్రభుత్వం దివ్యాంగులతో పాటు అర్హులైన అన్ని వర్గాల వారికి పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందివ్వడం ముదావమహన్నారు. నిరుపేద అబాగ్యుల జీవితాల్లో వెలుగు పూయిస్తూ వారి ఆకలి తీర్చుకున్న జగన్ సర్కార్‌కి ప్రతీ ఒక్కరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా గోపి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపాలెం సర్పంచ్ ప్రమీల కుమారి, ప్రాదేశిక సభ్యుడు బి.రమేష్, వైకాపానేత పి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధులను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలి



**గరుగుబిల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండలంలోని గొట్టివలస గ్రామంలో ప్రదానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు గరుగుబిల్లి మండల ఎంపిపి ఉరిటి రామారావు ఆధ్వర్యంలో బుధవారం అజాద్ కా అమృత మహోత్సవంలో భాగంగా పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవలను పూలమాలలతో ఘనంగా నివాళులు ఆయన అర్పించారు. అనంతరం స్వతంత్ర సమరయోధుల త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవలపై మాట్లాడుతూ నాటక రంగానికి విశేష సేవలు అందించిన వారి జయంతిని జరుపుకోవడం మన భారతీయులు గర్వించదగ్గ విషయమన్నారు. అన్ని రకాల కులాలు మతాల వారికి ఒకే రకమైన మూడు రంగుల జాతీయ జెండాను రూపొందించడం పింగళి వెంకయ్యకే సాధ్యమ న్నారు. బళ్లారి రాఘవ ఆయన రచనలు నాటకాలు ద్వారా ప్రజలను చైతన్యవంతులుగా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బోను చంద్రునాయుడు, పంచాయతీ కార్యదర్శి టి.బాస్కరరావు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**వేపాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమమే కోసమే సిఎం జగన్మోహన్‌రెడ్డి నిరంతరం పని చేస్తున్నారని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకటచినరాము నాయుడు అన్నారు. మండలంలోని నీలకంఠరాజపురంలో కొత్తగా మంజూరు చేసిన పింఛన్ల మొత్తాన్ని ఆయనతో పాటు కొత్తవలస మార్కెట్ కమిటీ చైర్మన్ మూకల కస్తూరి పాల్గొని లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి మంచి పనులను మీరంతా ఆకళింపు చేసుకుని వచ్చే ఎన్నికల్లో కూడా జగన్‌ను గెలిపించి సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు గొటివాడ దేవి, కండిపల్లి పెదనాయుడు, పంచాయతీ కార్యదర్శి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని చినగుడిపాల గ్రామ పంచాయతీల్లో బోజంకి రామానాయుడు, సింగరాయి సచివాలయంలో గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకటరావు, సింగరాయి, అరిగిపాలెం, ఎంపిటిసిలు రాయవరపు రాజీవ్, టి.వి.రమణ, వైసిసి నాయకులు దుల్ల సన్యాసిరావు, తదితరులు ఆయా గ్రామాల లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

# ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.30 వేలు విరాళం

## మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ ఉదారత



**నెల్లిమర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండలంలోని మల్యాడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి టిడిపి సీనియర్ నాయకుడు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు30 వేల రూపాయిల విరాళం అందజేశారు. బుధవారం మల్యాడ గ్రామంలో తెలుగుదేశంపార్టీ యువ నాయకులు గేదెల మహేష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటి సభ్యుడు పప్పల సత్యనారాయణ, తదితరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దింటి పవన్‌కళ్యాణ్, గేదెల దాలినాయుడు, పల్లి అప్పలనాయుడు, పల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు జగనన్న తోడు పథకం



**సాలూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త :** రాష్ట్ర సిఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న తోడు పథకం ఫేజ్-5ను తాడేపల్లిలో ప్రారంభించిన సందర్భంగా బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్‌హాల్‌లో ఏర్పాటు చేసిన జగనన్న తోడు టెలికాస్ట్‌ను మెప్మా సిఎంఎం పుష్పా ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, గిరి, రఘు, రాపాక మాధవరావు హాజరయ్యారు. పట్టణానికి సంబందించిన 980 చిరువ్యాపారస్తులకు జగనన్న తోడు పథకం 98 లక్షల చెక్కును అందించారు. ఒక్కొక్క చిరు వ్యాపారస్తుడుకు 10 వేల రూపాయలు చొప్పున వారి అకౌంట్లో జమవుతుందని, దీనివలన వారి వ్యాపార అభివృద్ధికి తోడవుతుందని ఈ సందర్భంగా మెప్మా సిఎంఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యకరం



**వేపాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త :** తల్లిపాలతోనే పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వావిలపాడు గ్రామంలో ప్రపంచ తల్లి పాలవారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశాలు, ఆరోగ్యకార్యకర్తల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ర్యాలీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు ఇవ్వడం వల్ల అటు తల్లికి ఇటు బిడ్డకు ఎటువంటి రోగాలు దరి చేరవన్నారు. అలాగే అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం వల్ల గర్భిణీలు బాలింతలు, బిడ్డల ఆరోగ్యం బాగా మెరుగుపడుతుందన్నారు. ఈ ర్యాలీలో నీలకంఠ రాజపురం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రామకృష్ణమ్మ వావిలపాడు, కదకొండ అంగన్వాడీ కార్యకర్తలు బొడ్డు రాధిక, బి.లక్ష్మి, ఇరట అమ్మాజీ, గ్రామ సర్పంచ్ బీల రాజేశ్వరి, వైసిపి నాయకులు గోగాడ జగన్నాథంనాయుడు, మెరపల సత్యనారాయణ, గొంప చంద్రబాబు, బానాది గ్రామసర్పంచ్ కర్రి యశోద, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## వైసిపి నెల్లిమర్ల అధ్యక్షుడుగా

# చిక్కాల సాంబశివరావు ఏకగ్రీవ ఎన్నిక



**నెల్లిమర్ల,ఆగస్టు 3 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లిమర్ల నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడుగా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వైస్‌ఎంపీపీ, నగర పంచాయితీ కోఆప్షన్ సభ్యుడు అయిన చిక్కాల సాంబశివరావును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయనగరంలో ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పల నాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్‌బాబు) సమక్షంలో జరిగిన 20వార్డుల ప్రతినిధులు, నాయకుల నుంచి చేసిన అభిప్రాయ సేకరణ మేరకు చిక్కాలను అధ్యక్షుడుగా ప్రకటించారు. ఇదే విషయాన్ని జిల్లా అధ్యక్షుడు , జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కు తెలియజేసి ఆయన ఆమోదం కూడా తీసుకున్నారు. సీనియర్ నాయకుడు చిక్కాల సాంబశివరావు పార్టీ నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడుగా ఎన్నికయిన దరిమిలా పార్టీ నగరపంచాయితీతో పాటు మండల, నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా హర్షం ప్రకటిస్తూ, చిక్కాలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చిక్కాల సాంబశివరావు మాట్లాడుతూ అధ్యక్షుడుగా పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తానని అన్నారు. పార్టీ అధినాయకుల సూచనలు, సలహాలతో ముందుకు వెళ్తానని అన్నారు. వార్డు స్థాయి నాయకుల సహకారంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యకర్తలకు అండగా నిలుస్తానని చిక్కాల సాంబశివరావు స్పష్టంచేశారు.

# చేతి వృత్తులు వారికి జగనన్న తోడు



**బొబ్బిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త :** ప్రతీ పేదవాడిని ఆదుకొవడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జగనన్న తోడు పథకం కింద 10 వేల రూపాయిలు అందజేస్తారన్నారు. వృత్తిదారులకు అదిక వడ్డీని తప్పించేందుకు ప్రభుత్వం ఈ పథకం ఇస్తుందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం లబ్దిదారులకు ఈ పథకం ద్వారా 10 వేలు చొప్పున గత మూడేళ్ళుగా అందజేస్తుందన్నారు. ఈ రుణాకులు సంబంధించి వడ్డీని లబ్దిదారులకు ఖాతాకు జమ చేస్తారన్నారు. బొబ్బిలి పురపాలక సంఘ కార్యాలయంలో 1274 మందికి 12 కోట్లు ఏడు లక్షల 40 వేల రూపాయలు బ్యాంకులు ఖాతాలకు జమచేసారు.

# ఉపాధికి ఊతం జగనన్న తోడు

## చిరు వ్యాపారులకు వడ్డీ నుండి విముక్తి



**విజయనగరం (ప్రభాత వార్త) :** చిరు వ్యాపారులు, హస్తకళాకారుల, సంప్రదాయ వృత్తులవారికి జగనన్న తోడు ఎంతో బాసటగా ఉంటుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. బుధవారం జగనన్న తోడు పథకం 5వ విడతలో భాగంగా చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు జగనన్న తోడు పథకం కింద పొంది సకాలంలో చెల్లించిన వారికి సంబంధించిన వడ్డీ రియంబర్స్‌మెంట్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి ఇన్‌ఛార్జి కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, శాసన మండలి సభ్యులు డా.సురేస్ బాబు, రఘురాజు, శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు, శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు, కంబాల జోగులు, నగర మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, రేవతిదేవి, డిఆర్ డిఎ పీడి కల్యాణ చక్రవర్తి, మెప్మా పిడి సుధాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమం అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో రుణ సహాయం పొందిన లబ్ధిదారులంతా శత శాతం తిరిగి చెల్లించడం జరుగుతోందని తెలిపారు. దీనివల్ల అందరికీ ఈ పథకం క్రింద వడ్డీ పరిహారం లబిస్తోందన్నారు. బ్యాంకర్లు కూడా రుణాలు అందించడానికి ముందుకు రావడం శుభ పరిణామమన్నారు.

# బీటీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్



**విజయనగరం (ప్రభాత వార్త) :** నగర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న శాసనసభ్యులు కోలగట్ల వీర భద్రస్వామిని ఆయా డివిజన్ల ప్రజలు కొనియాడుతున్నారు. బుధవారం నగరంలోని 5వ డివిజన్ బాబా మెట్టలో 17 లక్షల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డును ఆయన ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా దేవి పార్కులో జరుగుతున్న విద్యుత్ లైట్లు ఏర్పాటు, కమ్యూనిటీ హాలు, రీడింగ్ రూముల అభివృద్ధి పనులను పిరశీలిం చారు. ఈ సందర్భంగా నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్య లను పరిష్కరించడమే ధ్యేయంగా శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి కృషి చేస్తున్నారన్నారు. నగరాన్ని కార్పొరేషన్ స్థాయికి తగ్గట్టుగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతిదేవి, నగర కమిషనర్ ఆర్.శ్రీరాములు నాయుడు, జోనల్ ఇన్‌ఛార్జి కె.వి.కృష్ణారావు, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి డైరెక్టర్ సగం రెడ్డి బంగారు నాయుడు, జోనల్ ఇన్‌ఛార్జి రెడ్డి గురుమూర్తి, బొద్దాన అప్పారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫోర్ట్ సిటీ చైర్మన్ కె.ఎ.పి.రాజు, డివిజన్ పార్టీ అధ్యక్షులు సి.హెచ్.వర్మరాజు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, డివిజన్ యువ జన విభాగం అధ్యక్షులు నైదాన రామకృష్ణ, పార్టీ నాయకులు సిఎస్ఎం సాంబరాజు, జామి నారాయణరావు, ఆకుల రమేష్, ఆకుల సురేష్, బాలాజీ, ప్రసాద్‌లతో పాటు సచివాలయ సిబ్బంది, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జెఎన్టీయులో రక్తదాన శిబిరం



**విజయనగరం కలెక్టరేట్, ఆగస్టు 3 ప్రభాతవార్త :** 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' కార్యక్రమంలో భాగంగా స్థానిక జెఎన్టీయు ఇంజనీరింగు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని రక్తదానం చేసారు. 74 యూనిట్ల వరకు రక్తాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రుల బ్లడ్‌బ్యాంకుకు అందేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.జి.స్వామినాయుడు, ప్రిన్సిపాల్ ఆర్.రాజేశ్వరరావు,ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ గొట్టాపు అప్పలనాయుడు,ప్రభుత్వ ఆసుపత్రుల బ్లడ్‌బ్యాంకు యూనిట్ డాక్టర్ డా.సత్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ఉక్కపోతతో విలవిల్లాడుతున్న ప్రజలు

**దత్తిరాజేరు, ఆగస్టు 3 ప్రభాతవార్త :** ప్రతి యేటాది జూన్ నెల మొద లైంది అంటే తొలకరి చినుకులతో ప్రారంభ మైన జులై, ఆగస్టు నెలలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. దీతో వాగులు, వంకలు నిండుతూ ఎటు చూసినా జలమయం అవుతాయి. అయితే ప్రస్తుత రోజుల్లో మాత్రం అధికంగా ఎండలు మండుతూ వేసవి కాలం తలపించేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే ఓ వైపు ఇప్పటికే రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం నమోదై పలు జిల్లాల్లో జలమైన విషయం అందరికీ విదితమే. అయితే విజయనగరం జిల్లాల్లో సైతం ఇది వరకు గత కొద్ది రోజుల వరకు ఓ మోస్తారుగా వర్షాలు కురిశాయి. అయితే ప్రస్తుత రోజుల్లో మాత్రం సుమారు 30 నుంచి 35డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు సమాచారం. గ రెండు మూడేళ్లు అతివృష్టి లేకుండా అనావృష్టి దీంతో మండలంలో గల పలు రైతులు తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడే పరిస్థితి కనిపిస్తుంది. ఒకవేళ సకాలంలో వర్షం కురిసిందని రైతు ఆనందించే లోపు పంట చేతికందే క్రమంలో అదిక వర్షాలు కురిసి చేతికి అందిన పంట తడుచు పెట్టుకుపోయే పరిస్థితి నెలకొంటుంది. అదేవిధంగా వర్షాకాంలో కూడా ఉక్కపోతలు ప్రజలకు తప్పడం లేదు.

# ప్రతీ నీటి చుక్కను పొదుపు చేయాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :** ప్రతీ నీటి చుక్క పవిత్రమైనది వృధా కాకూడదని, మానవాళికి ప్రాణాధారం, జీవాదారం నీరేనని గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ ఎస్ఇ కె.వి. శివానంద కుమార్ అన్నారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యశాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు జల్ జవన్ మిషన్ కార్యసాలలో ఎన్‌జివోలు, ఇంజనీర్‌లను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇంటింటికి కుళాయి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు సురక్షిత త్రాగునీరు సరఫరా లక్ష్యంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చైతన్యపరచాల్సిన బాధ్యత ఎన్‌జివోలపై ఉందన్నారు. డిపిఎంయు సభ్యులు రాఘవ, ఆర్.లక్ష్మణ, జి.విజయబాబులు పవర్‌పాయింట్ ప్రాజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం, పార్వతీపురం జిల్లాల్లోని ఎస్‌బిఎం హెచ్‌ఆర్‌డి టి.సుధాకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.




# వెయిట్‌లిఫ్టింగ్‌లో కాంస్యం

## 109 కిలోల విభాగంలో లవ్‌ప్రీత్‌సింగ్‌కు పతకం

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్ 2022 క్రీడల్లో భారత వెయిట్‌లిఫ్టింగ్‌క్రీడాకారులు తమ హవా కొనసాగిస్తున్నారు. మొత్తం భారత్ పతకాలు 14కు పెరిగాయి. ఇప్పటికే భారత్ ఖాతాలో ఐదు బంగారుపతకాలుండగా ఓవరాల్‌పతకాలపట్టికలో ఆరోస్థానంలో నిలిచింది. బుధవారం పురుషుల 109 కిలోల వెయిట్‌లిఫ్టింగ్‌ఫైనల్‌లో పోటీపడిన భారత వెయిట్ లిఫ్టర్ లవ్‌ప్రీత్‌సింగ్ స్నాచ్, క్లీన్ అండ్ జర్క్‌లో మొత్తం 355 కిలోలు ఎత్తి కాంస్యపతకం సాధించాడు. ఆతడితో కామన్వెల్త్‌గేమ్స్‌లో భారత్‌పతకాలు మొత్తం 14కి చేరాయి.ఐదు స్వర్ణాలు, ఐదు రజతపతకాలు, నాలుగు కాంస్యపతకాలున్నాయి. లవ్‌ప్రీత్ సింగ్ స్నాచ్‌లో మొదటి సారి 157 కిలోలు, రెండోసారి 161 మూడోసారి 163 కిలోలు ఎత్తాడు. అలాగే క్లీన్ అండ్ జర్క్‌లో మూడు ప్రయత్నాల్లో వరుసగా 185, 1890, 192 కిలోలు ఎత్తి సత్తాచూపించాడు.

దీనితో మొత్తం 163ప్లస్ 192 కిలోలు కలిపి మొత్తం 355 కిలోలు ఎత్తినట్లుగా అధికారులు ప్రకటించారు. మూడోస్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో 160ప్లస్ 201 మొత్తం 361 కిలోలు ఎత్తిన పెరిక్లెక్స్‌కి గోల్డ్ లభించింది. తర్వాత 164ప్లస్ 194 మొత్తం 358 కిలోలు ఎత్తిన జాక్ హిటిలా రజతం గెలిచాడు.

# చెస్ ఒలింపియాడ్‌లో ఐదోరోజూ భారత్ హవా

**చెన్నై:** ప్రపంచ చెస్ ఒలింపియాడ్‌లో భారత క్రీడాకారుల హవా కొనసాగుతోంది. ఐదోరోజు బుధవారం కూడా భారత్ క్రీడాకారులు విజయాలవైపు మళ్లారు. చెస్ ఒలింపియాడ్ మహిళల విభాగంలో టాప్‌సీడ్ ఇండియా వన్ టీమ్ 2.5:1.5తేడాతో ఫ్రాన్స్‌ను ఓడించింది. తానియా సచ్‌దేవ్ నాలుగో బోర్డులో ఆండ్రియా నవ్రోటెస్కుపై విజయం సాధించి స్టార్‌గా నిలిచింది. కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, ఆర్‌వైశాలిలు పాల్గొన్న ఇతరగ్రేమ్‌లు డ్రా అయ్యాయి. మహిళల ఇండియా 2టీమ్ జార్జియా చేతిలో ఓటమి పాలయింది. 1:3తో జార్జియా గెలిచింది. మహిళల ఇండియా మూడో టీమ్‌బ్రెజిల్‌తో జరిగిన మ్యాచ్‌ను 2:2తో సమంచేసింది. ఇక పోతే ఓపెన్ విభాగంలో ప్లేయర్ అర్జున్ ఎరిగైసి మిర్స్ యా, ఎమిలియన్ పార్లగ్రాస్‌పై కీలక విజయంసాధించడంతో ఇండియా టీమ్‌వన్ రొమేనియాను 2.5:1.5తో ఓడించింది. మిగిలినమూడు గేమ్‌లు పెంద్యాల హరికృష్ణ, విదిత్ గుజరాతి, ఎస్ఎల్‌నారాయణన్‌డ్రాచేసారు. ఇండియా రెండో టీమ్‌లో నాలుగోసీడ్ స్పెయిన్‌పై 2.5:1.5తేడాతో విజయం సాధించింది. డి.గుకేష్ అలెక్సీ షిరోవ్‌పై బి.అధిబన్ ఎడ్వర్డో ఇటూరిజాగా బోనెల్లిపై విజయం సాధించారు. ఆర్.ప్రగ్నానంద జైమ్ శాంటోస్ లటాసా చేతిలో ఓడిపోగా నిహాల్‌సరిన్, డేవిడ్ ఆంటోన్ గయిజార్‌మధ్య మ్యాచ్‌డ్రా అయింది. ఇండియా 3వ టీమ్ 2.5:1.5తేడాతో చిలీని ఓడించింది. ఫెర్నమోరోవిచ్, హ్యూగోలోపెజ్ సిల్వాపై ఎస్‌పి సేతురామన్, అభిమన్యుపురానిక్‌లు గెలుపొందారు.




# ఆసియాకప్‌కు పాక్ పటిష్టమైన జట్టు

**కరాచి:** నెదర్లాండ్స్‌తో జరిగే వన్డే సిరీస్‌తోపాటు ఆసియా కప్‌టోర్నీ కోసం పాకిస్తాన్‌క్రికెట్‌బోర్డు జట్లనుప్రకటించింది. ఫాస్ట్ బౌలర్ హసన్ ఆలీని జట్టులోంచి తొలగించింది. ఆతడికి కొన్ని రోజులు విశ్రాంతి ఇస్తున్నట్లు పాక్ బోర్డు వెల్లడించింది. ఆతని స్థానంలో నసీమ్‌షా వచ్చాడు. శ్రీలంకతో జరిగిన రెండోటెస్టుకు గాయం కారణంగా దూరం అయిన షాహీన్‌షా అఫ్రిది తుదిజట్టులోకి వచ్చాడు. బాబర్ అజామ్ నెదర్లాండ్, ఆసియా కంప్‌కు ఎంపికచేసిన రెండు జట్లకు నాయకత్వం వహిస్తున్నాడు. దేశవాళీ టోర్నీల్లో అంచనాలకు తగ్గట్టుగా రాణించడంతో సల్మాన్ ఆలీ ఆఘా కూడా వన్డేజట్టులోకి రీకాల్ అయ్యాడు. దుబాయ్ ఇంటర్నేషనల్‌క్రికెట్‌స్టేడియంలో భారత్‌తో పాక్ ఈనెల 28న తలపడుతుంది. అంతకుముందు ఆగస్టు 16నుంచి 21వరకూ నెదార్లండ్స్‌తో మూడు వన్డేల జట్టును ఆడుతుంది. ఆసియా కప్‌టోర్నీకి కెప్టెన్‌గా బాబర్ ఆజమ్ సాదాబ్‌కాన్, ఆసిఫ్ ఆలీ, ఫకర్ జమాన్, హైదర్ ఆలీ, హారీస్ రవూఫ్, ఇఫ్తికర్ అహ్మద్, ఖుష్దిల్‌షా, మహ్మద్ నవాజ్, మహ్మద్ రిజ్వాన్, మహ్మద్ వసీం జూనియర్, నసీమ్‌షా, షాహీన్‌షా అఫ్రిది, షానవాజ్ ఖానీ, ఉస్మాన్ దహానిలున్నారు.

# బిగ్‌బాష్‌లీగ్‌కోసం వార్నర్‌తో భారీ డీల్!

## క్రికెట్ ఆస్ట్రేలియా సంప్రదింపులు




**సిడ్నీ:** క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వహించే దేశీయ టి20 టోర్నమెంట్ బిగ్‌బాష్ లీగ్‌లో డేవిడ్ వార్నర్‌ను ఆడించేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా వార్నర్‌తో రాజీబేరాలకు వచ్చింది. ఆతడికి భారీ మొత్తం అందించేందుకు సిద్ధం అయింది. బిబిఎల్‌బ్రాడ్‌కాస్టర్ అయిన ఛానెల్7తో క్రికెట్ ఆస్ట్రేలియాకు న్యాయపరమైన చిక్కులువచ్చాయి. బిగ్‌బాష్ లీగ్‌లో క్వాలిటీలేదని, తాము నష్ట పోతున్నామని, ఛానెల్7 క్రికెట్ ఆస్ట్రేలియాపై దావావేసింది. మంచి వ్యూయర్‌షిప్ టోర్నీగా నిలిపేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ఆసీస్ స్టార్‌ప్లేయర్లకు భారీ సొమ్ములు ముట్టచెప్పేందుకు సిద్ధం అయింది. క్రికెట్ ఆస్ట్రేలియా వార్నర్‌పై విధించిన కెప్టెన్సీ బ్యాన్ ఇంకా తొలగించకుండానే ఆతనితో బేరసారాలకు దిగివచ్చింది. ప్రపంచంలోనే అత్యుత్తమ వైట్‌బాల్‌క్రికెటర్లలో ఒకడు వార్నర్.వచ్చే ఏడాదియుఎఇలో జరిగే టి20లీగ్‌లో ఆడాలని అడుగులువేస్తున్నాడు. ఐపిఎల్‌ఫ్రాంచైజీలు యుఎఇలో టీమ్‌లు కొన్నసంగతి తెలిసిందే. వార్నర్‌ను యుఎఇలో ఆడిచేందుకు భారీ మొత్తం ఆఫర్‌చేస్తున్నాయి. యుఎఇ లీగ్‌లో ఆడితే బిగ్‌బాష్ లీగ్‌కు షాక్ అనే చెప్పాలి. వార్నర్‌ను బిబిఎల్‌లో ఆడించేందుకు ఏకంగా ఐదు లక్షల డాలర్లకంటే ఎక్కువ మొత్తాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా వార్నర్‌కోసం సిద్ధం చేస్తోంది. బిబిఎల్ స్థాయిని మెరుగుపరిచి మరింతమందిప్రేక్షకులు ఆకర్షించేందుకువీలుగా సిఎ ఈనిర్ణయానికివచ్చింది. వార్నర్‌తోపాటు స్టార్ ఆల్‌రౌండర్లు, బిబిఎల్ రికార్డ్ హోల్డర్లు అయిన మార్కస్ స్టొయినిస్, గ్లెన్ మాక్స్‌వెల్‌లకు కూడా మెగాడీల్‌లు ఆఫర్‌చేస్తోంది. అయితే వార్నర్ యుఎఇ లీగ్‌లో పాల్గొనడానికి క్రికెట్ ఆస్ట్రేలియాకు చేసిన దరఖాస్తు ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇపుడు వార్నర్ ఎటువెళతాడన్నదే ఉత్కంఠగా మారింది.

# పసిడి చేజారడంతో కంటతడిపెట్టిన శ్రీకాంత్

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత అథ్లెట్లు అంచనాలకు మించి సత్తా చాటుతున్నారు. ఆరోరోజు లవ్‌ప్రీత్‌సింగ్ వెయిట్‌లిఫ్టింగ్‌లో కాంస్యం గెలిచి భారత పతకాల సంఖ్యను 14కు పెంచాడు. భారత్ సాధించిన ఈపతకాల్లో 9వెయిట్‌లిఫ్టింగ్‌లోనే సాధించనవి మిగిలిన ఐదు మెడల్స్ జుడోలో రెండు, లాన్స్‌బౌల్స్ ఒకటి, టేబుల్‌టెన్నిస్ ఒకటి, బ్యాడ్మింటన్ ఒకటి చొప్పున గెలిచాయి. క్రీడల్లో ఐదోరోజు బాడ్మింటన్ మిక్సెడ్‌టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌పై నెట్టింట జోరుగా చర్చ సాగుతోంది. ఈ ఈవెంట్ ఫైనల్‌లో భారత జట్టు 1:3తేడాతో మలేసియా చేతిలో దారుణంగా ఓడి రజతంతో సరిపెట్టుకుంది. భారత్ ఆడిన నాలుగు గేమ్‌ల్లో ఒక్క పివిసింధుమాత్రమే విజయం సాధించింది. స్టార్ షట్లర్ కిడాంబిశ్రీకాంత్‌సహా సాత్విక్ చిరాగ్‌శెట్టి జోడీకూడా ఫైనల్‌లో ఓటమి పాలై భారత్ స్వర్ణం ఆశలపై నీళ్లుచల్లారు. ఓటమి తర్వాత కిడాంబి శ్రీకాంత్ కంటతడిపెట్టినవైనంభారత్‌ఫాన్స్‌ను బాధించింది.తనవల్లేభారత్‌కు గోల్డ్‌రాలేదని తీవ్రభావోద్వేగానికి లోనయ్యాడు.సహచరుడు సాత్విక్‌సాయిరాజ్‌రాంకిరెడ్డి మీడియాకుతెలిపాడు. శ్రీకాంత్ అలా ఏడవడంచూస్తే చాలా బాధఅనిపించిందని, ఆతడిని ఆపరిస్థితిలో చూడటం ఇదే మొదటిసారి అని సాత్విక్ వెల్లడించాడు.



# ఐసిసిటి20 ర్యాంకుల్లో నంబర్‌టూ సూర్యకుమార్

**న్యూఢిల్లీ:** పొట్టిఫార్మాట్‌లో దుమ్మురేపుతున్న టీమిండియా ఆటగాడు సూర్యకుమార్‌యాదవ్ తాజాగా ఐసిసి ప్రకటించిన టి20 ర్యాంకింగ్స్‌లో టాప్2లోకి వచ్చాడు. విండీస్‌తో జరిగినమూడో టి20లో 44 బంతుల్లో 76 పరుగులుచేయడంతో ఐదోర్యాంక్‌లో ఉన్న సూర్య మూడుస్థానాలు ఎగబాకి నెంబర్ టూలోకి వచ్చాడు. సూర్యకిదే కెరీర్‌బెస్ట్ రాంక్ కావడం విశేషం. ప్రస్తుతం 818 రేటింగ్ పాయింట్లతో పాక్ బ్యాటర్ బాబర్ ఆజమ్ టాప్‌ప్లేస్‌లో ఉన్నాడు. సూర్య 816కి చేరి ఆతడికి రెండుపాయింట్ల తేడాతోమాత్రమే ఉన్నాడు. విండీస్‌తో భారత్ మరో రెండు టి20లు ఆడాల్సి ఉంది. ఓపెనర్‌గా వస్తున్న సూర్య మరో భారీ ఇన్నింగ్స్ ఆడితే నెంబర్‌వన్ ర్యాంకింగ్ దక్కించుకోవడం ఖాయం, మరోవైపు భారత్ తరపున టాప్‌పదిలో మరే ఇతర ఆటగాడు లేకపోవడం గమనార్హం. ఇషాన్‌కిషన్ 14, రోహిత్ శర్మ 16, కెఎల్‌రాహుల్ 20 మొదటి 20స్థానాల్లో ర్యాంకులు సాధించారు. టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ మాత్రం28స్థానానికి పడిపోయాడు. వెస్టిండీస్‌తో జరిగినమూడో టి20ల్లో సూర్య అద్భుత షాట్లతో అభిమానులను అలరించాడు. భారత్ ఇన్నింగ్స్ పదో ఓవర్‌లో అల్‌జారీ జోసెఫ్ బౌలింగ్‌లో ఆడిన షాట్‌మాత్రం మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. జోసెఫ్‌నుంచి పేస్‌తోముఖాన్ని తాకేవిధంగా తన ఓవర్‌లో చివరిబంతిని సంధించాడు. సూర్యబంతిని సరిగాఅంచనావేసి అప్పర్‌క ట్‌మాదిరిలో వికెట్‌కీపర్‌పైనుంచి బౌండరీకి తరలించాడు. నెట్‌లో ఈషాట్‌నుషేర్‌చేస్తూ అభిమానులు ఇండియన్ 360అంటూ ఎస్‌కెపైని అభినందిస్తున్నారు.

# మూడు రోజులు భారీ వర్ష సూచన

## ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసిన వాతావరణ శాఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు3:** రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గురు, శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. 5వ తేదీన కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. 6వ తేదీన రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. అలాగే గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# వాణిజ్యం

# దిగివస్తున్న క్రూడాయిల్ ధరలు

**ముంబై, ఆగస్టు 2:** క్రూడాయిల్ ధరలు దిగొచ్చాయి. మొన్నటి వరకు 105 నుంచి 110 డాలర్ల వరకు వెళ్లిన బ్యారెల్ ధర, ఇప్పుడు పడిపోయింది. 100 డాలర్లకు అటు ఇటుగా ట్రేడయింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 100.14 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర మరింత తక్కువగా కనిపించింది. 94.08 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. చమురు కంపెనీలు బుధవారం జారీ చేసిన కొత్త ధరల ప్రకారం, దేశ రాజధానిలో పెట్రోల్ ధర లీటరుకు రూ.96.72 పైసలు, డీజిల్ ధర రూ.89.62 పైసలుగా నమోదైంది. మహారాష్ట్ర ప్రభుత్వం రెండోసారి వ్యాట్‌ను తగ్గించిన తర్వాత ముంబైలో పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35 పైసలకు తగ్గింది. డీజిల్ ధర రూ.97.28 పైసల నుంచి 94.28 పైసలకు దిగివచ్చింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03 పైసలు, డీజిల్ ధర రూ.92.76పైసలుగా ఉంటోంది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర




రూ.94.24 పైసలుగా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89గా నమోదైంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ రూ.98.38గా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ రూ.92.38 పైసలుగా రికార్డయింది. హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04 పైసలుగా నమోదైంది. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీని తగ్గించిన తర్వాతమూడురాష్ట్రాలు మాత్రమే తాము వసూలు చేస్తోన్న విలువ ఆధారిత పన్నును తగ్గించాయి. రాజస్థాన్, కేరళ, మహారాష్ట్ర ప్రభుత్వాలు వ్యాట్‌ను కుదించాయి. మహారాష్ట్ర ప్రభుత్వం రెండు సార్లు వ్యాట్ తగ్గించింది.

# మందగించిన సేవలరంగం వృద్ధి



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** జులైలో సేవల రంగం కార్యకలాపాల జోరు తగ్గింది. ఈ రంగ వృద్ధి 4 నెలల కనిష్టానికి తగ్గింది. సంస్థల మధ్య తీవ్రమైన పోటీ, ద్రవ్యోల్బణం, ప్రతికూల వాతావరణం సేవలపై ప్రభావం చూపింది. ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ బిజినెస్ యాక్టివిటీ సూచి జూన్‌లో నమోదైన 59.2 నుంచి జులై 55.5 పాయింట్లకు తగ్గింది. పిఎంఐ సూచి 50కి కిందవ క్షీణతగా, 50కిపైన వృద్ధిగా పరిగణిస్తారన్న విషయం విదితమే. వరుసగా 12వ నెలా సేవల రంగం వృద్ధని సాధించడం విశేషం. ఉద్యోగాల విషయానికి వస్తే ఈ రంగంలోని నియామకాల్లో స్వల్ప వృద్ధి నమోదైంది. కొత్త ఉద్యోగాల సృష్టి దాదాపు జూన్ స్థాయిలోనే ఉంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా ఆరో రోజూ సూచీలు లాభాలను నమోదు చేశాయి. ఉదయం తైవాన్–చైనా ఉద్రిక్తతల నేపథ్యంలో ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. అక్కడి నుంచి దాదాపు చివరి గంటన్నర వరకు నష్టాల్లో కొనసాగాయి. అక్కడి నుంచి కొనుగోళ్ల మద్దతుతో కోలుకుని లాభాల్లోకి జారుకున్నాయి. జిఎస్‌టి వసూళ్లు, తయారీ పుంజుకోవడం, రూపాయి బలపడడం, బలమైన కార్పొరేట్ ఫలితాలు, చమురు ధరలు దిగిరావడం వంటి సానుకూల అంశాలు ఇన్వెస్టర్ల కొనుగోళ్లకు ఊత




మిచ్చాయి. సెన్సెక్స్ చివరికి 214.17 పాయింట్లు పెరిగి 58,359.53పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.70పాయింట్లు పెరిగి 17,388.15 పాయింట్లు పెరిగి 17,388.15 పాయింట్ల వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టైటాన్, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. మారుతి సుజుకి, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. జొమాటోలోని తమ వాటాలను ఉబర్ బ్లాక్ డీల్ ద్వారా విక్రయించనుందన్న వార్తల నేపథ్యంలో కంపెనీ షేరు ఇంట్రాడేలో 10శాతానికిపైగా నష్టపోయింది. స్పైస్‌జెట్ షేర్లు బుధవారం ఇంట్రాడేలో 18శాతానికిపైగా ర్యాలీ తీశాయి. ప్రమోటర్ అజయ్ సింగ్ కంపెనీలోని తన వాటాల్లో కొంత భాగాన్ని విక్రయించే యోచనలో ఉన్నట్లు వార్తలు రావడమే ఇందుకు కారణం.

# పసిడికి పెరుగుతున్న డిమాండ్

**ముంబై, ఆగస్టు 3:** బంగారం ధరలో అప్ అండ్ డౌన్స్ కంటిన్యూ అవుతోన్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలు దేశీయ బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి. స్వల్పంగా పసిడి ధరలు నామమాత్రంగా అంటే 16 రూపాయల మేర తగ్గాయి. ఒక రకంగా వాటి మార్కెట్ ఫ్లాట్‌గా ఉన్నట్లే. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో స్వల్పంగా డౌనయ్యాయి. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 48,020 రూపాయలకు తగ్గింది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 52,390 రూపాయలకు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.47,150, పసిడి ధర రూ.51,440గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.47,200, 24 క్యారట్లు

24 క్యారెట్లు రూ.51,440, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.47,300, 24 క్యారెట్లు రూ.51,600గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు

రూ.51,490గా నమోదైంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440గా ఉంది. తిరువనంతపురం 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470ల మేర పలుకుతోంది. విజయవాడలో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440 మేర నమోదైంది. పాట్నాలో 22 క్యారెట్లు రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470గా ఉంది. నాగ్‌పూర్‌లో 22 క్యారెట్లు రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470గా ఉంది. భువనేశ్వర్‌లో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440, మంగళూరులో 22 క్యారెట్లు రూ.47,200, 24 క్యారెట్లు రూ.51,490, విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440, నాసిక్‌లో 22 క్యారెట్లు రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470, మైసూరులో 22 క్యారెట్లు రూ.47,200, 24 క్యారెట్లు 51,490 రూపాయలుగా నమోదయ్యాయి.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 105 |
| డ్రెస్డ్ | (Dressed) | 127 |
| విత్ స్కిన్ | (with skin) | 184 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 210 |

# ఆ మూడు కంపెనీలపై వేటు తప్పదు


**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** గత రెండు సంవత్సరాలకు చైనాకు కవ్వింపు చర్యలను తిప్పి కొట్టడంతో పాటు చైనా దేశానికి సంబంధించిన ప్రతీ విషయంలో భారత్ దూకుడుగా వ్యవహరిస్తుంది. అటు సరిహద్దుల్లో మాత్రమే కాదు వ్యాపారం పరంగా కూడా ఆచితూచి వ్యవహరిస్తూ అదును చూసి చెక్ పెడుతోంది. ఈ క్రమంలోనే చైనాకు సంబంధించిన పలు యాప్‌లను నిషేధిస్తూ గతంలో కేంద్రం నిర్ణయం తీసుకుంది. తాజాగా చైనాకు చెందిన మూడు మొబైల్ కంపెనీలు పన్ను ఎగవేతకు పాల్పడిన కేసులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ విషయాన్ని ప్రస్తుతం పరిశీలిస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఆ కంపెనీలకు నోటీసులు ఇచ్చా




మని కూడా ఆర్థిక మంత్రి రాజ్యసభకు తెలిపారు. ఒప్పో, షావోమి, వివో ఇండియాలు ఇందులో ఉన్నట్లు ఆమె వెల్లడించారు. ఒప్పో విషయంలో రూ.2,981 కోట్ల పన్ను ఎగవేతలు జరిగినట్లు భావిస్తున్నామన్నారు. షావోమి విషయంలో చెల్లించాల్సిన మొత్తం రూ.653 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇక వివో ఇండియాకు రూ.2,271 కోట్ల డిమాండ్ నోటీసు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ వివాదాలకు సంబంధించి షావోమి రూ.46 లక్షలు డిపాజిట్ చేస్తే, వివో ఇండియా 60 కోట్ల రూపాయలు డిపాజిట్ చేసినట్లు తెలిపారు.

# జొమాటోకు ఉబెర్ షాక్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ప్రముఖ రైడ్ షేరింగ్ సంస్థ ఉబెర్ దేశీయ ఫుడ్ అగ్రిగేటర్ జొమాటోకు భారీ షాకిచ్చింది. ఆ సంస్థలో ఉన్న 7.8శాతం స్టేక్‌ను అమ్మేందుకు ఉబెర్ సిద్ధమైంది. 7.8శాతం వాటాల అమ్మకంతో ఉబర్‌కు రూ.3,305 కోట్లు వస్తాయని అంచనా వేస్తుంది. తక్కువలో తక్కువ డీల్ పరిమాణం రూ.2,938.6 కోట్లు ఉండనుంది. భారత్‌లో ఉబెర్ తన ఫుడ్ డెలివరీ విభాగమైన ఉబెర్ ఈట్స్‌ను జొమాటోకు అమ్మేసింది. ఆ సమయంలో ఉబర్ జొమాటోలో వాటాను కొనుగోలు చేసింది. ఆ సమయంలో స్టాక్ లావాదేవీ డీల్ విలువ రూ.1,376 కోట్లుగా ఉంది. ఇప్పుడు ఆ




స్టేక్‌ను ఉబెర్ అమ్మేయడంలో ఉబెర్‌కు కనీసం 2.5శాతం లాభం పొందవచ్చని భావిస్తోంది. జొమాటోలో ఉన్న తన వాటాను ఆగస్టు 5కి క్లోజ్ చేయాలని ఉబెర్ భావిస్తుంది. ఈ తరుణంలో జొమాటోలోని తన షేర్లను ఉబర్ ఎవరికి అమ్మేస్తుందని అంశంపై టర్మ్ షీట్లో వెల్లడించలేదు. అయినప్పటికీ ఉబర్ అమ్మే 7.8శాతం వాటాను కొనుగోలు చేసేందుకు అమెరికాకు చెందిన అనేక మంది సంస్థాగత పెట్టుబడిదారులు పోటీ పడుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. జొమాటో ప్రి ఐపిఒ వాటాదారులకు ఒక సంవత్సరం లాక్ ఇన్ పీరియడ్ జులై 23న ముగిసింది. లాక్ ఇన్ పీరియడ్ ముగిసిన వారం తర్వాత ఉబెర్ తన జొమాటోలోని తన వాటాల్ని అమ్మేందుకు సిద్ధమైనట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మరోవైపు లాక్ ఇన్ పీరియడ్ ముగిసిన తర్వాత మార్కెట్ ప్రారంభమైన జులై 25 ఒక్కరోజే జొమాటో సుమారు వెయ్యి కోట్లు నష్టపోయిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.